వేదములు

# ఉపనయన వివాహ విధి



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!


ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటీ కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# ఉపనయన వివాహ విధి

## (మూలమంత్ర తాత్పర్యములతో కూడిన)

అగ్నిమీళే పురోహితమ్



పరోభివృద్ధిచే గూరుచు అగ్నిదేవుని స్తుతింతును

చర్ల గణపతిశాస్త్రి

# వైదిక
# ఉపనయన వివాహ
# మహాశయములు

# మనుష్యులు

పశువుల కంటె మనుష్యులు జ్ఞానముచేత శ్రేష్ఠులను విషయము అందఱకుఁ దెలిసినదే. "మత్వా కర్మాణి సీవ్యంతి–కుర్వంతి" మననము చేసికొని సత్కర్మలను చేయువారు మనుష్యులు అని యాస్కుఁడు నిరుక్తములో మనుష్య పదమునకు వ్యుత్పత్తి చెప్పెను. జ్ఞానము కలిగి ధర్మమును ఆచరించుట చేతనే మనుష్యులు శ్రేష్ఠులయిరి. ఆయా ధర్మములను ఆయా ఋషులు అనేక విధములుగ నిరూపించిరి. జ్ఞానము తెలిసికొని ఆచరించువారు ఋషులు. ధర్మ క్షేత్రమగు భారత వర్షమున మహర్షులు ఆ ధర్మమును స్మృతుల ద్వారా తెలిపిరి. "దుర్లభం భారతే జన్మ" భారతవర్షము ధర్మమునకు క్షేత్రముగాన అటువంటి ధర్మ క్షేత్రమగు భారతవర్షమున జన్మ లభించుట దుర్లభము. ఇతర దేశములు భోగ క్షేత్రములుగాని ధర్మక్షేత్రములు గావు.

# ధర్మము – శిష్టులు

అథాతః పురుషనిశ్శ్రేయ సార్థం ధర్మజిజ్ఞాసా (వశిష్ఠస్మృతి. 1–1) అని వసిష్ఠుఁడు పురుషులు (స్త్రీ పురుషులు) నిశ్శ్రేయసము కొఱకు ధర్మమును దెలిసికొనవలయునని చెప్పి "జ్ఞాత్వాచానుతిష్ఠన్ ధార్మికః ప్రశస్యతమో భవతిలోకే, ప్రేత్య చ స్వర్గం లోకం సమనుశ్నుతే" ధూఢముగాఁగాక తెలిసికొని యాచరించు ధార్మికుఁడు లోకమున మిగుల ప్రశంసింపఁదగిన వాఁడగును. చనిపోయియు స్వర్గమును పొందును అని చెప్పెను. "వేదోధర్మమూలం తద్విదాంచ స్మృతి శీలే (గౌత. 1–1) వేదము వేద

వేత్తల స్మృతి శీలములు ధర్మమూలములు. తదలాభేశిష్టాచారః ప్రమాణ శిష్టః పునరకామాత్మా (వసి. 1-4) అవి లభించనిచో శిష్టుని యాచారము ప్రమాణము. శిష్టుఁడనగా కామాత్ముఁడు గానివాఁడు అని వసిష్ఠుఁడు నిర్వచించెను. గర్వాహంకార లోభ మోహాదులు లేని వారును పది దినముల వఱకు మాత్రమె సరిపోవు ధాన్యము గలవారు (కుంభీధాన్యులు) శిష్టులు అని బోధాయన ఋషి యనెను

# ద్విజుల మూఁడు ఋణములు

అట్టి ధర్మాచరణము అందఱకు ముఖ్యమె. అందులో బ్రాహ్మణునికి బ్రహ్మమును తెలిసికొనుటె జీవితాశయమ్ముగాఁ గల వానికి-జనులకందఱకు ఆదర్శప్రాయుఁడుగా ఉండవలసిన సంగతి అత్యంత ముఖ్యమను సంగతి వేఱుగాఁ జెప్పవలసిన పనిలేదు. బట్ట నేయుచున్నాఁడు అనుమాటకు బట్ట అగునట్లు నేయుచున్నాఁడు అని యర్థమైనట్లు, బ్రాహ్మణుఁడు ధర్మము ఆచరింపవలయును అను దానికి బ్రాహ్మణుఁడు బ్రహ్మవేత్తగా అగునట్లు ధర్మము ఆచరించి బ్రాహ్మణుఁడు కావలయునని యర్థము. ఆ బ్రాహ్మణుఁడు పుట్టుకతోడనే మూఁడు ఋణములతో పుట్టునని స్మృతి చెప్పుచున్నది. "విజ్ఞాయతేహి త్రిభిః ఋణైః ఋణవాన్ బ్రాహ్మణో జాయతే" ఇతి (వసి-11-52). దేవఋణము పితృఋణము ఋషిఋణము అని యీ ఋణములు మూఁడు. "యజ్ఞేన దేవేభ్యః, ప్రజయా పితృభ్యో బ్రహ్మచర్యేణ ఋషిభ్యఇత్యేషవా అనృణో యజ్వాపుత్రీ బ్రహ్మచర్య వానితి (వసిష్ఠ 11-43) శ్రుతి స్మృతులందుఁ జెప్పఁబడినదియు, వాపీకూప తటాకాది పూర్తాది రూపమైన జ్ఞానాది రూపమైన యజ్ఞము చేసి యజ్వయై దేవఋణము నుండి, సంతానముచేత పుత్రవంతుఁడై పితృఋణము నుండి బ్రహ్మచర్యముచేత బ్రహ్మమందు చరించు ధర్మాది కార్యములచేత బ్రహ్మచారియై ఋషి ఋణము నుండి ముక్తుఁడగు నని వసిష్ఠుఁడనెను.

# బ్రాహ్మణుని సంస్కారములు

"ద్వౌలోకే ధృతవ్రతౌరాజా బ్రాహ్మణశ్చ బహుశ్రుతః" (గౌత. 8-1) లోకములో రాజును బ్రహ్మజ్ఞానము తెలిసిన బ్రాహ్మణుఁడును వ్రతము ధరించినవారని గౌతముడు. తమ సంతానము బ్రాహ్మణులు గావలయు ననుకొన్న పెద్దలు తమ పుత్రులచే బ్రహ్మచర్యమును జేయింపవలయును. బ్రహ్మము అనగానేమో తెలిసి ధనభోగాదులందుఁగాక బ్రహ్మమునందు చరించుటయె బ్రహ్మచర్యము. బ్రాహ్మణుఁడు పుట్టినది మొదలు చనిపోవు వఱకు జాతకర్మాదులైన నలుబది సంస్కారములను ఆచరింపవలయును. 'యస్యైతే చత్వారింశ త్సంస్కారానచాష్టావాత్మ గుణానప బ్రహ్మణస్సా యుజ్యం సాలోక్యంచ గచ్ఛతి," (గౌత, 8-22) ఎవనికైతే ఈ జాత కర్మాదులైన నలుబది సంస్కారములు ఉండి 1 దయ, 2 క్షాంతి 3 అసూ యారహితత్వము, 4 శౌచము, 5 అనాయాసము, 6 శుభము, 7 అకార్ప ణ్యము 8 అస్పృహ" అను ఎనిమిది ఆత్మగుణములుండవో వాఁడు బ్రహ్మముతో సాయుజ్యమును సాలోక్యమును పొందఁడు అని గౌతమ ఋషి చెప్పి "యస్యతుఖలు సంస్కారాణా మేక దేశోఽపి అష్టావాత్మాగుణా అథ స బ్రహ్మణస్సాయుజ్యం సాలోక్యంచ గచ్ఛతి" (గౌతమ. 7-23) ఎవనికైతే నలుబది సంస్కారములలో ఒకటియైనను ఉండి పైచెప్పిన ఆత్మగుణము లుండునో వాఁడు బ్రహ్మముతో సాయుజ్యమును సాలోక్య మును పొందును అని చెప్పెను. అందులో ఒకటి యున్నను అనగా ఉపనయన సంస్కార మొకటియున్నను జాలునని భావము. అందుచేత బ్రాహ్మణుఁడు బ్రహ్మవేత్త కాఁబోవుటకు వాఁడు ఉపనయన సంస్కారము పొంది తీరవలయును.

ద్విజుఁడు ధనాదులను పరిగ్రహించు కోరిక గలవాఁడై యుండ రాదు. జ్ఞానపరోపకారాది యజ్ఞముకొఱకు దానిని గ్రహింపవలెను. తాను జీవింప నిలఁబడుదానికంటె ఎక్కువగా పుచ్చుకొనువాఁడు అధోగతి పాల

గును. బ్రాహ్మణుఁడు ఉంఛశిలాది వృత్తులచే తాను జీవింపవలయును. ఎవరును అడ్డగింపనిచోట ఒక్కొక్క గింజ ఏరుకొని జీవించుట ఉంఛము. అడ్డగింపని చెఱువులు మొదలగు చోట వెన్నులకొలది ధాన్యము గ్రహించుట శిలము. అయాచితముగా వచ్చినదానిని గ్రహించుట అమృతము. యాచింపబడినది మృతము. వాణిజ్యము సత్యానృతము సేవావృత్తి శ్వ (కుక్క) వృత్తి అదెన్నటికిని జేయరాదు అని మనువు.

# ఉపనయనము - బ్రహ్మచారి

బ్రహ్మచర్యము చేయఁగోరు బ్రహ్మచారి మనసా వాచా కర్మణా నియమబద్ధుఁడై యుండవలయును. వాడు, "కావ్యాలాపాంశ్చ వర్జయేత్." ముఖ్యముగా ధర్మమును బోధింపని భోగవిలాసాలను మాత్రమె వర్ణించు కావ్యాలాపములను వదలి జ్ఞానభక్తి త్యాగశౌర్యప్రబోధకములైన వేదాదులనే గురుకుల మందుండి పఠింపవలయును. "ఏకాదశ సహస్రాణాం యోన్నదానాదినా భరేత్ సవై కులపతిర్నామ వేదవేదాంగ పారగః" పదునొకండు వేల శిష్యులను అన్న విద్యాది దానములచేత భరించు వేద వేదాంగ పారంగతుఁడైన వాఁడు కులపతి. కణ్వాదులు కులపతులు, అట్టి కులపతులు గురువులుగానుండి నడుపునది గురుకులము. బ్రహ్మచారి గురుకులమునందుండి ధర్మములు బోధించు నాచార్యుని దగ్గఱ దెలిసికొని విద్యను పఠింపవలయును"యయా తదక్షరమధిగమ్యతే సా విద్యా" దేనిచే ఆ యక్షర (అవినాశి) మైన బ్రహ్మము తెలియఁబడునో అదే విద్య, పొట్ట కూటివిద్యలు అవిద్యలు. నేటి పాఠశాలలు కళాశాలలు, అవిద్యాలయములె. యస్మాద్ధర్మానాచినోతి స ఆచార్యః (అపస్తంబ 8-1-14) ధర్మములను ప్రవచించువాఁడు ఆచార్యుఁడు అని అపస్తంబుఁడు.

అట్టి ఆచార్యుని దగ్గరకు దమ పుత్రులను బ్రహ్మవేత్తలుగా జేయం గోరినవాఁడై ఎనిమిదవ యేటనే బంపవలయును. "గర్భాష్టమే"

బ్రాహ్మణ ముపనయీత". పురాకల్పమున కుమార్తెలకు కూడ
ఉపనయన సంస్కారమున్నదని యమస్మృతి చెప్పుచున్నది. బ్రహ్మోపా
సనకై గురుకులమునకుఁ బంపు సంస్కారమునకు ఉపనయనమని పేరు.
ఉప=దగ్గఱకు అనఁగా బ్రహ్మమును దెలుపు విద్యను పొందుటకై గురువు
దగ్గరకు, నయనము=పంపుటయె ఉపనయనము "ప్రాగుపనయనాత్ కామ
చార వాదభక్షః"(గౌతమ. 2. 1) ఉపనయనమునకు ముందు (బ్రహ్మోపాస
నకై గురుకులమునకు పంపుటకు ముందు) (కామ) స్వేచ్ఛగా (చార)
నడత (వాద) పలుకు చదువు (భక్షః) ఆహారము కలిగియుండవచ్చును.
ఉపనయనాదిర్నియమః" (గౌ. 2, 10) ఉపనయనమైనది మొదలుకొని
నియమము గలిగియుండవలయును. "ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః" ఆహా
రము శుద్ధమైనపుడు సత్త్వజ్ఞానము గుణము శుద్ధమగునని యోగదర్శన
ములో పతంజలి, "ఉపేతస్యా చార్యకులే బ్రహ్మచారిణోవాసః" (అప.
1-1-11) గురువు దగ్గరకు వెళ్ళిన బ్రహ్మచారి ఆచార్య కులమందు వసింప
వలయును అని ఆపస్తంబ మహర్షి. సహివిద్యాత స్తంజనయతి (అప.
1-1-16) ఆ ఆచార్యుఁడు విద్యాదానము వల్ల అతనిని జనింపఁజేయును.
అనఁగా జ్ఞానజన్మ యిచ్చునని భావము. "శరీరమేవ మాతా పితరౌ జన
యతః" తల్లిదండ్రులు శరీరమును జనింపఁ జేయువారు మాత్రమే.
అపుడు అతఁడు ద్విజుఁడు (రెండుసార్లు పుట్టినవాఁడు) అనఁబడును. జన్మ
చేత శూద్రుఁడగును. జ్ఞానాదికర్మచే ద్విజుడుఁగాను అగును. "జన్మనాజా
యతే శూద్రః కర్మణా జాయతేద్విజః" అని మనువు. "అష్టాచత్వారింశద్వ
ర్షాణి పౌరాణం వేద బ్రహ్మచర్యం (బోధా. 1-2-1) పురాణములందుఁ
జెప్పఁబడిన వేద బ్రహ్మచర్యము నలభై యెనిమిది సంవత్సరములు.
"చతుర్వింశతం వా ద్వాదశ వాప్రతి వేదం" (బోధా. 1-2-2) లేక ఇరవై
నాలుగు సంవత్సరములు గాని లేక ఒక్కొక్క వేదమును గ్రహించుటకు
పంద్రెండువత్సరములైనను బ్రహ్మచారిగా ఉండవలయు. లేక ఒకపక్షముగా
"గ్రహణాంతంవా" వేదములు గ్రహించునంతవరకైన నుండవలయునని
చెప్పఁబడినది. ఇట్లు గురుకుల మందుండి వేదములు చదువనిచో వాఁడు

శూద్రుడగునని శాస్త్రములు ఘోషించుచున్నవి. యోఽనధీత్య ద్విజో వేద మన్యత్ర కురుతేశ్రమం సజీవన్నేవ శూద్రత్వ మాశుగచ్ఛతి సాన్వయః (మను 8-169) ఏ ద్విజుఁడు వేదములు చదవక మరియొకదానిని అధ్యయనము చేయునో వాఁడు వంశపరంపరగా శూద్రుఁడగును, అని మనువు. అశ్రోతయో అననువాక్యా అనగ్నయోవాశూద్రసధర్మాణో భవంతి" (వసి, 3-1) శ్రుతులు పఠించక అనువాకములు గ్రహింపక అగ్ని హోత్రములో హోమములు చేయనివారు శూద్రసములు అని వసిష్ఠుడు. బ్రాహ్మణుఁడు స్వధర్మమును ఆచరింపనిచో వానిని శూద్ర కర్మలలో నియోగింపవలయునని మనువు శాసించెను.

# వేదకర్మలు - అర్థజ్ఞానము

ఆ వేదముల కర్థము తెలిసికొని యాచరించిననే గాని ఫలితము లేదు. "స్థాణురయం భారహారః కిలా భూదధీత్యవేదం నవిజానాతియోఽర్థం. యోఽర్థజ్ఞః సకలం భద్రమశ్నుతేనాక మేతి జ్ఞానవిధూతపాప్మా" (నిరుక్తము) ఎవఁడు వేదము చదివి యర్థమును దెలిసికొనండో వాఁడు కేవలము బరువు మోయునట్టి ఎద్దువంటి వాఁడు. అర్థము తెలిసినవాఁడు సమస్త కళ్యాణములను పొందును. జ్ఞానముచేత పాపమును కడిగికొన్న వాఁడయి స్వర్గమును పొందును.

యథా పశుర్భారవాహీనతస్య ఫలమశ్నుతే
ద్విజస్తదర్థా నభిజ్ఞో నవేద ఫలమశ్నుతే॥ (వ్యాసుఁడు)

బరువు మోయు పశువు దాని ఫలమును పొందనట్లు అర్థమును దెలియని వాఁడు వేదఫలమును పొందఁడు.

యోఽనధీత్యవిధివద్వేదం, వేదార్థంనవిచారయేత్
ససాన్వయః శూద్ర సమః పాత్రతాం న ప్రపద్యతే॥

విధిపూర్వకముగ వేదమును జదివి వేదార్థమును విచారణ చేయని వాఁడు వంశసహితముగా శూద్రుఁడగును. వాఁడు పాత్రుఁడు గాఁడు

...ృది సూక్తులు అర్థజ్ఞానము లేనిదే వేదపాఠములు వ్యర్థమని తెలుపు ...న్నవి. అర్థజ్ఞానమున్నఁగదా ఆచరించుట. ఆచరించినఁగదా ఫలము ...కుట. రోగము వచ్చినపుడు ఔషధమును సరిగా తయారుచేసి మ్రింగ ...యును. అట్లుగాక మందు ఎట్లు చేయవలెనో తెలిసికొని మందు మ్రింగక ...దు పేరు జపించినంతమాత్రాన రోగము పోవునా? అట్లే శాస్త్రాదుల ...రా కర్తవ్యమును దెలిసికొని యాచరించినపుడుగాని ఫలము సిద్ధింపదు. ...క పైని జెప్పిన విషయములను అర్థజ్ఞాన పూర్వకముగాఁ దెలిసికొని ...రింప మనుష్యులు ప్రయత్నింపవలయును.

ఇందుకే ఉపనయనాది మంత్రములకు అర్థము వ్రాయఁబడినది. ...టి పరిస్థితి చూడఁగా మూఢముగా ఆ మంత్రములు వలుకుచు కర్మలను ...యుటయే గాని కర్మల యర్థమును గాని వానిని ఆచరించుటయుఁగాని ...గుటలేదు. కాన వాని యర్థము తెలిసికొని యాచరించుటకై ఈ ...యత్నము చేయఁబడినది.

ఇంక ఆ యుపనయనాది కర్మలలోని మూల రహస్యమును గూర్చి ...ల్పముగాఁ దెలిసికొందము.

# ...పనయనములోని కర్మలు—వాని భావము

మనము ప్రస్తుతము ఉపనయనాది కర్మలను నాటకము ప్రదర్శించు ...కులవలె నటించుచున్నామేగాని వాని తత్త్వమును దెలిసికొని యాచ ...చుటలేదు.

1. విఘ్నేశ్వర పూజ :

విఘ్నేశ్వరుఁడు అనఁగా గణపతి. ప్రపంచ గణముల కధిపతి ...రమేశ్వరుఁడు ఏ కార్యము చేయవలసియున్నను పరమేశ్వర స్తుతి ...యవలయును గద. ఆ పరమేశ్వరుని రూపమే ఈ గణాధిపతి.

2. పుణ్యాహవాచనము :

కాలమును పవిత్రమైనదానినిగా భావించి నీటిని సమస్త నదీ జలముగా భావించినచో మనస్సు ఆ భావనను బట్టి పరిశుద్ధమై ప్రసన్నమగును. ప్రసన్న మనస్కులమై ఏది చేసినను ఫలించును.

భావేషు విద్యతే దేవో న పాషాణే న మృణ్మయే,
న ఫలం భావహీనానాం తస్మాద్భావోహి కారణం.

మనుష్యుఁడు భావించు భావనలోనే దేవుఁడున్నాఁడుగాని, రాతియందుఁగాని, మట్టియందుఁగాని, చిత్రమునందుఁగాని దేవుఁడు లేఁడు. కనుక భావింపలేనివారికి ఫలము లేదు. కనుక అన్నిటికి భావనయే కారణము అను పెద్దల సూక్తిని బట్టి పసుపుముద్దయందు పరమేశ్వర భావనచేసి పూజ చేయఁబడుచున్నది. నీళ్ళు గంగా యమునాది పవిత్ర నదీ జలములుగా భావింపఁబడినవై మన సర్వ వస్తువులను మనస్సులను పవిత్రము చేయును. దానినిబట్టి కాలము దినము పవిత్రమై అది పుణ్యాహమగును. ఇందుకే పుణ్యాహమును గూర్చి మంత్రవాచనము చేయఁబడుచున్నది. ఇందు నీళ్ళేగాక పక్షులు, వృక్షములు, మనుష్యులు, దేవతలును, సకల చరాచర ప్రపంచము మన పవిత్ర కర్మలను బట్టి అవియు మనకు పవిత్రతను జేకూర్చును.

3. ప్రాయశ్చిత్తము :

తెలియక చేసిన పాపములకు పశ్చాత్తాపపడి యింక ఆ పాపములను జేయనని దీక్ష పూనుట.

4. యజ్ఞోపవీత ధారణ :

బ్రహ్మచర్యము యజ్ఞముగా భావించి చేయునది యజ్ఞదీక్ష. అందు ఉపవీతము ధరించుటయే యజ్ఞోపవీత ధారణ.

5. గురువు వటువును తనదగ్గఱకుఁ దీసికొని వేదాధ్యయన బ్రహ్మచర్యాది దీక్ష లిచ్చుచు గాయత్రీమంత్ర జపము నిచ్చుట కగు దీక్ష.

6. సత్త్వగుణవృద్ధికై శాంతి :- రజోగుణకారులగు క్షౌర లవణా ములను వర్జించుట (మన ఆచారములోనున్న పిండివంటలతో భోజనము పెట్టుట ఈ కర్మకు విరుద్ధము.)

ఆయుర్వృద్ధికై కేశవపనము శుద్ధికై స్నానము (భద్రంకరణమని కేశ వపనమునకు ఇంకొక పేరు గలదు).

7. అశ్మారోహణము :- ధర్మనిర్వహణలోను బ్రహ్మచర్య దీక్షలోను నియమ జీవనములోను కామక్రోధాదులను జయించుటలోను రాయివలె స్థిరుడవై యుండుమని యుద్బోధనము.

8. మౌంజి, అజినమును ధరించుట :- చర్మమును అజినమును ధరించినచో మనస్సు నిర్మలము, ప్రశాంతమునగును, దీప్తి కలుగును.

9. ఆచార్యుడు కుమారుని గ్రహించుట :- తల్లిదండ్రులు తమ కుమారుని గురువునకు బ్రహ్మచర్య దీక్షకయి అప్పగింపగా గురువు ఉప = తన దగ్గఱకు, నయనము = తీసికొనుట జరుగును.

10. కుమారుని రక్షింప అగ్ని సోమాదిదేవతల కప్పగించుట.

11. కుమారుడు "నేను బ్రహ్మచర్యమున చరింతును ఇప్పుడు నాకు బ్రహ్మచర్య దీక్ష ఇమ్మని" గురువుని ప్రార్థించుట.

12. గురువు ఆశీస్సు.

13. సమిధలను అగ్నిలో హోమము చేయుట. అగ్ని ప్రత్యక్ష దైవము.

14. గాయత్ర్యుపదేశము :- ప్రాణాయామ పూర్వకముగా గాయత్రిని జపించుట. ప్రాణాయామ ధ్యానములు లేనిచో గాయత్రి నిష్ఫలము. నేడు ప్రాణాయామ పూర్వకముగా చేయకపోవుటచే ఫలము గలుగుట లేదు.

15. దండ ధారణము :-

వటువు గురుకులమున నున్నపుడు వనములలో సంచరించును గాన అందు గోవుల సర్పముల భయము లేకుండుటకై మోదుగు దండము ధరింపవలయును.

16. గోదానము, సూర్య దర్శనము, అగ్ని కార్యము.

17. బ్రహ్మచారి దీక్ష.

నేను బ్రహ్మ చర్యమును చేయుదును. స్వేచ్ఛగా తిరుగుట స్వేచ్ఛగా మాట్లాడుట స్వేచ్ఛగా తినుట మానెదనని ప్రతిజ్ఞ చేయుట. నీరే ఆహారముగా గ్రహించెదను. (అపోశనము అపః = నీటియొక్క అశనము = ఆహారము.) పగలు నిద్రింపను. ఆచార్యుని కధీనుండనై అతడు చెప్పిన ప్రకారము చేయుదును. భిక్షాచర్యము సరిగా చేసి జీవింతును. అందఱను తల్లిగా (భవతి భిక్షాందేహి) తండ్రిగా భావించెదను. అని యందఱి యిండ్లలోను భిక్షమెత్తుకొని గురువుకు చూపి శుద్ధ సాత్త్వికాహారము గ్రహించెదను. అని బ్రహ్మచారి ప్రతినలు చేసి గురుకులమున (1) గురువు అనుజ్ఞ యిచ్చువఱకు సకలవేదవేదాంగ పారంగతుండగు వఱకు నివసింపవలయును.

ఇది యుపనయనము

ఇంక స్నాతక వ్రతము

వేదమనూచ్య ఆచార్యోఽంతే వాసిన మనుశాస్తి సత్యం వద ధర్మం చర స్వాధ్యాయాన్మా ప్రమదః ఆచార్యాయ ప్రియంధన మాహృత్య ప్రజా తంతుం మావ్యవత్సేత్సీః (తైత్తి. 11 అను)

వేదమును చెప్పి ఆచార్యుడు "సత్యము పలుకుము ధర్మము ఆచరింపుము స్వాధ్యాయము నుండి పొరపడకు ఆచార్యుని కిష్టమగు ధనమునిచ్చి పెండ్లాడి సంతానమును గనుము. ధర్మసంతాన తంతువును తెంపకు" అని

ఃయ్యని అనుశాసించును. గుర్వాజ్ఞ పొందిన పిదప ఉత్తరీయము ధరించి ంపాగ పాదుకలు గొడుగు మాలికలు చొక్కా ధరించి సుఖవంతుఁడై ఖండవచ్చును.

వటువు ఉపనయనము మొదలు సమావర్తనము వఱకు అనఁగా ర్వాజ్ఞ పొంది గురుకులమునుండి యివతలకు వచ్చువఱకు చేసిన పాపము ం దుష్టాన్న భోజనాదులకు ప్రాయశ్చిత్తము చేసికొనును.

నేను బ్రహ్మచర్యమును నిర్వర్తించితిని. వ్రతములు చేసితిని. చిన్న ండే తల్లిదండ్రులను వదలి గురుకులములో నున్నానుగాన "ఇంక నాకెవ న్నారు కాశీ యాత్రకు పోవుదును" అని సంకల్పించుకొని దారిలో ఏరొయొకరు కన్యనిచ్చెదనని అనఁగా ఇష్టమున్న స్వీకరించును. వానిని పకుర్వాణ బ్రహ్మచారియందురు. కన్యను స్వీకరించక ఆజన్మాంతము హ్మచారిగా నుండువానిని నైష్ఠిక బ్రహ్మచారియని యందురు.

ఇట్టి స్నాతక వ్రతమును ఇప్పుడు పాశ్చాత్య విద్యనభ్యసించువారు లేజీలలో కాన్వకేషన్ అను పేరుతో ఆచరించుచున్నారు.

బ్రహ్మచర్యం సమాప్య గృహీభవేత్ గృహీభూత్వా వనీభవేత్ ) భూత్వాప్రవ్రజేత్ యదివేతరథా బ్రహ్మచార్యాద్వావనాద్వా ప్రవ్రజేత హాద్వావనాద్వా(జాబాలోపనిషత్తు) బ్రహ్మచర్యము సమాప్తిచేసి గృహ డు కావవలయును. అనఁగా వివాహము చేసికొనవలయును. గృహ ఁడై వనములందు నివసించవలయును. అనగా వానప్రస్థుఁడు గావల ును. వానప్రస్థుడై సంన్యాసి కావలయును. లేక బ్రహ్మచర్యము ండి యైన సంన్యాసి కావలయును. లేక గార్హస్థ్యమునుండి గాని వాన స్థము నుండి గాని సంన్యాసి కావచ్చును. అని

గార్హస్థ్యము అన్నింటికి ఆశ్రయము గాన అన్నింటికంటె శ్రేష్ఠము. ున భార్యను స్వీకరించి గృహస్థ ధర్మములను ఆచరింపవలయును. తముఁడు (గౌతమ 5-1) నదులు సముద్రమును, పిల్లలు తల్లిని ఆశ్ర

యించి జీవించినట్లు సర్వ జంతువులు యతి, బ్రహ్మచారి, విద్యార్థి, గురువు, పోషకుఁడు, బాటసారి, వృత్తిలేనివాఁడు, ఈ యేడుగురు భిక్షకులు గృహస్థు లను ఆశ్రయించి జీవింతురు.

## వి వా హ ము

**వివాహములు :-** (1) బ్రాహ్మము (2) ప్రాజాపత్యము (3) ఆర్షము (4) దైవము (5) గాంధర్వము (6) ఆసురము (7) రాక్షసము (8) పైశాచము అని ఎనిమిది విధములు.

కులశీలములు తెలిసికొని అర్థించిన బ్రహ్మచారికి కన్య నిచ్చుట బ్రాహ్మము.

వస్త్రములచే అచ్ఛాదించి అలంకరించి కన్య యిడిగో ఈమెతోఁ గూడ ధర్మము ఆచరించుమని చెప్పి యిచ్చినది ప్రాజాపత్యము.

తూర్పుగా లాజహోమము చేసి రెండు గోవులను కన్యగల వాని కిచ్చి కన్యను గ్రహించుట ఆర్షము.

దక్షిణలు ఇవ్వబడుచుండగా వేదికయందు ఋత్విక్కునకు కన్య నిచ్చుట దైవము.

కోరిక గలవానితో వానియందు గోరిక గల స్త్రీ కలియుట గాంధర్వము.

ధనముచే కట్నము మొదలగువానిచే సంతోషపెట్టి చేయు వివాహము ఆసురము.

బలాత్కరించి కన్యను గ్రహించుట రాక్షసము.

నిదురించిన, మత్తురాలయిన స్త్రీతో కలియుట పైశాచము. ఇందు మొదటి నాలుగు ధర్మయుక్తములు.

ఆర్ష వివాహమువల్లఁ గలిగిన పుత్రులు మూఁడుతరములవారిని దైవ వివాహమువల్ల గలిగిన పుత్రులు పదితరముల వారిని బ్రాహ్మ వివాహము

లిగిన పుత్రులు పది తరముల వఱకు పూ<      ధి॰ ములవఱకు
త వారిని తన్ను పవిత్రము చేయుద<

## వివాహ విధిలోని కర్మల క్రమము

. విఘ్నేశ్వర పూజ
. పుణ్యాహవాచనము
. రక్షాబంధనము

ధర్మ ప్రజా సంపత్తి కొఱకు ధర్మము కొఱకు ప్రజా అనఁగా సంతాన
కొఱకు ధర్మయుక్త సంతాన సంపద కొఱకును ఈ కన్యను వివాహ
ంనని యనును. ఈ రక్షాబంధనము తరువాత కన్యను ఇచ్చు
వధూవరుల గోత్రములు చెప్పుదురు.

## వివాహము

. యజ్ఞోపవీతధారణ :-

ప్రతి పవిత్రకర్మను యజ్ఞముగా భావించి దానిని దీక్షగా ఆచరించు
జ్ఞోపవీతము (యజ్ఞ + ఉపవీతముధరింపఁబడినది) ధరించబడును.

. కన్యావరణము :-

పూర్వకాలములో వరుఁడు తనకుఁ దగిన కన్యను వెదకుటకై పెద్ద
పుటయు, వారు వెళ్ళి కన్యనన్వేషించి వచ్చునట్టి ఆచారము గలదు
వరుఁడు దారిలో మీకు తామర కొలనులు సుఖము గలిగించుగాక
ర్థించి పంపును ఆది ఇప్పుడు మామూలు ఆచారమైనది.

. మధుపర్కము :-

తన యింటికి అతిథిగా వచ్చిన వానికి అర్ఘ్యపాద్యాదులు ఇచ్చెదరు
వరుఁడె అతిథి కాన వానికి అర్ఘ్యపాద్యాదులిచ్చి కాళ్ళు గడుగు

ఆచారమిపుడు గలదు. మధువుతో తేనె బెల్లములతో పర్కము = కూడిన పదార్థము పెట్టి నూతన వస్త్రాదులిచ్చెదరు. వాడుకలో దీనికి నూతన వస్త్రములిచ్చుటె అర్థముగా అయిపోయినది. కాని మధు పర్కము అనఁగా తేనెబెల్లములు పెట్టుటె గాని నూతన వస్త్రములు అర్థము గాదు.

7. మహా సంకల్పము :-

సమస్త పుణ్య నదీనద పర్వత దేశసహిత బ్రహ్మాండమందు ఇంత వరకు తెలిసియు తెలియకయుఁ జేసిన మహాపర్వతమంతటి పాపము నశించుట ద్వారా అనఁగా నేను పశ్చాత్తాపపడి యింక మఱి ఏ పాపములు జేయనని సమస్త ప్రజలముందు ప్రతిజ్ఞ చేయుట ద్వారా నేను బ్రహ్మలోకమందు నివసించుటకై కన్యాదానము చేయుదునని సంకల్పించుట.

8. చూర్ణిక :-

సమస్త గురు, దేవతా, మహర్షి, పతివ్రతా, నదీ, సుగంధ, వృక్ష, పర్వత, శాస్త్ర, జ్యోతిషాదులకు అనుకూలముగా ఫలప్రదముగా గ్రహము లుండుఁగాక యని ప్రార్థన.

9. ముహూర్తము :-

ముహూర్త సమయమున బెల్లము జీలకఱ్ఱ ఉసిరిపప్పు కలిపిన ముద్దను వధూవరుల తలపైని దర్భలముడిపైని ఉంచుట.

10. వధూవరుల సంకల్పము :-

ఆయుస్సు తేజస్సు బలము అభివృద్ధి యగుటకు మన మిద్దఱము వేదోక్త కర్మలు చేయుదము. సంతానమును గూడ కనుదము అని వధూవరులు సంకల్పించుకొందురు.

11. కన్యతలపైని కాడి నుంచుట :

దర్భలతోఁ జేయఁబడిన చుట్టను కన్యతలపైని ఉంచి దానిపై కాఁడిను చి దాని రంధ్రములో మంగళ సూత్రము నుంచి వరునిచే నీర

యింతురు. ఇక్కడ ఒక కథ కలదు. కుష్ఠురోగముగల అపాల'అను
మె యిందు9ని పూజించెడిది. ఒకనాఁడు స్నానమునకు పోయి నదిలో
ం కొట్టుకొనిపోవుచు అందులో కొట్టుకొనివచ్చు సోమలతను కొఱికి ఆ రస
ను ఇంద్రుని కర్పించెను. అది త్రాగి ఇంద్రుఁడు బండిర థముకాడి
ధములందు నీటిని వెడలించి వాటితో మూడుసార్లు శుద్ధిచేసి సూర్యుని
చ్ఛస్సుగలదానిగా జేసెనని "కన్యానాయతి" అను వర్గములో బహ్వృచులు
ప్పచున్నారు అదే విధముగా ఇంద్రుఁడు ఈ కన్యను వర్చస్సు కల
నిగాఁ జేయు వరుఁడు ప్రార్థించును.

12. మంగళసూత్రము :-

నా జీవితమునకు కారణమైన ఈ మంగళసూత్రమును నీ కంఠమున
దను. ఓ సౌభాగ్యము కలదానా! నీవు నూఱు సంవత్సరములు జీవిం
ము అని వరుఁడు తలఁచును. ఇది వేడుక కొఱకు చేయు కర్మ అని
ందురు.

13. తలంబ్రాలు :-

పెద్దలను పూజించుటకు శిరస్సుపైన పూలు చల్లునట్లుగా వధూవరులు
రినొకరు గౌరవించుకొను సూచనగా ఈ తలంబ్రాలు పోసికొనుట
ుగుచున్నది.

14. ప్రధాన హోమము :-

ఇక్కడనుండి వధూవరులకు అగ్నిహోత్రాది కర్మలు ప్రారంభ
మును. ఇందు అగ్నిసాక్షిగా చేసికొని వరుడు "ఓ వధూ నీవు గృహము
యజమానురాలవగుము. అని పలుకును. అగ్నిని పరమేశ్వరునిగా
వించి నమస్కారములు చేయుదురు. భగవంతుని పూజలో నైవేద్య
ుగా ఫలాదులను అర్పించి ప్రసాదము గ్రహించునట్లు కన్యను కూడా
సుగంధర్వాది దేవతలకు అర్పించి వరుఁడు మరల కన్యను దేవతా
సాదముగా గ్రహించును.

15. సప్తపది :-

అన్నము కొఱకు విష్ణువు ఒక అడుగు నిన్ను అనుసరించుం గాక. బలముకొఱకు రెండవ అడుగు, వ్రతముకొఱకు మూడవ అడుగు, సౌఖ్యమునకు నాలుగవ అడుగు పశుసంపద కొఱకు ఐదవ అడుగు ఋతువులు అనుకూలముగా నుండుట కొఱకు ఆరవ అడుగు హోతలు ఏడుగురు నీకు సాయము చేయుట కొఱకు ఏడవ అడుగు విష్ణువు నిన్ను అనుసరించుగాంక. ఇట్లు కలసి ఏడు అడుగులు నడచిన మనము స్నేహముగా నుండి జీవితాంతము వఱకు మనము విడిపోకుండ సౌఖ్యముగా నుందుము గాక నీవు ఋక్కవు, నేను సామను. నీవు ఆకాశమవు నేను భూమిని. నేను మనస్సును నీవు వాక్కవు. మనము సుఖముగా నుందుము గాక అని వరుండు సంకల్పించును. ఇంతటితో వధువు వరునికి సఖురాలగును.

16. సన్నికల్లుపెక్కుట :-

ఓ వధువా! నీవు రాయివలె స్థిరమైనదానవై నిన్ను ఎదుర్కొనువానిని ఎదుర్కొనుము. ధర్మకార్యములలో ధీరురాలవై యుండుము అని సంకల్పించి పేలాలచే హోమము చేయించును.

17. అరుంధతీ దర్శనము :-

అరుంధతివలె నీవు ముఖ్యురాలవై ఉండుము అని సప్త ఋషులతో ఆఱవవాడగు వసిష్ఠుని దగ్గఱ నున్న అరుంధతీ నక్షత్రమును చూపించెదరు.

18. స్థాలీపాకము :-

స్థాలి అనగా వంటపాత్ర. అందు పాకము వంట. వరుడు వివాహమాడి గృహస్థుడయ్యెను. గృహస్థుడు అగ్నిహోత్రాది కర్మములు చేయుచు ంటికి వచ్చిన అతిథి అభ్యాగతులను పోషించవలెను. అందుకు సూచనగా రుడు తన ఇంటిలో వధువుచే వంట చేయించును.

19. శేషహోమము :-

గౌరీ గంధర్వపూజ వధువుచేత చేయించి హోమము చేయుదురు.
ంలోనే గర్భాధానాది మంత్రములు చదివించెదరు. దీనిని బట్టి
ము ప్రౌఢా వివాహములున్నట్లు తోఁచుచున్నది.

20. నాకబలి :-

దీనిని జనులు నాగవల్లి అని వ్యవహరింతురు. నాక మనఁగా
ము, స్వర్గమునందున్న చంద్ర, వసు, రుద్రాది దేవతలకు బలి
గా పూజ చేయబడుచున్నది నలుపు, తెలుపు, ఎఱుపు, దారములు
ంరాభిమాన దేవతయొక్క అవమానమును సూచించుచున్నవి.

ఇంతవఱకు ఆయా కర్మలయొక్క ఆశయములు సంగ్రహముగా
నాప్రాయముగా వివరించబడినవి.

ప్రస్తుతము పండితులు మొదలుకొని పామరులవఱకు ఉపనయనాది
ఋ యథోక్తముగాఁ జేయుటలేదు. ఈ కర్మలు నా "ఆర్షధర్మ సూత్ర
ం" అను గ్రంథములో వివరముగా వివరింపఁబడెను. జ్ఞానదాయక
వేదము అర్థసహితముగా జదువఁబడుటలేదు. ఏదో విధముగా
ము వేయుటయె యుపనయనము చేయుటగాను, అంతమాత్రము
తాము బ్రాహ్మణులమయినట్లును, అర్థవిచారణా రహితముగాఁ జదివి
నముగా వేదముగాఁ జదివినట్లుగాను, వేదశాస్త్రాదులందుఁ జెప్పఁ
ట్లు చేయక తమకిష్టమైనదేదో స్వల్పముగా చేయుచు సరిగా నాచ
నట్లును జనులు తలఁచుచున్నారు. ఇదొక నాటకముగా జరుగు
దేగాని సరిగా జరుగుట లేదు. సామాన్యుఁడే గాక సంస్కర్తల
కొనువారు గూడ జనులచే బ్రాహ్మణుల మనిపించుకొనవలయువని
పనయనాదుల పరమార్థముఁ దెలియక చేయుచున్నారు. అందుచేతనే
సరియైన జ్ఞానముగాని, శాస్త్రములందుఁ జెప్పఁబడిన ఫలితములు
పొందక ద్విజబంధువులగుచున్నారే గాని ద్విజులగుటలేదు.

తల్లిదండ్రులను నమ్మినచో పుత్రులకు ఏవిధమగు లోటు కలుగును? తల్లిదండ్రులు చెప్పిన విధముగా నడచుకొనిన వారికి ఏ కష్టము గలిగినది? అట్లే భగవంతుని నమ్మినచో జనులకు ఏ విధమైన లోపము గల్లు గదు. ఎప్పటికప్పుడు సకల ప్రాణులకు చంద్ర సూర్యాదుల ద్వారా ఋతువులద్వారా పుష్ప ఫలాద్యాహారాదులను నిత్యము గలిగించి మధుర రసములను జ్ఞానామృతముఁ జిప్పిలఁజేయు పరమేశ్వరుని సందేశములను మహాత్ములు మహర్షులు అందించిన వానిని సరిగా ఆచరింపక లోకులు తల్లిదండ్రులను నమ్మక చిక్కులఁబడు పెంకిపిల్లలవలె సకల కష్టములకు లోనగుట తటస్థించుచున్నది. ఎన్ని విధముల చెప్పినను తామనుకొన్నదే సత్యమని నమ్మి మూఢులై పదవీ ధనములకు ప్రాధాన్యమిచ్చి జనులు కష్టములపాలగుచున్నారు.

కాన అట్లుగాక సకలజ్ఞుఁడును దయామయుఁడును సకల ప్రాణి హితకరుఁడునగు పరమేశ్వరుని యాశయములను సరిఁగా దెలిసికొని మహర్షులు మహాత్ములు ఆయా కాలములలోఁ జెప్పిన రీతిగా ఆచరించి జనులు సచ్చిదానంద రూపుఁడగు పరమేశ్వరుని వలె సచ్చిదానంద స్వరూపులగుదురు గాక.

సర్వములను దెలిసికొను శక్తిగల జ్ఞానమును మనస్సును బుద్ధిని ఇంద్రియములను దయచేసిన యా పరమేశ్వరుని యాశయముల దెలిసికొనక మూఢులై తాము చేసిన ఆ పాపమును కర్మము మీఁదనో దైవము మీఁదనో పడవేసి తమకు బాధ్యత లేదని చెప్పు పద్ధతి సరియైనది కాదు. కాన ఎవరైన తప్పు చేసినచో వారినిబట్టి ఆ తప్పులను జూడక తాము తప్పులు చేయక ఇతరులు చేసిన మంచినే తీసికొని సత్కర్మాచారులగుదురు గాక. యాన్యస్మాకం సుచరితాని తాని త్వ యోపాస్యాని నోఇతణిరా

న్యనవద్యాని కర్మాణి తానిత్వయోపాస్యాని" ఏ మంచి పనులను
౦ చేసితిమో అవే నీవు ఆచరించవలయును. ఏ పవిత్ర కర్మలు మేము
మో అవే నీవు చేయుము. ఇతరమైన మేము చేసిన చెడుపనులను
ఆచరింపకు" అను ఋషుల సూక్తి ప్రకారము మనము సత్కర్మలను
ంచి సకల లోకేశ్వరుఁడగు భగవంతుని యనుగ్రహమునకు పాత్రు
శ్రేయస్సులను పొందుదుముగాక యనియు ప్రార్థించుచున్నాను.

౦ కేంద్రం
హాలు రోడ్డు
ాం మార్కెట్టు, విశాఖపట్నం-1

ఇట్లు
బుధ విధేయుఁడు
చర్ల గణపతిశాస్త్రి

# ఉపనయన వివాహవిధిః

## విఘ్నేశ్వర పూజా

## సంస్కృతం

మ. హరిః ఓమ్

దేవీం వాచ మజనయంత దేవా స్తాం విశ్వరూపాః పశవో వదంతి
సా నో మంద్రేష మూర్జం దుహానా
ధేను ర్వా గస్మా నుపసుష్టు తైతు
అయం ముహూర్త స్సుముహూర్తోఽస్తు॥ 1

శ్లో॥ యశ్శివో నామరూపాభ్యాం, యాదేవీ సర్వమంగళా
తయో స్సంస్మరణాత్పుంసాం, సర్వతో జయమంగళం॥ 2

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం, శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయేత్, సర్వ విఘ్నోప శాంతయే॥ 3

శ్లో॥ తదేవ లగ్నం సుదినం తదేవ, తారాబలం చంద్రబలం తదేవ
విద్యాబలందైవబలం తదేవ, లక్ష్మీపతే తేఽంఘ్రియుగంస్మరామి॥ 4

శ్లో యత్ర యోగీశ్వరః కృష్ణో, యత్ర పార్థో ధనుర్ధరః
తత్ర శ్రీ ర్విజయో భూతి, ర్ధ్రువా నీతి ర్మతి ర్మమ॥ 5

శ్లో॥ స్మృతే సకలకళ్యాణ, భాజనం యత్ర జాయతే
పురుషం త మజం నిత్యం, వ్రజామి శరణం హరిం॥ 6

శ్లో॥ సర్వదా సర్వకార్యేషు, నాస్తి తేషా మమంగళం
యేషాం హృదిస్థో భగవాన్, మంగళాయతనం హరిః॥ 7

శ్లో॥ లాభ స్తేషాం జయ స్తేషాం కుత స్తేషాం పరాభవః
యేషా మిందీవరశ్యామో హృదయస్థో జనార్దనః॥ 8

# ఉపనయన వివాహవిధి

## విఘ్నేశ్వర పూజ

### తెనుఁగు అనువాదము

ఓమ్

లు వాగ్దేవిని సృజించిరి. ఆమెను సర్వ రూపులైన ప్రాణులు
ను. ఆ దేవత మాకు ఆయువును అన్నమును ఇచ్చు కామ
ై మాచే స్తుతింపఁబడి మమ్ముఁ జేరుఁగాక.
ర్తము సుముహూర్త మగుఁగాక. 1

– శుభ నామ రూపుఁ డెవ్వఁ, డేదేవి శుభమైనదో
ొ స్మరించువారికిన్, మేలు శుభంబు లయ్యెడున్. 2

ి బట్టలన్ దాల్చు, చంద్రవర్ణున్ జతుర్భుజున్
స్యున్ విష్ణు ధ్యానింప, వలె విఘ్నోప శాంతికై. 3

నంబున్ లగ్న మదే, తారా చంద్ర బలా లవే
ే దైవబలా, లవే, విష్ణూ! నీ కాళ్ళు మ్రొక్కెదన్. 4

గియౌ కృష్ణుఁ డెందుండు, నెందుండు ధన్విపార్థుఁడు
ే సిరియు సంపదల్, నీతిగెల్పు ధ్రువంబులు. 5

ి కళ్యాణ భాగ్యంబుల్, వేనిన్ స్మరింపఁ గల్గునో
త్యు నజుఁ బూరుషున్, హరిన్ శరణు పొందెదన్॥ 6

ి కిట్టైన దేవుండు, ఎవ్వారి హృది నుండెనో
కెప్డుకార్యముల, నమంగళంబు గల్గదు. 7

ి కిట్టైన కృష్ణుండు, నెవ్వారి హృది నుండెనో
ాకౌ లాభజయంబు, లేరి కోటమి గల్గదు. 8

శ్లో॥ ఆపదా మపహర్తారం, దాతారం సర్వ సంపదాం
లోకాభిరామం శ్రీరామం, భూయో భూయో నమా మ్యహం॥ 9

శ్లో॥ సర్వ మంగళ మాంగళ్యే, శివే సర్వార్థ సాధికే
శరణ్యే త్ర్యంబకే దేవి, నారాయణి నమోఽస్తు తే॥ 10

శ్రీలక్ష్మీ నారాయణాభ్యాం నమః ఉమా మహేశ్వరాభ్యాం నమః వాణీ హిరణ్యగర్భాభ్యాం నమః శచీపురందరాభ్యాం నమః ఇంద్రాద్యష్ట దిక్పాలక దేవతాభ్యో నమః అరుంధతీ వసిష్ఠాభ్యాం నమః సీతా రామాభ్యాం నమః. మాతా పితృభ్యాం నమః, అగ్నయే నమః, సర్వేభ్యో మహాజనే భ్యో నమః. 11

(ఆచమ్య.)

ఓం కేశవాయ స్వాహా

ఓం నారాయణాయ స్వాహా

ఓం మాధవాయ స్వాహా

ఓం గోవిందాయ నమః 12

విష్ణవే నమః, మధుసూదనాయ నమః త్రివిక్రమాయ నమః వామనాయ నమః శ్రీధరాయ నమః హృషికేశాయ నమః, పద్మనాభాయ నమః, దామోదరాయ నమః, సంకర్షణాయ నమః, వాసుదేవాయ నమః ప్రద్యుమ్నాయ నమః, అనిరుద్ధాయ నమః, పురుషోత్తమాయ నమః 13

అధోక్షజాయ నమః, నారసింహాయ నమః, అచ్యుతాయ నమః, జనార్థనాయ నమః, ఉపేంద్రాయ నమః, హరయే నమః, శ్రీకృష్ణాయ నమః, 14

మం॥ ఉత్తిష్ఠంతు భూతపిశాచాః సర్వే భూమి భారకాః
ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే॥ 15

ం. ఆపదల్ పాఱఁ ద్రోలుచు, సర్వసంపద లిచ్చెడు
లోకాభిరాముని శ్రీరాముని, మాటిమాటికి ...్రెక్కెదన్ 9

ు. సర్వకళ్యాణ సంపన్నా! శుభా! సర్వార్థ సాధికా!
శరణ్యా! త్ర్యంబకా! దేవి! నారాయణి నమ స్స్తుదే॥ 10

శ్రీలక్ష్మీ నారాయణులకు నమస్కారము. పార్వతీ పరమేశ్వరులకు ...స్కారము. సరస్వతీ బ్రహ్మలకు నమస్కారము. శచీ దేవేంద్రులకు ...స్కారము. ఇంద్రుఁడు మొదలైన యెనమండుగురు దిక్పాలురైన ...తలకు నమస్కారము. అరుంధతీ వసిష్ఠులకు నమస్కారము. సీతా ...ములకు నమస్కారము. తల్లి దండ్రులకు నమస్కారము. అగ్నికి ...స్కారము. మహాజను లందఱకు నమస్కారము. 11

(ఆచమనము చేసి.)

...కార మూర్తియైన కేశవున కిది యర్పిత మగుఁగాక.

...కార మూర్తియైన నారాయణుని కిది యర్పిత మగుగాక.

...కార మూర్తియైన మాధవుని కిది యర్పిత మగుఁగాక.

...కార మూర్తియైన గోవిందునకు నమస్కారము. 12

విష్ణువునకు నమస్కారము. మధుసూదనునకు నమస్కారము. ...విక్రమునికి నమస్కారము. వామనునకు నమస్కారము. శ్రీధరునకు ...స్కారము. హృషీకేశునకు నమస్కారము. పద్మనాభునకు నమ...స్కారము దామోదరునకు నమస్కారము. సంకర్షణునికి నమస్కారము. ...సుదేవునికి నమస్కారము. ప్రద్యుమ్ననికి నమస్కారము. అనిరుద్ధు...కి నమస్కారము, పురుషోత్తమునికి నమస్కారము. 13

అధోక్షజునికి నమస్కారము. నారసింహునికి నమస్కారము. ...చ్యుతునికి నమస్కారము. జనార్దనునికి నమస్కారము. ఉపేంద్రునికి ...స్కారము. హరికి నమస్కారము. శ్రీ కృష్ణునికి నమస్కారము. 14

మం. భూమికిన్ బరువౌ భూతపిశాచంబులు (కామ క్రోధాదులు)
పోవు తన్! వీనికిన్ హానిలేకుండ, బ్రహ్మోపాసన చేయుదున్. 15

(ప్రాణా నాయమ్య)

మం॥ *ఓం భూః ఓం భువః ఓగ్ం సువః
ఓం మహః ఓం జనః ఓం తపః
ఓగ్ం సత్యం 16

మం॥ ఓం తత్సవితు ర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి
ధియో యో నః ప్రచోదయాత్
ఓ మాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ
భూ ర్భువ స్సువ రోమ్. 17

మమోపాత్త దురిత క్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే శ్రీ మహావిష్ణో రాజ్ఞయా ప్రవర్తమానస్య

అద్య బ్రహ్మణః ద్వితీయపరార్థే శ్వేతవరాహ కల్పే వైవస్వత మన్వంతరే–కలియుగే–ప్రథమపాదే–జంబూద్వీపే భరతవర్షే భరత ఖండే మేరోర్దక్షిణదిగ్భాగే శ్రీశైలస్య–ఆగ్నేయ ప్రదేశే–నదీ 18

మధ్యదేశే–శోభనగృహే–సమస్తదేవతా బ్రాహ్మణసన్నిధౌ
అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన　　వత్సరే
అయనే　　ఋతౌ　　మాసే　　పక్షే　　తిథౌ
వాసరే　　శుభనక్షత్రే　　శుభయోగే　　శుభకరణే
ఏవంగుణ విశేషవిశిష్టాయాం　శుభతిథౌ　　శ్రీమాన్–గోత్రః–నామధేయ

---

* ఈ గాయత్రి మంత్రము ప్రాణాయామ పూర్వకముగఁ జేయ వలయును. ప్రాణాయామ మనఁగా రేచకము (32 మాత్రల కాలము గాలి విడచుట) కుంభకము (64 మాత్రలకాలము గాలి నిలుపుట) పూరకము (16 మాత్రలకాలము గాలి పీల్చుట) వీనితోఁ గూడినది అని వసిష్ఠుడు. (దీని వివరము. చూ. నా యోగతత్త్వ దర్శనము, (చూ. ప్రక్క పుట)

(ప్రాణాయామము చేసి)

మం. భూలోకము భువర్లోకము సువర్లోకము మహర్లోకము జనో
కము తపోలోకము సత్యలోకము ఇవి ఓంకార రూపమైనవి. 16

ం. మాకు బుద్ధుల్ ప్రసాదించు శ్రీసూర్య భగవానుని
యుత్తమంబైన యాతేజ మెదన్ ధ్యానింతు మెప్పుడున్.

నీరు తేజస్సు రసము అమృతములు ఓంకార రూపమైన బ్రహ్మము
ర్భువర్లోకములు ఓంకార రూపములు. 17

నేను జేసిన పాపము నశించుట ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీతికొఱకు
భము సుందరము నైన ముహూర్తమందు శ్రీ మహా విష్ణువు యొక్క
జ్ఞచే జరుగుచున్న నేఁటి బ్రహ్మ యొక్క రెండవ పదార్థమందు శ్వేత
రాహ కల్పమందు వైవస్వతమన్వంతరమందు కలియుగమున మొదటి
దమున జంబూ ద్వీపమున భరతవర్షమున భరతఖండమున మేరువునకు
క్షిణముగా శ్రీశైలముయొక్క ఆగ్నేయ ప్రదేశమున. 18

నదుల మధ్య–శుభగృహమందు–సమస్తమైన దేవతల బ్రాహ్మణుల
గ్గఱ నేటి వ్యవహారమందున్న చాంద్రమానమున వచ్చు.... సంవత్సర
ందు .... అయనమందు .... ఋతువున .... మాసమున .... పక్ష
మన .... తిథియందు ....వారమున .... శుభ నక్షత్రమున .... శుభ కర
మున ఇట్టి గుణ విశేషములతోఁ గూడిన .... శుభతిథియందు ... శ్రీమం
ంఁడను.... గోత్రుఁడను .... నామధేయుఁడను .... ధర్మపత్నితో 19

---

శ్రద్ధయా గాయంతం త్రాయతే ఇతి గాయత్రీ. శ్రద్ధతో ధ్యానించు
ానిని రక్షించునది గాయత్రి యని వ్యుత్పత్తి. ఎడమ ముక్కుతో గాలి
ల్చి గాయత్రీ మంత్రము పలుకుచు గాలి నిలిపి కుడిముక్కుతో గాలి
డువవలయును. ఈ ప్రాణాయామములో సుఖము కొఱకు ముక్కులు
ేళ్ళతో మూయుచు నుండవలయును.

ధర్మ పత్నీ సమేతోఽహం          ధర్మపత్నీ సమేతస్య మమోపాత్త 20
దురితక్షయ ద్వారా.

శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం ఆయుష్యాభి వృద్ధ్యర్థం అముకం కర్మ కరిష్యమాణ స్తదంగత్వేన తదాదౌ శుద్ధ్యర్థం వృద్ధ్యర్థం శాంత్యర్థ మభ్యుదయార్థంచ మహాజనై స్సహ స్వస్తి పుణ్యాహవాచనం 22
కరిష్యే.

ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం * శ్రీ మహాగణాధిపతి పూజాం కరిష్యే. తదంగ కలశారాధనం కరిష్యే.

(కలశం గంధపుష్పాక్షతై రభ్యర్చ్య)

శ్లో॥ కలశస్య ముఖే విష్ణుః, కంఠే రుద్రః సమాహితః
మూలే తత్ర స్థితో బ్రహ్మా, మధ్యే మాతృగణా స్స్మృతాః 23

శ్లో॥ కుక్షౌ తు సాగరాః సర్వే సప్తద్వీపా వసుంధరా
ఋగ్వేదోఽథ యజుర్వేద స్సామవేదో హ్యథర్వణః 24

శ్లో॥ అంగైశ్చ సహితాః సర్వే కలశాంబు సమాహితాః

మం॥ ఆకలశేషు ధావతి పవిత్రే పరిషిచ్యతే
ఉక్థైర్యజ్ఞేషు వర్ధతే. 25

మం॥ ఆపో వా ఇదగ్ం సర్వం విశ్వా భూతా న్యాపః,
ప్రాణా వా ఆపః పశవ ఆపోఽన్న మాపోఽమృత మాపః
సమ్రాడాపో విరాడాప స్స్వరాడాప శ్ఛందాగ్ం స్యాపో
జ్యోతీగ్ం ష్యాపో యజూగ్ం ష్యాప స్సత్య మాపః
సర్వా దేవతా ఆపో భూర్భువ స్సువ రాప ఓమ్. 26

---

* సర్వ ప్రపంచ గణములకు అధిపతి గాన గణాధిపతి యని పేరు. అనఁగాఁ బరమేశ్వరుఁ డనియును గ్రహింపవలయును.

డిన నేను .... ధర్మపత్నితోఁ గూడిన నా పాపములు పోవుట ద్వారా శ్రీ
మేశ్వర ప్రీతికొఱకు ఆయువు వర్ధిల్లుటకు ఈ కర్మను జేయఁబోవుచు
) కంగముగా మొదట శుద్ధికొఱకు వృద్ధికొఱకు శాంతికొఱకు అభ్యుద
ము కొఱకు మహా జనులతోఁ గూడ స్వస్తిపుణ్యాహ వాచనము
ుదును. 22

(పవిత్ర భావములను పంకల్పించుటచే దినము పవిత్రమగును.)

నిర్విఘ్నముగఁ గార్యము పూర్తియగుటకు మొదట శ్రీ*మహా
ధిపతి పూజను జేయుదును దానికంగమైన కలశమును ఆరాధింతును.
ంబును పుష్పములతోను అక్షతలతోడను పూజించి)

. చెంబుపైనుండె విష్ణువు, చెంబు మెడను రుద్రుఁడున్
చెంబు మొదట బ్రహ్మయున్, మధ్య మాతృగణాలును 23

. కుక్షిలో సర్వవారిధు, లేడుద్వీపాలు భూమియున్
ఋగ్వేద యజుర్వేదంబుల్, సామాధర్వణముల్ తగున్. 24

. వేదాంగంబులు గూడ నా, కలశాంబుల నిల్చెడున్.

మం॥ సోమలత కలశములలోనికి పరుగెత్తుకొని వచ్చుచున్నది.
కై పవిత్రములు తడుపఁబడుచున్నవి. అది స్తుతులచే యజ్ఞములలో
పొందుచున్నది. 25

మం ఇది యంతయు నీరే. సమస్త భూతములు నీళ్ళే. ప్రాణ
ు గూడ నీళ్ళే, పశువులు నీళ్ళే, అన్నము నీళ్ళే, అమృతము నీళ్ళే,
హ్మము నీళ్ళే, విరాట్టును నీళ్లే, స్వరాట్టును నీళ్లే, ఛందస్సులు
, జ్యోతిస్సులు నీళ్లే, యజుస్సులు నీళ్లే, సర్వము నీళ్ళే, సర్వ
తలు నీళ్ళే. భూర్భువస్సువర్లోకములు నీళ్ళే.

---

* శ్రీ మహా గణాధిపతిని మనస్సులో భావించుట ద్వారా మన
కు రప్పించి యింటికి వచ్చిన యుత్తముఁడైన యతిథికి సకలసేవలు
ునట్లు గణాధిపతికి పాద్యములు అర్ఘ్యాదులు సర్పింపఁ బడుచున్నవి
) గ్రహింపవలయును.

శ్లో॥ గంగేచ యమునే కృష్ణే, గోదావరి సరస్వతి
నర్మదే సింధు కావేరి, జలేఽస్మిన్ సన్నిధింకురు॥ 27

అయాం తు శ్రీ మహాగణాధిపతి పూజార్థం మమ దురితక్షయ కారకాః

(కలశోదకేన పూజా ద్రవ్యాణి సంప్రోక్ష్య దేవమాత్మానం చ సంప్రోక్ష్య) 28

మం॥ ఓం అనునీతే పునరస్మాస్తు చక్షుః పునః ప్రాణమిహ నో దేహిభాగమ్, జ్యోక్ప శ్యేమ సూర్యముచ్చరంత మనుమతే మృడయాన స్వస్తి. 29

మం॥ అమృతం వై ప్రాణా అమృత మాపః ప్రాణానేవ యథా స్థాన ముపహ్వయతే. 30

స్థిరో భవ వరదో భవ సుముఖో భవ
సుప్రసన్నో భవ, సుప్రసన్నాసనం కురు 31

మం॥ ఓం గణానాం త్వాగణపతిగ్ం హవామహే కవిం కవీనా ముపమశ్రవ స్తమమ్, జ్యేష్ఠ రాజం బ్రహ్మణాం బ్రహ్మణ స్పత ఆన శ్శృణ్వ న్నూతిభి స్సీద సాదనమ్. 32

శ్రీ మహా గణాధిపతయే నమః ధ్యాయామి తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి తన్నోదంతిః ప్రచోదయాత్, ఆవాహయామి సువర్ణ రత్న ఖచిత సింహాసనం సమర్పయామి, పాదయోః పాద్యం సమర్పయామి హస్తయో ర్ఘ్యం సమర్పయామి శుద్ధాచమనీయం సమర్పయామి. 33

గంగా! యమునా! కృష్ణా! గోదావరి! సరస్వతి!
నర్మదా! సింధు! కావేరీ! ఈ నీళ్ళ దయ చేయుమీ. 27

శ్రీ మహా గణాధిపతి పూజకొఱకు నా పాపమును నశింపఁజేయు
యై యా నదులు వచ్చుఁగాక.

(చెంబులోని నీటిని పూజాద్రవ్యములపైఁ జల్లి దేవుని తన్నుఁ జల్లుఁ
) 28

మం॥ ఓ ప్రాణదాయినీ! మాయందు దృష్టియుంచి యనుభవింప
 ప్రాణమును ధరింపుము. ఉదయించుచున్న సూర్యుని చాల
ము చూచెదము గాక. ఓ అనుమతీ దేవి నాశము లేనట్లు మమ్ము
పెట్టుము. 29

మం॥ ప్రాణములు అమృత స్వరూపమైనవి. ఉదకములు అమృత
రూపమైనవి. కనుక యజమానుఁడు ఈ ప్రాణములను దమ యథా
మునకై ఆహ్వానించుచున్నాఁడు. 30

స్థిరుఁడ వగుము, వరదాతవగుము, సుముఖుఁడవగుము. సుప్ర
ఁడ వగుము. స్థిరమైన మంచి యాసనమునఁ గూర్చుండుము. 31

మం॥ ఓ యధిపతీ! సర్వగణములకు పతివై, కవులకుఁ గవివై, నిరుప
డవై రాజాధిరాజువై యున్న నిన్ను ఆహ్వానించుచున్నాను. మా
లచే మా స్తుతులను వినుచు ఈ యాసనము నలంకరింపుము. 32

శ్రీ మహాగణాధిపతికి నమస్కారము, ధ్యానింతును, ఆ పురుషుని
ంకొందుము. వక్రమైన తొండము గలవానిని ధ్యానింతుము. మమ్ము
డు ప్రేరేపించుఁగాక. ఆహ్వానించుచున్నాను. రత్నములు పొదిగిన
రు సింహాసనము నర్పించుచున్నాను. పాదములకు గాళ్ళు కడుగు
ను అర్పించుచున్నాను. దోసిలియందు అర్ఘ్యమిచ్చు చున్నాను.
మనమునకు పరిశుద్ధమైన జలము నిచ్చుచున్నాను. 33

మం॥ ఓం ఆపో హి ష్ఠామయో భువ స్థాన ఊర్జే దధాతన మహేరణాయ చక్షసే.

మం॥ యోవః శివతమో రసః తస్య భాజయ తేహ నః ఉశతీరి మాతరః తస్మా అరంగమామ వో యస్య క్షయాయ జిన్వథ ఆపో జనయథా చ నః.

శ్రీ మహాగణాధిపతయే నమః శుద్ధోదక స్నానం సమర్పయామి స్నానానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి.

మం॥ ఓం అభివస్త్రా సువసనా న్యర్షాభిధేనూ స్సుదుఘాః పూయమానాః అభిచంద్రా వేనో హిరణ్యాభ్యశ్వాన్ రథి నో దే సోమ.

శ్రీ మహాగణాధిపతయే నమః వస్త్రయుగ్మం సమర్పయామి. త భావే వస్త్రార్థం అక్షతాన్ సమర్పయామి.

మం॥ యజ్ఞోపవీతం పరమం పవిత్రం,
ప్రజాపతే ర్యత్సహజం పురస్తాత్,
ఆయుష్య మగ్ర్యం ప్రతిముంచ శుభ్రం
యజ్ఞోపవీతం బలమస్తు తేజః.

తదభావే అక్షతాన్ సమర్పయామి. శ్రీ మహా గణాధిపతయే నమ యజ్ఞోపవీతం సమర్పయామి.

---

* గృహస్థు చేయు, సర్వ ధర్మ కార్యములు యజ్ఞములు. అం దీక్ష పూనుటకై ధరింపబడు మంత్రపూతమైన సూత్రము యజ్ఞోపవీతము అక్షతలు— ఆశీస్సులకు బాహ్య రూపములు.

జలములారా! సౌఖ్యము చేకూర్చుచుండ్రు గాక, మీ యన్నరస మనుభ వించుటకు రమ్యమౌ మీ గొప్ప దర్శన భాగ్యము పొందుటకును మమ్ము నిల్పుదురు గాక. 34

మం. ప్రేమగల తల్లులవలె మీరు కళ్యాణతమమైన మీ రస మున కిక్కడ మమ్ముఁ బాత్రులఁ జేయుఁడు. ఆ రసము పొందుటకు మిమ్ము మాటిమాటికిఁ జేరుచున్నాము. జలములారా! మమ్ము సంతాన (శక్తి) వంతులఁ జేయుఁడు. 35

శ్రీ మహా గణాధిపతికి నమస్కారము శుద్ధోదక స్నానమును సమర్పింతును. స్నానమైన పిదప ఆచమనము కొఱకు పరిశుద్ధమైన నీటిని సమర్పింతును. 36

మం॥ ఓ సోముఁడా! మాకు బాగుగా ధరింపఁదగిన వస్త్రము లిమ్ము. పవిత్రముచే శోధింపఁబడిన వాఁడవై మంచి పాలిచ్చు గోవుల నిమ్ము. మా పోషణకొఱకు ఆనందకరమైన ధనముల నిమ్ము. స్తుతింపఁ దగిన యో దేవా! మాకు రథములతో గూడిన గుఱ్ఱముల నిమ్ము. 37

శ్రీ మహాగణాధిపతికి నమస్కారము. రెండు వస్త్రములను సమర్పిం తును. అవి లేనిచో వస్త్రములకొఱకు అక్షతల నర్పింతును. 38

మం॥ * యజ్ఞోపవీతమతి పవిత్రంబు, అదిఁ బ్రజాపతి కది సహజ మయ్యె యజ్ఞోపవీత మాయుష్య మది తాల్చు

మతిశౌచబలము లతితేజ మిడుత. 39

అది లేనిచో అక్షతలను సమర్పింతును. శ్రీ మహా గణాధిపతికి నమ స్కారము. యజ్ఞోపవీతమును సమర్పింతును. 40

---

* నేనీ ధర్మయుక్తమైన యజ్ఞమును జేయుదును అను ప్రతిజ్ఞ తీసికొనుటకు బాహ్య చిహ్నముగా యజ్ఞోపవీతము ప్రతి ధర్మ కర్మ యందును ధరింపఁబడును అది మనుష్యునికి ఈ గణాధిపతికిని వలె సమ ర్పింపఁబడును.

మం॥ గంధ ద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీం ఈశ్వరీ సర్వ భూతానాంతామి హోపహ్వయే శ్రియమ్. 41

శ్రీ మహా గణాధిపతయే నమః * శ్రీగంధం సమర్పయామి. 42

మం॥ ఆయనే తే పరాయణే దూర్వా రోహంతు పుష్పిణీః హ్రదాశ్చ పుండరీకాణి సముద్రస్య గృహా ఇమే. 43

శ్రీ మహా గణాధిపతయే నమః గంధస్యోపరి అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి. పుష్పైః పూజయామి, ఓం సుముఖాయ నమః ఓం ఏకదంతాయ నమః ఓం కపిలాయ నమః ఓం గజ కర్ణాయ నమః ఓం గణాధిపాయ నమః ఓం ధూమ్రకేతవే నమః ఓం గణాధ్యక్షాయ నమః ఓం ఫాల చంద్రాయ నమః ఓం గజాననాయ నమః ఓం వక్రతుండాయ నమః ఓం శూర్పకర్ణాయ నమః ఓం హేరంబాయ నమః ఓం స్కంధ పూర్వజాయ నమః ఓం శ్రీ గణాధిపతయే నమః షోడశనామ పూజాం సమర్పయామి. 44

శ్లో॥ వనస్పత్యుద్భవైర్దివ్యైః, ర్నానాగంధై స్సుసంయుతః
ఆఘ్రేయ స్సర్వదేవానాం, ధూపోఽయం ప్రతిగృహ్యతాం.

శ్రీ మహా గణాధిపతయే నమః ధూప మాఘ్రాపయామి. 45

శ్లో॥ సాజ్యం త్రివర్తి సంయుక్తం, వహ్నినా యోజితం ప్రియం
గృహాణ మంగళం దీపం, త్రైలోక్యతిమిరాపహం. 46

---

* గంధము—మంచి వాసనము. ఇది పూసికొనుట అలంకారము. శుభము. అందుచే దేవత గంధము నందున్నదని చెప్పఁబడినది. ఇది శుభము, పరిమళ యుక్తము, ఫాలాదులకు ఆనందకరము.

మం॥ గంధమే ద్వారముగాఁ గల్గి, ఎదుర్కొనరాని ధ్యానాదు లచే నిత్యము పోషింపఁబడిన సమస్త ప్రాణుల కీశ్వరియైన సేవింపఁ దగిన దేవతను ఇందు ఆహ్వానించుచున్నాను. శ్రీ మహా గణాధిపతికి నమస్కారము. శుభమైన గంధము. సమర్పింతును. 41, 42

మం॥ నీ రాక పోకల మార్గమందు పువ్వులుగల దూర్వాంకురములు మొలుచుఁగాక. హ్రదములు తామరపువ్వులును ఉండుఁగాక. ఈ గృహములు సముద్రమునకు సంబంధించినవి. (కాన నశించిపోవునుగాక)

శ్రీ మహా గణాధిపతికి నమస్కారము. గంధముపైని అలంకారము కొఱకు అక్షతల నుంచెదను. పూలతో పూజింతును. ఓంకారమూర్తియగు సుముఖునకు నమస్కారము. ఓం ఏకదంతునికి నమస్కారము. ఓం కపిలునకు నమస్కారము. ఓం గజకర్ణునకు నమస్కారము. ఓం లంబోదరునకు నమస్కారము. ఓం వికటునకు నమస్కారము. ఓం విఘ్నరాజునకు నమస్కారము. ఓం గణాధిపునకు నమస్కారము. ఓం ధూమకేతునకు నమస్కారము. ఓం గణాధ్యక్షునకు నమస్కారము. ఓం ఫాలచంద్రునకు నమస్కారము. ఓం గజాననునకు నమస్కారము. ఓం వక్రతుండునకు నమస్కారము. ఓం చేట చెవులవానికి నమస్కారము. ఓం హేరంబునకు నమస్కారము. ఓం స్కందాగ్రజునకు నమస్కారము. శ్రీ గణాధిపతికి నమస్కారము. పదునాఱు పేర్లతోఁ గూడిన పూజను సమర్పింతును. 44

అను। వనస్పతిభవం బౌచు, దివ్యగంధంబు చిమ్మెడు

ధూపమెల్ల దేవతలకున్, అఘ్రాతింప గ్రహింపుమీ.

శ్రీ మహా గణాధిపతికి నమస్కారము. అగరువత్తి మొదలగు ధూపముల వాసన చూపుదును. 45

అను। నేతిలో నానవేసిన మూడువత్తులు గూడిన

త్రైలోక్యతమో హరం, బీ మంగళదీపమున్ గొను. 46

శ్లో॥ భక్త్యా దీపం ప్రయచ్ఛామి, దేవాయ పరమాత్మనే 47
త్రాహి మాం నరకా ద్ఘోరా, ద్దివ్యజ్యోతి ర్నమోఽస్తుతే.

శ్రీ మహా గణాధిపతయే నమః దీపం దర్శయామి. 48
ధూప దీపానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి.

(నైవేద్యం) 49

మం॥ ఓం భూర్భువ స్సువః, ఓం తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి, ధియో యో నః ప్రచోదయాత్॥ 50

మం॥ సత్యం త్వర్తేన (త్వా + ఋతేన) పరిషించామి
అమృతమస్తు అమృతోప స్తరణ మసి. 51

శ్రీ మహా గణాధిపతయే నమః నైవేద్యం సమర్పయామి. 52

మం॥ ఓం ప్రాణాయ స్వాహా ఓం అపానాయ స్వాహా,
ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా
ఓం సమానాయ స్వాహా. 53

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి.

మం॥ అమృతాఽపిధానమసి। 54

ఉత్తరాపోఽశనం సమర్పయామి హస్తౌ ప్రక్షాళయామి పాదౌ ప్రక్షాళయామి. 55

శుద్ధాచమనీయం సమర్పయామి. 56

శ్లో॥ పూగీఫలై స్సకర్పూరై, ర్నాగవల్లీ దళై ర్యుతం
ముక్తా చూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం॥
శ్రీ మహా గణాధిపతయే నమః 57

దేవుం డౌపరమాత్మకున్, భక్తితో దీప మిచ్చెదన్ 47
నరకంబును దాటింపు, మో దివ్యజ్యోతి మ్రొక్కెదన్.

శ్రీ మహాగణాధిపతికి నమస్కారము. దీపము చూపింతును. ధూపదీప 48
ముల తరువాత ఆచమనము కొఱకైన పరిశుద్ధికరమయిన నీటిని అర్పిం
తును. (గణాధిపతికి నివేదింపఁదగిన నైవేద్యము సిద్ధము చేయుము) 49

మం॥ భూర్భువస్సువర్లోకము లోంకార రూపమైనవి. మాకు బుద్ధుల్
ప్రసాదించు శ్రీ సూర్యభగవానుని యుత్తమం బైన యా తేజ మెదన్
ధ్యానింతు మెప్పుడున్. 50

మం॥ సత్యరూపమైన నిన్ను ఋత (ఆచరణ) రూపమైన యుదక
ముతోఁ బరిషేచనము చేయుచున్నాను. అమృతమగుఁగాక. ఓ యుద
కమా! నీవు అమృతత్వమున కాధారమైనదానవు. 51

శ్రీ మహాగణాధిపతికి నమస్కారము. నైవేద్యమును సమర్పించు
చున్నాను. 53

మం॥ ఓంకార రూపమైన ప్రాణవాయువున కిది యర్పింపఁబడును గాక. 52

ఓం అపాన వాయువునకు అర్పింపబడుగాక. ఓం వ్యానవాయువున
కర్పింపబడుగాక ఓం ఉదానవాయువునకు అర్పింపఁబడుగాక. ఓం సమాన
వాయువునకర్పింపఁబడుఁగాక. మధ్య మధ్య త్రాగుటకు నీరిచ్చెదను 54

మం॥ అమృతత్వమున కాధార మైనదానవు. 55

ఉత్తరాపోఽశనము — (చివర నీళ్ళ యాహారము) సమర్పింతును
చేతులు గడుగుచున్నాను. కాళ్ళు కడుగుచున్నాను. ఆచమనము కొఱకు పరి
శుద్ధమైన నీటిని సమర్పింతును. 56

అను. పోకలున్ కప్పురంబున్, గల తముల పాకులు ముత్తెపుం బొడి
చేర్చిన, తాంబూలము గ్రహింపుమీ. శ్రీమహాగణాధిపతికి నమస్కారము. 57

శ్లో॥ సుముఖ శ్చైకదంతశ్చ, కపిలో గజకర్ణకః॥
లంబోదర శ్చ వికటో, విఘ్నరాజో గణాధిపః॥ 58

శ్లో॥ ధూమకేతు ర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః
వక్రతుండ శ్శూర్పకర్ణో హేరంబ స్స్కందపూర్వజః 59

శ్లో॥ షోడ శైతాని నామాని. యః పఠే చ్ఛృణుయా దపి
విద్యారంభే వివాహే చ. ప్రవేశే నిర్గమేతదా 60

శ్లో॥ సంగ్రామే సర్వకార్యేషు। విఘ్న స్తస్య నజాయతే. 61
శ్రీమహాగణాధిపతయే నమః సువర్ణ మంత్రపుష్పం.
సమర్పయామి, ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి। 62

శ్లో॥ యానికాని చ పాపాని జన్మాంతర కృతాని చ
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే। 63

శ్లో॥ పాపోఽహం పాపకర్మాఽహం పాపాత్మా పాపసంభవః
త్రాహి మాం కృపయా దేవ, శరణాగత వత్సల! 64

శ్లో అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ.
తస్మా త్కారుణ్యభావేన రక్షరక్ష గణాధిప. 65

శ్లో॥ యస్య స్మృత్యా చ నామోక్త్యా తపః పూజాక్రియాదిషు
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే తమచ్యుతం. 66

శ్లో॥ మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం గణాధిప
యత్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తు తే। 67

। సుముఖుం డేకదంతుండు. కపిలగజకర్ణులు
లంబోదర వికటులు. విఘ్నరాజగణాధిపుల్, 58

॥ ధూమకేతు గణాధ్యక్షుల్, ఫాలచంద్ర గజాననుల్
వక్రతుండ శూర్పకర్ణుల్, హేరంబ స్కంద పూర్వజుల్. 59

॥ అను నీపదారు పేరు- లెవ్వండు చదువున్ వినున్
విద్యారంభమునన్ బెండ్లి గృహప్రవేశ నిర్గతిన్ 60

యుద్ధాల సర్వకార్యాలన్, వాని కుండవు విఘ్నముల్ 61

మహాగణాధిపతికి నమస్కారము, సువర్ణ మంత్రపుష్పమును సమర్పించి
ను ఆత్మప్రదక్షిణ నమస్కారములను జేయుదును, 62

॥ నేటియాయాయి పాపంబుల్, జన్మాంతరపుఁబాపముల్
ప్రదక్షిణపదాలతో, అవి యెల్ల నశించును. 63

పాపుండన్ పాపకర్ముండన్, పాపజన్ముఁడఁ బాపిని
దయతో దేవ! రక్షింపు, శరణాగత వత్సలా! 64

। వేఱే శరణంబు లేదు, నీవే శరణు నాకిలన్
కానఁ గారుణ్యదృష్టితో, ప్రోవు ప్రోవు గణాధిపా 65

। వేనిస్మృతిచే నామోక్తిన్ తపస్సులోఁ బూజలో
కల్గులోటెల్ల పూర్ణంబౌ, నట్టియచ్యుతు మ్రొక్కెదన్। 66

। నేను జేసిన పూజలో, మంత్రములోపఁన్ గ్రియన్
భక్తిం గాని గణాధిపా! లోటున్నన్ బూర్ణమయ్యెడున్ 67

యజమానః....

అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజయాభగవాన్
సర్వాత్మకః శ్రీగణాధిపతిస్సుప్రసన్నో వరదో భూత్వా
ఉత్తరే శుభకర్మ ణ్యవిఘ్న మస్త్వితి భవంతో బ్రువంతు  68

పురోహితాదయః—

ఉత్తరే శుభకర్మణి అవిఘ్న మస్తు।
శ్రీమహాగణాధిపతి ప్రసాదం శిరసా గృహ్ణామి.  69

మం॥ యజ్ఞేన యజ్ఞ మయజంత దేవాస్తాని ధర్మాణి
ప్రథమా న్యాసన్ తే హ నాకంమహిమాన స్సచంతే యత్రపూర్వే  70
సాధ్యా స్సంతి దేవాః

*మహాగణాధిపతిం యథాస్థాన ముద్వాసయామి.

శ్లో॥ వక్రతుండ మహాకాయ. సూర్యకోటి సమప్రభ
అవిఘ్నం కురు మే దేవ, సర్వకార్యేషు సర్వదా.।  71

ఓం తత్సత్

ఇది విఘ్నేశ్వరపూజ

((()))

పుణ్యాహవాచనం

మం॥ ఓం పుణ్యాహం దీర్ఘాయు రస్తు (శిరసి అభిమంత్ర్య)
శివా ఆప స్సంతు (కలశే ష్వభిమంత్ర్య) సౌమనస్య మస్తు
(హృదయేఽభిమృశ్య) అక్షతం చారిష్ట మస్తు (ఏవం త్రిః)  72

మం॥ ఓం అర్చత ప్రార్చత ప్రియ మేధాసో అర్చత
అర్చంతు పుత్రకా ఉత పుర న్నధృష్ణ్వర్చత అక్షతాః పాంతు.  73

మం॥ గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీం
ఈశ్వరీగ్ం సర్వభూతానాం తా మిహోపహ్వయే శ్రియం  74

---

*ఉద్వాసనము – పైకిఎత్తి తిరుగనుంచుట.

—

ృనావాహనాది షోడశోపచారపూజచేత సర్వాత్మకుఁడైన శ్రీగణాధిపతి సుప్రీతుఁడై పరదాతయై ముందు చేయఁ ఆవిఘ్నముగాఁజేయు మీరు ఆశీస్సులు పలుకుదురు గాక.

—

చేయఁబోవు శుభకర్మయందు విఘ్నము లేక పోవుఁగాక.
ప్రసాదమును శిరసా గ్రహింతును. 69
యజ్ఞముచేత యజ్ఞమును పూజించిరి. ఆ ధర్మములు
• ఎక్కడఁ ఖూర్వులైనసాధ్యులు దేవతలు ఉండిరో యా
సకులు పొందుదురు 70
పతిని యథాస్థానమందు ఉద్వాసనము చేయుదురు.
ండా ! మహాకాయా ! సూర్యకోటిసమ ప్రభా!
ర్యాల సర్వదా. దేవ! విఘ్నాలు ద్రోలుమీ॥ 71

ఓం తత్సత్.

ఇది విఘ్నేశ్వరుని పూజ.

— —

పుణ్యాహవాచనము

శుభమైన దినము. నాకు దీర్ఘాయువగుగాక (శిరమున
) నీళ్లు శుభప్రదము లగుఁగాక పాత్రలను నీటితో మం
వస్సు కలుగుఁగాక (హృదయమునమంత్రించి) అక్షయ
గాక. (ఇట్లుమూఁడుసార్లనవలెను) 72
ఁడు బాగుగా పూజింపఁడు ప్రియమేధగల యధ్వర్యు
పుఁడు పుత్రులు పూజింతురు గాక, ధీరపురుషునివలె
క్షతలు రక్షించుగాక. 73
ం ద్వారముగాఁ గల. ఎదుర్కొన రాని, ధ్యానాదులచే
ంచఁబడిన సమస్తప్రాణుల కీశ్వరియైన సేవింపఁదగిన
ఆహ్వానించుచున్నాను. 74

---

ఎ వెళ్లిపోవువరకు ఉపచారములు చేయునట్లు లోనికి వచ్చిన
చారములు చేసి సాగనంపవలెనని భావము.

గంధాః పాంతు.

మం॥ ఓం ఆయనే తే పరాయణే ధూర్వా రోహంతు పుష్పిణీః
హ్రిదాశ్చ పుండరీకాణి సముద్రస్య గృహా ఇమే 75

అక్షతాః పాంతు, ఆయుష్య మస్తు పుష్పాణి పాంతు సౌ మం
గళ్యం చాస్తు- తాంబూలాని పాంతు, ఐశ్వర్యమస్తు 76

దక్షిణాః పాంతు. బహుదేయ మస్తు. శ్వశ్శ్రియస
మస్తు ప్రజాపతిః ప్రియతాం శాంతి రస్తు. 77

యం కృత్వా సర్వ వేదయజ్ఞ క్రియాకరణ కర్మారంభా శ్శుభా
శ్శోభనాః ప్రవర్తంతే తమహ మోంకార మాదిం కృత్వా
భవద్భి రనుజ్ఞాతః పుణ్యం పుణ్యాహం వాచయిష్యే. వాచ్యతాం. 78

మం. భద్రం కర్ణేభి శ్శృణుయామ దేవాః భద్రం పశ్యే
మాక్షభి ర్యజత్రాః స్థిరై రంగై స్తుష్టువాంస
స్తనూభిః వ్యశేమ దేవ హితం యదాయుః. 79

మం॥ ద్రవిణోదా ద్రవిణస స్తు రస్త ద్రవిణోదా స్సనరస్య
ప్రయంసత్, ద్రవిణోదా వీరవతీ మిషం నః.
ద్రవిణోదా రాసతే దీర్ఘ మాయుః 80

మం॥ సవితా పశ్చాత్తాత్ సవితా పురస్తాత్ సవితోత్తరాత్
సవితాఽధరాత్ సవితా న స్సువతు సర్వతాతిం
సవితా నో రాసతాం దీర్ఘ మాయుః 81

మం॥ నవో నవో భవతి జాయమానో ఽహ్నాం కేతు
రుషసా మేత్యగ్రే, భాగం దేవేభ్యో విదధాత్యాయన్
ప్రచంద్రమా స్తరతి దీర్ఘమాయుః 82

గంధములు రక్షించుగాక.

మం॥ నీరాక పోకల మార్గమందు పువ్వులు గలదూర్వాంకురములు
లుచుఁగాక, హ్రదములలో తామరపువ్వులు ఉండు గాక. ఈ గృహ
లు సముద్రమునకు సంబంధించినవి. అక్షతలు రక్షించుఁగాక 75

ువగుఁ గాక, పువ్వులు రక్షించుఁగాక కళ్యాణ మగుఁ గాక. తాం
లములు రక్షించుఁ గాక. ఐశ్వర్యమగుఁ గాక 76

దక్షిణలు రక్షించుఁ గాక, దానము చేయఁదగినవి యెక్కువగానుండుఁ
క. శుభ మగు గాక ప్రజాపతి సంతోషించు గాక. శాంతి యగు గాక,
యోంకారమును పలికి సమస్త వేదములు యజ్ఞములు కర్మలు 77

శ్సాధనములు మొదలు పెట్టఁబడి శుభములై సుందరములై పరివర్తించు
న్నవో అట్టి యోంకారమును ఆదియందుఁబలికి మీయాజ్ఞ పొంది పవి
ఱ్రండనై పుణ్యాహమంత్రమును జదివింతును. 78

చివింపఁ బడుఁ గాక.

ం॥ ఓ దేవతలారా! చెవులచే శుభమును విందుము. పూజనీయులారా!
న్నలచే శుభమును జూతుము, స్థిరమైన యంగములచేతను దేహముల
తను స్తోత్రములు చేయుచు దేవతలిచ్చిన యాయువును పొందుదుము.
ం॥ ధనము నిచ్చెడి యో యగ్నీ! చర మగుధనము మాకిచ్చెదవు
క, ధనము నిచ్చెడి యోయగ్నీ! స్థిర ధనమును గొంత మాకిచ్చెదవు
క. ఓధనదాతా! మా యాహారము వీరపుత్రుల నిచ్చునది యగుఁ
క: ధనదాతా! దీర్ఘాయు విచ్చెదవు గాక, 80

ం పడమరయందున్న సూర్యుఁడు ఉత్తరమందున్న సూర్యుఁడు
క్షిణమందున్న సూర్యుఁడు మాకు సర్వాభీష్టముల నిచ్చుఁ గాక.
ూర్యుఁడు దీర్ఘాయు విచ్చుఁగాక. 81

ం. సూర్యుడు కొత్త క్రొత్తగాఁబుట్టుచున్నాఁడయి పగళ్ళకు ప్రాతఃకాల
ులకు ముందు జండాగా అగుచున్నాఁడు. దేవతకుభాగమును ఇచ్చు
న్నాఁడు. పచ్చుచు ఆ చంద్రుఁడు మాకుదీర్ఘాయు విచ్చుఁగాక. 82

మం॥ అవ ఉ-ధంతు జీవసే దీర్ఘాయుత్వాయ వర్చసే

మం॥ యస్త్వా హృదా కీరిణా మన్యమానోఽ మర్త్యంమర్త్యోజోహవీమి
జాతవేదో యశో అస్మాసు ధేహి ప్రజాభి రగ్నే అమృతత్వమశ్యామ్

మం॥ యస్మైత్వగ్ంసుకృతే జాతవేదోఉలోక మగ్నే కృణవస్యోన
అశ్వినగ్ం సపుత్రిణం వీరవంతంగోమంతగ్ం రయింనశతే స్వ

మం॥ సం త్వా సించామి యజుషా ప్రజా మాయు ర్ధనంచ.
(దక్షిణం కలశ మాదాయ పాత్రికలశే కించి త్కించి
దుదకం నినయతి) దీర్ఘ మాయు రస్తు.

యజమానః:- మన స్సమాధీయతామ్ పురోహితాదయసమాహితమనసస
యజమానః:- ప్రసీదంతు భవంతః. పురోహితాదయః :- ప్రసన్నాస్స

శాంతి రస్తు పుష్టి రస్తు తుష్టి రస్తు వృద్ధి రస్తు అవిఘ్న
ఆయుష్య మస్తు ఆరోగ్య మస్తు స్వస్తి శివం కర్మాఽస్తు కర్మసమృద్ధి
పుత్రసమృద్ధి రస్తు వేదసమృద్ధి రస్తు శాస్త్రసమృద్ధిరస్తు ధనధాన్యసమ
రస్తు ఇష్టసంపదరస్తు

ఈశాన్యాం బహి ర్దేశే అరిష్ట నిరసన మస్తు (కలశానా మీశాన్య
ఉధకం సించేత్) యత్పాపం తత్ప్రతిహత మస్తు యచ్ఛ్రేయ స్త
శుక్రాంగారక బుధ బృహస్పతి శనైశ్చర రాహు కేతు సోమ
తాదిత్యపురోగా స్సర్వే గ్రహాః ప్రీయంతాం. తిథికరణ ము హూ
జన్మనక్షత్ర దిగ్దేవతాః ప్రీయంతాం.

నైరృత్యాం దిశి ఉదకం సించేత్.

శామ్యంతు ఘోరాణి శామ్యంతు పాపాని శామ్యంతు ఈతయః
వృష్టి అనావృష్టి ర్మూషికాః శలభాశ్శుకాః పక్షిణ్యాసన్నాశ్చ రాజానః

మం। జీవితము కొఱకును దీర్ఘాయువు కొఱకును వర్చస్సు కొఱకును నీరు మమ్ముఁ దడుపు గాక. 83

మం। స్తుతించు స్వభావము గల మనస్సుతో నేమ మరణము లేని నిన్నుఁ దలఁచుచు బిలుచుచున్నాను. ఓ యగ్నీ! మాకుఁ గీర్తి నిమ్ము ముందుముందుసంతానముతో అమృతత్వ మొందెదను. 84

మం। ఓ యగ్నీ! నీవు సత్కర్మ లాచరించెడి యే యజమానునకు సుఖప్రద మగులోకమును గూర్చుచున్నావో యతఁడు చాలగుణములు వీరపుత్రులు గోవులు గలధనమును శుభమును పొందుఁగాక. 85

మం। ఓ జలమా నిన్ను యజస్సుచేఁ దడుపుచున్నాము సంతానము ఆయువు ధనము నిమ్ము (దక్షిణదిక్కునఁగల పాత్రను దీసికొనితూర్పునఁటల పాత్ర యందుఁ గొంచెము కొంచెముగ నీరుపోయుము.) దీర్ఘాయు వగుఁగాక. 86

యజమానుఁడు:- మీమనస్సు సమాధానపడుఁగాక।

పురోహితాదులు:- శాంతమనస్కుల మైతిమి

యజమానుఁడు- మీరు అనుగ్రహింతురుగాక.

పురోహితాదులు!- ప్రసన్నుల మైతిమి. శాంతి యగుఁగాక 87

పుష్టి యగుఁగాక. తుష్టి యగుఁగాక. వృద్ధి యగుఁగాక. అవిఘ్న మగుఁగాక. ఆయు వగుఁగాక. ఆరోగ్య మగుఁగాక. శుభము మంగళము నైనకర్మ యగుఁగాక. కర్మసమృద్ధి యగుఁగాక. పుత్రసమృద్ధి యగుఁగాక. వేదసమృద్ధి యగుఁగాక. శాస్త్రసమృద్ధి యగుఁగాక. ధనధాన్యసమృద్ధి యగుఁగాక. 88

ఈశాన్యదిక్కున బాహ్యప్రదేశమందు అశుభము నివర్తించుఁగాక (పాత్రలకు ఈశాన్యదిక్కున నీళ్లుచల్లవలెను) పాపము ప్రతిహతమగుఁగాక. శుభమగుఁగాక. శుక్రుడు అంగారకుఁ బుధుఁడు బృహస్పతి శని రాహువు కేతువు చంద్రులతోఁ గూడి సూర్యాదిగ్రహములు ప్రీతిపొందుఁ గాక. తిథికరణ ముహూర్త జన్మనక్షత్ర దేవతలు ప్రీతిపొందుదురుగాక. 89

నైరృతిదిక్కున నీళ్లుచల్లవలెను.

ఘోరకృత్యములు శాంతించుఁగాక. పాపములు శాంతించుఁ గాక. ఈతిబాధలు శాంతించుఁగాక. (అతివృష్టి అనావృష్టి ఎలుకలు

రాజానః షడేతే ఋతయః స్మృతాః (ప్రథమ కలశే) శుభాని వర్ధంతా
శివాఋతవ స్సంతు శివా ఓషధయ స్సంతు. శివా వనస్పతయః సం
అహోరాత్రే శివేస్యాతాం ఉత్తరే శుభకర్మ ణ్యవిఘ్న మస్తు ఉత్తరో
మహాభివృద్ధి రస్తు ఉత్తరోత్తరా శ్శుభాః క్రియాః సంపద్యం తాం అగ్ని
పురోగా విశ్వేదేవాశ్చ ప్రీయంతాం మాహేశ్వరీ పురోగాః మాతరః ప్రియ
తాం ఇంద్రపురోగాః ప్రియంతాం వశిష్ఠపురోగాః ఋషిగణాః ప్రీయ
తాం. శ్రీవిష్ణుపురోగాః సర్వేదేవాః ప్రీయంతాం ఆదిత్య పురోగాః సర్వే
గ్రహాః ప్రీయంతాం, ఋషయ శ్ఛందాగ్ం స్యాచార్యావేదా యః
దక్షిణాశ్చ ప్రీయంతాం. బ్రహ్మచ బ్రాహ్మశ్చ ప్రియంతాం శ్రద్ధా మే
ప్రియేతాం ప్రీయతాం భగవన్నారాయణః ప్రీయతాం భగవాన్ మః
సేనః ప్రీయతాం భగవాన్ ప్రపితామహః సత్యా ఏతా ఆశిషః సంత
పుణ్యాహకాలా వాచ్యంతామ్

మం॥ ఉద్గా తేవ శకునే సామ గాయసి బ్రహ్మపుత్ర ఇవ సవనేషు శ
ససి వృషేవ వాజీ శిశుమతీ రపీత్యా సర్వతో శ్శకునే భద్రమ
వదవిశ్వతో న్న శ్శకునే పుణ్య మావద

మం॥ యాజ్యయా యజతీ ప్రతిర్త్వై యాజ్యాప్రత్యేణ లక్ష్మీః పుణ్యా మే
తల్లక్ష్మీం సంభావయతి పుణ్యాం
లక్ష్మీం సంస్కురుతే

మిడతలు చిలకలు రాజులు దగ్గరగానుండుట. (మొదటి పాత్రయందు నీరు పోయుచు) శుభములు వర్ధిల్లుఁగాక. ఋతువులు శుభము లగుఁగాక. ఓషధులు శుభప్రదము లగుఁగాక. వనస్పతులు శుభకరము లగుఁగాక. 90

అహోరాత్రములు శుభకరము లగుఁగాక. ముందు ముందు శుభ కర్మయందు అవిఘ్నమగుఁగాక. ముందుముందు మహాభివృద్ధి యగుఁగాక ముందు ముందుశుభక్రియలు వర్ధిల్లుఁగాక అగ్ని మొదలైన విశ్వేదేవతలు సంతోషింతురుగాక. పార్వతి మొదలైన తల్లులు సంతోషింతురుగాక. ఇంద్రుఁడు మొదలైన దేవతలు సంతోషింతురుగాక. వసిష్ఠుఁడు మొదలైన ఋషులు సంతోషింతురుగాక. శ్రీవిష్ణువు మొదలైన సర్వదేవతలు సంతోషింతురుగాక. సూర్యుఁడు మొదలైన సర్వగ్రహములు సంతోషింతురుగాక. ఋషులు ఛందస్సులు ఆచార్యులు వేదములు యజ్ఞములు దక్షిణలును సంతోషించుఁగాక. బ్రహ్మమును బ్రాహ్మణులును సంతోషింతురుగాక. శ్రద్ధయు మేధయును సంతోషించుఁగాక. భగవంతుఁడైన నారాయణుడు సంతోషించుఁగాక. భగవంతుఁడైన మహాసేనుఁడు సంతోషించుఁగాక. భగవంతుఁడైన బ్రహ్మ సంతోషించుఁగాక. భగవంతుడైన ప్రపితామహుఁడు సంతోషించుఁగాక. ఈ ఆశీస్సులు సత్యములగుగాక! పుణ్యాహకాలములు చదువబడుఁగాక 91

మం॥ ఓ పక్షీ; ఉద్గాతవలె సామగానము చేయుచున్నావు. బ్రహ్మపుత్రుని వలె యజ్ఞములందు ప్రశంసించు చున్నావు. ఓపక్షీ! ఆడుగుఱ్ఱముల కెదురుగా వచ్చిన బలిష్ఠమైన గుఱ్ఱమువలె మాకెల్లచోట్ల శుభము పలుకుచు అన్నిచోట్ల పుణ్యము పలుకుము. 92

మం॥ యాజ్య యనుమంత్రముచేత హోమము చేయుచున్నాఁడు. యాజ్య యనగా దానము. పుణ్యమే సంపద. పుణ్యమునే లక్ష్మిగా సంభావించు చున్నాఁడు. పుణ్యమైన లక్ష్మిని సంస్కరించుచున్నాఁడు. 93

మం। యత్పుణ్యం నక్షత్రం సైతి. యావతి తత్ర సూర్యో గచ్ఛేత్
యత్ర జఘన్యం పశ్యేత్. తావతి కుర్వీత, యత్కారీ స్యాత్.
తాని వా ఏతాని యమనక్షత్రాణి. యాన్యేవ దేవనక్షత్రాణి,
తేషు కుర్వీత. యత్కారీ స్యాత్. పుణ్యాహ ఏవ కురుతే. 9

యజమానః :- ఓం పుణ్యాహం భవంతో బ్రువంతు.
పురోహితాదయః :- ఓంపుణ్యాహం (త్రివారం) 9

మం। స్వస్తయే వాయు ముపబ్రువామహై సోమమ్. స్వస్తి భువనస్య
యస్పతిః బృహస్పతిం సర్వగణం స్వస్తయే. స్వస్తయ ఆదిత్యాసో
భవంతు నః. 9

మం। ఆదిత్య ఉదయనీయః పథ్యాయై స్వస్త్యై పరియంతి పథ్యాం స్వస్తి
మభ్యుద్యంతి స్వస్త్యై వేతః ప్రయంతి స్వస్త్యుద్యంతి స్వస్త్యు
ద్యంతి. 9

మం। స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః
స్వస్తి న స్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు. 9

మం॥ ఉషః కాలమందు పుణ్యమైన నక్షత్రమును నిశ్చయించుకొనవలెను. సూర్యుఁ డుదయించి నప్పుడు పురుషుఁడు నక్షత్రమును కనుఁ గొని ఎప్పుడు సూర్యుడు పశ్చిమాభిముఖుఁడై పోవునో అప్పుడునక్షత్రమును వెనుకటి ప్రదేశముగా తూర్పునఁ జూచి అంతకాలమున తాను జేయవలసిన కర్మలు చేయవలెను. అదిపుణ్యాహమే యగును, ఆయుము నక్షత్రములివే. ఇవే దేవనక్షత్రములు. తాను జేయవలసిన కర్మలను ఆ నక్షత్రములందుఁ జేయవలెను. అపుడు పుణ్యాహ మందేకర్మలుచేసినవాఁ డగును. 94

యజమానుఁడు :-

ఓంపుణ్యాహ మగుఁగాక మీరు పలుకుదురుగాక.

పురోహితాదులు :-

ఓం పుణ్యాహ మగుఁగాక (ఇట్లు మూఁడుసార్లు పలుకనలెను) 95

మం॥ శుభము కోఱకు వాయువును స్తోత్రము చేయుదుము. భువనపాలకుఁ డగుసోముని స్తోత్రము చేయుదము. సమస్త దేవగణములోఁ గూడిన బృహస్పతిని స్తోత్రము చేయుదము. అదితిపుత్రులు మాకు శుభము గూర్తురుగాక. 96

ఉదయనీయము యను యష్టికి అదితి దేవత. ఈయిష్టియందు పథ్యాస్వస్తి యనుదేవతతో ప్రారంభించు చున్నారు. పథ్యాస్వస్తి యనుదేవతను అంతమందే చేయుచున్నారు. ఇందువలన ప్రయాణమై క్షేమమును పొందుచున్నారు. 97

అధిక స్తోత్రములు గల ఇంద్రుడు మాకుక్షేమము కలుగఁజేయు గాక. సర్వము తెలిసిన పోషకుఁడగు దేవుఁడు మాకు శుభమిచ్చుగాక అడ్డులేని యాయుధముగల గరుత్మంతుఁడు మాకు శుభమిచ్చుఁగాక బృహస్పతి మాకు శుభమిచ్చుఁగాక. 98

మం॥ అష్టౌ దేవా వసవ స్సోమ్యాసః చతస్రో దేవీ రజరాః శ్రవిష్ఠాః. తే
యజ్ఞం పాంతు రజసః పరస్తాత్ సంవత్సరీణ మమృతగ్ం స్వస్తి. 99

యజమానః :-

మహ్యం సహకుటుంబాయ శుద్ధి వద్ధ్యభ్యుదయ కర్మణి మహాజనాన్నమ
స్కుర్వాణా యాశీర్వచన మపేక్షమాణా యాయుష్మతే స్వస్తి భవంతో
బ్రువంతు. 100

పురోహితాదయః :-

ఆయుష్మతే స్వస్తి. (ఏవం త్రిః)

యజమానః :-

ఓగ్ం స్వస్తి భవంతో బ్రువంతు.

పురోహితః :- ఓగ్ంస్వస్తి 101

మం॥ ఋధ్యామ స్తోమం సనయామ వాజమానో మంత్రం సరథే
హోపయాతమ్ యశో న పక్వం మధు గోష్వంతరాభూతాంశో

అశ్వినోః కామమప్రాః. 102

మం॥ సర్వా మృద్ధి మృధ్నుయామితి తంవై తేజసైవ పురస్తా త్సర్వ
భవ చ్ఛందోభి రత్యతోక్షరై రుపరిష్టా ద్గాయత్ర్యా సర్వతోద్వాదశాహం
పరిభూయా త్వత్వా మృద్ధి మార్ధ్నో త్సర్వామృద్ధి మృధ్నోతి య ఏవం
వేద.

రమణీయస్వరూపము గల వసువు లెనమండుగురును. ప్రకాశించు చున్నట్టియు ముసలితనము లేనట్టియు ధనిష్ఠా నక్షత్రదేవతలు నల్వురును. రజోగుణయుక్త మనుష్యలోకమును దాటిన పైవారందఱును మా యజ్ఞమును రక్షింతురుగాక. నేను సంవత్సర దేవతా సంబంధమయిన అమృత లోకమును క్షేమముగా పొందుదును. 99

యజమానుఁడు—

కుటుంబముతోఁ గూడినట్టియు శుద్ధికై వృద్ధికై యభ్యుదయము గూర్చుటకై మహాజనులకు నమస్కరించునట్టియు, ఆశీస్సులను గోరునట్టి యాయుష్మంతుఁడ వగు నాకై శుభమగుఁగాక యని మీరు పలుకుదురు గాక. 100

పురోహితాదులు :-

ఆయుష్మంతునికి స్వస్తియగుఁగాక. (ఇట్లు మూడుసార్లు)

యజమానుఁడు:-

ఓం మీరు శుభము పలుకుదురుగాక!

పురోహితాదులు :-

ఓం స్వస్తి యగుఁగాక! 101

ఓ దేవతలారా! స్తుతిని వృద్ధిపొందిఁచెదము. మీకు హవిస్సు సమర్పింతుము. మీ రొకే రథము నందెక్కి ఈకర్మయందు మాస్తుతిని వినుటకు రండు. కాచిన గోవుపాలతోఁ గూడిన మధురమైన యన్నము భుజించుటకు రండు. భూతాంశుడను ఋషి అశ్వినీ దేవతల కోరికలను నిండించెను. 102

మం॥ సమస్త సంపదలను పొందుదునుగాక యని కోరువాఁడు ముందు భాగము తేజస్సుచేతను, మధ్యభాగము ఛందస్సులచేతను, పైభాగము అక్షర రూపము చేతను అన్నివైపుల గాయత్రిచేతను ఆధ్యాత్మశాహమను యజ్ఞమును చుట్టి సర్వసంపదలను పొందెను. ఎవడిట్లు తెలిసికొనెనో వాడు సర్వ సమృద్ధిని పొందును. 103

మం॥ ఋధ్యాస్మ హవ్యై ర్నమ సోపసద్య మిత్రం దేవం మిత్ర ధేయం నో అస్తు అనూరాధాన్ హవిషా వర్ధయంతః శతంజీవేమ శరద స్సవీరాః 104

మం॥ త్రీణి త్రీణి వై దేవానా మృద్ధాని త్రీణి ఛందాగ్ంసి త్రీణిసవనాని త్రయ ఇమే లోకాః ఋధ్యామేవ తద్వీర్యఏషు లోకేషు ప్రతితిష్ఠతిః

వామదక్షిణ హస్తాభ్యాం దక్షిణో త్తరకలశౌ యుగవ గ్గృహీత్వా

యజమానః !- ఋద్ధిం భవంతో బ్రువంతు.

పురోహితాదయః :- ఋధ్యతామ్. ఋద్ధిస్సమృద్ధిః. (పుణ్యాహసముద్ధృత్య) స్వస్తిపుణ్యాహసమృద్ధి రస్తు. వర్షశతసంపూర్ణ మస్తు. గోత్రాభివృద్ధి రస్తు. శాంతిః పుష్టి స్తుష్టి శ్చాస్తు. శుభగ్ం శుభమస్తు పునరపి గోబ్రా హ్మణేభ్య శ్శుభం భవతు. సర్వ సంపదస్తు

(అభ్యుదకం నిక్షిప్య)

మం॥ శుచీ వో హవ్యా మరుత శ్శుచీనాగ్ం శ్శుచిగ్ం హినో మ్యధ్వ రగ్ం శుచిభ్యః ఋతేన సత్య మృతసాప ఆయన్ఛుచిజన్మాన శ్శుచయః పావకాః. 106

మం॥ అగ్నే శ్శుచివ్రతతను శ్శుచి ర్విప్ర శ్శుచిః కవిః శుచీ రోచోత ఆహుతః 107

మం॥ ఉదగ్నే శుచయ స్తవ శుక్రా భ్రాజంత ఈరతే. తవజ్యోతీగ్ం ష్యర్చయః 108

మం॥ మిత్రుఁడగు సూర్యభగవానుని నమస్కారముల చేతను హవిస్సుల చేతను సేవించి సమృద్ధి పొందుచున్నాము. ఆ మిత్రుని శ్రేయస్సు మాకు కలుగు గాక. అనురాధా నక్షత్ర దేవతలను హవిస్సుచే వర్ధిల్లచేయుచు వీరులగు పుత్రులతో గూడ నూఱు వత్సరములు జీవించెదము. 104

మం॥ గాయత్రి, త్రిష్టుప్, జగతి అను మూడు ఛందస్సులును ప్రాతస్సవన, మధ్యందిన సవన, తృతీయసవనము అను మూడు సవనములును స్వర్గమర్త్యపాతాళము లను మూడులోకములును దేవతలకు సమృద్ధికరమైన వస్తువులు. మూడు తెల్ల తెల్లనిరేఖలతోనున్న శలతీ మృగరోగములచే కేశవనము చేయదగిన జనుడు సమృద్ధియందును పరాక్రమమునందు ఈమూడులోకములను ప్రతిష్ఠ పొందుచున్నాడు.

(ఎడమ కుడిచేతులతో దక్షిణోత్తర కలశములను ఒక్కసారిగా గ్రహించి)

యజమానుడు:- సమృద్ధిని మీరు పలుకుదురుగాక.

పురోహి:- సమృద్ధియగుగాక. సమృద్ధియగుగాక. (ముఖముతో సమముగా పైకెత్తి). శుభమగుగాక. పుణ్యాహ సమృద్ధియగుగాక. నూఱేండ్లు పూర్తియగుగాక. గోత్రాభివృద్ధియగుగాక, శాంతియును పుష్టియును అగుగాక, మిగుల శుభమగుగాక మరల గోబ్రాహ్మణులకు శుభమగుగాక, సర్వసంపదలగుగాక.

(ఇట్లని యుదకము క్రిందనుంచి)

మం॥ ఓ మరుత్తులారా! మీకు పరిశుద్ధమైన హవిస్సులిచ్చుచున్నాను. పరిశుద్ధులైన మరుత్తులకు హింసా రహితమగు కర్మను సంపాదించుచున్నాను. యజ్ఞనిర్వాహకులును పరిశుద్ధులును ఇతరులను పవిత్రము చేయు మరుత్తులు, యజ్ఞముచేత సత్యఫలమును పొందింప బడిరి.

మం॥ మిక్కిలి పరిశుద్ధమైన వ్రతముగల, పరిశుద్ధుడైన విప్రరూపుడైన ఋషియు కవియునగు వహ్ని ఆహుతులను పొంది ప్రకాశించుచున్నాడు.

మం॥ ఓ యగ్నీ! పరిశుద్ధమైన నీ తేజస్సులు పైకి వెడలుచున్నవి. పూజించు జనులు నీజ్యోతిస్సులను పొందుదురు. 108

మం। వితోయతోన్వింద్రం స్తవామ శుద్ధం శుద్ధేన సామ్నా శుద్ధై రుక్థై ర్వావృద్ధ్వాంసం శుద్ధ ఆశీర్వాం మమత్తు. 109

మం। ఇంద్రశుద్ధో న అగహి శుద్ధ శ్శుద్ధాభి రూతిభిః శుద్ధోరయిం నిధారయ శుదో మమది సోమ్యః। 110

మం। ఇంద్రశుద్ధో హినో రయిమ్ శుద్ధో రత్నాని దాశుషే శుద్ధో వృత్రాణి జిఘ్నసే శుద్ధో వాజం పిషానసి. 111

మం। బ్రాహ్మణే ష్వమృతగ్ం హితమ్. తేన దేవాః పవిత్రేణ ఆత్మానం పునతే సదాః తేన సహస్ర ధారేణ పావమాన్యః పునంతు మా ప్రాజాపత్యం పవిత్రమ్। శతోద్యామగ్ం హిరణ్యయమ్. 112

తేన బ్రహ్మ వినోవయమ్ పూతం బ్రహ్మపునీ మహే, ఇంద్రస్సు నీతి పహ మా పునాతు. సోమ స్స్వస్త్యావరుణ స్సమీచ్యా, యమో రాజా ప్రమృణాభిః పునాతు మా। జాతవేదా మోర్జయంత్యా పునాతు. 113

(ఇతి మార్జనం కృత్వా)

ఓ మునులారా! మీరు శీఘ్రముగా ఇంద్రుని పొందుడు, పరి
సోమముతోను శుద్ధమైన స్తోత్రముతోను శుద్ధుఁడైన యింద్రుని
ము. వర్ధిల్లుచున్న యింద్రుని శుద్ధమైన సంబంధముగల సోమము
) సంతోషపెట్టుగాక. 109

ఓ యింద్రుడా శుద్ధుడవైన నీవు మాదగ్గఱకు రమ్ము. పరి శుద్ధమైన
లతో శుద్ధుడవగుము, శుద్ధుడవై ధనము నిమ్ము, శుద్ధుడవై సోమ
నకు అర్హుడవై సంతసింపుము. 110

ఓ యింద్రుడా! శుద్ధుడవైన నీవు మాకు ధనమిమ్ము, శుద్ధు
నీవు హవిస్సర్పించెడు యజమానునకు రత్నములిమ్ము. శుద్ధుడ
వు విఘ్నకారులగు శత్రువులను పోగొట్టుచున్నావు. విఘ్నకారులగు
లను జంపు పాపము మాసామములచే పోవగా శుద్ధుడవై నీవు
అన్నము ఇప్పింప గోరుచున్నావు. 111

బ్రహ్మ అనగా వేదము దెలిసిన బ్రాహ్మణులందు అమృతము నుంచ
దేవతలు ఏపవిత్రముచే ఎల్లపుడు తమదేహము సుపవిత్ర
కొనుచున్నారో ఆసాధనముచేత పవమాన సంబంధములైన
నన్ను పవిత్రము చేయుగాక. 112

ాపము ప్రజాపతి సంబంధమైనది. నూఱు నాడులకు స్థానమైనదర్భ
ిడినది పాపముపోగొట్టు బంగారముచేనిర్మింపబడినది. అపవిత్రము
హ్మవిదులమైన మేముఅదివఱకే పవిత్రమైన బ్రహ్మమును తుతియు
స్తమొనర్చుచున్నాము. ఇంద్రుడు (సునీతిదేవతతో) మంచి ఫలము
ేవతతోగూడ నన్నుపవిత్రుని జేయుగాక. సోముడు(స్వస్తిదేవతతో)
దేవతతో గూడ నన్ను గాపాడుగాక. వరుణుడు (సమీచీదేవతతో)
ంరాలగు దేవతతో గూడ యముడు మృత్యు దేవతతోగూడ నన్ను
గాక. అన్నము (ఊర్జయంతీ దేవతతో) పాలు మొదలగువానిని
ందించు దేవతతో గూడ నన్ను గాపాడుగాక. 113

(అని మార్జనముచేసి)

మం|  ప్రాచ్యాం దిశి దేవా ఋత్విజో మార్జయంతామ్ దక్షిణాయాండిశి మాసాః పితరో మార్జయంతామ్ ప్రతీచ్యాం దిశి గృహాః పశవో మార్జయంతామ్. ఉదీచాం దిశ్యాప ఓషధయో వనస్పతయో మార్జయంతామ్ ఊర్ధ్వాయాం దిశి యజ్ఞః సంవత్సరో యజ్ఞపతి ర్మార్జయంతామ్  114

ఏతేభ్యోబ్రాహ్మణేభ్యో నానాగోత్రేభ్యో నానా నామధేయశ్రీ లక్ష్మీనారాయణో మామ హేశ్వరాది త్యాది నవగ్రహ స్వరూపేభ్య శ్రీనారాయణోమా మహేశ్వరాది త్యాది నవగ్రహ ప్రీత్యర్థం స్వస్తి పుణ్యాహవాచనమంత్ర జపదక్షిణాం మనసోత్సాహ పరిమిత హిరణ్యం తుభ్య మహం సంప్రదదే న మమ.  115

మం|  వాస్తోష్పతే ప్రతిజానీ హ్యస్మాన్ త్స్వావేశో అనమీవో(నీరోగ) భవానః యత్వే మహే ప్రతి తన్నో జుషస్వ శంన ఏధి ద్విపదే శం చతుష్పదే.  116

మం|  వాస్తోష్పతేశ గ్మయాసగ్ం సదా తే న క్షీమ హిరణ్యయా గాతుమత్యా భవః క్షేమ ఉతయోగ వరం నోయూయం పాత స్వస్తిభి స్సదానః.  117

మం॥ తూర్పుదిక్కున ఋత్విక్స్వరూపులైన దేవతలు నన్ను పవిత్రుని జేయుదురుగాక. పడమర దిక్కున మానాభిమానులగు పితృదేవతలు నన్ను పవిత్రుని జేయుదురుగాక. పడమర దిక్కున గృహాభిమానులగు పశ్వభిమానులగు దేవతలు నన్ను పవిత్రుని జేయుదురుగాక. ఉత్తరపు దిక్కున. జలదేవతలును ఓషధీ దేవతలును నన్ను పవిత్రుని జేయుదురు. గాక. పై దిక్కున సంవత్సరాభిమానియగు దేవతయు యజ్ఞదేవతయును నన్ను పవిత్రుని జేయునుగాక. 114

మం॥ నానాగోత్రములు గలవారును, వివిధనామములు గలవారును శ్రీ లక్ష్మీనారాయణ పార్వతీ పరమేశ్వరుల సూర్యుడు మొదలైన నవగ్రహముల స్వరూపముగల వారును అయిన యీబ్రాహ్మణులకు శుభమైన పుణ్యాహవాచన మంత్ర జపదక్షిణను మనస్సుతో నాయుత్సాహమునకు అనుగుణముగా హిరణ్యమును ఇచ్చెదము. ఇది తిరిగి నేము పుచ్చుకొనము. 115

మం॥ గృహరక్షకుడగు నోదేవా! నీవు మమ్ములను నీవారినిగా దెలిసికొనుము. మాకు మంచి నివాసము ఇచ్చువాడవై యీ యింటరోగము లేకుండను జేయుదువుగాక, నిన్ను యాచించెడి ధనమును మాకిమ్ము. మా పుత్ర పౌత్రులకు సుఖమిమ్ము, మా చతుష్పాజ్జంతువులను ఆవు మొదలగువానికి సుఖము గూర్చుము. 116

మం॥ ఓగృహ రక్షక దేవత! సుఖము గూర్చు రమనీయమైన ధనము గల నాచేత పొందదగిన స్థానములో మేము చేరుచున్నాము. మా క్షేమమందును యోగమందును సమర్థుడవగు నీవు మాయొక్క శ్రేష్ఠమగు ధనమును గాపాడుము. నీవెప్పుడు మమ్ము శుభములతో గాపాడుము. 117

మం॥ అమీ (రోగ) వహ్నా వాస్తోష్పతే విశ్వా రూపాణ్యావిశన్. సఖా సుశేవ ఏధి నః॥ శుభగ్ంశుభమ్. 118

మం॥ స్వస్త్య యనం తార్క్ష్యమరిష్టనేమిం మహద్భూతం వాయసం దేవతానామ్ అసురఘ్నం మింద్రసఖం సమత్సు బృహద్యశోనావ మివారుహేమ 119

మం॥ అంహో ముచ మాంగిరసం గయంచ స్వస్త్యాత్రేయం మనసా చ తార్క్ష్యమ్ ప్రయతపాణి శ్శరణం ప్రపద్యే స్వస్తి సంబాధే స్వభయం నో అస్తు॥ శుభగ్ం శుభమ్.

ఓం తత్సత్

పుణ్యాహ వాచనం సమాప్తం

— ం —

# ప్రాయశ్చిత్తం

ఆశేషేహ పరిష న్మదీయాం విజ్ఞాపనా మవధార్య మయా సమర్పితాం ఇమాం పరిషద్దక్షిణాం యథోక్త దక్షిణా మివస్వీకృత్య మమ కుమారస్య జన్మాభ్యాసాది(జన్మప్రభృతి) చౌలోపనయనపర్యంతం మధ్యేసంభావి తానాం పాపానాం సవర్ణాసవర్ణఘాతిని జనయిత్రీ పరిష్పృత్యనేక స్తన్యపాన నిజస్తన్య పాన సజాతీయ విజాతీయ సహచర క్రీడాసల్లాప సంస్పర్శన-తిష్ఠన్మూత్ర పురీషోత్సర్జనాదీనాం తత్తత్కాలే శౌచాభావ ప్రభృతీనాం సర్వేషాం దోషాణామపనోదనార్థం పూర్వ పూర్వ కర్మాతి క్రమదోష నిర్హరణార్థం ఉత్తరోత్తర కర్మద్విజాధికార యోగ్యతాఫల సిద్ధ్యర్థం చతుర్వింశత్య

హరక్షక దేవతా! రోగములను పోగొట్టి నీవు సర్వరూపము
మాకు సఖుడవై సుఖమిచ్చువాడవు కమ్ము. శుభము
గాక. 118

ములకు స్థానమును, గొప్పవాడును, దేవతలలో పక్షి రూపు
ములలో రాక్షసుల జంపు నట్టియు, ఇంద్రమిత్రుడును, అరి
గొట్టు వట్టియు తార్క్ష్యుని సేవించుచు గొప్ప కీర్తిని నావనువలె
న్నాము. 119

ము విడిపించునట్టి యంగిరుని కొడుకైన గయుని, అత్రే
శుని అంజలి బద్ధుడవై మనసుచే శరణు పొందు చున్నాను
ములందు నిర్భయత్వమును శుభమును అగుగాక. శుభము
120

ఓం తత్సత్.

ఇది పుణ్యాహవాచనము.

— ౦ —

# ప్రాయశ్చిత్తము

యీ యాశేష పరిషత్తు నా మనవిని అవధరించి నాచే
వ పరిషద్దక్షిణను యథోక్త దక్షిణగా స్వీకరించి నా
న్మ మొదలు చౌలోప నయనముల వఱకు సంభవించిన పాప
సవర్ణలగు పెంపుడు తల్లుల యనేక స్తన్యపానములు తల్లి
లు సజాతీయ విజాతీయ సహచరులతో క్రీడాసల్లాపములు
ంచుండి మూత్రము విడచుట మలవిసర్జన చేయుట మొద
హా కాలములందు శౌచము లేకుండుట మొదలగు సర్వ
పుటకొఱకు పూర్వ పూర్వకర్మలను అతిక్రమించు దోష
టకొఱకు ఉత్తరోత్తర కర్మ ద్విజాధికార యోగ్యతా

క్షరమంత్రోచ్చారణ ద్విజాశ్రమాధి కారయోగ్యతా ఫలసిద్ధ్యర్థం శ్రీలక్ష్మీ నారాయణ ముద్దిశ్య .... ప్రీత్యర్థం ఇమాం సౌవర్ణీం శాస్త్రీయాం పరిషద్దక్షిణాం యథోక్త దక్షిణామివ స్వీకృత్య . . . మా మనుగృహ్ణంతు భవంతః అస్యకుమారస్య . . . గోత్రోద్భవస్య . . . నామధేయస్య। దంతజనన ప్రభృత్యుపనయన శుభలగ్న పర్యంతం సంభావితేభ్యః పాపేభ్యోఽయం కుమారోముక్తో భూయాత్ విముక్తో భూయాత్। ఉపనయానాది కార సిద్ధిరస్త్వితి భవంతో బ్రువందు॥ ఉపనయనాధికార సిద్ధిరస్తు.

# అథ ఉపనయనమ్

ఆచార్యః:-

ఏతావత్కాలమనాశ్రమిణోఽస్య కుమార స్యాశ్రమాధికార సిద్ధ్యర్థ్య మధ్యయన సంపాదనార్థ మాయుస్తేజో యశశ్శ్రీ పుష్టి కామ్యాభి వృద్ధ్యర్థం సాంగోపాంగం సకల వేదాధ్యయ నాధ్యాపన తత్ప్రతిపాదనార్థం చతుర్వింశత్యక్షర మంత్రోచారణద్విజాశ్రమాధికారయోగ్యతా సిద్ధ్యర్థం ఇమం కుమారం . . . గోత్రం . . . శర్మాణం కుమారముపనేష్యే (ఇతి సంకల్ప్య) ఉపనయనం వసంతే అగ్నిం ప్రతిష్ఠాప్య కౌపీనాచ్ఛన్నం కృతశౌచం కుమారం దక్షిత ఉపవేశ్య స్వయ ముత్తరత ఆసీనః (ప్రాణానాయమ్య) ఓంభూః ఓంభువః ఓంసువః ఓంమహః ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి యోధియో నః ప్రచోదయాత్ ।శుభతిథౌ మమ కుమారస్యాయుష్యాభివృద్ధ్యర్థం ఉపనయనాంగత్వేన కర్మాదౌరక్షార్థం రక్షాబంధనం కరిష్యే. రక్షాబంధ దేవతాభ్యో నమః॥ ధ్యానావాహనాది షోడశోపచార పూజాం సమర్పయామి.

...ణము సిద్ధించుటకొఱకు శ్రీలక్ష్మీనారాయణుల నుద్దేశించి ప్రీతికొఱకు ...ంగారు శాస్త్రీయ పరిషద్దక్షిణను యథోక్త దక్షిణగా స్వీకరించి నన్ను మీరు ...ను గ్రహింతురుగాక కుమారునికి గోత్రమందుపుట్టిన . . . పేరుగల పండ్లు ...చ్చినది మొదలు ఉపనయన శుభలగ్నము దాక సంభవించిన పాప ...ములనుండి ఈ కుమారుఁడు ముక్తుఁడగుగాక. ఉపనయనాధికారసిద్ధి ...యగుఁగాకయని మీరు పలుకుదురుగాక. ఉపనయనాధికార సిద్ధి యగుగాక.

# ఉపనయనము

ఆచార్యుఁడు:-

ఇంతకాలము వఱకు ఏయాశ్రమమును లేని యీ బాలునికి ఆశ్రమ ...ప్వీకారము చేయు నధికారము సిద్ధించుటకు విద్యను సంపాదించుటకు ఆయువు, తేజస్సు, కీర్తి, సిరి, పుష్టి మొదలగు కోరికలభివృద్ధి పొందుటకు ...ఆంగములు ఉపాంగములతో గూడిన వేదములను చదువుటకు చదివించు ...టకు ఆయా సంగతులను బోధించుటకు ఇరవైనాలుగక్షరముల మంత్రము ...పలుకుటకు, ద్విజాశ్రమాధికార యోగ్యతసిద్ధించుటకు ఈ బాలుని . . . గోత్రుని . . . శర్మను ఈ బాలుని (గురువుపక్షమున) నా(బ్రహ్మ)దగ్గఱకుఁ ...జేర్పుదును. (అని సంకల్పించి) వసంతఋతువులో అగ్నిప్రతిష్ఠచేసి ఉప ...నయనము చేయవలయును. కౌపీనము ధరించి శౌచకర్మ యాచరించిన కుమారునిఁ గుడిప్రక్కనఁ గూర్చుండఁబెట్టి తాను తండ్రి ఉత్తరముగఁ గూర్చుండి ప్రాణాయామము చేసి ఓంభూః . . . (అని జపించి) శుభ ...తిథియందు తండ్రి:- నా కుమారునికి ఆయువు అభివృద్ధియగుటకు ఉప ...నయనమున కంగముగాఁ గర్మలకు మొదట రక్షణకోసము రక్షాబంధనము కట్టుదును. రక్షాబంధన దేవతలకు నమస్కారము, ధ్యానము అవాహనము మొదలగు షోడశోపచారములతో పూజింతును.

మం। విశ్వేత్తా తే సవనేషు ప్రవాచ్యా యాచకర్థ మఘవన్నిందర్ సున్వతే। పారావతం యత్పురుసంభృతం వస్వపావృణోశ్న రతా యర్షిషి బంధనే రక్షా బంధ ముహూర్త స్సుముహూర్తోఽస్తు (ప్రాణానాయమ్య) మమోపాత్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే శ్రీ మహావిష్ణో రాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయపరార్ధే శ్వేతవరాహ కల్పే . . . వైవస్వత మన్వంతరే . . .కలి యుగే . . . ప్రథమపాదే . . . జంబూద్వీపే భరతవర్షే— భరతఖండే. . . మేరోర్దక్షిణ దిగ్భాగే. . . శ్రీశైలస్య. . . ఆగ్నేయప్రదేశే కృష్ణా కావేర్యోః మధ్య దేశే శోభనగృహే సమస్తదేవతా బ్రాహ్మణ సన్నిధౌ. . . అస్మిన్వర్త మాన వ్యావహారిక చాంద్రమానేన . . . సంవత్సరే. . . అయనే. . . ఋతౌ ....మాసే....పక్షే... తిథౌ.... వాసరే.... శుభ నక్షత్రే.... శుభయోగే.... శుభ కరణ ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ మమకుమారస్యాయుష్యాభి వృద్ధ్యర్థం శ్రౌతస్మార్త నిత్యకర్మానుష్ఠాన యోగ్యతా సిద్ధ్యర్థం పరమ పవిత్ర యజ్ఞోపవీత ధారణం కరిష్యే। యజ్ఞోపవీత దేవతాభ్యో నమః ధ్యానావాహనాది షోడశోపచార పూజాం సమర్పయామి నుజనాయజ్ఞోప వీతం స్పృశేయః (ఆచమ్య) కేశవాయ నమః . . శ్రీకృష్ణాయ నమః.

ఓ యింద్రుడా! నీవు యజ్ఞములందు సోమరస మిచ్చెడి యజమాని కొఱకు ఏకర్మలు చేసితివో ఆ కర్మలు చెప్పఁదగినవి. అంతము లేని పరావత్తు అను పేరుగల శత్రువునకు సంబంధిన ధనమును శరభుడు పేరుగల ఋషికొఱకు అధికముగా సంపాదించునట్లు చేసితివి ఈ రక్షధన ముహూర్తము శుభముహూర్తమగుఁగాక.

ప్రాణాయామము చేసి నా పాపమును నశింపఁజేయుట మూలమున పరమేశ్వర ప్రీతికొఱకు శుభమైన చక్కని ముహూర్తమందు శ్రీమహావిష్ణువుయొక్క యాజ్ఞచేఁ బ్రవర్తించుచున్న యిప్పటి బ్రహ్మయొక్క రెండవ పరార్ధమందు శ్వేతవరాహ కల్పమందు వైవస్వతమన్వంతరమందు కలియుగమున మొదటిపాదములో జంబూ ద్వీపమున భరతవర్షమున భరతఖండమున మేరు పర్వతముయొక్క దక్షిణదిగ్భాగమందు శ్రీశైలము .... దిక్కున .... నదులమధ్యప్రదేశమున శుభమైన యింటిలో సమస్త దేవతా బ్రాహ్మణుల దగ్గఱ, ఇప్పుడు జరుగుచున్న వ్యవహారమునున్న చాంద్రమానముచే వచ్చిన సంవత్సరమున ... అయనమందు ఋతువులలో .... మాసములో పక్షమున ... తిథినాఁడు రోజులు .... శుభనక్షత్రమందు .... శుభయోగమందు .... శుభకరణమువందు ఇట్టి గుణ విశేషములతోఁ గూడిన శుభతిథియందు నాకుమారునకు ఆయురభివృద్ధి కొఱకు శ్రౌత స్మార్త నిత్యకర్మలను జేయు యోగ్యత సిద్ధించుటకుఁ బరమ పవిత్రమైన యజ్ఞోపవీతమును ధరించెదను. యజ్ఞోపవీత దేవతలకు నమస్కారము, ధ్యానము, ఆవాహనము, మొదలగు షోడశోపచార పూజలను సమర్పింతును. (సజ్జనులు యజ్ఞోపవీతమును ముట్టుకొనవలయును.) (ఆచమనము చేసి) కేశవునకు నమస్కారము. శ్రీకృష్ణునకు నమస్కారము.

మం॥ యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతే ర్యత్సహజం పురస్తాత్,
ఆయుష్య మగ్ర్యం ప్రతి ముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః.

(పునరాచమ్య) కేశవాయ నమః. శ్రీకృష్ణాయ నమః యజ్ఞోపవీత ధారణ ముహూర్తస్సుముహూర్తోఽస్తు, అథ నాందీసమారాధనం కుర్యాత్ ఆచమ్య. ప్రీత్యర్థం మమ కుమార స్యాయుష్యాభివృద్ధ్యర్థం ఉపనయ నాంగభూతం నాందీశోభన దేవతా ప్రీత్యర్థం నాందీసమారాధనం కరిష్యే తదంగత్వేన బ్రాహ్మణపూజాం కరిష్యే. శ్రీమహావిష్ణు స్వరూపస్య బ్రాహ్మణస్య ఇద మాసనం సుఖాసనం ఇద పాద్యం సుపాద్యం.

శ్లో॥ నమో స్త్వనంతాయ సహస్రమూర్తయే
సహస్ర పాదాక్షి శిరోరు బాహవే
సహస్ర నామ్నే పురుషాయ శాశ్వతే
సహస్రకోటీ యుగధారిణే నమః

శ్రీమహావిష్ణో రాజ్ఞయా ... ... అయం వో గంధః సుగంధః గంధ ద్వారాం ... శోభనమస్తు. వస్త్రాదికందద్యాత్. ఏవం బ్రాహ్మణాన్ సంపూజ్య, నాందీ శోభనదేవతా స్వరూపా బ్రాహ్మణాః అమృతమస్తు అమృతోపస్తరణమసి. క్షితత్ఫలం నా ది శోభన దేవతాస్సు ప్రీతా... భవంతు.

శ్లో॥ కుమారభుక్తి కాలేతు గాయత్రీంసమ్ముదీరయన్
ఆచార్యస్స్వయ మేవాన్నం ప్రోక్షయేదితి శౌనకః॥

కం॥ యజ్ఞోపవీత మతిపవిత్రంబు, ఆదిఁ బ్రజాపతికదిసహజ మయ్యె,
యజ్ఞోపవీత మాయుష్య మదిదాల్చ మతిశౌచబలము లతితేజ మిడుత.
తిరిగిఆచమనముచేసి) కేశవునకు నమస్కారము .... శ్రీకృష్ణునికి
నమస్కారము. యజ్ఞోపవీతము ధరించు ముహూర్తము శుభ ముహూర
మగుఁగాక.

పిదప నాందీ సమారాధనము చేయవలెను. అచమనము చేసి ...
ప్రీతికొఱకు నా కుమారుని యాయువు వృద్ధిపొందుటకొఱకు ఉపనయనమున
అంగమైన నాందీ సమారాధనమును నాఁదీ శోభన దేవతల ప్రీతికొఱకు
యుదును. దానికంగముగా బ్రాహ్మణులను పూజింతును. శ్రీమహావిష్ణు
స్వరూపుఁడైన బ్రాహ్మణునకు ఆసన మిదిగో! ఇదిగో పాద్యము!

ఉ. దండము నీ కనంతునకు దండము నీకు సహస్రమూర్తికిన్
దండము వేలచేతులు పదాలు కనుల్ తల లుండువానికిన్
దండ మనంతనామునకు దండము శాశ్వతుఁ డైనవానికిన్
దండము వేలకోట్లు యుగధర్మములన్ ధరియించువానికిన్.

శ్రీమహావిష్ణువుయొక్క యాజ్ఞచే .... ఇదిగో మీకు గంధము
123
సుగంధ మిదిగో .... గంధమే.

వస్త్రాదులను ఈయవలయును. ఇట్లు బ్రాహ్మణులను పూజించి
నాందీశోభన దేవతా స్వరూపు లగు బ్రాహ్మణులారా! (మాకు) అమృత
మగుఁగాక. అమృతమున కాధారమైనదానవు ... ఏత్ఫలము ...
నాందీశోభనదేవతలు సుప్రీతులై వరమిచ్చు వారగుదురుగాక, (కుమారుని
యజన సమయమందు గాయత్రిని జపించుచు అచార్యుండు స్వయముగానే
న్నను వర్ధింపవలెనని శౌనకుఁడు చెప్పెను.

# క్షారలవణావర భోజనం

వటు రక్షార లవణం సహాప్రాణాహుతి ముత్తమం ఏకో భుంజీత హితో వ్రతే వ్రత మపీడయన్‌। అర్వాఙ్మంత్ర క్రియాయాయాశ్చ మాతాచ సహభోజనం సహశబ్దస్తు శాస్త్రార్థ మేకపఙ్క్తౌ తు భోజనం. మాత్రాసహకుమారంభోజయేత్ (ఆచమ్య) పరిషేచ నాపోశన ప్రాణాహుతి సహితం క్షారలవణ వర్జం కుమారం భోజయిత్వా (లఘుభోజనం) (స్నాత్వా ఆచమ్య) కుమారస్య శరీరశుద్ధ్యర్థ్య కర్మణః పుణ్యాహం కుర్యాత్, ఓం కర్మణః పుణ్యాహం భవంతో బ్రువంత్విత్యాది పత్నీ మార్జనాంతాం కుర్యాత్.

# ఆయుర్వృద్ధ్యై కేశవపనం

ఉష్ణేనవాయువితియజుషాః- (ఉష్ణాశ్శీతాస్స్వ్వతఅపఆనీయ)

మం। ఉష్ణేన వాయుహుదకేనే హ్యదితిః కేశాన్ వపతు (ఉష్ణోదకంనినీయా (అవఉంథం త్వితి కుమారస్య శిర ఉనత్తి.) 12

మం। అప ఉందంతు జీవసే దీర్ఘాయుత్వాయ వర్చసే జోక్చసూర్యం దృశే, (యేనావపదితి చతసృభిః ప్రతిమంత్రం ప్రదక్షిణం పతిదిశం వపతి

# కారము ఉప్పు లేనిభో జనము

వటువు కారము ఉప్పువిడిచి ప్రాణాహుతులతో పాటు ఉత్తమమైన వాహారమును, ఒక్కఁడేయుండి ఈ వ్రతమందు వ్రతభంగము లేకుండ ంత్రకర్మల దగ్గరగా తల్లితోపాటు ఏకపంక్తిలోఁ కూర్చుండిఁ భుజింపవల యును. (అని శాస్త్రము) తల్లిపంక్తిలో కుమారుని భుజింప జేయవల యును. (ఆచమనముచేసి పరిషేచనము, ఆపోఽశనము ప్రాణాహుతులతో టు ఉప్పుకారములు లేకుండ కుమారుని భోజనము చేయించి) (స్వల్పభోజ ము) స్నానము చేసి ఆచమనము చేసి కుమారుని శరీరపరిశుద్ధికై కర్మ లనఁ బుణ్యమైన రోజును చేయవలయును. (వటువులతో భోజనము ట్టించునాచారము కుమారునికి ఉప్పుకారము మాన్పించునలవాటు చేయిం టకే.) ఓం, కర్మవలనఁ బుణ్యమైనరోజు అయినది గాన అట్లు మీరుపల దురుగాక మొదలగునవి భార్యస్నానము వఱకు చేయవలయును.

# ఆయువు వృద్ధికొరకు కేశ వపనము

ఈ క్రింది యజుర్మంత్రముతో (గోరువెచ్చని పరిశుద్ధమైన నీరుతెచ్చి)

౧౦। ఓవాయువా! ఉష్ణోదకముతో రమ్ము. అదితి దేవతకేశ వపనము య్యుఁగాక. (ఉష్ణోదకము తెచ్చి) (ఆప ఉందంతు అను మంత్రముచే మారుని శిరస్సును తడుపును.)

౧౧। దీర్ఘాయువైన జీవనముకొఱకు తేజస్సుకొఱకు దీర్ఘకాలము సూర్యుని ంచుటకొఱకును ఉదకములు కుమారుని శిరస్సును దడుపును గాక. (యేనా పత్ అనునాలగింటిచె ప్రతి మంత్రమును ప్రతిదిక్కును కేశవ పనము య్యును.)

మం॥ యేనావపత్సవితా క్షురేణ సోమస్యరాజ్ఞో వరుణస్య విద్వాన్
తేన బ్రహ్మణో౽వపత్తేదమస్యాయుష్మాన్ జరదష్టిర్యథాసదయం
నారాయణశర్మా (ఇతిపూర్వతో వపతి) తాన్‌కేశాన్ శకృత్పిండే
నిధాయ, అపఉపస్పృశ్య, త్రీన్‌త్రీన్ దర్భానంతర్ధాయ యత్క్షురేణే
ప్రథమం వసంతంఆచార్యంమాతా అను మంత్రయతే. 12

మం॥ యత్క్షురేణ ఆర్చయ తానుపేశశా వస్త్రావపిసికేశాన్, శుంధి శిర
మాఽస్యాయుః ప్రమోషీః, తేనతే వపామి నారాయణశర్మన్. 12

మం॥ యేనపూషాబృహస్పతే రగ్నే రిందస్య చాఽయుషే అవ వ
తేనాస్యాయుషే వపసౌశ్లోక్యాయ స్వస్తయే (ఇతి దక్షిణతోవపతి
తాన్కేశాన్‌శకృత్పిండే నిధాయ అప ఉప స్పృశ్య పునస్త్రీన్‌త్రీ
దర్భా నంతర్ధాయ. 1

మం॥ యేన భూయ శ్చరాత్యయం జ్యోక్చ పశ్యాతి సూర్యం తేన
స్యాయుషేవప సౌశ్లో క్యాయ స్వస్తయే ఇతి పశ్చిమ తోవప
తాన్కేశాన్ శకృత్పిండే నిధాయ అపఉపస్పృశ్యపున స్త్రీన్‌త్రీ
దర్భానంతర్ధాయ 1

మం॥ యేనపూషా బృహస్పతే రగ్నేరింద్రస్య చాయుషేఽవపత్ తేన
వపామి నారాయణ శర్మన్నాయుషా వర్చసా యథా జ్యోక్సుమ
ఆసాః (ఇత్యుత్తరతోవపతి) తాన్కేశాన్ శకృత్పిండేనిధాయ అ
ఉపస్పృశ్య. (ఉప్త్వాయ కేశాని ఔదుంబరమూలే దర్భస్త‍ంబే
నిదధాతి.) 1

ఏకత్తిచే విద్వాంసుడైన సూర్యుఁడు) సోముని రాజైన వరుణునికి పనము చేసెనో దానిచే ఓ బ్రాహ్మణులారా! ఈ యాయుష్మంతుడైన యణశర్మ జీర్ణాశనుఁడై అగునో అవిధముగా ఈబాలుని కేశములను ర్తి కొఱకు శుభము కొఱకు వపనము చేసెదను. (అని తూర్పువైపున ము చేయును.) ఆ కేశములను మట్టిప్రమిదయుంచి, నీరుముట్టుకొని ు దర్భలను వాటిపై గప్పి యత్ క్షురేణ యనుమంత్రముచే వపనము ు అచార్యుని అనుసరించి తల్లి అను మంత్రించును.

ఎప్పుడైతే నీవు వాడియైన యందమైన కత్తితో కేశములను వప చేయుచున్నావో అప్పుడు శిరస్సును శుద్ధము చేయును, ఇతని యువు తగ్గింప కుండువుగాక. ఓనారాయణశర్మా దినితో నీ కేశములు ము చేయుదును. 127

దేనిచే సూర్యుడు బృహస్పతికి, అగ్నికి, ఇంద్రునికిని అయువు వపనముచేసెనో దానిచే ఈతని యాయువు కొఱకు, సత్కీర్తి కొఱకు ము కొఱకు వపనము చేసెదను. (అని దక్షిణమున వపనము ును. ఆ కేశములను మట్టి ప్రమిదయందు ఉంచి, నీరు స్పృశించి మూడు దర్భలను వాటిమీఁదఁగప్పి. 128

- ఏ కర్మచేఁ దిరిగి చరించునో దీర్ఘకాల మితడు సూర్యునిచూచునో చే ఈతని యాయువుకొఱకు సత్కీర్తి కొఱకు, శుభముకొఱకు కేశ ను వపనము చేయుదును. (అని పడమరగా వపనముచేయును. శములను మట్టి ప్రమిదయందుంచి నీరుస్పృశించి తిరిగి మూఁడు డు దర్భలను వాటిమీదఁగప్పి. 129

- దేనిచే సూర్యుఁడు బృహస్పతికి. అగ్నికి. ఇంద్రునికిని అయువు వపనము చేసెనో దానిచే ఈతని యాయువు కొఱకు సత్కీర్తి కొఱకు ము కొఱకు వపనము చేసెను. దానిచే నేను ఓ నారాయణశర్మా! వప చేయుదును. ఆయువు చేతను వర్చస్సు చేతను దీర్ఘకాలము ు మనస్సుగల వాఁడవగుము (అనియుత్తరముగా వపనము చేయును శములను మట్టి ప్రమిద యందుంచి నీరు స్పృశించి ఉప్త్వాయకేశాన్ మంత్రముచే ఓదుంబర మూలమందుఁగాని, దర్భస్తంభ మందుఁ ఉంచుచున్నాఁడు.) 130

మం॥ ఉప్త్వాయ కేశాన్ వరుణస్య రాజ్ఞో బృహస్పతి స్సవితా సోమో
అగ్నిః తేభ్యో నిధానం బహుధాఽన్వ విందన్నంతరా ద్యావా
పృథివీ అపస్స్వః 131

# వపనానంతరస్నానం

క్షురం ప్రక్షాళ్య నిదధాతి అథకుమారం స్నపయిత్వా స్నాత మగ్నే
రపసమాధానాది పాత్ర ప్రయోగకాలే 132

శ్లో॥ పాత్ర ప్రయోగే తు కుశాంబు కూర్చ
వస్త్రాశ్మ దండాజిన మేఖలాశ్చ
ద్రైవాని పాత్రాణి నియుజ్య పశ్చా
ద్యుంజీత చామూని సహోవనేతా, 133

అగ్ని మిధ్వా। ఓం భూర్భువస్సువరోమ్. చత్వారిశృంగా ........
షట్పాత్రి ప్రయోగం కుర్యాత్। ఇంద్రాయేదం. ఏకం ద్వే-

త్రీణి. చత్వారి అగ్నయే స్వాహా ఉత్తరార్ధ పూర్వార్థే అగ్నయ
ఇదం ఏకం ద్వే త్రీణి చత్వారి.

సోమాయ స్వాహా. తతః కుమారమాయుర్ధా ఇతిపాలశీం సమిధ
ముత్తర యాऽऽధాప్య 134

మం॥ ఆయుర్ధా "దేవజరసం" గృణానో ఘృతప్రతీకో ఘృతపృష్ఠోనా
అఘ్నే ఘృతం పిబ న్నమృతం చారుగవ్యం పితేవ పుత్రం జరసే
నయేమమమ్ అధేహి అగ్నయ ఇదం.

ః:- బృహస్పతియు, సవితయు సోముడును, అగ్నియు రాజైన
ని యొక్క కేశములను వపనము చేసి భూమ్యాకాశముల మధ్యను
క్షమందును, స్వర్గమందును, వారి వారి నిధులను అనేక విధములుగా 131
రి.

# వపనము పిదప స్నానము

(కత్తిని కడిగియుంచును, పిదపకుమారుని స్నానము చేయించి
మః చేసిన యా కుమారుని అగ్ని యొక్క యుపసమావధాన పాత్రి
గ కాలమందు— పాత్రప్రయోగమునందు దర్భలు, నీళ్లు కూర్చలు
, దండము, చర్మము, మేఖలలును, నియోగించిన పిదప ఈ దైవత
లను ఉపనయనము చేయించువాఁడు కూర్చవలయును.

(అగ్నివి మండించి) ఓం భూర్భువస్సువ్రర్లోవకములు ఓం కార రూప
నవి నాలుగు కొమ్ములు................

అనిషట్ప్రాత్ర ప్రయోగమును చేయవలయును. అఘారావాఘార
అని దర్శపూర్ణమాసల యందువలె ........... ....

ఇది యింద్రుని కొఱకు ఒకటి, రెండు, మూడు, నాలుగు (అగ్నయే
) అగ్ని కొఱకు బాగుగా హోమము చేయబడుఁగాక. ఉత్తరార్ధ
ర్థముల మందు ఇది యగ్ని కొఱకు. ఒకటి, . . . .నాలుగు. సోముని
ఆహుతి ఈయఁబడుఁగాక. (సోమాయస్వాహా). (తరువాత కుమా
ఆయుర్దా అను మంత్రముచే మోదుగు సమిధను ఉత్తర దిక్కుగా 133
చి.)

. ఓ అగ్నిదేవ! ఆయుర్దాత మాస్తుతిని గ్రహించి దీప్తా వయువుఁడవై
వృద్ధుఁడవై అమృత మైన రుచికరమైన గోఘృతమును త్రాగుచు
ని తండ్రివలె వీనిని ముసలితనము

అథ ఉత్తరేణాగ్నిం దక్షిణేన పదాఽతిష్ఠే త్యశ్మాన మాస్థాపయ. 134

## అశ్మారోహణం

మం॥ ఆతిష్ఠేమ మశ్మాన మశ్మేవ త్వం స్థిరో భవ అభితిష్ఠ పృతన్యత స్సహస్వ పృతనాయతః॥ కుమారస్యైవ హోమం కృత్వం న తు మంత్రోచ్చారణం స్వాహాకారం అధేహీతి బ్రూయాత్ 135

శ్లో॥ స్వాహాకారో నచాయుర్ధా ఇత్యత్రి సమిదాహృతీ
అదేహీత్యేవ మంత్రాంతే వటు మధావయే ద్గురుః॥ 136

రేవతీస్త్వేతి ద్వాభ్యాం వాసోఽభిమంత్ర్య (శీతవాతోపశమనాయ మౌంజ్యజినధారణం) ఓం భూః . . . . . శుభతిథౌ అస్య కుమారా యుష్యాభివృద్ధ్యర్థం సీతవాతోష్ణోపశమనద్వారా దేహాలంకరణార్థం నూతన వస్త్ర మౌంజ్యజిన దండధారణం కరిష్యే (ఇతిసంకల్ప్య) 137

మం॥ రేవతీస్త్వావ్యక్షణ న్కృత్తికా శ్చాకృందగ్గస్త్వా దియోన్వయ న్నవగ్నా అవృంజన్ త్సహస్ర మంతాగ్ంఽభితో అయచ్ఛన్. 138

దీర్ఘాయువును బొందించును. గ్రహించుము. అగ్ని కొఱకు (పిదప నగ్నికి ఉత్తరముగా కుడికాలుంచుము. అని (రాతిని •)

# రాతి నెక్కుట

ఈ రానిని ఎక్కుము. నీవు రాయివలె స్థిరుండ వగుము. యుద్ధము సేరువారిని ఎదుర్కొనుము.

మారుడు హోమముచేయుటయే కాని మంత్రోచ్చారణము గాని కముగాని చేయరాదు. గ్రహించుమని పలుకవలెను. 135

స్వాహాకారముగాని ఆయుర్దా అను మంత్రముగాని వలుకక సమిధ లుతులను గ్రహింపుమని పలికి చివర గురువు వటువును జది ను. 136

వతీస్త్వా అని రెండింటిచే వస్త్రముల నభిమంత్రించి ఓం భూః ..... . యందు ఈ కుమారునికి ఆయుష్యాభివృద్ధి కొఱకు శీత వాతోష్ణముల ంప జేయుటద్వారా దేహాలంకరణము కొఱకు నూతన వస్త్రమును అజినమును, దండమును ధరింపఁ జేయుదునుగాక (అని సంక (రేవతి అను మంత్రములివే) 137

వతులు నీకై ప్రత్తినుండి గింజలు తీసినవి. కృత్తికలు నీకై సినవి. ధియములు అను దేవతలు నేసినవి. దేవతలు మధ్యకు సహస్ర దేవతలు దశసూత్రములను (కొంగులను) రెండు ంలందు ఇచ్చినవి. 138

మం॥ దేవీ ర్దేవాయ పరిధీ సవిత్రే మహత్తదాసా మభవన్మ హత్వనం 139

శ్లో॥ అశ్వని స్థాపితం యేనవాసోఽపిపరిధాయచ
మేఖలా మజినంచైవ యావ దశ్మాన మాచరేత్॥ 140

శ్లో॥ మౌంజ్యజినావస్త్రావన ప్రోక్షణోత్థాపనానితు
సమంత్ర మేతాన్యాచార్యః పూర్వం కృత్వాథ
వాచయేత్, యా అకృంత స్నతి వస్త్రధారణం
తిసభి ర్వాస్యః పరిదాస్య. 141

మం॥ యా అకృంత న్నవయన్ యా అతన్వత యాశ్చ దేవి
రంతా నభితోఽదదంత, తాస్త్వా దేర్జరవే
సంవ్యయం త్వాయుష్మా నిదం పరిధదత్స్వ వాసః॥ 142

మం॥ పరిదత్త ధత్తవాససైనగ్ం శతాయుషంకృణుతదీర్ఘ మాయుః
బృహస్పతిః ప్రాయశ్చ ద్వాస ఏతత్సోమాయి రాజ్ఞే పరిదాతవాస్ 143

మం॥ జరాం గచ్ఛాసి పరిధత్స్వ వాసో భవాకృష్టీనా మభిశస్తి పావా
శతంచ జీవ శరద స్సువర్చా రాయశ్చ పోష మునసంవ్యయస్వ
(పరిహితం పరిద మిత్యను మంత్రయతే) 144

మం॥ పరీద వాసో అధీథా స్వస్తయ్యేభూరాపీనా మభిశస్తిపావా
శతంచ జీవ శరదః పురూచీ ద్వసూని చార్యో విభజాసి జీవన్. 145

మౌంజీం మేఖలాం త్రివృతాం త్రిస్సృతాం త్రిప్రదక్షిణా మియం
దురుక్తాదిద్వాభ్యాం పరిణీయ వాచయేత్॥ 146

- దేపుడై సూర్యుఁడు వస్త్రము ధరించు సమయమందు ఈ దేవత ఆ మహత్త్వము గొప్పదై యుండెను, (అట్లే నీవును అగుము.) మీద నుంచిన వస్త్రము గట్టుకొనవలెను. అట్లేమేఖలను చర్మమును మీదనుంచి ధరింప వలయును. మౌంజి అజినములను ఉంచుట వల్లుట పైకి దీయుట ఇవి మంత్రపూర్వకముగా అచార్యుడు మొదట చేసి పిదప చదివింప వలయును) (యా అకృంతన్ అను మూడిం ంట్టు కట్టించి) 139, 140, 141

- ఏదేవతలు నూలు తీసిరో ఏ దేవతలు కొంగులను అన్ని వైపుల రో ఆ దేపతలు చిన్న ముసలి తనము వరకు ధరింపఁజేయు గాక. ంష్మంతుఁడవగుము. ఈ వస్త్రమును ధరింపుము. 142

- ఓ దేవతలారా, ఈ కుమారుని బట్టఁ గప్పుడు. నూరేండ్లు ఆయువు ుడు. దీర్ఘాయుపునిచ్చు నా వస్త్రము బృహస్పతి రాజైన సోమునికి మట కిచ్చెను. 143

- ముసలితనమును బొందుము. బట్ట ధరింపుము. బంధువుల ము చేయువాడవగుము. నూరేండ్లు జీవింపుము. సువర్చస్సు గలిగి సమృద్ధిని వృద్ధి పొందింపుము. (సరిహితంపరీదం అను మంత్రమును మను.) 144

ఈ పస్త్రమును శుభమునకై ధరించితివి బంధువులకు హితకారి వయి నూరేండ్లు జీవింపుము. జీవించియు అనేకవిధములుగా ధనమును ంచి దానము చేయుము. 145

# మౌంజీమేఖలాధారణము

మౌంజిని మేఖలను మూడేసి త్రిప్పులు ప్రదక్షిణముగా త్రిప్పియఁదు ం అను రెండుబుక్కులచే గట్టి చదివింపవలయును. 146

మం॥ ఇయం దురుక్తా త్పరిబాధమానా శర్మవరూధం పునతీ న అగాత్
ప్రాణాపానాభ్యాం బలమాభరంతీ ప్రియా దేవా నాగ్ం సుభగా
మేఖలేయం. 147

మం॥ ఋతస్య గోప్త్రీ తపసః పరస్పీఘ్నతీ రక్షస్సహమానా అరాతీః
సా న స్సమంత మనుపరీహి భద్రయా భర్తార స్తే మేఖలే
మారిషామ 148

(అజినం మిత్రస్యేతి ప్రక్షిప్య వాచయేత్)
మం॥ మిత్రస్య చక్షు ర్ధరుణం బలీయ స్తేజో యశస్వి స్థవిరగ్ం సమిద్ధం

అనాహనస్యం వసనం జరిష్ణు పరీదం నా జ్యజినం దధేహం. 149
(ఉత్తరేణాగ్నిందర్భాన్ త్సగ్ స్తీర్య తేష్వాగం త్రేత్యవస్థాప్య)

# ఆచార్యేణ కుమారగ్రహణం

మం॥ ఆగంత్రా సమగన్మహి ప్రసుమృత్యుంయుయోతన అరి
ష్టంచరేమహి స్వస్తి చరితా దిహ స్వస్త్యాగృహేభ్యః 15

(ఆచార్య స్స్వాంజల్యుదకం కుమార స్యాంజలౌ నిసీయ త్వా
స్సముదాదితి త్రిః ప్రోక్ష్య వాచయేత్) 1

మం॥ సముద్రా దూర్మిర్మధుమాగ్ం ఉదార దుపాగ్ంశునా సమ
తత్వ మశ్యామ్ ఇమేను తేరశ్మయ సూర్యస్య యేభి స్స్వసి త
పితరో న అయన్ (అగ్నిష్ట ఇతి దశభిః కుమారస్య సవ్య
హస్తం గృహీత్వా)

మం॥ ఈ మేఖల దుష్టవాక్యములతు బోగొట్టుచు మా శ్రేష్ఠ గృహమును పవిత్రము చేయుచు, వచ్చి ప్రాణాపానములచే బలము గూర్చుచు ఈ మేఖల దేవతల ప్రియమై సౌభాగ్యమునిచ్చునదై. 147

మం॥ సత్యము రక్షించునదై, తపసునకుఁ బాత్రమై, రాక్షసులను జంపునదై శత్రు సంఘములను ఎదుర్కొనును. ఓ మేఖలా! నీవు మా చుట్టును వరుసగా తిరుగుము. శుద్ధురాలవగు నీచే నాశము పొందక వోదుముగాక. ఓ మేఖలా! మేము నీకు ధర్తలము (అజినంమిత్రస్య అను మంత్రముచే మేఖలను జిమ్మి చదివింప వలయును.) 148

మం॥ సూర్యునిఁ బ్రకాశింపఁజేయునదియు, ధరింపఁబడుచున్నదియు అత్యంత బలయుక్తమగు తేజస్సు గూర్చునదియు, యశస్కరమును వృద్ధికరమును దీప్తిమంతమును ధూర్తులకుఁ దగనిదియును, మెచ్చుకొనఁ దగినదియు అన్నదాయకమును ధరింపదగినదియువగు నీ చర్మమును ధరింతును. (అగ్నికుత్తరముగా దర్భలమ పఱచి వాటియందు అగంతా అను మంత్రముచే స్థాపించి) 149

## ఆచార్యుడు కుమారుని గ్రహించుట

మం॥ వచ్చిన అచార్యునితోఁ గలిసినవారమై మృత్యువును అరిష్టములను పేఱుచేయుదుము. సంచరించెదము. అచార్యుఁడు శుభము మాకు గూర్చుఁగాక. ఈ బ్రహ్మచర్యాశ్రమ గృహస్థాశ్రమములు పొందుపఱకు మాకు శుభము అగుగాక అచార్యుఁడు తనదోసిలిలోని యుదకమును కుమారుని దోసిలియందుంచి వాటిచే సముద్రాత్ అను మంత్రముచే మూడు పార్లు చల్లి చదివింప వలయును.) 151

మం॥ సముద్రమునుండి మధురమైన తరంగము మాకు ఎదురు ఎదురుగా వచ్చెను. అంశుమంతు డగు సూర్యునితో అమృతత్వమును బాగుగా పొందెదను. మా తల్లి దండ్రి లేకిరణములతోఁ గూడ ఈ నీటిని ద్రావిరో ఆ సూర్యుని కిరణము లివియేగదా. (అగ్నిష్టే అను పది ఋక్కులచే కుమారుని దక్షిణహస్తమును ఒకసారి గ్రహించి) 152

మం॥ అగ్నిష్టే హస్తమగ్రభీత్ సోమస్తే హస్త మగ్రభీ సవితా తే హస్త మగ్రభీత్ సరస్వతీ తే హస్త మగ్రభీత్ పూషా తే హస్త మగ్రభీత్ బృహస్పతి స్తే హస్త మగ్రభీత్ అర్యమా తే హస్త మగ్రభీత్

మం॥ మిత్రస్త్వమసి ధర్మణాఽగ్ని రాచార్య స్తవ (అగ్నయే త్వేతి ప్రతిమంత్రం దేవతాభ్యో రక్షణాయదత్త్వా) 153

# కుమారం అగ్న్యాది నామర్పయిత్వా

మం॥ అగ్నయే త్వా పరిదదామి నారాయణశర్మన్
సోమాయ త్వా పరిదదామి నారాయణశర్మన్
సవితే్ర త్వా పరిదదామి .... .... శర్మన్
సరస్వత్యై త్వా పరిదదామి .... ... శర్మన్
మృత్యవే త్వా పరిదదామి .... .... శర్మన్
యమాయ త్వా పరిదదామి .... .... శర్మన్
గదాయ త్వా పరిదదామి . .... .... శర్మన్
అంతకాయ త్వాపరిదదామి .... .... శర్మన్
అద్భ్యస్త్వా పరిదదామి . . . . . . శర్మన్
ఓషధీభ్యస్త్వా పరిదదామి . . . . . శర్మన్
పృథివ్యైత్వా స వైశ్వానరాయ పరిదదామి . . .శర్మన్ 154

శ్లో॥ (అంతే తు సర్వమంత్రాణాం హస్తగ్రహణ మిష్యతేదేవతాభ్యః పరిదానం రక్షణాయ పృథ కృ్పథక్) (దేవస్య త్వా ఇతి దక్షిణాంక ఉపవేశ్య) 155

। అగ్ని నీ చేతిని పట్టుకొనెను. సరస్వతి నీచేయి పట్టుకొనెను.
ఁడు నీచేయిపట్టుకొనెను. బృహస్పతి నీ చేయి పట్టుకొనెను.
ముఁడు నీ చేయి పట్టుకొనెను. అంశువు నీచేయి పట్టుకొనెను.
ఁడు నీచేయి పట్టుకొనెను. మిత్రుఁడునీచేయి పట్టుకొనెను. 152

నీవు మిత్రుఁడవైతివి. ధర్మముచే నీకగ్ని యాచార్యుఁడు
్యే అను ప్రతిమంత్రమునను దేవతలకు రక్షణకై బాలునర్పించి) 153

## ంవహారుని అగ్ని మొదలైనవాని కర్పించి

ఓ నారాయణశర్మా! నిన్ను అగ్ని కర్పించుచున్నాను.

ఓ నారాయణశర్మా! నిన్ను సోముని కర్పించుచున్నాను.

ఓ నారాయణశర్మా! నిన్ను సూర్యుని కర్పించుచున్నాను.

ఓ నారాయణశర్మా! నిన్ను సరస్వతి కర్పించుచున్నాను.

ఓ నారాయణశర్మా నిన్ను మృత్యువున కర్పించుచున్నాను.

ఓ నారాయణశర్మా! నిన్ను యముని కర్పించుచున్నాను.

ఓ నారాయణశర్మా! నిన్ను గదుని కర్పించుచున్నాను.

ఓ నారాయణశర్మా! నిన్ను అంతకుని కర్పించుచున్నాను.

ఓ నారాయణశర్మా! నిన్ను నీళ్ళకర్పించుచున్నాను.

ఓ నారాయణశర్మా! నిన్ను ఓషధుల కర్పించుచున్నాను.

ఓ నారాయణశర్మా! నిన్ను పృథివికి అర్పించుచున్నాను.

(అన్ని మంత్రములచివర చేయిపట్టుకొనవలయును. దేవతల కర్పిం
వేఱువేఱుగా బాలుని రక్షణకే.) ('దేవస్యత్వా అనుదానిచే కుడితొడ
కూర్చుండఁ బెట్టుకొని) 154, 155

మం॥ దేవస్య త్వా సవితుం ప్రసవ ఉపనయే నారాయణశర్మన్ (తత్ః సుముహూర్తే) 156

స్వస్త్యష్టాశీతి సహస్రాణి ద్విజగురు దై। వత్యానా .... ....స్సుప్రీతా స్సుముహూర్తా స్సుప్రసన్నా వరదా భవంతు. 157

(దేవస్య త్వా సవితు ప్రసవ ఉపనయే ఒసౌ సుప్రజా ఇతి దక్షిణే కర్ణేజపతి) 1.8

మం॥ సుప్రజాః ప్రజయా భూయాః స్స్వ వీరో వీరై స్సువర్చా వర్చసా సుపోషః పోషైః 159

(బ్రహ్మచర్య మాగా మితి ప్రసూత ఇత్యంతం బ్రూయాత్)

# గంధర్వార్పణాయ్యు కుమార ప్రార్థనమ్

కుమార ఆహ :

మం॥ బ్రహ్మచర్య మాగా ముపమానయస్వ దేవేన సవిత్రా ప్రసూతః 160

ఆచార్యః:- కో నామాసి
కుమారః:- నారాయణశర్మ నామాస్మి
ఆచార్యః:- కస్యబ్రహ్మచార్యసి నారాయణశర్మన్
కుమారః:- ప్రాణస్య బ్రహ్మచారస్మి
ఆచార్యః:- నారాయణ శర్మైష తే సూర్యపుత్రైః స దీర్ఘాయు స్సమా మృత యాగం స్వస్తి మగ్ని ర్వాయుసూర్యశ్చంద్రమా ఆపోఽను సంచరంతి తాగ్ స్వస్తి మను సంచర నారాయణశర్మన్ 161

(అధ్వనా మితి కుమారం వాచయతి)

ఓ.... .... శర్మా! సూర్యభగవానుని యనుజ్ఞ పొంది నేను నిన్ను
పమునకుఁ దీసికొనెదను. (పిదప సు ముహూర్తమునందు)
శుభము ఎనుబది ఎనిమిదివేల వత్సరములు ద్విజగురు దేవతల అను
ముచే .... ....సుప్రీతములై సుముహూర్తములు సుప్రసన్నములై
నిచ్చునుగాక. 157

(ఓ .... .... . . .శర్మా! సూర్యభగవానుని అనుజ్ఞ పొంది నేను
నా సమీపమునకుఁ దీసికొని వెళ్ళెదను. ఇతఁడు సత్సంతానము
ఁడగుఁగాక అని కుడిచెవిలో జపించును.) 158

ఓ బ్రహ్మచారీ నీవు సంతానముచే సత్సంతాన వంతుండవై
గు పుత్ర పౌత్రాదులచే సువీరుఁడవై వర్చస్సుచే సువర్చస్వుఁడవై
ులగు పుత్రాదులచే సుపోషుఁడవై అగుము. 159

బ్రహ్మచర్యమాగాం అనునది మొదలు పరిసూతేః అనునంత వఱకుఁ
వలయును.)

## నువునకర్పించుటకై కుమారుని ప్రార్థన

కుమారుడు:- బ్రహ్మచర్యమున జరింతును. సూర్యభగవానునిచే
పొందినవాఁడను. మీ దగ్గఱకుఁ దీసికొనుము. 160

డుఁ :- నీ పేరేమి ?

ఁడు :-నారాయణశర్మ అను పేరు గలవాఁడను.

డు :- ఓనారాయణశర్మా! ఎవనికి బ్రహ్మచారివి

డు :- ప్రాణమునకు బ్రహ్మచారిని.

ఁడు :-

సూర్యభగవానుఁడా! ఈ కుమారుఁడు నీకు బ్రహ్మచారిగా
ఁడు. వానిని రక్షింపుము. వాఁడు మరణమును పొందకపోవుఁగాక.
తుడై యుండుఁగాక.) ఓ సూర్యుడా! నీపుత్రుఁడు దీర్ఘాయువగుఁ
వాఁడు మరణమును పొందకుండుఁగాక. ఓ .... .... . . శర్మా,
ు, వాయువు, సూర్యుఁడును, చంద్రుఁడును, జలములను ఏశుభ
పొందుచున్నారో యాశుభమునే నీవును పొందుదువుగాక. (అధ్వనాం
ంత్రము కుమారునిచేఁ జదివించును.) 161

మం॥ అగ్నేనాకః ధృ పతే శ్రేష్ఠ స్యాధ్యసః పారమశీయ. 162

అథాచార్యః

యోగాదీన్ నవమంత్రాన్ కుమారంవాచయన్ ద్వితీయచతుర్థా స్వయంబ్రువన్ ప్రతిమంత్ర మేకాదశాజ్యాహుతీః కుమారేణ హావయతి. 163

శ్లో॥ యోగాదీన్ వాచయన్నేవ కుమారం హావయే త్తలు
ద్వితీయచతుర్ధం బ్రూయాదాచార్యో జుహుయాద్వటుః
ఏకం ద్వే త్రీణి చత్వారి. 164

కుమారోజుహోతి:-

మం॥ యోగే యోగే తవస్తరం వాజే వాజే హవా మహే, సఖాయ ఇంద్ర మూతయే స్వాహా। ఇంద్రా యేదం నమము 165

తత ఆచార్యః :-

మం॥ ఇమమగ్న ఆయుషే వర్చసే కృధిప్రియగ్ం రేతో వరుణ సోమ రాజన్ మాతే నాస్మై అదితే శర్మ యచ్ఛ విశ్వేదేవా జర దష్టిః యథాఽసన్స్వాహా. 166

అగ్నివరుణ సోమాఽదితి విశ్వేభ్యో దేవేభ్య ఇదం.

కుమారః:-

మం॥ శత మిన్ను శరదో అంతి దేవా యత్రానశ్చక్రా జరసం తనూనాం పుత్రాసో యత్ర పితరో భవంతి మానో మధ్యా రీరిష తాయుర్గంతో స్వాహా దేవేభ్య ఇదం. 167

శుభమార్గములకుఁ ఒక్షుడైన ఓ సూర్యుఁడా శ్రేష్ఠ మార్గము
ంక్క అంతును పొందుము. 162

(పిదవ ఆచార్యుఁడు "యోగేయోగే అను తొమ్మిది మంత్రములను
ారునిచేఁ జదివించుచు రెండు నాలుగు మంత్రములను తాను స్వయ
ంగాఁ బలుకుచు ప్రతిమంత్రము నందును పదునొకండు నేతి యాహుతు
ు కుమారునిచే హోమము చేయించి) ఒకటి రెండు మూఁడు నాలుగు.

కుమారుఁడు హోమము చేయుచున్నాఁడు)

ం॥ గుఱ్ఱము మొదలగువానిని రథాదులకుఁ గట్టినపుడు నిగమనమునకు
ష్ఠుఁడు ఇంద్రుని ప్రతి యుద్ధమందు రక్షణ కొఱకు స్నేహితులమగు
ము అహ్వానింతుము. స్నేహితులమగుమేము రక్షణ కొఱకు ఇంద్రుని
హ్వానింతుము. ఇది ఈ యాహుతి యింద్రునికై బాగుగా అర్పిత
గుఁ గాక, నాకుఁ గాదు. 165

(తరువాత ఆచార్యుఁడు):-

ం॥ ఓ యగ్నిదేవా! ఈ కుమారునికి ఆయువును వర్చస్సును ఇమ్ము
వరుణ! ఓ సోమరాజా ప్రియమైన వీర్యమునిమ్ము (ఇతనిని గృహస్థునిఁ
యుము) ఓ యదితీ! వీనికిదల్లివలె సుఖము గూర్చుము. ఓ విశ్వ
వతలారా! ఇతఁడు జీర్ణాశనుఁడుఅగునుగాక. బాగుగాఆహుతిఅర్పితమగుఁ
క. ఇది యగ్ని వరుణ సోమాదితి విశ్వదేవతలకు అర్పితమగుఁగాక. 166

మారుఁడు:

ం॥ ఓ దేవతలారా! ఏనూఱువత్సరముకు మాశరీరమునకు ముసలితనము
మ్చునట్లు చేసిరో యీ నూఱు సంవత్సరములే అల్పమైయున్నవి. ఆనూఱు
త్సరముల యాయువుండఁగా తండ్రులు పుత్రులుగలవారై యగుదురు.
ు మధ్యగా స్వర్గమురాక ముందే మా యాయువును హింసింపకుము.
వులకిది యర్పితమగుగాక. 167

మా న్సోమధ్వారారిష తాయుర్గంతో స్వాహా దే

తత ఆచార్యః-

మం॥ అగ్నిష్ట ఆయు ప్రతరాం దధాత్వగ్నిష్టే పుష్టి కృణోతు, ఇంద్రో మరుద్భిర్ ఋతుధాకృణో త్వాదిత్యై స్తే ధధాతు స్వాహా.

అగ్నీంద్ర మరుద్ధాతిత్య వసుభ్య ఇదం.

కుమారః -

మం॥ మేధాం మహ్యం మంగిరసో మేధాగ్ం సప్త ధదుః మేధాంమహ్యం ప్రజాపతిర్మేధా మగ్ని ర్దధాతు మే స్వా

అంగిర స్సప్తర్షి ప్రజాపత్యగ్నిభ్య ఇదం.

మం॥ అప్సరాసు చయా మేధా గంధర్వేషు చయన్మనః మానుషీ మేధా సామా మావిశ తాదిహ స్వాహా

మేధా దేవ్యా ఇదం.

మం॥ ఇమం మే వరుణ శ్రుధీహవ మద్యా చ మృడ వమ్యసు రాచకే స్వాహా.

వరుణా యేదం.

మం॥ తత్త్వాయామి బ్రహ్మణా వందమానస్త దాశాస్తే హవిర్భిః అహేడమానో వరుణే హబోధ్యురుశగ్ంస మా చ మోషీ స్వాహా వరుణా యేదం.

వ ఆచార్యుఁడు:-

ౕ॥ అగ్ని నీకు ఎక్కువ ఆయు విచ్చుఁగాక. అగ్ని నీకు ఎక్కువ
ని గూర్చుఁగాక, మరుత్తులతోఁగూడ నింద్రుఁడు వ్రతి ఋతువునందు
ని గూర్చుఁగాక, ఆదిత్యుల తోడను వసువుల తోడను నీకు
ని గూర్చుఁగాక. 168

అగ్నీంద్రమరుదాదిత్య వసువుల కిది యర్పితమగుఁగాక.

ారుఁడు:-

ౕ॥ నాకు అంగీరసుఁడు మేధనిచ్చుఁగాక సప్తఋషులు నాకు మేధ
చ్చెదరుగాక, ప్రజాపతి నాకు మేధనిచ్చుఁగాక, అగ్ని నాకు మేధ
చ్చుగాక. 169

అంగిర స్సప్తర్షి ప్రజాప త్యగ్నుల కిది యర్పిత మగుఁగాక.

ౕ॥ అప్సరసలం దెట్టిమేధ యున్నదో గంధర్వులం దెట్టి యశమున్నదో
వములందు మనుష్యులందు నెట్టిమేధ యున్నదో అది నన్నుఁజేరుఁగాక.

ఘాదేవి కిది యర్పిత మగుఁగాక 170

ౕ॥ ఓ వరుణుఁడా ! ఈ నా యాహ్వానమును వినుము, ఇప్పుడే
క్షింపుము. రక్షణకాముఁడనై నేను నిన్ను స్తుతించుచున్నాను.

ుణుని కిది యర్పిత మగుఁగాక. 171

ౕ॥ ఓ వరుణ ! అనేకులచేఁ గొనియాడ దగినవాడా! కోపింపనివాఁడవై
కర్మమును తెలిసి కొనుము. ఆ నీవు మా యాయువును తగ్గింపకుము.
ం నిన్ను ప్రార్థించుచున్నాను. వేదమంత్రములతో నమస్కరించుచు
జమానుఁడు హవిస్సులతో దానినే కోరుచున్నాఁడు. వరుణున కిది
ర్పిత మగుఁగాక. 172

మం॥ త్వన్నో అగ్నే వరుణస్య విద్వాన్ దేవస్య హేడోవయా సిసిష్ఠా యజిష్ఠో వహ్నితమ శ్శోశుచానో విశ్వాదేషాగ్ంసి ప్రముముగ్ధ్య స్మదాన్వాహా, అగ్నీ వరుణాభ్యా మిదం. 173

మం॥ స త్వ న్నో అగ్నే వమో భవోతీ నేదిష్టో అస్యా ఉపసో వ్యుష్టే అవయక్ష్వ నో వరుణగ్ం రరాణో వీహిమృడీకగ్ం సుహవోన ఏధి స్వాహా అగ్నీ వరుణాభ్యా మిదం. 174

మం॥ త్వ మగ్నే అయాస్యయా సన్మనసా హితః అయాసన్ హవ్య మూహిషే యానో ధేహి భేషజగ్ం స్వాహా. 175

అయసేఽగ్నయ ఇదం

సమిధ మాధాయ హుత్వా అగ్నయ ఇద సన్నహనం— రుద్రాయ తంతిచరా యేదం. 176

అస్యకర్మణః హోమ వ్రతిష్ఠా సిద్ధ్యర్థం వృద్ధికామః జయాది హోమం కరిష్యే (స్రువేణాజ్య మాదాయ) ఓం చిత్తంచ స్వాహా.... జయాదిబ్రహ్మ విసర్జ నాంతే, 177

(అపరే ణాగ్ని ముదగగ్రం కూర్చం నిదధాతి తస్మిన్ గురూ రాష్ట్రభృ దసీతి యజు షోపవిశతి) 178

మం॥ రాష్ట్రభృద స్యాచార్యాసందీ మాత్వ ద్యోషం. 179

ఓ యగ్నీ! విద్వాంసుఁడా! మా పైని వరుణుని కున్న క్రోధ
తగ్గు నట్లు చేయుము. మిక్కిలి యజింపఁబడిన వాఁడవై మిగుల
న్నను వహించుచు ప్రకాశించి మా సర్వద్వేషములను విడిపింపుము.
వరుణుల కిది యర్పిత మగుఁగాక. 173

ఓ యగ్నీ! దేవతాశ్రేష్ఠుఁడ వైననీవు రక్షించుటకు మా సమీప
ఈయుషస్సు పూర్తికాఁగా (తెల్లవాఱఁగా) ఎల్లపుడు ఉండుము.
యభీష్టములను దీర్చుచు మామీదనున్న వరుణుని కోపమును
మము పురోడాశము మొదలగు వానిని భక్షింపుము. సుఖవాహనుఁ
మమ్ములను వృద్ధి పొందింపుము. అగ్ని వరుణులకీ ఆహుతి
ర్పిత మగుఁగాక. 174

ఓ యగ్నీ! నీవు భక్తులకుఁ బొందఁదగినవాఁడవు. పొందఁదగిన
వై వ్రిసన్నుఁడ వగు చున్నావు. పొందఁ దగిన వాఁడవై దేవతల
హవ్యమును దాల్చుచున్నావు. పొందఁదగినవాఁడవై మాకు భేష
ను ఇమ్ము. పొందఁదగిన యగ్నికి అర్పిత మగుఁగాక. 175
(సమిధను తీసికొని హోమము చేసి) అగ్నికొఱ కిది రుద్రునికి ఈ
హనము. త-తిచరుని కిది. 176

ఈ కర్మలో హోమప్రతిష్ఠ సిద్ధించుటకొఱకు వృద్ధికాముఁడవై
ది హోమమును చేయుదును. (స్రువముచే నేయి తీసికొని) ఓం,
ము స్వాహా. జయాదిహోమము మొదలు బ్రహ్మమును విసర్జించుట
.... అగ్నికి తరువాత ఉత్తరాగ్రముగా కూర్చమును ఉంచును.

అప్పుడు గురువు "రాష్ట్రభృధసి" అనుయజుస్సుచేఁ గూర్చుండును.

ఓ కూర్చమా! రాష్ట్రమును శ్రేష్ఠమైనదానవు. ప్రభువవు ఆచార్య
సనమైన దానవు. నీతో వియోగమును పొందకుందును గాక,
177, 178, 179.

# కుమారేణ ఆచార్య పాదగ్రహణం

(ఆచార్యః పురస్తా త్ప్రత్య జ్ఞాసీనః కుమారో దక్షిణపాణినా గురోః దక్షిణ పాద మన్వారభ్యాహ.) 180

శ్లో॥ ఆచార్యాయ వటుః కూర్చం దద్యా దగ్రే ముద ... థా తథా నిధాయ తత్కూర్చే రాష్ట్రభృ ద్యజుషా గురుః. సావిత్రీం భో అను బ్రూహీతి బ్రూయాత్ 181

తస్మా అన్వాహ తత్సవితు రితి పచ్ఛోర్ధర్చశః ... స్సర్వా వ్యాహృతీ ర్వ్యాహృతాః పాదాదిష్వం తేషు పాదార్ధర్చయో ... త్తమాం కృత్వా ద్యాం దద్యాత్। 182

## గాయత్ర్యుపదేశః

ఓం భూః తత్సవితు ర్వరేణ్యం
ఓం భువః భర్గో దేవస్యధీమహి
ఓగ్ం సువః ధియో యో నః ప్రచోదయాత్.
ఓం భూః త త్సవితు ర్వరేణ్యం భర్గో దేవస్య ధీ... .
ఓం భువః ధియో యో నః ప్రచోదయాత్
ఓగ్ం సువః తత్సవితు ర్వరేణ్యం భర్గో దేవస్య ధీ... ధియో
యో నః ప్రచోదయాత్ 183

మం॥ బ్రహ్మలరగుఁడు (సుశ్రవ అనుదానిచే మోదుగుకఱ్ఱను కుడిచేతితో పట్టుకొను చున్నాఁడు.) 186

ఓం భూః.... శుభతిథియందు ఆచార్యవటువులకు ఆయువు వర్చస్సు యశస్సు బలము అభివృద్ధి పొందుట కొఱకు గోసర్ప భయనివృత్తి కొఱకు మోదుగుకఱ్ఱను ధరింతును. 187

మం॥ ఓ మోదుగుద డమా: నన్ను మంచి శ్రోతనుగాఁ జేయుము.
మం॥ ఎట్లు నీవు సుశ్రవసుఁడవో ఎట్లు మంచి చెవులు గలదానవో అట్లే నేను మంచిచెవులు గలవాఁడనై అగుదును గాక. ఎట్లు దేవతల యజ్ఞ పాలకుఁడవై యుంటివో అట్లే నేను వేదమునకు బ్రాహ్మణుల యొక్క యజ్ఞపాలకుఁడనై యగుదును గాక. 188

(పిదప "స్మృతంచమే" అను దానిని వటువుచేఁ జదివించును)
మం॥ నాకు సద్విషయస్మరణమ్ము అగుగాక. నాకు అపద్విషయ స్మరణమును అగుగాక నా కీ రెండును వ్రతమగుఁగాక. నాకు నింద యగుఁగాక. నాకు అనింద యగుఁగాక నాకీ రెండును వ్రత మగుఁగాక. నాకు శ్రద్ధకలుగుఁగాక నాకు అశ్రద్ధ యగుఁగాక నాకీ రెండును వ్రతమగుఁగాక నాకు విద్య యగుగాక నాకు అవిద్య యగుఁగాక నాకీ రెండును వ్రతమగుఁగాక. నాకు శ్రుత మగుఁగాక నాకు అశ్రుతమగుఁగాక నాకీ రెండును వ్రతమగుఁగాక నాకు సత్యమగుఁగాక నాకు అనృత మగుఁగాక. నాకీ రెండును వ్రత మగుఁగాక. నాకు తపమగుఁగాక నాకు అతప మగుఁగాక. నాకీ రెండును వ్రతమగుఁగాక, నాకు వ్రతమగుఁగాక నాకు అవ్రత మగుఁగాక, నాకీ రెండును వ్రత మగుఁగాక 189

ఏది బ్రాహ్మణులకు బ్రహ్మమందు వేదమందు వ్రతమో, ఇంద్రునితోఁ గూడిన, ప్రజాపతితోఁగూడిన, దేవతలతోఁ గూడిన, దేవరాజులతోఁ గూడిన, మనుష్యులతోఁ గూడిన, మనుష్యరాజులతోఁగూడిన, పితృరాజులతోఁగూడిన, గంధర్వాప్సరసలతోఁ గూడిన, యగ్నికి ఏ వ్రతమున్నదో. నా యాత్మకల అత్మయందు ఏ వ్రతమున్నదో యా వ్రతముచే అన్ని వ్రతములు చేయువాఁడ నగుదునుగాక. 190

తే నాహగ్ం సర్వవిత్తో భూయాసమ్. 19

(గోదానం)

గురో వరం తే దదా మీతి గురవే వటు ర్వరాంగాం ద్యా
(గురు స్సప్త దశకృత్వో పాస్య) 19

(దేవస్య త్వేతి గాం ప్రతిగృహ్ణాతి)
రుద్రాయ గా మితి మంత్రసన్నామః 19

మం॥ దేవస్య త్వా సవితుః ప్రసవే, అశ్వినో ర్బాహుభ్యాం పూష్ణో
హస్తాభ్యాం ప్రతిగృహ్ణామి, రాజా త్వా వరుణో నయతు దేవి దక్షిణే గ్ని
గాంతే నామృతత్వ మశ్యామ్ .... వ్రతిగృహ్ణాతు....

(ఉదాయ షేత్యేనం ఉత్థాప్య వాచయితి)

మం॥ ఉదాయుషా స్వాయుషో ఓషధీనాగ్ం రసే నోత్పర్జన్యస
సుష్మే ణోదస్థా అమృతాగ్ం అను 19

సూర్యదర్శనం

(తచ్చక్షు రితిసూర్యం దృశే ఇత్యంతం వటు రాదిత్య
ముపస్థాయ) 19

మం॥ తచ్చక్షు ర్దేహితం పురస్తాచ్ఛుక్ర ముచ్చరత్

మం॥ పశ్యేమ శరద శ్శతం జీవేమ శరద శ్శతం. నందామ శర శ్శతం

మోదామ శరదశ్శతం, భవామ శరద శ్శతం, శృణవామ శర శ్శతం
ప్రబ్రవామ శరద శ్శతం. 19

## కుమారుఁడు ఆచార్యుని పాదములు పట్టుకొనుట

(ఆచార్యుఁడు ముందుగా ప్రత్యగ్దిశగాఁ గూర్చుండును. కుమారుఁడు కుడిచేతితో గురువు కుడికాలును పట్టుకొని యిట్లనును.) ఆచార్యునికి వటువు కూర్చము నివ్వవలెను. ఉత్తరాగ్రముగునట్లు కూర్చము నుంచి రాష్ట్ర భృదసి అని మంత్రముచే గురువు పలుక వలయును. పిదప ఓయీ నాకు సావిత్రి నుపదేశింపుము. (అనికుమారుఁడనవలెను)

ఆ కుమారునికి తత్సవితుః అని గాయత్రి మంత్రమును పలికించి పిదప అర్థము ప్రకారము చెప్పవలయును. పిదప అన్నివ్యాహృతులు పలుకవలెను, చివరపాదము లందు అట్లే ఋక్కులతో చివరదానిని గాయత్రీ మంత్రము నీయవలెను. 182

# గాయత్రి యుపదేశము

భూలోక మోంకారరూపమైనది సూర్యభగవానుని ఆ శ్రేష్ఠమైన భువర్లోక మోంకారరూపమైనది. దేవుని తేజస్సును ధ్యానింతుము సువర్లోక మోంకార రూపమైనది. ఎవడు మమ్ము ప్రేరేపించెనో భూలోక మోంకార రూపమైనది దేవుఁడైన యా సూర్యభగవానుని శ్రేష్ఠమైన ఆ తేజస్సును ధ్యానింతుము.

భువర్లోక మోంకారరూపమైనది, ఎవఁడు మాయొక్క బుద్ధులను ప్రేరేపించెనో

సువర్లోక మోంకారరూపమైనది. ఎవఁడు మాయొక్కబుద్ధులను ప్రేరేపించెనో యాదేవుడైన సూర్యభగవానుని శ్రేష్ఠమైన తేజస్సును ధ్యానింతుము. 183

గాయత్ర్యుపదేశ ముహూర్తము శుభముహూర్తమై యగుఁగాక. తన పై పెదవిని శ్యావాంతము వరకు తాకి అచమనము చేయవలయును. మం॥ ఓ సౌమ్యుఁడా! నేను సమృద్ధిగలవాఁ నగుదునుగాక.

ఓ ప్రాణమా! సాధనము రక్షింపుము "బ్రహ్మణ ఆణీస్థః (బ్రహ్మలర గుఁడు. అనుదానిచే రెండు చెవులను ఒక్కమాటుగా రెండుచేతులతో స్పృశించి అచమనము చేయవలయును.)

గాయత్ర్యుపదేశ ముహూర్త స్సుముహూర్తోఽస్తు. స్వ వ
మోష్ఠం శ్యావాంత పర్యంత ముపస్పృశ్యాచామేత్.

మం॥ అవృధ మసౌ "సౌమ్య ప్రాణస్వమ్మే గోపాయ బ్
అణీస్థః ఇతి కర్ణౌ యుగవత్కరాభ్యాముపస్పృశ్యాచామేత్.

మం॥ బ్రిహ్మణ అణీస్థః సుశ్రవ ఇతి సాలాసం దండం.ద
హస్తేనాదత్తే.

ఓంభూః .... .... శుభతిథౌ ఆచార్య వటోః ఆయుర్వర్చొ
బలాభివృద్ధ్యర్థం గో సర్పభయ నివృత్త్యర్థం పాలాశదండధా
కరిష్యే.

మం॥ సుశ్రవ సుశ్రవసం మా కురు యథా త్వగ్ం సుశ్రివ సు
అస్యేవ మహగ్ం స్సుశ్రివ స్సుశ్రివా భూయాసం యథాత్వగ్ం సు
స్సుశ్రవో దేవానాం నిధిగోపో స్యేవ మహం బ్రాహ్మణ
బ్రహ్మణో నిధిగోపో భూయాసమ్

(తతః స్మృతం చమ ఇత్యేనం వటుం వాచయతి)

మం॥ స్మృతం చ మే అస్మృతం చ మే తన్మ ఉభయం వ్ర
నిందా చ మే అనిందా చ మే తన్మ ఉభయం వ్రితమ్. శ్రద్ధా
అశ్రద్ధా చ మే తస్మ ఉభయం వ్రతమ్. విద్యా చమే అవిద్యా
తన్మ ఉభయం వ్రితమ్ శ్రితం చ మే అశ్రితం చ మే తన్మం ఉభ
వ్రితమ్. సత్యం చ మే అనృతం చమే తన్మ ఉభయం వ్రితమ్, తపః
తపశ్చమే తన్మ ఉభయం వ్రతమ్. యద్బ్రాహ్మణానాం బ్రిహ్మ
ణదగ్నే స్సేంద్రస్య సప్రిజాపతికస్య సదేవస్య సదేవరాజస్య సమనుః
సమనుష్య రాజస్య సపితృకస్య సపితృరాజస్య సగంధర్వాప్సర స
యన్మ ఆత్మన ఆత్మని వ్రితమ్.

# గోదానము

ఓ గురువా! నీకు శ్రేష్ఠవస్తువును ఇచ్చెదను. (అని పలికి గురువునకు వటువు ఒక శ్రేష్ఠమగు గోవును ఇచ్చును) గురువును పదునేడు సార్లు సమీపించి. 191

(దేవత్వా అను మంత్రము పలికి గోవును ప్రతిగ్రహించును.) రుద్రాయ త్వా౦ అని మంత్రసన్నానుము. 192

మం॥ సూర్యభగవానుని యాజ్ఞ కాఁగా నిన్ను ప్రతి గ్రహింతును. అశ్వినులయాజ్ఞచే బాహువులతో ప్రతిగ్రహింతును. పూషుని యనుజ్ఞచే హస్తములచే ప్రతిగ్రహింతును. ఓ దేవీ! రాజైన వరుణుడు నిన్ను గోవును రుద్రుని కొఱకు దక్షిణము వైపుగాఁ దీసికొని పోవుఁగాక. దానిచే అమృతత్వమును పొందెదను . . . ప్రతిగ్రహించుఁగాక. (ఉదాయుషా అని పలికి వానిని లేవఁదీసి ఛధివించును.)

మం॥ దేవతల ననుసరించి దీర్ఘాయువుతోఁగూడ ఉత్కృష్టమగు తనయాయువుతోఁగూడ, ఉత్తమౌషధుల రసముతోఁగూడ, మేఘునిబలముతో కూర్చెదను. 193

# సూర్యాదర్శనము

తచ్చక్షుః అను మంత్రము (మొదలుకొని సూర్యం దృశే అనునంత వఱకు వటువు ఆదిత్యుని వీక్షించి) 194

మం॥ దేవునిచే నిహితమగు ఆ పరిశుద్ధమగు అచక్షువు తూర్పుదిక్కున పైకి తేచుగాక.

మం॥ పరిశుద్ధమగు సూర్యజ్యోతి నూఱేండ్లు చూచెదముగాక. నూఱేండ్లు జీవించెదముగాక. నూఱేండ్లు ఆనందించెదము గాక. నూఱేండ్లు సంతోషించెదము గాక. నూఱేండ్లు ఉందుముగాక. నూఱేండ్లు వింధుముగాక. నూఱేండ్లు పల్కుదుముగాక. 195

మం. అజీతా స్యామ శరద శ్శతం జ్యోక్చ సూర్యం దృశే.
యస్మిన్ భూత మితి కుమారస్య దక్షిణహస్తం గృహీత్వా.

యస్మిన్ భూతం చ భవ్యం చ సర్వే లోకా స్సమాహితాః గృహ్ణామి త్వా మహం మహ్యం గృహ్ణామి త్వా మహం ప్రజాపతినా మహ్యం గృహ్ణామి నారాయణశర్మన్.

# అథాగ్ని కార్యం

అగ్నిం పరిత్వేతి పరిమృజ్య పరిషిచ్య ఆచమ్య... ఏవంగుణ శుభతిథౌ శ్రీమాన్ గోత్రః ... నామధేయో అహం మమ ఉపాత్త ద క్షయద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థ్యం.

ఆయు ర్వర్చో యశో బలాభివృద్ధ్యర్థం ప్రాత రగ్ని కార్యం సః ధానం కరిష్యే.

మం॥ పరిత్వాగ్నే పరిమృజా మ్యాయుషా చ ధనేన చ సుప ప్రజయా భూయాసగ్ం సువీరో వీరై స్సువర్చా వర్చసా సుః షోషై స్సుగృహో గృహైస్సు పతిః పత్యాసుమేధా మేధయా స్సుబ బ్రహ్మచారిభిః

(పరిమృజ్యాలంకృత్య)

అదితేఽనుమన్యస్వ అనుమతేఽనుమన్యస్వ సరస్వతేఽనుమన దేవ సవితః ప్రసువ,

(అథ సమిధ మాధాయ)

మం॥ నూరేండ్లు ఎవరిని హింసింపకుందుముగాక, దీర్ఘకాలము సూర్యుని చూచుటకొఱకు సమర్థులమగుదుముగాక, యస్మిన్ భూతం అను మంత్రము పలికి కుమారుని కుడిచేతిని గ్రహించి 196

మం॥ ఏ ప్రజాపతియందు భూతభవిష్యత్తులుండునో సర్వలోకములు నిండియున్నవో అతని యనుజ్ఞచే నీవు నానుండి విడిపోకుండునట్లు నేను నిన్ను గ్రహింతును. నిన్ను నేను ప్రజాపతి యనుజ్ఞచే ఓ నారాయణ శర్మా! గ్రహింతును. 197

# ఇంక అగ్నికార్యము

(అగ్నిం పరిత్వా అను మంత్రముచే పరిశుద్ధిచేసి పరిషేచనముచేసి ఆచమనముచేసి) ఇట్టి గుణములుగల .... శుభతిథియందు శ్రీమంతుడు, గోత్రుండుఅగు ... పేరుగల . . . నేను నాపాపము నశించుటద్వారా శ్రీ పరమేశ్వర ప్రీతికొఱకు. 198

అయువు, వర్చస్సు, యశస్సు, బలము. అభివృద్ధి పొందుట కొఱకు ప్రొద్దుటనే అగ్నికార్యమును సమిధాధానమును చేయుదును.

మం॥ ఓ యగ్నీ! నిన్ను ఆయువుచేతను ధనముచేతను అంతట శోధన చేయుదును. సంతానముచే సత్సంతానుఁడ నగుదునుగాక. వీరులగు పుత్రులచే సువీరుఁడ నగుదునుగాక. వర్చస్సుచే సువర్చసుడ నగుదునుగాక. పోషకులగు వారిచే సుపోషకుఁడ నగుదును గాక. గృహములచే సుగృహస్థుడనగుదును గాక. పాలకులచే సుపాలకుఁడ నగుదునుగాక. మేధచే సుమేధుఁడ నగుదునుగాక. బ్రహ్మచారులచేత సుబ్రహ్మచారి నగుదునుగాక. (శుద్ధముచేసి అలంకరించి) 200

ఓ అదితీ ! (దేవమాతా ! ) అనుజ్ఞయిమ్ము ఓ అనుమతీ (అను మంత్రీ = ఊనచంద్రా పూర్ణమాసీ) అనుజ్ఞ యిమ్ము. ఓ సరస్వతీ! అనుజ్ఞయిమ్ము. ఓ సూర్యభగవానుఁడా ! అనుజ్ఞ యిమ్ము. (మరిసమిధలు ఆధానముచేసి హోమము చేసి) 201

మం॥ అగ్నయే సమిధ మాహార్షం బృహతే జాతవేదసే యథా త్వ మ
సమిధా సమిధ్యస ఏవం మామాయుషా వర్చసా సన్యా మేధయా ప్రజ
పశుభి ర్బ్రహ్మవర్చసే నాన్నా ద్యేన సమేధయ స్వాహా.

అగ్నయ ఇదం.

మం॥ ఏధో స్యేధిషీమహి స్వాహా అగ్నయ ఇదం సమిదసి సమేధిషీ
స్వాహా, అగ్నయ ఇధం తేజో సి తేజోమయి ధేహిస్వాహా అగ్
ఇదం.

ఆపోఅద్యాన్వచారిషగ్ం రసేన సమసృక్ష్మహి పయస్వాగ్ం
అగమంతం మా సగ్స్సృజ వర్చసాస్వాహా. అగ్నయ ఇదం. సంమా
వర్చసా సృజ ప్రజయాచ ధనేనచస్వాహా.

అగ్నయ ఇదం.

విద్యున్మే అస్య దేవా ఇంద్రోవిద్యా థ్సహ ఋషిభి స్స్వాహా. ఇం
యేదం, అగ్నయే బృహతే నాకాయ స్వాహా అగ్నయే బృహతే నాకాయే
ద్యావాపృధివీభ్యాగ్ స్వాహా.

ద్యావా పృధివీభ్యాగ్ మిదం.

ఏషా తే అగ్నే సమి త్తయావర్ధస్వ చాప్యాయస్వచ తయా
ర్ధమానో భూయాస మాప్యాయమానశ్చ స్వాహా.

అగ్నయ ఇదం.

మం॥ గొప్పవాఁడును జాతవేదుడునునగు అగ్నికొఱకు సమిధల నర్పింతును ఓయగ్నీ! ఎట్లునీవు సమిధచే దీపించుచున్నావో, అట్లేనన్ను ఆయుష్షుచేతను వర్చస్సుచేతను లాభముచేతను మేధచేతను సంతానముచేతను పశువుల చేతను బ్రహ్మవర్చస్సు చేతను అన్నాదుల చేతను వృద్ధిపొందింపు అగ్నికొఱ కిది యర్పితమగుఁగాక. 202

మం॥ ఓ సమిధలారా! మిమ్ము మండించు సాధనములుగ మే మగుదుము గాక (అగ్నికి ఇది అర్పిత మగుఁగాక) నీవు సమిధవు మేము నిన్ను మండింప జేయుదుము గాన, అగ్ని కిది యర్పిత మగుఁగాక. నీవు తేజస్సువు నాయందు తేజముంచుము. అగ్ని కిది ఆహుతి యర్పిత మగుగాక. 203

మం॥ ఇప్పుడు ఈకర్మను (సమిధాధాన రూపమగు కర్మను)సక్రమముగా చేయుదును సమిధా దానమందలి రుచిచే శ్రద్ధచేగూడినవాడ నగుదుముగాక (రసః = బ్రహ్మ బ్రహ్మసాయుజ్యమును పొందుదుముగాక) హవిస్సును దాల్చి వచ్చుచున్న నన్ను వర్చస్సుతోఁ గూర్చుదువుగాక, అగ్నికీ యాహుతి యర్పితమగుఁగాక.... ఓ యగ్నీ! వర్చస్సుతోడను సంతానము తోడను ధనముతోడను గూర్చుదువుగాక. అగ్నికీ యాహుతి యర్పిత మగుఁగాక. 204

మం॥ ఈ నన్ను దేవతలు తెలిసికొందురుగాక ఋషులతోఁ గూడ నింద్రుఁడుగూడ నన్నుఁ దెలిసికొనునుగాక. ఇంద్రునికొఱకు స్వర్గద్వారమగు గొప్పవాఁడగు అగ్నికీయాహుతి యర్పిత మగుఁగాక. భూమ్యాకాశముల కొఱకీ యాహుతి యర్పితమగుఁగాక.

మం॥ ఓ యగ్నీ ఇదిగో నీకు సమిధ యర్పించుచున్నాను. దానితో వృద్ధిపొందుము. సంతృప్తి పొందుము. దానితో నేను వృద్ధిపొందిన వాఁడనై సంతృప్తి పొందినవాఁడ నగుదునుగాక. అగ్నికీ యాహుతి యర్పిత మగుఁగాక. 205

యోమా గ్నే భాగినగ్ం సంత మ థాభాగం చికీర్ష్యత మగ్నే తం కురు. మామగ్నే భాగినం కురు స్వాహా.
అగ్నయ ఇదం.

సమిధ మాధా యాగ్నే సర్వవ్రతో భూయాసగ్ ది
భూస్స్వాహా అగ్నయ ఇదం భువస్స్వాహా వాయవఇదం.
సువస్స్వాహా సూర్యాయేదం.

ఓంభూర్భువస్సువ స్స్వాహా ప్రజాపతయ ఇదం అదితే
గ్గసా.... ప్రాసావీః ఇతి పరిషేచనం కృత్వా.
(అగ్న్యుపస్థానం)

యత్తే అగ్నే తేజస్తే నాహం తేజస్వీ భూయాసం యత్తే
వర్చస్తే నాహం వర్చస్వీ భూయాసం యత్తే అగ్నే హరస్తేనా
హరస్వీ భూయాసం మయి మేధా మ్మయి ప్రజామ్మ య్యగ్ని
దధాత్తు మయి మేధా మ్మయి ప్రజామ్మ యీన్ద్రఇంద్రియ న్దధాతు
మేధా మ్మయిప్రజా మ్మయి సూర్యో భ్రాజోదదాతు.

మాన స్తోకేతనయే మాన ఆయుషి మానో గోషు మానో అ
రీరిషః వీరా న్మానో రుద్రవమితో వధీ ర్హవిష్మన్తో నమసా వి
త్ర్యాయుషం జమదగ్నే. కశ్యపస్య త్ర్యాయుషం యద్దేవా నా
యుషం తన్మేఅస్తు త్ర్యాయుషం.

మం॥ ఓ యగ్నీ! వ్రతభాగమును పొందుటకుఁ దగిన నన్ను ఎవఁడు భాగమునకుఁ దగనివానినిగా జేయగోరు చున్నాఁడో వానిని ఓ యగ్నీ! భాగమునకుఁ దగనివానినిగాఁ జేయుము. ఓ యగ్నీ! నన్ను భాగమునకు తగినవానినిగాఁ జేయుము. అగ్ని కీ యాహుతి యర్పిత మగుఁగాక, 206

ఓ యగ్నీ! సమిధను ఆధానముచేసి సర్వవ్రతములు చేసినవాఁడ నగుదునుగాక. భూఃస్వాహా అగ్నికిది. భువస్స్వాహా వాయువునకిది 207

సువస్స్వాహా సూర్యునికిది, ఓం భూర్భువస్సువస్స్వాహా. ప్రజాపతికిది, ఓ యదితీ! యనుజ్ఞ యిమ్ము .... అనుజ్ఞయిమ్ము. అని పరిషేచనము చేసి. 208

(అగ్న్యుపస్థానము)

మం॥ ఓ యగ్నీ! నీకెట్టి తేజస్సుగలదో దానిచే నేను తేజస్వినగుదునుగాక ఓ యగ్నీ! నీకెట్టి వర్చస్సుగలదో దానిచే నేను వర్చస్వి నగుదునుగాక. ఓ యగ్నీ! నీకెట్టి గ్రహణ (హరస్) శక్తి గలదో దానిచే నేను హరస్విని (గ్రహణపరుఁడను) అగుదునుగాక. నాయందు మేధను, నాయందు సంతానమును అగ్నికూర్చునుగాక, నాయందు మేధను నాయందు సంతానమును నాయందు ఇంద్రియమును ఇంద్రుఁడు గూర్చుఁగాక. నాయందు మేధను నాయందు సంతానమును ప్రకాశించు సూర్యుఁ డిచ్చుఁగాక. 209

మా కున్న తక్కువ సంతానమును మా యాయువునందు మా గోవులందు హింస గూర్పకుము, ఓ రుద్రుఁడా! మాచే భావితుఁడవై మా వీరులను వధింపకుము, హవిస్సు గలవారమై నీకు నమస్కారము చేయుదుము. జమదగ్ని యాయువుకంటే మూఁడురెట్లు ఆయువును, కశ్యపుని యాయువుకంటే మూడురెట్లు ఆయువును, దేవతల యాయువుకంటే మూడురెట్లు ఆయువను ఆయువను నాకు ఇమ్ము. మూడురెట్లు ఆయు వగుఁగాక. 210

భస్మనా శిరోలలాట వక్షస్కంధేషు తిలకాని కుర్యాత్ మేధ భూయాసం తేజస్వీ భూయాసం వర్చస్వీ భూయాసం బ్రహ్మవర్చ భూయాసం ఆయుష్మాన్ భూయాసం అన్నాదో భూయాసం యశ భూయాసం సర్వసమృద్ధో భూయాసం పునస్త్వాదిత్యా రుద్రా వః స్సమిన్ధం తాంపునర్బ్రహ్మణో వసువీథయజ్ఞైః ఘృతేన త్వ న్తను వర్ధయస్వ సత్యాస్సన్తు యజమానస్య కామా స్స్వాహా. 2

అగ్నయే వసునీథాయేదం స్వస్తి శ్రద్ధాం మేధాం య ప్రజ్ఞాం విద్యాబుద్ధిం శ్రియం బలం ఆయుష్యం తేజ ఆరోగ్యం దే మే హవ్యవాహన. 2

యస్య స్మృత్యా చ నామోక్త్యా తపో హోమక్రియాదిషు న్యూన సంపూర్ణతాం యాతి సద్యోవందే త మచ్యుతం 2

మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం హుతాశన యద్ధుతం మయా దేవ పరిపూర్ణం తదస్తు తే!

చతుస్సాగర .... అభివాదయే 2

## ఇది అగ్నికార్యమ్

తతోగురుం మాతర మన్యాగ్శ్చ వృద్ధా న్నమస్కుర్యాత్ మాతృభిక్షాం యాచయేత్ తతో గురుర్బ్రహ్మచార్యసీతి బాధ మేవంక మితివటుః బ్రూయాత్ (ఆచార్యః) బ్రహ్మచార్యసి (కుమారః)బాఢ కామచారవాదభక్షణ కామోనభవామి (ఆచార్యః) ఆపోశాన్న, (కుమారః బాఢమశ్నామి, 21

(భస్మను శిరస్సున నుదుటను రొమ్మున భుజములందు తిలకము లుంచవలయును) మేధావి నగుదునుగాక, తేజస్వి నగుదును గాక. బ్రహ్మ వర్చస్వి నగుదును గాక. దీర్ఘాయుష్మంతుఁడ నగుదునుగాక. అన్నదాత నగుదునుగాక. యశస్వి నగుదును గాక. సర్వసమృద్ధుఁడ నగుదునుగాక. 211

ఆదిత్యులు రుద్రులు వసువులు మఱి వర్ధిల్లుదురుగాక. మఱియు దేవతలకు వసులనర్పించు నగ్ని, యజ్ఞములచె బ్రహ్మలు వర్ధిల్లుదురు గాక. మే మర్పించు నేతిచే మీ తనువును వర్ధిల్లఁజేయుము యజమానుని కామములు సత్యములు అగుఁగాక. 212

వసునాథుఁడైన యగ్నికి యాహుతి యర్పిత మగుఁగాక. స్వస్తి యగుఁగాక. ఓ హవ్యవాహనా! శ్రద్ధను మేధను యశస్సును ప్రజ్ఞను విద్యను బుద్ధిని సిరిని బలమును ఆయువును తేజస్సును ఆరోగ్యమును నాకిమ్ము. 213

ఎవని స్మరణచే ఎవని నామోక్తిచేత తపోహోమ క్రియాదులందు గలిగిన లోపము వెంటనే పోవునో ఆ యచ్యుతునికి నమస్కరింతును. 214

ఓ హుతాశనా! మంత్రహీనముగా క్రియాహీనముగా భక్తిహీన ముగా నాచే నెయ్యది హోమము చెయఁబడెనో దేవా! అది నాకు సంపూర్ణ మగుఁగాక. చతుస్సాగర పర్యంతము నమస్కరించు చున్నాను. 215

ఇది యగ్నికార్యము

పిదప గురువుకు తల్లికి ఇతరులగు పెద్దలకు నమస్కరింప వలయును మాతృభిక్షను యచింవ వలయును.

గురువు :- బ్రహ్మచారి వయితివి.

వటువు :- తప్పక అట్లే చేయుదును.

ఆచార్యుఁడు :- బ్రహ్మచారి వయితివి.

కుమారుడు :- తప్పక స్వేచ్ఛగా తిరుగుట స్వేచ్ఛగా మాటాడుట స్వేచ్ఛగా తినుట ఈ కోరికలను వదలెదను.

ఆచార్యుఁడు :- నీరు త్రాగుము.

కుమారుఁడు — తప్పక అట్లే త్రాగెదను. 219

(ఆచార్యః) కర్మకురు. (కుమారః) బాఢం కరోమి (ఆచార్యః) మాసుషుప్థాః (కుమారః) బాఢం ధివా నస్వపిమి. (ఆచార్యః) భిక్షాచర్యం చర, (కుమారః) బాఢం చరామి. (ఆచార్యః) అచార్యా ధీనో భవ, (కుమారః) బాఢం భవామి. 217

తతో గురుం మాతర మన్యాగ్ శ్చ వృద్ధా న్నమస్కుర్యాత్. ఆదౌ నమస్కారం కృత్వా చతుస్సాగర పర్యంతం గో బ్రాహ్మణేభ్యశ్శుభం భవతు. భవన్ భిక్షాం దేహితి పురుషం. భవతి భిక్షాం దేహీతి స్త్రియం యాచయేత్. వటురాదిత్య ముపస్థాయ. 218

యస్యతే ప్రథమవాస్యగ్ం హరామ స్తం త్వా విశ్వే అవంతు దేవాః తంత్వా భ్రాతర స్సువృధో వర్ధమాన మనుజాయంతాం బహవ స్సుజాతమ్ ఆశీర్వాదః.

ఇత్యుపనయనమ్. 219

గాయత్రీం గురుణాదిష్టాం తిష్ఠన్నా సూర్యమభ్యసేత్ సూర్యేఽస్త శిఖరం ప్రాప్తే సాయంసంధ్యా ముపక్రమేత్ అగ్ని కార్యంతతః కుర్యా త్సంధ్యయో రుభయో రపి. తతో భివాదయేద్వృద్ధానసావహ మితి బ్రువన్. 220

సగ్ంశాసనాంతే భిక్షాచరణం-అథాస్మా అరిక్తం పాత్రం ప్రయతశ్చన్నాహ మాతరమేవాగ్రే భిక్ష స్వేతి బోధాయన గృహ్యాత్ వాసశ్చతుర్థీ ముత్తర యాదత్తే న్యత్పరిధాప్య, 221

యస్య తే ప్రథమవాస్యగ్ంహరామస్తం త్వా విశ్వే అవంతు దేవాః తం త్వా భ్రాతర స్సువృధో వర్ధమాన మనుజాయంతాం బహవ స్సుజాతం గురోవాసస్తే దదా మీతి దద్యాత్. 222

ఆచార్యుఁడు:- కర్మచేయుము. కుమారుఁడు:- తప్పక చేయుదును
చార్యుఁడు:- నిద్రింపకుము. కుమారుఁడు:- తప్పక పగలునిద్రింపను.
చార్యుఁడు:- భిక్షాచర్యము చేయుము. కుమారుడు:- తప్పకచరింతును.
చా:- అధ్యాయాధీనుడ వగుము. కుమారుఁడు:- తప్పక అగుదును. 217

పిదప గురువునకు తల్లికి ఇతరులగు వృద్ధులకు నమస్కరింప వల
యును. (మొదట నమస్కరించి) నాలుగుసముద్రాలవఱకు గోబ్రాహ్మణుల
అకు శుభమగుఁగాక...అయ్యా! భిక్ష పెట్టుము. (అని పురుషులను అడగ
వలయును) అమ్మా! భిక్ష పెట్టుము అని స్త్రీలను అడుగవలయును) వటువు
పిత్రుని పూజించి. 218

౦॥ ఇదివఱకు నీవు ధరించిన వస్త్రమును మేము గ్రహించెదము అట్టి
న్ను సర్వదేవతలు రక్షింతురు గాక. అనేకులు సోదరులు బాగుగా
ర్ధిల్లినవారై వర్ధిల్లి సుజాతుఁడ వైన నిన్ను అనుసరించి పుట్టుదురు గాక.
శీర్వాదము. ఇది ఉపనయునము 119

(గురువుచే నుపదేశింపఁబడిన గాయంత్రిమంత్రమున నిలుచుండి
ార్యు డుండువఱకు అభ్యసింప వలయును. సూర్యుడస్తమింపఁగా
యంకాలసంధ్యను ఉపక్రమింపవలెను. పిదప రెండుసంధ్యలలోను
గ్నికార్యమును జేయవలెను. పిదప 'నే నీ పేరుగలవాఁడను' అని పలు
చు పెద్దలకు నమస్కరింపవలయును 220

గురుశిక్షణ పిదప భిక్షాచర్య. పిదప వీనికి అర్ధికపాత్రను ఇచ్చి
ల్లిని మొదట భిక్ష అడుగుమని వలికెను. ఇట్లు బోధాయన గృహ్య
ాత్రమున నుండెను.

తరువాత మంత్రముచే నింకొక వస్త్రమును గట్టించి 221

౦॥ ఇదివరకు నీవు ధరించిన వస్త్రమును మేము గ్రహించెదము. అట్టి
న్ను సర్వదేవులు రక్షింతురుగాక ఆనేకులు సోదరులు బాగుగా వర్ధిల్లు
రు గాక.

ఓ గురువా! నీకు వస్త్రమును ఇచ్చుచున్నాను. (అని ఈయవలయును)

# స్నాతకవ్రతం

అథ సమావర్తనముచ్యతే 1

శ్లో॥ వేదోదితానాం నిత్యానాం కర్మణాం సమతిక్రమే స్నాతక వ్రత లోపే చ ప్రాయశ్చిత్త మభోజనం॥ 2

ఆచమ్య....ఏవంగుణ... శుభతిథౌ శ్రీమాన్....గోత్రః....నామధేయః శ్రీమతః ....గోత్రస్య ....నామధేయస్య మమ ఉపాత్త దురిత క్షయద్వారా శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం మమాయు ష్యాభివృద్ధ్యర్థం స్నాతక వ్రతాఖ్యం కర్మ కరిష్యమాణ స్తదంగత్వేన తదాదౌశుద్ధ్యర్థం ... స్వస్తిపుణ్యాహ వాచనం కరిష్యే. 3

ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం శ్రీ మహాగణాధిపతి పూజాం కరిష్యే. 4

గణాధిపతిపూజాం కృత్వా పుణ్యాహం వాచయిత్వా. 5

అచమ్య. . ఏవంగుణ .... శుభతిథౌ శ్రీమాన్ ....గోత్రః . . నామ ధేయః శ్రీమతః . , . గోత్రస్య . . . నామధేయస్య . . . మామయుష్యాభి వృద్ధ్యర్థం ఉపనయనదినమారభ్యసమావర్తన శుభ లగ్న పర్యంతం బ్రహ్మ చర్య వ్రతలోప ప్రాయశ్చిత్తం కరిష్యే. 6

యథాశక్తి తండుల సహిత పరిషద్దక్షిణాం గృహీత్వా. 7
ఉపస్థాయ.
అత్మ ప్రదక్షిణత్రయం కృత్వా.

శ్లో॥ సమస్త సంవత్సమవాప్తి హేతవః, సముత్థితాపత్కులధూమ కేతవః
అపార సంసారసముద్రసేతవః పునంతు మాంబ్రాహ్మణపాదపాంసవః

# స్నాతకవ్రతము

ఇంక సమావర్తనము చెప్పఁబడుచున్నది. 1

వేదోదిత నిత్యకర్మల నతిక్రమించినప్పుడును స్నాతకవ్రతలోప
ందును ప్రాయశ్చిత్తము అభోజనము. (ఆచమనము చేసి) 2

ఇట్టి గుణములు గల . . . శుభతిథియందు శ్రీమంతుఁడను . . .
తుఁడను . . నామధేయుఁడను . . శ్రీమంతుఁడను. . . గోత్రుఁడనైన . .
రుగల. . . నాకు సంభవించిన పాపములు నశించుటద్వారా శ్రీ పర
శ్వర ప్రీత్యర్థ్ నా యాయువు వృద్ధిపొందుటకై స్నాతకవ్రతమను కర్మ
యుఁబోవువాఁడను దానికి అంగముగా . . . దానికి మొదట శుద్ధి కొఱకు
స్తి పుణ్యాహవాచనము చేయుదును. 3

మొదట నిర్విఘ్నముగ కర్మ పరిసమాప్తి కొఱకు శ్రీ మహాగణపతి
జను చేయుదును. 4

గణపతిపూజ చేసి పుణ్యాహవాచనము చేసి. 5

ఆచమనము చేసి ఇట్టి గుణములు గల.... శ్రీమంతుఁడనైన గోత్రుఁ
నైన పేరుగల నాకు ఆయువు వృద్ధి పొందుటకొఱకు ఉపనయన దినము
ుదలుకొని సమావర్తన శుభలగ్నము వరకు బ్రహ్మచర్య వ్రతలోప
్రాయశ్చిత్తము చేయుదును. 6

యథాశక్తిగ బియ్యమును పరిషద్దక్షిణను చేతితో పట్టుకొని సమీ
ంచి ఆత్మప్రదక్షిణము మూడుసార్లు చేసి. 7

ను॥ సంపదల్ కూర్చి. యాపదల్ ద్రోలి, సంసారవార్ధిని
దాటించి శుద్ధిఁ జేయుతన్ బ్రాహ్మణ పాదధూళులు. 8

ఆపద్ఘన ధ్వాంత సహస్రభానవః
సమీహితార్థార్పణ కామధేనవః
సమస్త తీర్థాంబు పవిత్రమూర్తయో
రక్షంతు మాం బ్రాహ్మణ పాదపాం సవః. 9

శ్లో॥ అధివ్యాధి హరం నౄణాం, మృత్యుదారిద్ర్య నాశనం
శ్రీపుష్టి కీర్తిదం వందే, విప్ర శ్రీపాద పంకజం. 10

శ్లో॥ విప్రౌఘదర్శనా త్సద్యః క్షీయంతే పాతరాశయః
వందనాన్మంగళావాప్తి రర్చనా దచ్యుతం పదం 11

శ్లో॥ నమో బ్రహ్మణ్యదేవాయ
గోబ్రాహ్మణ హితాయచ
జగ ద్ధితాయ కృష్ణాయ
గోవిందాయ నమో నమః. 12

మం॥ యావతీర్వై దేవతా స్తా స్సర్వా వేదవిది బ్రాహ్మణే వసంతి తస్మాద్బ్రాహ్మణేభ్యో వేద విద్భ్యో దినే దినే నమస్కుర్యా న్నాశ్లీలం కీర్తయే దేతా ఏవ దేవతాః ప్రీణాతి, 13

యథోక్తదక్షిణామివ స్వీకృత్య మమోపనయనాది సమావర్తన పర్యంతం మధ్యేసంభావితానాం పాపానాం అస్నానసంధ్యావందన జప. హీన భిక్షాగ్నికార్య, శూద్రాదిస్పర్శన, నిందితాన్నభోజన ఖట్వాది శయన ఖట్వాధిరూఢ జలపాన భక్షణ, క్షౌర కౌపీనకటిసూత్ర యజ్ఞోప వీతాఽజిన దండధారణ దర్పణ దర్శన వృద్ధోల్లంఘన పాషండాది సంపర్క ప్రభృతి త్రయస్త్రింశ న్నిమిత్తానాం సర్వేషాం దోషాణా మపనోదనార్థం బ్రహ్మచర్య వ్రతలోప ప్రాయశ్చిత్తం నిశ్చిత్య ఉపవిశ్య మా మనుగృహ్ణంతు భవంతః

పురోహితాదయ అనుగృహ్ణీమః 14

యజమానస్య....గోత్రోద్భవస్య....నామధేయస్య....ఉపనయన ప్రభృతి ఏతత్క్షపర్యంతం సంభావితేభ్య స్స ర్వేభ్యః పాపేభ్యో విముక్తి 15
ర్భూయా దిత్యేషా సభానుగృహ్ణాతు.

స్నాతకవ్రతాధికారసిద్ధిర స్త్వితి భవంతో బ్రువంతు. 16

స్నాతకవ్రతాధికారసిద్ధి రస్తు. 17

ఓం భూః ....శుభతిథౌ మమ శరీరశుద్ధ్యర్థం స్వర్ణధాన్యా జ్యకృ 18
చ్ఛ్రాణి చ కరిష్యే.

శ్లో॥ స్వర్ణం పవిత్ర మమలం స్వర్ణం పాపప్రణాశనం
స్వర్ణం హి శంకరం యస్మా దతశ్శాంతిం ప్రయచ్ఛ మే 19

ధన్యంకరోషి దాతార మిహ లోకేపరత్రచ యస్మాత్తస్మా
చ్ఛివం మే స్యాదత శ్శాంతిం ప్రయచ్ఛ మే. 20

కామధేనోస్సముద్భూతం సర్వక్రతుషు సంస్థితం,
దేవానామాజ్యమాహార మతశ్శాంతిం ప్రయచ్ఛ మే। 21

శ్లో॥ హిరణ్యగర్భ గర్భస్థం హేమ బీజం విభావసోః।
అనంతపుణ్యఫలద మతశ్శాంతిం ప్రయచ్ఛ మే. 22

ఇదం కృచ్ఛ్రత్రయ ప్రత్యామ్నాయం శ్రీ మహావిష్ణు స్వరూ పాయ....ప్రీత్యర్థం స్వర్ణకృచ్ఛ్ర ప్రత్యామ్నాయం యథాశక్తి హిరణ్యం తుభ్యం.... న మమ. 23

శ్రీమహావిష్ణు ప్రీత్యర్థం ధాన్యకృచ్ఛ్ర ప్రత్యామ్నాయం న మమ. 24

ఏభిస్స్వర్ణ ధాన్యాజ్య కృచ్ఛైశ్చ భగవాన్ త్సర్వా
శ్రీమహావిష్ణు స్సుప్రీతోవరదో భవతు। మమశరీర శుద్ధిరస్త్వితిభవ
బ్రువంతు.

శరీరశుద్ధి రస్తు.

ఆచమ్య .... ఏవంగుణ ... శుభతిథౌ మమ బ్రహ్మచర్య వ్రత
ప్రాయశ్చిత్తార్థ పాహి త్రయోదశహోమం కరిష్యే.

స్థండి లోల్లేఖనాద్యాజ్య సగ్గం స్కారాంతే అత్ర చతుష
ప్రయోగం కుర్యాత్.

పూర్వపరిషేచనం కృత్వా

ఏకం ద్వేత్రీణి చత్వారి

సర్వప్రాయశ్చిత్తం కరిష్యే. ఓంభూర్భువస్సువస్స్వాహా ప
పతయ ఇదం అదితే అన్వమగ్గస్థాః... ప్రాసావీః, ఇత్యుత్తర పరిషేచ
కుర్యాత్, అనేన పాహి త్రయోదశ హోమేన భగవాన్ త్సర్వాత్మకః ప్రీ
మమ స్నాతక వ్రతాధికార సిద్ధిర స్త్వితి, బ్రువంతు స్నాతక వ్రతాధి
సిద్ధిరస్తు. ప్రాణానాయమ్య, ఏవంగుణ . . . తిథౌ శ్రీపరమేశ్వర ప్రీత్య
ఆయుర్వర్చోయశో బలాభివృద్ధ్యర్థం ప్రాతరగ్ని కార్యం సవి
ధానం కరిష్యే. 29, 30, 31.

పరిత్వాగ్నే- అహం భో అభివాదయే (అగ్నికార్యం (చూ 100మ
వేదమమధీత్య స్నాస్యన్. ఆచమ్య . . . ఏవంగుణ . . . శుభతిథౌ శ్రీమ
గోత్రః . . . నామధేయస్య మమాయుష్యాభి వృద్ధ్యర్థం స్నాతక వ్రతా
కర్మకరిష్యే. స్నాతక వ్రతాంగత్వేన రక్షార్థం రక్షాబంధనం కరిష్యే.
బంధన దేవతాభ్యో నమః ధ్యానావాహనాది షోడశోపచారపూ
సమర్పయామి.

ఈ స్వర్ణ ధాన్యాజ్యకృచ్ఛ్రముల చేత భగవంతుఁడగు సర్వాత్మకుఁ డునగు శ్రీమహావిష్ణుఁడు సుప్రీతుఁడై వరముల నిచ్చువాఁడగుఁగాక. నా శరీర పరిశుద్ధి గలుగుఁగాక యని మీరు వలుకుదురుగాక. 25

బ్రాహ్మణులు:- శరీర పరిశుద్ధి యగుఁగాక. (ఆచమనముచేసి) ఇట్టి గుణములుగల .... శుభతిథియందు నాకు బ్రహ్మచర్యవ్రత లోపముల ప్రాయశ్చిత్తము కొఱకు పాహిత్రయోదశ హోమమును చేయుదును. స్థండిలోల్లేఖ నాద్యాజ్య సంస్కారాంశముదాఁక ఇక్కడ చతుష్పాత్ర ప్రయోగము చేయవలయును పూర్వపరిషేచనముచేసి. 28

సర్వ ప్రాయశ్చిత్తమును చేయుదును. ఓం భూర్భువస్సు వర్లోక ములు అర్పితమగుఁగాక. ప్రజాపతికిది. ఓ అదితీ అనుమతింపుము . . . అని యుత్తర పరిషేచనము చేయవలెను. ఈ పాహిత్రయోదశ హోమము చేత సర్వాత్మకుఁడైన భగవంతుఁడు . . . తృప్తిపొందుఁగాక. నాకు స్నాతక వ్రతాధికార సిద్ధి కలుగుఁగాక. అని మీరు వల్కుదురు గాక స్నాతక వ్రతాధికార సిద్ధియగుఁగాక. ప్రాణాయామము చేసి ఇట్టి గుణ ములు గల తిథియందు శ్రీ పరమేశ్వర ప్రీతికొఱకు అయుపు వర్చస్సు యశస్సు బలము అభివృద్ధి యగుటకు ప్రాతరగ్ని కార్యమును సమిధా ధానమును చేయుదును. 29. 30. 31.

మం॥ ఓ యగ్నీ! నిన్ను ఆయువుచేతను ధనముచేతను అంతట శోధన చేయుదును. 32

ఓయీ నేను నమస్కరించుచున్నాను. (వేదమును చదివిస్నానము చేయఁబోవుచు) ఆచమనము చేసి ఇట్టి గుణములుగల శుభతిథియందు శ్రీ మంతుఁడను గోత్రుఁడను పేరుగలవాఁడను. శ్రీమంతుఁడను సూత్రము వాఁడను ...పేరుగల నాకు ఆయువు వృద్ధి చెందుటకు స్నాతక వ్రతమును కృచేయుదును. స్నాతకవ్రతాంగముగా రక్షణకొఱకు రక్షాబంధనము ధరింతును. రక్షాబంధన దేవతలకు నమస్కారము. ధ్యానము ఆవాహనము మొదలగు షోడశోపచార పూజను సమర్పింతును. 33

విశ్వేత్తాతే నవనేషు ప్రవాచ్యాయాచకర్థ మఘవన్నింద్రసున్వతే పారావతం య త్పురు సంభృతం వ స్వపావృణో శ్శరభాయఋషి బంధవే రక్షాబంధనముహూర్త స్సుముహూర్తోఽస్తు. 34

షట్పాత్రప్రయోగః. ఓం భూర్భువసువరోమ్ చత్వారి శృంగా త్రయో అస్య పాదాద్వే శీర్షే సప్తహస్తాసో అస్య త్రిధాబద్ధో వృషభోరోర వీతి మహాదేవో మర్త్యాగ్ం ఆవివేశ ఏకం ద్వే త్రీణి చత్వారి. అథాజ్యభాగౌ స్రుచా జుహోతి :- అగ్నయేస్వాహేత్యుత్తరార్థ పూర్వార్ధే అగ్నయ ఇదం. సోమాయస్వాహేతి దక్షిణార్ధపూర్వార్థే సోమయేదం సమం పూర్వేణ. ఎగ్నయేస్వాహా. మధ్యే అగ్నయ ఇదం.

అథపాలాశీగ్ం సమిధ ముత్తర యాధాయ. 35

ఓం ఇమగ్గ్ స్తోమ మర్హతే జాతవేదసే రథ మివ సమ్మహేమా మనీషియా భద్రాహి వః ప్రమతి రస్యసగ్ం స ద్యగ్నే సఖ్యే మారిషా మావయంతవ. అగ్నయే జాతవేదస ఇదం. అథ ఉత్తరేణాగ్నిం కట ఉపవిశ్య.

ఓ యింద్రుఁడా! నీవు యజ్ఞములందు సోమ రసమిచ్చెడి యజమానుని కొఱకు ఏకర్మలు చేసితివో ఆ కర్మలు చెప్పఁదగినవి.

అంతములేని నీవు పరావత్తు అను పేరుగల శత్రువునికు సంబంధించిన ధనమును శరభుఁడను పేరుగల ఋషికొఱకు అధికముగా సంపాదించినట్లు చేసితివి.

ఈరక్షాబంధన ముహూర్తము శుభముహూర్త మగుఁగాక.
రక్షాబంధన ముహూర్తము సుముహూర్తమగుఁ గాక. 34

షట్పాత్రి ప్రయోగము- భూర్భువస్సువర్లోకము ఓంకార రూపమైనవి దీనికి నాలుగు విధములైన శబ్దములు శృంగములు, మూఁడు కాలములు పాదములు, నిత్యా నిత్యరూపశబ్దములు రెండు శిరస్సులు, సప్త విభక్తులు చేతులు ఉరమున కంఠమున శిరస్సున బంధింపఁబడిన ఈశబ్దరూప వృషభము ధ్వనిచేయుచున్నది. ఇది మహాదేవుఁడై మనుష్యులను ఆవేశించెను.

ఒకటి రెండు మూఁడు నాలుగు, ఇంక వేయిభాతములను స్రువముతో ఆహుతి చేయుచున్నాము. అగ్నికొఱ కర్పితమగుఁగాక, అను దానిచే ఉత రార్థ పూర్వార్థములు అగ్నికిని సోముని కర్పితమగుఁగాక అను దానిచే రక్షిణార్థ పూర్వార్థములు, సోమునకిది మిగిలినది పూర్వము వలెనే. అగ్నికర్పితమగుఁగాక అనుదానిచే మధ్యభాగము అర్పితమగుఁగాక.

పిదప మోదుగుసమిధను ఉత్తరముగా ఉంచి. 35

మం॥ సారథిస్వేచ్ఛగా రథమును నడుపునట్లు అర్హుఁడైన జాతవేదునకిస్తోత్రమును జేయుదుము. ఈ యగ్ని సభయందు మాకు శుభమైన యనుగ్రహ రూపమైన బుద్ధికలుగుఁగాక. ఓయగ్నీ నీమైత్రి యందు మేము ఎవనిచేతను హింసింపఁబడకుందుముగాక.

జాతవేఁదుడగు అగ్నికిది యగుఁగాక.
(మరి అగ్నికిత్తరముగా చాంయు గూర్చుండి)
త్ర్యాయుషమని కత్తిని మంత్రించి 36

త్ర్యాయుషం జమదగ్నేః కశ్యపస్య త్ర్యాయుషం యద్దేవానాం త్ర్యాయుషం తన్మే అస్తు త్ర్యాయుషం. శివో నామా సీతి యజుషా వస్త్రే ప్రదాయ, శివో నామాసి స్వధితి స్తే పితా నమస్తే అస్తు మాహిగ్ంసీః అపాగ్ం సగ్ం సజ్ఞనాద్యాకౌశ నిధానాత్సమానం.

ఉష్ణేన వాయ విత యజుషా ఉష్ణా శ్శీతాస్స్వప ఆనీయ 37

ఉష్ణేన వాయువుదకే నే హ్యదితిః కేశాన్ వపతు. ఉష్ణోదకం శీతోదకే నినీయ, అప ఉందం త్వితి కుమారస్య శిర ఉనత్తి. 38

అప ఉందంతు జీవసే దీర్ఘాయుత్వాయ వర్చసే, జ్యోక్చసూర్యం దృశే, యే నావప దితిచతస్పృభిః ప్రతిమంత్రం ప్రదక్షిణం ప్రతిదిశం ప్రవపతియే నావపత్సవితా క్షురేణ సోమస్య రాజ్ఞో వరుణస్య విద్వాన్, తేన బ్రహ్మణో వప తే దమస్యాయుష్మాన్ జరదష్టిర్యథాసదియం... శర్మా, ఇతిపూర్వతో వపతి, తాన్ కేశాంశ్చకృత్పిండే నిధాయ అప ఉపస్పృశ్య, త్రీగ్ స్త్రీన్ దర్భా నంతర్ధాయ.

యఃతురేణే తి ప్రథమవపంతం మాతానుమంత్రయతే 39

మం॥ జమదగ్ని కెట్టి కౌమారయౌవనస్థవిర రూపత్ర్యాయుషము
శ్యపుని కెట్టి త్ర్యాయుషము, దేవతల కెట్టి త్ర్యాయుషము, ఉన్నదో
ః త్ర్యాయుషమ్ము నా కగునుగాక. శివోనామాసి అను యజుస్సుచే
ప్తకిచ్చి.

మం. నీవు శివుఁడవే, నీ తండ్రి వజ్రము. నీకు నమస్కారమగుఁ
గాక. నన్ను హింసింపకుము. (నీళ్ళయొక్క సంసర్జనము మొదలైనవి
ధానమువరకు సమానమే) ఉష్ణేనవాయో అను మంత్రముచే
ీరువెచ్చని నీళ్ళు తెచ్చి. 37

మం॥ ఓ వాయువా! ఉష్ణోదకముతో రమ్ము అదితి దేవత కేశ
పనము చేయుఁగాక. ఉష్ణోదకము తెచ్చి) ఆపఉందంతు అను మంత్రి
ముచే కుమారుని శిరస్సు తడుపుచున్నాడు. 38

మం॥ దీర్ఘాయువైన జీవనము కొఱకు, తేజస్సు కొఱకు, దీర్ఘ
ాలము సూర్యుని చూచుటకొఱకు, ఉదకములు కుమారుని శిరస్సును
డపునుగాక. (యేనావపత్ అను నాల్గు మంత్రములచే ప్రతి మంత్రి
ఱను ప్రతిదిక్కును కేశ వపనమును జేయును.)

మం॥ ఏ కత్తిచే విద్వాంసుఁడైన సవిత (సూర్యుడు) సోముని
యొక్కయు రాజైన వరుణుని యొక్కయు కేశ వపనము చేసెనో
ానిచేతనే ఓ బ్రాహ్మణులారా! ఈ యాయుష్మంతుఁడైన నారాయణ
ర్మ జీర్ణాహారు డగునో అ విధముగా ఈ బాలుని కేశములను సత్కర్తి
ఱకు శుభముకొఱకు వపనము చేసెను. (అని తూర్పువైపుకు వపనము
ేయును) ఆ కేశములను మట్టిపాత్రయందుంచి నీరు ముట్టుకొని మూఁడు
మూఁడు దర్భలను గప్పి (మక్షురేణ అని మొదట వపనము చేయువానితో
ాటు తల్లికూడ మంత్రించును) 39

యత్క్షురేణ మర్చ.... తేనతే య తాసు పేశసా వస్త్రాన కేశాః
శుంధి, శిరో నూ స్యాయుః ప్రమోషీః వపామి శర్మన్. 41

యేన పూషా బృహస్పతే రగ్నే రింద్రస్య చాయుషే వపత్,
తేనాయుషే వపసౌశ్లోక్యాయ స్వస్తయే ఇతి దక్షిణతో వపతి
తాన్కేశా న్ఛకృత్పిండే నిధాయ అప ఉపస్పృశ్య పునఃత్రిగ్ం
స్త్రీన్దర్భా నంతర్ధాయ. 41

యేన భూయశ్చరాత్యయం జ్యోక్చ పశ్యాతి సూర్యంతే నా
యుషేవప సౌశ్లోక్యాయ స్వస్తయే. ఇతి పశ్చిమతో వపతి, తాన్కేశా
న్ఛకృత్పిండే నిధాయ, అప ఉపస్పృశ్య.

పునః త్రిగ్ స్త్రీ న్దర్భా నంతర్ధాయ. 42

యేన పూషా బృహస్పతే రగ్నే రింద్రస్య చాయుషే వపత్.
తేన తేవపామి.... శర్మన్నాయుషా వర్చసా యథా జ్యో క్సుమనా
అసాః, ఇత్యుత్తరతో వపతి, తా న్కే శా న్ఛకృత్పిండే నిధా య
అప ఉపస్పృశ్య. 43

మం॥ ఎప్పుడైతే నీవు వాడియైన అందమైన కత్తితో కేశము
ను వపనము చేయుచున్నావో అపుడు శిరస్సును శుద్ధము చేయుము.
తని యాయువును తగ్గింపకుందువు గాక. ఓ నారాయణశర్మా! దీనితో
శములను వపనము చేయుదును. 40

మం॥ దేనిచే సూర్యుఁడు బృహస్పతికి అగ్నికి ఇంద్రునికి ఆయువు
అకు వపనముచేసెనో దానిచే ఈతని యాయువుకొఱకు సత్కీర్తి
అకు శుభముకొఱకు వపనము చేసెను. (అని దక్షిణమువైపున వపనము
యును. ఆ కేశములను మట్టి ప్రమిదయందుంచి నీరు స్పృశించి తిరిగి
ూఁడు మూఁడు దర్భలను గప్పి) 41

మం॥ ఏ కర్మచే తిరిగి చరించునో దీర్ఘకాల మితఁడు సూర్యుని
ాచునో ఆ కర్మచే యీతని యాయువుకొఱకు సత్కీర్తికొఱకు శుభము
అకు కేశములను వపనము చేయుదును (అని పడమరగా వపనము
యును. ఆ కేశములను మట్టి ప్రమిదయందుంచి నీరు స్పృశించి తిరిగి
ూఁడు మూఁడు దర్భలను వాటిమీద గప్పి) 42

మం॥ దేనిచే సూర్యుఁడు బృహస్పతికి అగ్నికిని ఇంద్రునికిని ఆయువు
అకు వపనము చేసెనో దానిచే ఈతని యాయువు కొఱకు సత్కీర్తి
అకు శుభముకొఱకు వపనము చేసెను. దానిచే నేను నీకు వపనము
యుదును. ఆయువువేతను వర్చస్సుచేతను దీర్ఘకాలము నిర్మల
నస్సు గలవాఁడవగుము (అని యుత్తరముగా వపనము చేయును.)
కేశములను మట్టి ప్రమిదయందుంచి నీరు స్పృశించి) 43

ఉప్త్వాయ కేశా నిత్యౌదుంబరమూలే దర్భ స్తంభే వా నిదధాతి.

ఉప్త్వాయకేశా వరుణస్య రాజ్ఞో బృహస్పతి స్సవితా సోమో అగ్నిః తేభ్యోనిధానం బహుధా న్వవింద న్నంతరా ద్యావాపృథివీ అవస్సువః క్షురం ప్రక్షాపళ్య నిదధాతి, జఘనార్ధేవ్రజ స్యోపవిశ్య విప్రస్య మేఖలాం బ్రహ్మచారిణే ప్రయచ్ఛతి, తాంగ్ంస ఇద మహ మితియుజు షౌదుంబరమూలే దర్భ స్తంభే నోపగూహతి. 44

ఇదమహం... శర్మణో.... స్యపాప్మాన మవగుహామ్యు త్తరో.... శర్మాద్విషద్భ్యః, ఏవం విహితాభిరేవాద్భి రాపోహిష్ఠేతి షడ్భిస్సకృత్ స్నాపయిత్వా. 45

ఆపోహి ష్ఠా మయోభువః... చ నః, 46

హిరణ్యవర్ణా శ్శుచయః.... శగ్గ్ స్యోనా భవంతు. 47

బల మోజో నిధ త్త, అన్నాద్యా యేత్యౌదుంబర కాష్ఠేన దంతో ధావతే. 48

అన్నాధ్యాయ వ్యూహధ్వం దీర్ఘాయు రహమన్నాదో భూ యాసం, సోమో రాజాయ్య మాగమ మితి స్నానీయేన చూర్ణే నోద్వ ర్త్యస్నాత్వా సోమస్య తనూరసీతి యజుషా అహత ముత్తరం వాసః పరిధాప్య. 49

ఉప్త్వాయ కేశాన్ అను మంత్రముచే ఔదుంబరమూల మందుఁ గాని దర్భ స్తంభమందుఁగాని ఉంచును.

మం॥ బృహస్పతియు, సవితయు, సోముఁడును, అగ్నియు, రాజైన వరుణునియొక్క కేశములను వపనము చేసి భూమ్యాకాశము లను మధ్యను, అంతరిక్షమందును, స్వర్గమందును వారివారి విధులను అనేక విధములుగా పొందిరి. వ్రజము యొక్క జఘనార్ధమందు కూర్చుండి మేఖలవిప్పి బ్రహ్మచారికిచ్చును. "తాం స ఇదం" అను యజుస్సుచే ఉదుంబర మూలమందుఁగాని దర్భ స్తంభమందుఁ గాని ఉపగూహనము చేసికొనును. 44

మం॥ ఈ యజ్ఞ శర్మయొక్క ఈ కుమారునియొక్క ఈ పాపమును పోగొట్టెదను. ఇతఁడు శత్రువులకన్న అధికుఁడగుఁగాక. (ఇట్లు చేయఁబడిన నీళ్ళచే ఆపోహిష్ఠ అను ఆ రెంటిచే ఒక్కమారు స్నానము చేయించి) 45

ఓ జలములారా! సుఖము గలిగించుచునే యుందురు గాక. 46

మీ రస మనుభవించుటకొఱకును రమణీయముగ మీ దర్శనభాగ్యము పొందుట కొఱకును మీరు మమ్ము నిలుపుదురు గాక . . . . . కళ్యాణము గుఁగాక. 47

మీరు వర్చస్సును బలమును గూర్పుఁడు. ("అన్నాద్యాయ" అను మంత్రముచే ఔదుంబర కాష్ఠముతో దంతములను తోమును) 48

ఓ దంతములారా! అన్నమును దినుటకు మలినము నుండి వేఱుగా ండు. నేను దీర్ఘాయువునై, అన్నము భక్షించువాఁడనై యగుదును క. (సోమోరాజాయమా గమత్ అను మంత్రముచే స్నానీయ ద్రవ్యముచే అభ్యంగనము చేసి స్నానము చేసి)

సోమస్య తనూరసి అను యజుస్సుచే చినుగని వస్త్రమును గట్టించి 49

సోమో రాజా యమాగమ ధ్సమే ముఖం ప్రవేక్ష్యసి సహవర్చసా.

సోమస్య తనూకసి తనువం మే పాహి స్వా మా తనూ । సార్వసురభిచందనం నమో గ్రహాయ చేతి ప్రతిమంత్రం దేవతా రక్షణాయ దత్త్వా.

మం॥ నమో గ్రహాయ చాభిగ్రహాయ చ నమ శ్శాకజంజభా సమస్తాభ్యో దేవతాభ్యో యా అభిగ్రాహిణీః। అప్సరస్సేతాభ్య గంధేవానులిప్య.

మం॥ అప్సరస్సు యో గంధో గంధర్వేషుచయ ద్యశః. యో మానుషో గంధ స్సమాగంధ స్సురభి రుషతాం॥ మంజిగ్ం వర్ణగ్ం సోవధానం ం సూత్రప్రోత మిరుమోషధ ఇత్యుదక ః త్రిః ప్రదక్షిణం పరిప్లావ్య.

మం॥ ఇయ మోషధే త్రాయమాణా సహమానా సహః సా మా హిరణ్యవర్చసం బ్రహ్మవర్చసినం మా కరోతు,

ఆపాశోసీతి కంఠేబద్ధ్వా.

మం॥ ఓషధులకు రాజైన సోముడు వచ్చి సౌభాగ్యము తోడను వర్చస్సుతోడను నా ముఖమును ప్రవేశించును. 50

మం॥ ఓ వస్త్రమా ! నీవు సోమునికి శరీరమవు. ఇట్టి నీవు నా శరీరమును గాపాడుము, నాశరీరమును గూడ ఆవేశింపుము.

(వర్య సురభియగు చందనమిచే "నమోగ్రహాయ" అను ప్రతి మంత్రములోను దేవతలకు రక్షణకై యిచ్చి) 51

మం॥ గ్రహమునకు అభిగ్రహమునకును నమస్కారము. శాకజంభులకు నమస్కారము, అభిగ్రాహిణులగు దేవతలకు నమస్కారము. "అప్సరస్సు" అను మంత్రముచే తన్ను గంధముచే అను లేపనము చేసికొని. 52

మం॥ అప్సరస లందెట్టి గంధ మున్నదో మనుష్యు లందెట్టి గంధ మున్నదో అట్టి పరిమళ యుక్తమగు గంధము నన్ను పొందుఁగాక. "ఇయమోషధే" అను మంత్రముచే బంగారుతోఁ గూడిన యుపధానముతోఁ గూడిన ధారమున గుచ్చిన మణిని నీటి పాత్రయందు ప్రదక్షిణముగా మూఁడు పొర్లు తడిపి 53

మం॥ ఈ భూమి ఓషధులను గాపాడుచు సర్వకార్యము లందు సమర్థమై బలవతియై నన్ను హిరణ్య వర్చస్సు గల వానిగను బ్రహ్మ వర్చస్సు గల వానిగను జేయుఁగాక. ("అపాశోసి" అను మంత్రముచే కంఠమున గట్టి.) 54

మం॥ ఆపాశ్శోఽస్యురో మే మానగ్ంశారిశ్శివో మోపతిష్ఠస్వ ।
యుష్మాయ శతశారదాయ. శతగ్ం శరద్భ్యఆయుషే వర్చసే జీవాత్మై
పుణ్యాయ, బాదరమణి మప్యేవంకృత్వా. సవ్యేపాణౌతూష్ణీం బధ్నా
ఆహత ముత్తరం వాసో రేవతీ స్త్వేతి సమానం.

మం॥ రేవతీస్త్వావ్యక్ష్ణ స్కృత్తికా శ్చాకృంతగ్గ్ స్త్వాధి
వయ న్నవ గ్నా అప్పుంజన్ ధ్నహస్రిమంతాగ్ం అభితో అయచ్ఛన్

మం॥ దేవీ ర్దేవాయ పరిధీ సవిత్రి మహత్తదాసా మభవ న్న
న్వనం, యా అకృంత న్ని తి తిస్పభి ర్వాసః పరిధావ్య.

యా అకృంతన్నవయన్ యా అతన్వత యాశ్చదేవీ రం
సభితోఽ తదంత, తాస్త్వా దేవీ ర్జరసే సంవ్యయుం త్వాయుష్మా నిద
పరిధత్స్వవాసః.

మం॥ పరిధత్తధత్త వాసస్తైనగ్ం శతాయుషం కృణుత దీర్ఘ
మాయుః, బృహస్పతిః ప్రాయచ్ఛద్వాస ఏతత్సోమాయ రాజ్ఞే ప
ధాతవాఉ.

మం॥ జరాం గచ్ఛాసి పరిధత్స్వవాసో భవా కృష్టీనా మభి
శస్తిపావా, శతం చ జీవ శరద స్సువర్చారాయ శ్చపోష మువసంవ్యయస్వ

మం॥ బంధనము గాకుము. నా శరీరమును హింసింపకుము. నాకు నూరు వత్సరములు దీర్ఘాయువు కొఱకు, నూఱేండ్ల యాయువు కొఱకు, పవిత్ర జీవనము కొఱకు, నన్ను శుభుఁడవై సేవింపుము. (బాదర మణిని గూడ నిట్లే చేసిన వ్యపాణియందు మెల్లన గట్టును. "రేవతీస్త్వా" అను మంత్రముచే క్రొత్తదగు పైబట్టను గట్టుట యిదిపరకు వలెనే.) 55

మం॥ రేవతులు నీకై ప్రత్తినుండి గింజలు తీసినవి. కృత్తికలు నీకై నూలు తీసినవి. ధియములను దేవతలు నేసినవి. దేవతలు మధ్యకు చింపినవి. సహస్ర దేవతలు దశ సూత్రములను (కొంగులను) రెండు పార్శ్వములందు ఇచ్చినవి. 59

మం॥ దేవుఁడైన సూర్యుఁడు వస్త్రము ధరించు సమయమందు ఈ దేవతలకు ఆ మహత్త్వము గొప్పదై యుండెను. (అట్లే నీవును అగుము) ("యా అకృంతన్" అను మూడు మంత్రములచే వస్త్రమును గట్టించి.) 57

మం॥ ఏ దేవతలు నూలు తీసిరో ఏ దేవతలు నేసిరో ఏ దేవతలు విస్తరింపఁ జేసిరో ఏ దేవతలు కొంగులను అన్నివైపుల ఇచ్చిరో ఆ దేవతలు నిన్ను ముసలితనమువఱకు ధరింపఁజేయుదురు గాక. ఆయుష్మంతుఁడవగుము. ఈ వస్త్రమును ధరింపుము. 58

మం॥ ఓ దేవతలారా! ఈ కుమారుని బట్టతోఁ గప్పుడు. నూఱేండ్లు ఆయువీయుఁడు, దీర్ఘాయువునిచ్చు నీ వస్త్రమును బృహస్పతి రాజైన సోమునికి ధరించుట కిచ్చెను. 59

మం॥ ముసలితనమును బొందుము. బట్ట ధరింపుము. బంధువుల హితను చేయువాఁడవగుము. నూఱేండ్లు జీవింపుము, సువర్చస్సును బొంది ధన సమృద్ధిని వృద్ధిపొందింపుము. 60

మం॥ పరిదం వాసో అధిధా స్వస్త్యయే భూ రాపీనా మభిశ స్తావా. శతం చ జీవ శరద॥ పురూచీ ర్వసూని చార్యో విభజాసి జీవన్.

తస్య దశాయాం ప్రవర్త్య ప్రబధ్య దర్వ్యా మాదాయాజ్యే నాభ్యాసయ న్నా యుష్య మిత్యష్టాభిః ప్రతిమంత్ర మష్టావాజ్యాహు తీర్హుత్వా. 61

మం॥ ఆయుష్యం వర్చస్యగ్ం రాయస్పోష మౌద్భిద్యం. ఇదగ్ం హిరణ్యం జైత్ర్యాయావిశతాం మాగ్స్వాహా హిరణ్యాయేదం. 62

మం॥ ఉచ్చైర్వాధి పృతనాజి సత్రాసాహం ధనంజయం సర్వా స్సమృద్ధీర్ బుద్ధయో హిరణ్యే స్మిన్ త్సమాహితాస్వాహా.
హిరణ్యాయేదం. 63

మం॥ శున మహగ్ం హిరణ్యస్య పితురివ నా మాగ్రభైషం. తం మా హిరణ్యవర్చసం పూరుషు ప్రియం కురుస్వాహా.
హిరణ్యాయేదం. 64

మం॥ ప్రియం మా దేవేషు కురు ప్రియం మా బ్రహ్మణేకురు. ప్రియం విశ్యేషు శూద్రేషు ప్రియగ్ం రాజసు మాకురు స్వాహా.
హిరణ్యాయేదం. 65

యాతిరశ్చి తిపద్యసే హంవిధరణీ ఇతి, తాం త్వా ఘృతస్య ధారయా యజేసగ్ంరాధనీ మహగ్ స్వాహా, సగ్ంరాధన్యా ఇదం సగ్ంరాధన్యై దేవ్యై స్వాహా, సగ్ం రాధన్యై దేవ్యాఇదం. ప్రసా ధన్యై దేవ్యైస్వాహా ప్రసాధన్యై దేవ్యా ఇదం. 66

మం॥ ఈ వస్త్రమును శుభముకై ధరించితివి. బంధులకు హితకారి వైతివి నూరేండ్లు జీవింపుము. జీవించుము అనేక విధములుగా ధనమును విభజించి దానము చేయుము. దాని దశయందు కొంగులను బంధించి కరటయందుంచి నేతితో దీయుచు "ఆయుష్యం" అను ఎనిమిది మంత్రములచే ప్రతి మంత్రము నందును ఎనిమిది నేతి యాహుతులను హోమము చేసి. 61

మం॥ ఆయువు నిచ్చునట్టియు వర్చస్సును గలిగించునట్టియు, ధనము వర్ధిల్లఁ జేయునట్టియు, కీర్తికరమైన ఈ బంగారము జయమునకై నన్నావేశించుఁగాక. ఇది హిరణ్యముకొఱకు అర్పితమగుఁగాక. 62

మం॥ ఈ హిరణ్యము గట్టిగా వాసెంచునది. సేనను జయించునది. సత్యమునే అభిభవించునట్టిది. ధనమును జయించునట్టి ఈహిరణ్యమందే సర్వసమృద్ధమైన సంపదలున్నవి. హిరణ్యమున కిదియర్పితమగుఁగాక. 63

మం॥ ఓ హిరణ్యమా! తండ్రి పేరువలె శుభమైన హిరణ్య నామమును గ్రహించితిని. ఈ నన్ను హిరణ్య వర్చస్సు గలవానినిగను చాలామందిలో ప్రియమైన వానినిగను జేయుము. 64

మం॥ నీతోఁ గూడిన ఆజ్యహోమము వల్లఁ దేవులలో నన్ను ప్రియమైన వానినిగా జేయుము. బ్రాహ్మణులలో నన్ను ప్రియమైనవానినిగా జేయుము. వైశ్యులలో ప్రియమైన వానినిగాఁ జేయుము. శూద్రులలో ప్రియమైన వానినిగా జేయుము. రాజులలో ప్రియమైన వానినిగాఁ జేయుము. ఇది బంగారమున కర్పితమగుఁగాక. 65

మం॥ ఓం సంరాధనీ! ఏ నీవు తిర్యగ్భూతవై "నేను సర్వప్రపంచమును. ధరించుదానను" నని పరుంటివో వాగ్దేవతారవరమున (హోమవిఘ్నకారులను చూరించు దానవని పరుంటివో అట్టి నిన్ను నేను నేతిధారతో సంబాధనివగు న్ను యజించుచున్నాను. సంరాధనీదేవత కిది సంరాధనీదేవత కర్పితమగుఁగాక. ప్రసాధనీదేవత కర్పితమగుఁగాక. ప్రసాదనీ దేవత కిది సంరాధిని=భూదేవి) 66

మం॥ సమ్రాజ్ఞం చ విరాజం చాభి ...  ఛనో ... లక్ష్మీరాష్ట్ర
యా ముఖేతయా మా సగ్ంసృజా సి ... హో అక్మ్మ దం, (నమమ
అగ్న యశివం (నమమ) రుద్రాయ ... తిచరా యేద ... నమమ) అ
కర్మణః హోమ ప్రతిష్ఠాసిద్ధ్యర్థ మృద్ధికామః జయాధి హోమం కరిష్యే
స్రువేణాజ్య మాధాయ,

మం॥ ఓం చిత్తం చ స్వాహా ... అథ జయాదిహోమం ... కుర్యాత్
జయాది బ్రహ్మ విసర్జనాంతే అపరేణాగ్నిం ప్రవర్త్య మేతాభిరేవై
దక్షిణేకర్ణే జపతి.

మం॥ ఆయుష్యం వర్చస్యగ్ం సువీర్యగ్ం రాయస్పోష మౌ
ద్యమ్, ఇదగ్ం హిరణ్యం జైత్రాయా విశతాం మామ్॥ ఉచ్చై
ర్వాది పృతనాజి సత్రాసాహం ధనంజయమ్, సర్వాస్సమృద్ధీ
ఋద్ధయో హిరణ్యే అస్మిన్ త్సమాహితాః

మం॥ శున మహగ్ం హిరణ్యస్య పితురివ నా మాగ్రభైషమ్
తం మా హిరణ్యవర్చసం పూరుషు ప్రియం కురు॥ ప్రియం మా దేవేష
కురు ప్రియం మా బ్రహ్మణే కురు ప్రియం విశ్యేషు శూద్రేషు ప్రియగ్
రాజసు మాకురు.

మం॥ ఏ లక్ష్మి నా గృహమందు అభిముఖమై యున్నదో, ఏ లక్ష్మి రాష్ట్ర ముఖమందున్నదో అటువంటి లక్ష్మి! సమ్రాట్టును విరాట్టును అగు నన్ను సం స్పృశించుచున్నావు. లక్ష్మికిది, నాకు గాదు. అగ్నికిది నాకుగాదు. తంతులందు ధరించు చంద్రుని కిది నాకుగాదు. ఈ కర్మకు ప్రతిష్ఠ సిద్ధించుట కొఱకు బుద్ధికాముఁడనై జయాది హోమమును జేయుదును. (సువముతో నేయి తీసికొవలె) 67

మం॥ ఓం చిత్తము... మంత్రజయాది హోమము చేయవలయును. జయాది బ్రహ్మ విసర్జనము పిదప.

నీటితోనే ఒక దానిని కర్ణమందు జపించును. 68

మం॥ ఆయువునిచ్చునట్టియు, వర్చసును గలిగించునట్టియు. ధనము వర్ధిల్లఁ జేయునట్టియు, కీర్తికరమైన యీ బంగారము జయమునకై నన్ను ఆవేశించుఁగాక.

మం॥ ఈ హిరణ్యము గట్టిగా వాదించునది సేనను జయించునది, ఈ హిరణ్యమందు సర్వసమృద్ధమైన సంపదలున్నవి.

మం॥ ఓ హిరణ్యమ! తండ్రిపేరును వలె శుభమైన హిరణ్య నామమును గ్రహించితివి. ఆ నన్ను హిరణ్య వర్చస్సుగల వానిగను, చాలమందిలో ప్రియమైన వానిగను జేయుము. 69

మం॥ నీతోఁగూడిన ఆజ్య హోమమువల్ల దేవులలో నన్ను ప్రియమైన వానినిగాఁ జేయుము. బ్రాహ్మణులలో నన్ను ప్రియమైన వానినిగాఁ జేయుము. వైశ్యులలో ప్రియమైనవానినిగాఁ జేయుము. శూద్రులలో ప్రియమైన వానినిగాఁ జేయుము. రాజులలో ప్రియమైన వానినిగా జేయుము. 70

మం॥ యా తిరశ్చీ నిపద్య సే అహం విధరణీ ఇతి, తాం
ఘృతస్య ధారయా యజే సగ్ంరాధనీ మహమ్, సగ్ంరాధన్యై దే
ప్రసాదన్యై దేవ్యై.

మం॥ సంమ్రాజం చ విరాజం చాభిశ్రీ ర్యా చ నోగృహే
లక్ష్మీ రాష్ట్రస్య యా ముఖేతయా మాగ్ంసృజామసి, ఏతాభి స్స
ద్వితీయం బధ్నాతి॥ ఆయుష్యం వర్చస్యగ్ం....సృజామసి.

మం॥ అథశుభికే శిర ఇతిస్రజశ్శిరసినిధాయ, శుభికే శిర ఆరో
శోభయింతీ ముఖం మమ, ముఖగ్ం హిమమ శోభయ భూయాగ్ం
చ భగం కురు, యా మాహర ఇతి ఖాషికం బధ్వా.

మం॥ యా మాహర జమదగ్ని శ్శ్రద్ధాయైకామయా
ఇమాం తా మసి నహ్యే భగేన సహ వర్చసా, యథాం
మిత్యంజనేన చక్షుషీ అంక్తే.

మం॥ ఓ సంరాధనీ! (భూదేవి లేక వాగ్దేవి) ఏ నీవు తిర్యగ్భూతవై "నేను సర్వ ప్రపంచమును ధరించుదాన" నని పరుఁటివో (వాగ్దేవి పరమున హోమ విఘ్నకారులను నివారించుదాన" నని పరుంటివో) అట్టి నిన్ను నేతిధారతో సంరాధని వగు నిన్ను యజించుచున్నాను సంరాధనీ దేవి కర్పితమగుఁగాక. ప్రసాధనీ దేవి కర్పితమగుఁగాక. 71

మం॥ ఏ లక్ష్మి నా గృహమందు అభిముఖమై యున్నదో, ఏ లక్ష్మి రాష్ట్రముఖ మందున్నదో, అటువంటి ఓ లక్ష్మీ! సమ్రాట్టును విరాట్టును అగు నన్ను సంస్పృశించుచున్నావు. 72

(వీనిచే సవ్యమందు రెండవదానిని గట్టుము)

మం॥ ఆయువు నిచ్చునట్టియు, వర్చస్సును గలిగించు నట్టియు, ధనము వర్ధిల్లజేయునట్టియు, కీర్తికరమైన యీ బంగారము జయము నకై నన్నావేశించుఁగాక.

(మఱి "శుభికేశిర" అను మంత్రముచే దండలను శిరస్సున నుంచి)

మం॥ ఓ శుభమైన పూలదండా! నా ముఖమును శోభింపఁ జేయుచు నా శిరస్సు నెక్కుము, నా ముఖమునకు శోభకూర్పుము. ఎక్కువ సౌభాగ్యముగల దానినిగాఁ జేయుము.

"యమాహర" అను మంత్రముచే భాషికమును (ప్రమాణ యుక్త సూత్రము) గట్టి. 73

మం॥ జమదగ్ని కోరికగల శ్రద్ధాదేవికి ఎట్టి దండను దీసికొని వచ్చెనో అట్టి దండనుగూడ నేను గూడ శిరస్సున సౌభాగ్యము తోడను వర్చస్సుతోడను ధరింతును ("యథాంజనం" అను దానిచే కన్నులకు కాటుక పెట్టుచున్నాఁడు.) 74

మం॥  య థాంజనంత్రైకకుదం జాతగ్ం హిమవత ఉపరి. తే
వా మాంజేతేజసే వర్చసే బలాయు చ, మయి పర్వతేతి చతుర్ణా
యజుషా మేకేన వా.

మం॥  మయి పర్వతపూరుషం మయిపర్వత పర్చసం మయిపర్వ
భేషజం మయి పర్వతాయుషం, యన్మే పర్చ ఇత్యాదర్శన మీక్షతే.

యన్మే వర్చః పరాగక మాత్మాన ముపతిష్ఠతు, ఇదం త త్పున రాద
దీర్ఘాయుత్వాయ వర్చసే, ప్రతిష్ఠే స్థ ఇతి యజు షోపానహౌ గృహ్ణాతి.

ప్రతిష్ఠే స్థో దేవతానాం మా మానం తాప్తం ప్రజాపతే శ్శర
మసీతి ఛత్రం,

మం॥  ప్రతిష్ఠే స్థో దేవతానాం మా మానం తాప్తం ప్రజాప
శ్శరణ మసి బ్రహ్మణ శ్ఛది ర్విశ్వజనస్య ఛాయాఽసి సర్వతోమాపాహి
దేవస్యత్వేతి వైణవం దండ మాదాయ,

మం॥ దేవస్య త్వా సవితుః ప్రసవేఽశ్వినో ర్బాహుభ్యాం పూ
హస్తాభ్యా మాదదే ద్విషతో వధా యేంద్రస్యవజ్రో సి వార్త్రఘ
శ్శర్మ యే భవ య ద్పాపం తం నివారయ, దేవీషడుర్వీరితి.
ముపస్థాయ.

ఎం॥ త్రికకుధ పర్వతమందును హిమవత్పర్వతముపైనను ఏ యంజనము పుట్టెనో దానిని నా కన్నులారా! మీకు తేజస్సు కొరకును వర్చస్సు కొఱకును బలము కొరకును పెట్టెదను. ("మయిపర్వత" అను నాలుగు యజుస్సులలో ఒక దానిచేనైనను.) 75

ఎం॥ నాయందు పర్వతమునకున్నట్టి ధారణ శక్తియు, నాయందు పర్వతమునకుండు భేషజమును, నాయందు పర్వతమునకుండు వాయువును కలుగుఁగాక. ("యున్మేవర్చ"" అనుదానిచే అద్దము చూచును.) 76

ఎం॥ ఏ వర్చస్సు నాయందుండి వెడలినదో యది (అద్దమందున్న) నా యాత్మను పొందుఁగాక. అయా వర్చస్సును దీర్ఘాయువు కొరకును వర్చస్సుకొరకును తిరిగి స్వీకరించుచున్నాను. "ప్రతిష్ఠస్థ" అను యజుస్సుచే పాదరక్షలను గ్రహించుచున్నాఁడు. 77

ఎం॥ ఓ పాదుకలారా! పాదరక్షలారా! మీరు దేవతలకుఁ గూడ ప్రయాణ సాధనముగా నుంటిరి. ఇంక మా సంగతి చెప్పనేల? మాకు కంటకాది బాధ లేకుండ జేయుదురు గాన ('ప్రజాపతేశ్శరణం') అనుదానిచే ఛత్రము ధరించును.

ఎం॥ ఓ ఛత్రమా! నీవు ప్రజాపతికి గృహమైతివి. బ్రహ్మకు అచ్ఛాదన మైతివి. సమస్త జనమునకు నీడవైతివి. అట్టి నీవు అన్నియెడల నన్ను గాపాడుము. ("దేవస్యత్వా" అను దానిచే వేణుదండమును గ్రహించి.) 78

ఎం॥ దేవుఁడైన సవితయొక్క అనుజ్ఞ తీసికొని అశ్వినీ దేవతలు అధిష్ఠాన దేవతలుగాఁ గల నా బాహులచేతను సూర్యుఁడు అధిష్ఠాన దేవతలుగా గల చేతులచేతను శత్రువధ కొఱకును (శ్వాది నివారణ కొరకును) స్వీకరించుచున్నాను. ఇంద్రునికి వజ్రాయుధమై వృత్రాసురుని జంపితివి అట్టి నాకు అయి నాకు సుఖమిడుము. అనర్థకారియగు నా పాపమును (శ్వాద్యనర్థమును) నివారింపుము. ("దేవీష్ఠదుర్వ్యః" అను దానిచే దిశలను సేవించి) 79

మం॥ దేవీ ష్షడుర్వీ రురుణః కృణోత విశ్వేదేవాస ఇహ వీ
యధ్వం. 8

మా హాస్మహి ప్రజయా మాతనూభిర్మారధామ ద్విషతే సోమ
రాజన్, ద్వితీయేన నక్షత్రాణి చంద్రమసంచ, రాతినా సంభాష
యథార్థంగచ్ఛ త్యేవ పాణిగ్రహణేస్నాతం పుణ్యాహం వాచ యిత్వా
ఆశీర్వాదః। తతః అభ్యుదయికం కుర్యాత్. 8

మం॥ కాశీయాత్రాయై

శ్లో॥ చరిత బ్రహ్మచర్యోఽహం కృతవ్రతచతుష్టయః.
కాశీ యాత్రాంగమిష్యామి అనుజ్ఞాం దేహి మే శుభాం. 8

(ప్రతివాక్యం)

మం. సాలంకారాం మమ సుతాం
కన్యాం దాస్యామి తే ద్విజ.

పాణిం గృహీత్వా సాగ్ని స్త్వం గచ్ఛ స్వాగచ్ఛమద్గృహం 6

మం॥ స్నాతకవ్రతే అభ్యుదయికం కర్మణః పుణ్యాహం
నానుష్ఠేయమితి వైదికసమ్మతవ్యవహారః. 6

ఇతి

— స్నాతకం —

మం॥ విశాలములైన యీ దిక్కులును మాకు ఎక్కువ ధనమును గూర్చునుగాక. ఓ విశ్వదేవతలారా ! మీరీ వీర కర్మ చేయుదురుగాక; వీరపుత్ర వంతునిగాఁగాని నన్నుఁ జేయుఁడు. 80

మం॥ నక్షత్ర రాజగుఓ సోముఁడా ! నీ యనుగ్రహముచే సంతానము లేని వారము గాకుందుముగాక. పుత్రాది రూప శరీరములు లేనివారము గాకుందుముగాక. శత్రువులకు లొంగకుందుము గాక (పై మంత్రముచే నక్షత్రములను చంద్రుని. 81

భూమి గౌరవముగా మాటాడుచు

యథార్థముగా వెళ్ళును. పాణిగ్రహణమునందు స్నానము చేసిన వానిని గూర్చి పుణ్యాహమును చదివించి) ఆశీర్వాదము పిదప అభ్యుదయకర్మ చేయువలయును, 82

కాశీయాత్ర కౌతుకము

ప్రశ్న॥ బ్రహ్మచర్యము చేసితి, నాల్గు వ్రతాలు చేసితిన్
కాశీయాత్రకుఁ బోయెదన్ నాకు నమ్ముఁ డీయుము
దీనికి జవాబు :-

జవాబు॥ అలంకరించుకొన్నట్టి, నాకన్య నిచ్చెదన్ ద్విజా !
చేయిపట్టుక యగ్నితో, మా యింటికిని రమ్మికన్ ! 83

స్నాతక వ్రతమందు అభ్యుదయము సంబంధియగు కర్మను పుణ్యాహవాచనమును చేయరాదని వైదిక సమ్మతమైన వ్యవహారము, 84

ఇతి స్నాతక వ్రతము

# అథ వివాహ ప్రయోగః

దంపత్యో ర్మంగళ స్నానం కారయేత్। పూర్వ మేవ వధూం మంగళస్నానం కారయిత్వా॥ తత్రాయం ప్రయోగః॥ శుభమస్తు॥ అయం ముహూర్తః సుముహూర్తోఽస్తు॥ శ్లో। యఃశ్శివో నామరూపాభ్యాం.... సర్వేభ్యో మహాజనేభ్యోన నమః ఏవంగుణ శుభతిథౌ శ్రీమాన్ గోత్రః నామధేయోఽహమ్ శ్రీమతః... గోత్రస్య.... నామధేయస్య మమోపాత్త దురితక్షయద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం ఆయుష్యాభి వృద్ధ్యర్థం పాణిగ్రహణాఖ్యం కర్మ కరిష్యమాణ స్తదంగత్వేన తదాదౌ శుద్ధ్యర్థం వృధ్యర్థం శాన్త్యర్థ మభ్యుదయార్థంచ మహాజనైస్సహ స్వస్తిపుణ్యాహ వాచనం కరిష్యే॥ ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం శ్రీ మహాగణాధిపతి పూజాం కరిష్యే॥ గణాధిపతిపూజాం పుణ్యాహవాచనం చ కృత్వా॥ పాణిగ్రహణాయమ్య ఏవంగుణ శుభతిథౌ మమాయుష్యాభి వృద్ధ్యర్థం ఉచం ద్రార్క మనేక వైశేషిక సుఖానుభవ సిద్ధ్యర్థం పాణిగ్రహణాఖ్యం కర్మకరిష్యే॥ అనుహవ మితిశాకునాది మంత్రాన్వాచయన్॥ 1

అనుహవం పరిహవం పరీవాదం పరిపక్షమ్ దుస్స్వప్నం దురుదితం తద్ద్విషద్భ్యోదిశామ్యహమ్ 2

అనుహూత పరిహూతగ్ం శకునే ర్యదశాకునమ్ మృగవ్యస్సృత మక్షయా తద్ద్విషద్భ్యో దిశామ్యహమ్ 3

ఆరాత్తే అగ్న రస్త్వారా త్వరణ శస్తుతే। నివా తే
హాభివర్షతు స్వస్తితేఽస్తు వనస్పతే స్వస్తిమేఽస్తు వనస్పతే।

నమ శ్శకృత్సదే రుద్రాయ నమోరుద్రాయ శకృత్సదే। గ
మసి నమస్తే అస్తు మామాహిగ్ం సీ స్సగసిగ్గని తత్రతోనమస్తే అ
మామాహిగ్ం సీః।

ఉద్గాతేన శకునే సామ గాయసి బ్రహ్మపుత్ర ఇవ సవనే
శగ్ంససి స్వస్తినశ్శకునే అస్తువాణ్ణి వ స్సుమనాభవ॥ వివాహాగారమే
పాదౌ ప్రక్షాళ్యాచమ్య ప్రాణా నాయమ్య॥ ఓం భూః ఏవంగ
శుభతిథౌ ధర్మప్రజాసంపత్త్యర్థం పాణిగ్రహణాంగత్వేన రక్షా
రక్షాబంధనం కరిష్యే॥ రక్షాబంధన దేవతాభ్యోనమః ధ్యానావాహన
షోడశోపచారపూజాం సమర్పయామి॥

ఓం విశ్వేత్తాతే సవనేషు ప్రవాచ్యా యాచకర్థ మఘ
న్నిందర సున్వతే। పారావత యుత్పురు సంభృతం వ స్వపావృణో
తాయఋషిబంధవే॥

ఓ వనస్పతీ! నీకు అగ్ని దూరముగానుండుగాక. పరశువు గూడ దూరముగా నుండుగాక. గాలి లేనప్పుడు గూడ దేవుడు నీకై వర్షించుఁగాక. ఓ వనస్పతీ! నీకు శుభమగుఁగాక.

శకృత్తునందున్న రుద్రునకు నమస్కారము. ఓ శకృత్తా! నీవు గోవునందుంటివి. నీకు నమస్కారమగుఁగాక. నన్ను హింసింపకుము.

నీవు వస్త్రదశవయితివి. నీవు వజ్రమవు కావు. నీకు నమస్కారము. మమ్ము హింసింపకుము.

ఓ పక్షీ! నీవు ఉద్గాతవలె సామగానము చేయుచున్నావు. బ్రహ్మ పుత్రునివలె యజ్ఞములందు గానము సలుపుచున్నావు. ఓ పక్షీ! మాకు శుభమగుఁగాక. మమ్ముఁగూర్చి సుప్రసన్న మనస్కురాలవగుము.

(వివాహ గృహమునకుఁ బోయి కాళ్ళు కడుగుకొని ఆచమనము చేసి ప్రాణాయామము చేసి)

అట్టి గుణములు గల శుభతిథియందు ధర్మసంపద సంతాన సంపద గలిగి వృద్ధి పొందుటకు స్త్రీని పెండ్లియాడుదును. భూర్లోకము ఓంకార రూపమైనది ఇట్టి గుణములు శిభతిథియందు నాకు ఆయువు అభివృద్ధి పొందుటకు వివాహాంగముగా రక్షణకొరకు రక్షాబంధనమును గట్టుకొందును. రక్షాబంధన దేవతలకు నమస్కారము. ధ్యానావాహనాది షోడశోపచార పూజను సమర్పింతును. 4

ఓ యింద్రుఁడా నీవు యజ్ఞములందు సోమరసమునిచ్చెడి యజమానుని కొఱకు ఏ కర్మలను చేసితివో యా కర్మలు చెప్పఁదగినవి యంతములేని నీవు పరావత్తు అను పేరుగల శత్రువునకు సంబంధించిన ధనమును శరభుఁడు అను పేరు గల ఋషికొఱకు అధికముగా సంపాదించునట్లు చేసితివి. (రక్షాబంధన సుముహూర్తము శుభమగుఁగాక.) 5

రక్షాబంధన ము హూ .... అస్తు॥ ద్వితీయ యజ్ఞోపవీతం ధారయేత్॥

ఓంభూః ఏవంగుణ శుభతిథౌ మ మా యుష్యాభి వృద్ధ్యర్థం శ్రౌతస్మార్త నిత్యకర్మానుష్ఠానయోగ్యతా సిద్ధ్యర్థం ఉద్వాహాంగ భూత ద్వితీయ యజ్ఞోపవీతధారణం కరిష్యే॥

యజ్ఞోపవీతపూజాం కృత్వా॥ ఆచమ్య॥ యజ్ఞోపవీతం బలమస్తు తేజః॥

ఆచమ్య॥ యజ్ఞోపవీతపూజాం కృత్వా॥ ఆచమ్య॥ యజ్ఞోపవీత ధారణముహూర్తోఽస్తు॥

సుహృద స్సమవేతాన్మంత్రవతో వరాన్ప్రహిణుయాత్ మదర్థం కన్యాం వృణీధ్వమితి వరాన్ప్రేషయిత్వా॥

మదర్థం కన్యాం వృణీధ్వమ్. (వృణీమహే.) తాన్ప్రసుగ్మంతేతి ద్వాభ్యామభిమంత్రయేత్॥

ప్రసుగ్మన్తా ధియసానస్య సక్షణి వరేభిర్వరాగ్ం అభిషుప్రసీదత అస్మాక మిన్ద్ర ఉభయం జుజోషతి యత్సౌమ్యస్యాంధసో బుబోధతి అనృక్షరాఋజవ స్సన్తు పన్థాయేభి స్సఖాయో యన్తినో వరేయమ్ సమర్యమా సం భగోనో నినీ యాత్సంజాస్పత్యగ్ం సుయమ మస్తు దేవాః॥

రెండవ యజ్ఞోపవీతమును ధరింపవలయును. ఓం భూః....

ఇట్టి గుణములు .... శుభతిథియందు నాకు అయువు అభివృద్ధి
ందుట కొఱకు శ్రుతులందు స్మృతులందు చెప్పఁబడిన నిత్యకర్మల
చరించు యోగ్యత సిద్ధించుట కొఱకు వివాహమునకు అంగమైన
ండవ యజ్ఞోపవీతము ధరింతును. (యజ్ఞోపవీతమును పూజించి
చమనము చేసి) యజ్ఞోపవీతము బలము తేజస్సును గూర్చుఁ గాక
యజ్ఞోపవీతము ధరించు ముహూర్తము సుముహూర్తమగుఁగాక. 6

మంచి హృదయము కలిగిన, కార్యములందు దీక్షగల, వేదవేత్త
యిన యుత్తములను కన్యవన్వేషించుటకై పంపవలయును.
కొఱకు కన్యను అన్వేషింపుఁడు అని యుత్తములను పంపి నాకొఱకు
న్యను వెదకుఁడు, (అని వరుడనును)

పెద్దలు :- వెదకుదుము. (వారిని ప్రసుగ్మంత అను రెండు
ంత్రములతో మంత్రించి). 7

ఓ సుహృదులారా! నేను ధ్యానము చేయుచుండు మఱుక్షణము
కోనే చక్కగాఁబోయి శ్రేష్ఠులగు సుహృదులతో వరింపఁదగిన కన్యా
దాతల దగ్గఱకు మంచి మార్గములగుండ పొండు. ఇంద్రుఁడు మాయిద్దఱకు
సంబంధమును గోరుచున్నాఁడు. మేమిద్దఱము అతనికి, సోమరసమైన
యన్నమును ఇచ్చెదమని యతఁడెరుగును. కాన మాకు అతఁడు
సాయము చేయును.

ఓ దేవతలారా! మా స్నేహితులు కన్యాదాతలను గూర్చి పోవు
మార్గములు ముళ్ళు బెడ్డలు మొదలైనవి లేనివిగాను వంకర కానివిగాను
ఉండుఁగాక. మాకు సూర్యుఁడు, భగదేవతయును కలుపును గాక
మా దాంపత్యము అనుకూలముగా నేర్పడును గాక. 8

తే కన్యాదాతారం గత్వా బ్రువతే॥ గౌరీకంకణ పూజ ఖండ్ర దీపారాధనం కృత్వా! ప్రణమ్య॥

ఆచమ్య ఓం భూః ఏవంగుణ శుభతిథౌ అస్యాః కుమా ఆయుష్యాభి వృద్ధ్యర్థం కన్యాదానాంగత్వేన గౌరీ కంకణ దే ముద్దిశ్య ప్రీత్యర్థం గౌరీకంకణపూజాం కరిష్యే.

గౌరీ కంకణపూజాంచ కృత్వా॥ బృహత్సామక్ష ద్వృద్ధవృష్ణియంత్రిష్టు భౌజశ్శుభిత ముగ్రవీరం ఇంద్రస్తోమేన దేశేన మధ్యమిదం వాతేన సగరేణరక్ష॥ వధ్వావామకరే బధ్నీయాత్

రక్షాబంధన ముహూర్తస్సు-అస్తు॥ వాత్స్యాయనస్యపుత్రాం గోత్రాయ.... శర్మణేవరాయ ధర్మ ప్రజాసంపత్త్యర్థం గోత్రో లక్ష్మీనామ్నీం కన్యాం దద్యాత్। ఇతి॥

కన్యాప్రదః ప్రతిబ్రూయాత్ :- చతుస్సాగర పర్యం గో బ్రాహ్మణే భ్యశ్శుభం భవతు .... నప్త్రే .... పౌత్రా పుత్రాయ... వరాయ॥

(వారు కన్యాదాతలు దగ్గరకుపోయి పలుకుదురు) (గౌరీకంకణ
జాస్థలమందు అఖండదీపారాధనముచేసి నమస్కరించి ఆచమనము
సి) ఓం భూః ! ఇట్టి గుణములు శుభతిథియందు ఈ కుమారికి ఆయుష్య
భివృద్ధిపొందుటకు కన్యాదానమున కంగముగా గౌరీకంకణ దేవత
ద్దేశించి ప్రీతికొఱకు గౌరీకంకణపూజ చేయుదురు. (గౌరీకంకణ
ూజనుచేసి) 9

బలకరమును, వృద్ధికరమును, ఓజః కరమును, శోభాకరమును
ధికశక్తికరమునగు బృహత్సామము త్రిష్టుప్‌చే మమ్మంఁగాపాడుఁ గాక
యిందుఁడా పంచదశ అను పేరుగల స్తోత్రములతో సగరుఅను పేరు
ల గాలితోఁగూడి ఈ మా శరీరము రక్షింపుము. (వధువుయొక్క
డమచేతియందు రక్షాబంధనము కట్టవలెను) రక్షాబంధనముహూర్తము
ముహూర్తమగుఁగాక ! 10

కాశ్యప, అవత్సార, నైధ్రువ అను ముగ్గురు ఋషులుగల
ప్రవరలతోఁగూడిన కాశ్యప గోత్రముగల .... ప్రపౌత్రునికి కాశ్యప....
పౌత్రునికి... వాత్స్యాయన పుత్రునికి ....పేరుగల వరునకు ధర్మసంతాన
సంపద కలుగుటకై వాసిష్ట మైత్రావరుణ కౌండిన్య గోత్రముగల....
ప్రపౌత్రిని....పౌత్రిని...పుత్రిని పేరుగల కన్యను ఇవ్వవలెను. 11

(కన్యాదాత పలుకవలెను)

నాలుగు సముద్రముల వఱకుగల గోబ్రాహ్మణులకు శుభమగుఁ
గాక. (సర్వులకు సుఖమగుఁగాక).... 12

చతుస్సాగరపర్యంతం గోబ్రాహ్మణేభ్య శ్శుభంభవత నప్త్రీం .... పౌత్రీం .... పుత్రీం ... నామ్నీం కన్యాం వృణీధ దాస్యామీ త్యుక్త్వామదర్థం వరం వృణీధ్వం వృణీమహే॥

ఇతి విప్రాః॥ తతః వరసమీపే వధూమానీయ॥ ప్రత్యజ వర ఉపవిశేత్-ప్రత్యాఙ్ముఖ సహ ప్రాఙ్ముఖీం కన్యాదాతా వధూముపవే

ఆచమ్య-ఓమ్ భూః ఏవంగుణ శుభతిథౌ మమ దమ ఆయుష్యాభి వృద్ధ్యర్థం ఆగతమిమం వరం మధుపర్కేణ పూజయి

అథ వరాయ మధుపర్కం కుర్వ న్నుదగగ్రం కూ నిదధ్యాత॥

తస్మిన్ వరో రాష్ట్రభృధసీతి యజుషోపవిశేత్॥ (యజుషాపరసై రాష్ట్రభృదస్యాచా ర్యాసందీ మాత్వద్యోషం ఆపః ఇతిదాతాప్రోహ॥

ఆపః పాదావనేజనీరితివర స్త్రీ ఆపోఽభిమంత్ర్య ఆపః పా నేజనీ ర్ద్విషంతం నాశయంతు మే అస్మి న్కులే బ్రహ్మవర్చ స్యసాని॥

పూర్వం దక్షిణపాదం ప్రక్షాళ్య తతో వామపాదం ప్రక్షాళ ప్రక్షాళయితార ముపస్పృశ్య శ్రీ లక్ష్మీనారాయణ స్వరూ బ్రాహ్మణస్య ఉభాభామిదం పాద్యం॥

శ్లో॥ నమోఽ స్త్వనంతాయ సహస్రమూర్తయే
సహస్ర పాదాక్షిశిరోరుబాహవే
సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే
సహస్ర కోటియుగధారిణే నమః

వరస్య పాదౌ ప్రక్షాళ్యాచమ్య వరోమయిమహ యజుషాఽఽత్మానం, ప్రత్యభిమృ శేత్॥

ప్రపౌత్రునకు....పౌత్రునకు....పుత్రునకు పేరుగల వరునకు ...ప్రపౌత్రిని ....పౌత్రిని... పుత్రిని.... పేరుగల కన్యను వరింపుఁడు. విప్రులు:- వరింతురు. (పిదప వరుని దగ్గరకు వధువును తీసికొని రావలయును.) వరుఁడు ప్రత్యఙ్ముఖుఁడై కూర్చుండవలయును. కన్యాదాత తనభార్యతోఁగూడ వధువును తూర్పుముఖముగాఁ గూర్చుండఁబెట్టి ఆచమనముచేసి ఓం భూః ఇట్టి గుణములుగల శుభతిథియందు నా కుమార్తెకు ఆయువు అభివృద్ధి పొందుటకు వచ్చిన యీ వరుని మధుపర్కముతోఁబూజింతును. (పిదప వరునకు మధుపర్కము ఇచ్చుచు ఉత్తరాగ్రముగా కూర్చమునుంచ వలయును. అప్పుడు వరుఁడు "రాష్ట్రభృదసి" అని యజుస్సుతో కూర్చుండవలెను.) 13

ఓ కూర్చమా ! నీవు రాష్ట్రములో ప్రశస్తమైన దానవు ఆచార్యులకు ఆసనమవు, ఇట్టి నీతోఎడఁబాటు నాకుగలుగకపోవుఁగాక.

ఆపః పాద్యాః అని దాత పలుకును. (ఆపః పాద్యవనేజనీః అని వరుఁడు ఆ నీళ్ళను అభిమంత్రించి)

పాదములను గడుగు నీళ్ళు నా శత్రువును నశింపఁజేయుఁగాక.
ఈ కులమందు బ్రహ్మవర్చస్సు కలవాఁడనగుదునుగాక. 14

(మొదట కుడికాలుగడిగి, పిదప ఎడమకాలును గడుగవలయును కాళ్ళు కడుగువానిని సమీపించిస్పృశించి) శ్రీ లక్ష్మీనారాయణ స్వరూపుఁడగు బ్రాహ్మణుని రెండుకాళ్ళకు ఇదిగో పాద్యము. 15

ఉ. దండము నీకనంతునకు దండము నీకు సహస్రమూర్తికిన్
దండము వేలచేతులు పదాలు కనుల్ తలలుండువానికిన్
దండ మనంత నామునకు దండము శాశ్వతుఁడైన వానికిన్
దండము వేలుకోట్లు యుగధర్మములన్ ధరియించువానికిన్

(వరుని పాదములు కడిగి యాచమనముచేసి "మయిమహో" లను యజుస్సుచే తన్ను వరుఁడు స్పృశింపవలయును.) 16

వరః॥ మయి మహ్యోమయి యశో మయీంద్రియం వీర్య
కూర్చాభ్యాం పరిగృహ్య మృణ్మయే నార్ఘణీయా ఆప ఇత్యు
అర్ఘణీయా ఆపః ఆ మాగ న్నిత్యభిమంత్ర్య॥

ఆమాగన్ యశసా వర్చసా సగ్ంసృజ వయసా తేజసాచ
మా ప్రియం ప్రజానాం కుర్వధిపతిం పశూనామ్॥

అంజలే కదేశ ఆనీయమానే వరో విరాజో దోహో
యజుర్జపిత్వా.

విరాజో దోహోఽసి విరాజో దోహ మశీయ మమపద్యా
విరాజః। వరః ఆపః అపాస్య శేషం పూర్వస్తా న్నినీయ మానగ్ం సము
ద ఇత్యభిమంత్రయేత.

సముద్రంవః ప్రహిణోమి స్వాం యోని మపి గచ్ఛత అచ్ఛి
ద్రజయా భూయాసం మాపరాసేచి మత్పయః॥ అత్ర వాసో గవా
యథాశక్తి దత్వా॥ వరమలంకృత్య॥ ఓమ్ యువం వస్త్రాణి-
ఇతి మంత్రముచ్చార్య తత్ద్దాతృనామ వదేత్॥ మధుపర్కద్వ
ధృత్వాచమ్య॥ దధి మధుసగ్ంసృజ్య కాగ్ంస్యేన వర్షిమ్నా పిధ
కూర్చాభ్యాం పరిగృహ్య మధుపర్కం ఇతి త్రిరుచ్చరేత్॥ మధుప
త్రయ్యై విద్యాయా అమ గాన్ని తి ద్వాభ్యా మభిమంత్ర్య.

వరుడు :- నాకు గౌరవము, కీర్తియు, శక్తియు కలుగుఁగాక రెండు కూర్చములతో "మృణ్మయేనార్ఘ్ణీయా అవః" అని పట్టుకొని.

ఓ యర్ఘ్యోదకమా! నా దగ్గరకు రమ్ము. వచ్చి కీర్తియును వర్చస్సు పాలును తేజస్సు ఇమ్ము. ఇట్టి నన్ను ప్రజలకిష్టునిగాను పశువులకు అధిపతిగాను జేయుము.

(దోసిలిలో కొంతభాగము నీరుతీసి వరుఁడు విరాజో దోహోసీతి అని యజుస్సును జపించి) 17

అన్నము వర్షించుదానవు. అందువల్ల అన్న వర్షమును పొందుదును. నా స్థానమందున్న యా పుత్రుని ప్రకాశింపఁజేయుము.

(వరుడు నీటిని తొలగించి) మిఁగిలిన నీటిని ముందుకు తెచ్చి "సముద్రం వ" అనుదానిచేత మంత్రించవలయును. 18

ఓ జలములారా! మిమ్ము సముద్రము దగ్గరకు పంపెదను. మీరు మీ జన్మస్థలమగు సముద్రమును జేరుఁడు. నేనును మీయనుగ్రహము వలన ఎడతెగని సంతానముచే వర్ధిల్లుదును గాక. నావల్ల నీరు మరల ఉపయోగపడినట్లు తడుపుచున్నాను.

(ఇక్కడ బట్టలు అవులు మొదలగునవి యథాశక్తిగా ఇచ్చి వరుని అలంకరించి) ఓం యువం వస్త్రాణిచేథే (చూ, అర్థ. ఓ వస్త్రములారా! మిమ్ము మంత్రించుచున్నాను. అని మంత్రము పలికి ఆయా ధరించువారి పేర్లు పలుకవలెను.) మధుపర్కద్వయము ధరించి ఆచమనము చేసి (పెరుగు తేనె కలిపి విశాలమైన కంచుపాత్రతోఁ గప్పి) కూర్చలతో గ్రహించి మధుపర్కము మధుపర్కము మధుపర్కము అని మూడుసార్లు పలుకవలెను. (మధుపర్కము) త్రైయ్యైవిద్యాయై అమాగమన్ అను రెండిటిచే మంత్రించి). 19

త్రయ్యైవిద్యాయై యశోఅసి యశసో యశోఅసి బ్రహ
దీప్తిరసి తం మా ప్రియం ప్రజానాం కు ర్వధిపతిం పశూనామ్.

ఆమాగన్ యశసా వర్చసా సగ్ంసృజ పయసా తేజసా చ
మా ప్రియం ప్రజానాం కు ర్వధిపతిం పశూనామ్॥ అమృతోప
మసీత్యవః పీత్వా॥

అమృతోప స్తరణమసి (పీత్వా ద్విరాచమ్య) యన్మధున
మధుపర్కగ్ం సకృత్ప్రాశ్య.

యన్మధునో మధవ్యం పరమ మన్నాద్యం వీర్యమ్, తేనా
మధునో మధవ్యేన పరమేణాన్నాద్యేన వీర్యేణ పరమో
మధవ్యోసాని.

సకృన్మంత్రేణ ద్విస్తూష్ణీం అమృతాపిధానమసీ త్యాపః పీ
అమృతాపిధాన మసి, (అపః పీత్వా,) హస్తం ప్రక్షాళ్య, ద్విరాచా
గౌరిత్యుక్త్వా గౌ రసీతి యజు షా గా మభిమంత్రయేత్.

గౌః గౌరస్యపహతపాప్మా పపాప్మానం జహి మమ చా
ష్య చ.

అగ్నిః ప్రాశ్నాతు ప్రథమ స్స హి వేద యథా హవిః. అ
మస్మాకం కృణ్వ న్బ్రాహ్మణో బ్రాహ్మణేభ్యః, యజ్ఞో వర్ధతామి
పాగ్ంశూక్త్వా.

వేదత్రయికి కీర్తివి. (కీర్తి అనగా గోమధుపర్కముల కర్త
ంన వేదాధ్యయనము) కీర్తికి కీర్తివి. వేదమునకు దీప్తివి. నన్ను
లకు ఇష్టునిగాను పశువుల కధిపతినిగాను జేయుము. 20

ఓ యర్ఘ్యోదకమా! నా దగ్గరకు రమ్ము. వచ్చి నాకు కీర్తి,
స్సు, పాలు, తేజస్సును ఇమ్ము. ఇట్టి నన్ను ప్రజల కిష్టునిగాను
వుల కధిపతినిగాను జేయుము.

("అమృతోప స్తరణమసి" అని నీరు త్రాగి) 21

ఓ యమృత స్వరూపమైన జలమా! ప్రాణదేవతకు దుప్పటిలేక
ంరణముగా నున్నావు. (త్రాగి రెండుసార్లు ఆచమనము చేసి)
ంన్మ ధునః" అను మంత్రముచే మధుపర్కమును ఒకసారి తిని) 22

తేనెతో గూడిన యీ యన్నరూపమై భక్ష్యము ఎక్కువ శక్తి
గించునది. అట్టి శక్తిని గలిగించునన్న రూపమైన తేనెతోఁ గూడిన
్యముచేత నేను అన్నభక్షకుఁడనై నేను మధుపర్కమునకు అర్హుఁడ
ందును.

మంత్రముతో ఒకసారి మంత్ర రహితముగా రెండుసార్లు "అమృత
న యూ స్తరణముగా నున్నావు" అని నీరు త్రాగి చేయి కడుగుకొని
డుసార్లు ఆచమనము చేయవలయును. గోవు అని పలికి "గౌరసి"
ు యజుర్మంత్రముచే గోవును అభిమంత్రింపవలయును. 23

ఓ గోవా! నీవు పాపము పోగొట్టినదానవు. నా యొక్కయు ఈ
త యొక్కయు పాపమును పోఁగొట్టుము. 24

బ్రాహ్మణులకు బ్రాహ్మణుడైన యగ్ని మాకు కొంతభాగము
గిల్చి ముందుగా భుజించుఁగాక. ఆ హవిస్సు మంచిదో కాదో యతఁ
ఱుగును.

("యజ్ఞోవర్ధతాం" అని దగ్గఱగా పలికి) 25

యజ్ఞో వర్ధతాం యజ్ఞస్య వృద్ధి మనువృద్ధా అపచితి రన్యాష
మా కుర్వపచితో అహం మనుష్యేషు భూయాసమ్.

గౌర్ధేను భవ్యా మాతా రుద్రాణాం దుహితా వసూన
స్వసా ఆదిత్యానా మమృతస్య నాభిః, ప్రణు వోచం చికితుషే జ
మాగా మనాగా మదితిం వధిష్ట. పిబ తూదకం తృణా న్యత్తు,
ముత్సృజతేత్యుచ్చైర్వరో బ్రూయాత్.

ఓ ముత్సృజత, సిద్ధ మన్నం భూత మి త్యుక్త్వా సావిరా
త్రై రుపాగ్ంశ్వన్న మభిమంత్ర్య.

భూతమ్. సావిరాట్, తన్మాక్షాయి తస్య తే అశీయ తన్మ
థాః, ఓమ్ కల్పయత, తతః కన్యాదాన మహం కరిష్య ఇతి సంక
ఓమ్ భూః — ఏవంగుణ — శుభతిథౌ అస్యాః కుమార్యాః ఆయుః
వృద్ధ్యర్థం కన్యాదాన సమయే మహాసంకల్ప పఠనం కరిష్యే.
సంకల్పపఠనం కృత్వా.

# మహాసంకల్పం

అథానంతవీర్యస్య — శ్రీమదాదినారాయణస్య — అచింత్యాపరి
శక్త్యా భ్రియమాణస్య మహాజలౌఘమధ్యే పరిభ్రమమాణానా
కోటి బ్రహ్మాండానా మేకతమేఽవ్యక్త ప్రకృతి మహదహంకార
వాయు వహ్నిజలపృథివ్యావరణై స్సప్తభి రావృతేఽస్మిన్ మ
బ్రహ్మాండకరండమండలే. ఆధారశక్తి శ్రీవరాహకూర్మా నంతా
దిగ్గజోపరి ప్రతిష్ఠితస్య పాతాళాది సప్తలోకస్యోపరితలే, ప్రతిలో
సత్యాదిలోకషట్కస్యాధోభాగే, మహానాళాయమాన ఫణిరాజరాజ శే
సహస్ర ఫణా మండల మండితే, దిగ్దంతిశుండాదండో త్తంభితే.

పూజారూపమైన ఈ యజ్ఞము వర్ధిల్లుఁగాక. ఈ యజ్ఞము వృద్ధిపొందినపిదప ఓ గోవా ! నీవును వర్ధిల్లుదువుగాక. నీవు యజ్ఞసాధనమవు. నన్ను పూజా సాధనముగాఁజేయుము. నేను నిన్ను పూజించిన వాఁడనై మనుష్యులలో పూజార్హుండనగుదును. 26

ఈ గోవు ధేనువుగా కాఁబోవు చున్నది. అది రుద్రులకు తల్లి పశువులకు కుమార్తె. ఆదిత్యులకు సోదరి. హిత ప్రాప్తి హేతువగు యజ్ఞమునకు నాభివంటిది. అపరాధములేని ఖండింపఁదగని యాగోవును వద్దు అని శీఘ్రముగా తెలిసిన జనులకు చెప్పుచున్నాను. నీరు త్రాగుఁగాక. గడ్డి మేయుఁగాక. 27

మం॥ (ఓమ్ విడిచి పెట్టుఁడు అని గట్టిగా పలుకవలయును.) ఓమ్ విడిచి పెట్టుఁడు.

సిద్ధమైయన్నము సిద్ధమైనది అని పలికి సావిరాట్ అనువానిచే దగ్గరగా అన్నమును అభిమంత్రించి 28

మం॥ అన్నము సిద్ధముగానున్నది. అది యనేకవిధములుగా ప్రకాశించుచున్నది. అది అక్షయమగుఁగాక. ఓ అన్నమా ! నిన్ను నేను భుజింతును. నాకు శక్తినిమ్ము. ఓం. దానిని దీసికొని రండు. (పిదప నేను కన్యాదానము చేయుదును అని సంకల్పించి) ఓం భూః ఇట్టి గుణములుగల శుభతిథియందు ఈ కుమార్తెకు ఆయువు వృద్ధి పొందుటకు కన్యాదాన సమయమందు మహా సంకల్పపఠనము చేయుదును. (మహాసంకల్పమును పఠించి) 29

## మ హా స ం క ల్ప ము

మఱి యనంత శక్తిగల శ్రీమదాదినారాయణుండు ఊహింపరాని యపరిమిత శక్తితో సర్వము భరించుచుండఁగా మహాజలమురాశిమధ్యమందుతిరుగుచున్న యశేషకోటి బ్రహ్మాండములలో నొక్కటియైన అవ్యక్త ప్రకృతియైన మహత్తును, అహంకారను, అకాశము, గాలి యగ్ని. నీరు, భూమి యను ఏడు అవరణములచే నావరింపబడిన యీగొప్పబ్రహ్మాండ ఖాండమండలమందు, ఆధారశక్తి, ఆ వరాహము,

లోకాలోకాచలవలయితే, లవణేక్షు సురా సర్పిర్దధి రోదకార్ణవైః
పరివృతే, జంబూప్లక్ష కుశ క్రౌంచ శాక శాల్మలి సప్త పై రావృతే
అమరావతీ యశోవత్యం భోవతీ రైవతీ సిద్ధవతీ సాధ్య గాంధర్వ
వత్యలకవతీ ప్రభృతి పుణ్యపత్తనైః ప్రకాశితే ఇంద్రాగ్ని మ నిరృతి
వరుణ వాయు కుబేరేశ్వర దిక్పాలకైః పాలితే లోకా క పర్వతై
రావృతే, మహేంద్రమలయ సహ్యశక్తి మద్ధిమవద్వృక్షవధ్వం పారియాత
సప్తకులాచలైః మతంగ హిరణ్య శృంగమాల్యవ త్రి గంధఋశ్య
శృంగనామక పంచదశ పర్వతైశ్చాధిష్ఠితే అంగవంగ ంగ కాశ్మీర
కాంభోజ సౌవీర సౌరాష్ట్ర మగధ మాళవ నేపాళ కేరళ ళపాంచాల
గౌళ మళయాళ సింహళ ద్రావిడ కర్ణాటాంధ్ర బాణ దశార్ణ
భోజ కుక్కురు కురు గాంధార విదర్భ విదేహ బాహ్లీక ర కేకయ
కోసల కుంతల కిరాత శూరసేన సేవన టెంకణ కొ ణ మత్స్య
మద్ర పార్స్వ ఘూర్జర యాతన జాలంధ సాల్వచేది
సింధు ప్రభృతి వివిధదేశ భాషాభూషణైర్విచిత్రితే గా గౌతమీ
నర్మదా యమునా సరస్వతీ కృష్ణవేణీ బాహుదా భీమర తుంగభద్రా
రేణుకా మలాపహారిణీ కావేరీ కృతమాలా తామ్రపర్ణీ శోకా కేశకీ
గండకీ విచిత్రకా వశిష్ఠా ప్రవరా కాశ్యపీ సరయూసర్వపా హా కుళావతా
ఫల్గునీ కరతోయా పుణ్యతా ప్రణీతా ప్రభృతి పుణ్యనద పవిత్రితే.
అయోధ్యా మథురా మాయా కాశీ కాంచ్యవంతికాపురీ ద్వారావతీ
ప్రభృతి పత్తనైర్విరాజితే సగర గుల్మల స్వామి : కరత్రియా

కూర్మము ఆదిశేషుపు మొదలగువానిపైని అష్టదిగ్గజముల పైని ప్రతిష్ఠిఁపఁబడిన అతలము వితలము సుతలము తలాతలము రసాతలము మహాతలము అను పాతాళ లోకములకు పైభాగమందున్నట్టి భువి భువము సువము మహము జనము తపము సత్యములను సప్తలోకములకు క్రిందభాగమందున్నట్టియు. మహానాళములవలె నున్న సర్పములకు రాజాధిరాజైన ఆదిశేషుని వేలకొలది పడగల కెంపుల గుంపులచే నింపైనట్టియు ఐరావతము పుండరీకము వామనము కుముదము అంజనము పుష్పదంతము సార్వభౌమము సుప్రతీకను అను అష్టదిగ్గజముల దండములంబోని తొండంబులచే నెత్తంబడినట్టియు. ఉప్పు, చెఱకు, కల్లు, నేయి, పెరుగు, పాలసముద్రములచే నావరించినట్టియు అమరావతి యశోవతి, అంభోవతి. రేవతి, సిద్దవతి, సాధ్యవతి, గాంధర్వవతి అలకావతి మొదలైన పుణ్యపట్టణములచే ప్రకాశించుచున్నట్టియు ఇంద్రుఁడు అగ్ని యముఁడు నిర్ౠతి వరుణుఁడు, వాయువు, కుబేరుఁడు ఈశ్వరుఁడు అను నీ అష్టదిక్పాలకులచే పాలింపబడినట్టియు లోకాలోక పర్వతములచే జుట్టఁబడినట్టియు. 1 మహేంద్రము 2 మలయము 3 సహ్యము 4 శక్తివంతము 5 హిమవంతము 6 ఋక్షవంతము 7 మేరువు 8 వింధ్యము 9 పారియాత్రము 10 సప్తకులాచలములు 11 మతంగము 12 హిరణ్యశృంగము 13 మాల్యవంతము 14 కిష్కింధ 15 ఋశ్యశృంగము అను పేరుగల పదునేను మహా పర్వతములచే అధిష్ఠింపఁబడినట్టియు. అంగము. వంగము. కళింగము, కాశ్మీరము, కాంభోజము, సౌవీరము సౌరాష్ట్రము. మహారాష్ట్రము, మగధము, మాళవము, నేపాళము, కేరళము, చోళము, పాంచాళము, గౌళము మళయాళము, సింహళము. ద్రవిడము, ద్రావిడము, కర్నాటము, నాటము, కర్ణాటము, పానాటము, పాండ్యము, పుళిందము, అంధ్రము, హూణము, దశార్ణము, భోజము, కుక్కురుపు, కురువులు, గాంధారము, విదర్భము, విదేహము, బాహ్లికము, బర్బరము, కేకయము, కోసలము, కుంతలము, కిరాతము శూరసేనము, సేవనము, టింకణము, కొంకణము, మత్స్యము, ముద్రము, పార్శము, ఘూర్జరాది సహిత శేషాచల

శ్రీశైలాది పుణ్యాచలై రధిష్ఠితే ఇంద్రద్వీప కశేరు మత్స్య గభస్తి నాగ సౌమ్య గంధర్వ చారణ భారతాఖ్య నవ ఖండ మండితే, నవ సహస్రయోజన వైస్తారితే భారత కింపుర లావృత కురుభద్రాశ్వక రమణక మందహరణ కేతుమాల నామ నవ ఖండ మండితే మహాసరోరుహాకారే, పంచాశత్కోటివిస్తీర్ణ మండలే లక్షయోజన విస్తీర్ణ జంబూద్వీపే సుమేరునిషధ హేమ హిమా చలానాం హరివర్షకిం పురుషవర్షయోశ్చ దక్షిణె, సేతుబంధ మలయాచల యోరుత్తరే సహస్రయోజనవిస్తృతే భరతవర్షే, భరత ఖండే ప్రజా పతిక్షేత్రే దండకారణ్యే, కర్మభూమౌ, అయోధ్యా కాశీ కురుక్షేత్ర గయా ప్రయాగ కాంచీ శ్రీరంగ శ్రీ వేంకటాచలాది పుణ్యక్షేత్రై ర్గంగా యమునా సరయూ నర్మదాది పుణ్యనదీభిశ్చ విరాజితే. సముద్రమధ్యరేఖాయాః పూర్వదిగ్భాగే, శ్రీశైలస్య ఈశాన్యప్రదేశే కృష్ణా గోదావ(కావే) ర్యోర్మధ్యదేశే, సమస్త దేవ బ్రాహ్మణ సన్నిధౌ, అస్మిన్ కల్యాణమంటపే, పరబ్రహ్మణా నియుక్తస్య సకల జగత్స్రష్టుః పరార్ధద్వయజీవినః కారణబ్రహ్మణః పంచ పంచాశద్వత్సరే ప్రథమమాసే, ప్రథమపక్షే ప్రథమదివసే అహని ద్వితీయేయామే, తృతీయేముహూర్తే, ప్రథమప్రాణాయామే పాద్మ కూర్మకల్ప బ్రహ్మకల్ప వరాహకల్ప సావిత్రి కల్పానాం మధ్యే శ్వేతవరాహకల్పే

యావనము, జాలాంధ్రము, సాల్వము, చేది సింధువతి మొదలగు పలుదేశ భాషాభూపతుల చేత చిత్రితమైనట్టియు, గంగ గౌతమి నర్మద యమున సరస్వతి కృష్ణవేణి బాహుద భీమరథి తుంగభద్ర రేణుక మలాపహారి కావేరి కృతమాల తామ్రపర్ణి విశోకకేశకి గండకి విచిత్రిక వసిష్ఠ ప్రవర కాస్యపి సరయువు సర్వపాపహ కృశావతి ఫల్గుని కరతోయ, పుణ్యత ప్రణీత మొదలగు పుణ్యనదులచే విచిత్రమైనట్టియు, అయోధ్య మధుర మాయ కాశి కాంచి అవంతికాపురి ద్వారావతి మొదలగు పుణ్య పట్టణములచే విరాజిల్లుచున్నట్టియు, సగర గుల్మల స్వామి పుష్కరత్రయసహిత శేషాచల శ్రీశైలాది పుణ్యాచలములచే అధిష్ఠింపబడినట్టియు జంబూప్లక్ష శాల్మలి కుశ క్రౌంచ శాఖ పుష్కరములను సప్తద్వీపములచే దీపింపఁబడినట్టియు, ఇంద్ర కశేరు తామ్ర గభస్తి. నాగ సౌమ్య గాంధర్వ చారణ భారతములను తొమ్మిది వర్షములచే నిండి నట్టియు ప్రత్యేకముగా తొమ్మిది వేల యోజనములచే విస్తరింపఁ బడినట్టియు. 1 భారతము 2 కింపురుషము 3 ఐలావృతము 4 కురుభద్రము 5 అశ్మకము 6 రమణము 7 కమందము 8 హరణము 9 కేతుమూలము అను తొమ్మిది ఖండములచే నలంకరింపఁబడి. నట్టియు, దండక వింధ్యక చంపక బదరిక నహుష గుహ దేవదారుకాది మహారణ్యములతో దీర్ఘమైనట్టి మహాపద్మము వంటి యాకారము గల యేఁబదికోట్ల విస్తీర్ణము గల భూమండలమందు లక్షయోజనములు గల జంబూ ద్వీపమందు సుమేరు నిషధ హేమకూట హిమాచలములకును హరివర్ష కింపురుష వర్షములకు దక్షిణ భాగమందు సేతుబంధమునకు మలయపర్వతమునకును ఉత్తరముగా సహస్ర యోజనముల విస్తీర్ణముగల భరతవర్షమందు భరతఖండమందు ప్రజాపతి క్షేత్రమందు దండకారణ్యమందు కర్మభూమియందు సమ భూమధ్యరేఖకు పూర్వ దిగ్భాగమందు శ్రీశైలమునకు ఈశాన్య ప్రదేశమందు, కృష్ణా గోదావరులకు మధ్యదేశమందు సమస్త దేవతా బ్రాహ్మణ సన్నిధియందు ఈ కళ్యాణ మంటపమందు పరబ్రహ్మచేత నియోగింపఁబడిన సకల జగత్తులను సృజించిన రెండు పదార్థములు జీవిం

చిన కారణబ్రహ్మయొక్క పంచాశత్తమవత్సరమందు ప్రథమ మాస మందు ప్రథమ పక్షమందు ప్రథమ దివసమందు పగటివేళ రెండవ జామున మూడవ ముహూర్తమందు మొదటి ప్రాణాయామ కాలమందు, పార్థివకల్ప, కూర్మకల్ప, బ్రహ్మకల్ప, వరాహకల్ప శ్వేతవరాహకల్ప ప్రళయకల్ప సావిత్రికల్పముల మధ్యయందలి శ్వేత వరాహకల్పమందు, స్వాయంభువ స్వారోచిషోత్తమతామసరైవత చాక్షుష, సూర్యాగ్ని బ్రహ్మ రుద్ర దక్షరౌచ్య భౌచ్య చతుర్దశ మధ్యంతరముల మధ్యనున్న యేడవ వైవస్వతమన్వంతరమందు శ్రీమదాది విష్ణువుయొక్క మత్స్య కూర్మ వరాహ నారసింహ వామన భార్గవ రాఘవ కృష్ణ బౌద్ధ కలికి దశావతారములందలి తొమ్మిదవ దగు బౌద్ధావతారమందు అష్టావింశతితమ మహాయుగము నందు పదునేడు లక్షల ఇరువై యెనిమిదివేల పరిమితిగల కృతయుగము గడువగా పన్నెండు లక్షల తొంబది యాఱువేల సంవత్సరములు పరి మితి గల త్రేతాయుగము గడువఁగా ఎనిమిది లక్షల అరువదినాలుగువేల సంవత్సరములు పరిమితి గల ద్వాపరయుగము గడువగా నాలుగు లక్షల ముప్పదిరెండువేల సంవత్సరముల పరిమితి గల కలియుగమందు మొదటి పాదములో యుధిష్ఠిర విక్రమార్క శాలివాహన విజయాభి నందన నాగార్జున కుల షట్కములందు మూడవదియగు శాలివాహన శకమందు ప్రభవ మొదలగు నఱువది సంవత్సరములలో నేటి వ్యవహార మందున్న చాంద్రమానమందు ఈ సంవత్సరమున అయనమున .... ఈ ఋతువులో.... ఈ మాసములో. .. ఈ పక్షమున తిథియందు .... వారమందు ఇప్పుడు అనాదినుండియున్న యవిద్యావాసనచేత నీమహా సంసార చక్రమందు అనేకవిధములైన జన్మములఁబుట్టి ఏదో యొకానొక గొప్ప యదృష్టముచేత నిప్పుడు విశేషమగు మనుష్యజన్మను పొందిన నాకు పుట్టినది మొదలు ఈ నిమిషమువఱకు మనస్సుచేతనుగాని వాక్కు చేతను గాని కర్మలచేతఁగాని తెలిసిగాని తెలియకగాని చేసిన మహా పాత కములు ఉపపాతకములు మొదలైన తొమ్మిది విధములైన పాపములు పోవుటద్వారా శ్రీపరమేశ్వర ప్రీతికొరకు గంగయందలి యిసుక

రాశేర్వర్ష సహస్రావసానే ఏకైక వాలుకాప కర్షేణ సర్వరాశ కర్ష సమ్మితకాలే బ్రహ్మలోకే నివాస సిద్ధ్యర్థం, తిలైఃసూర్యమండల పర తం కృతరాశేర్వర్ష సహస్రావసానే ఏకైక తిలాపకర్షక్రమేణ సర్వ శ్య థకర్ష సమ్మితకాలే బ్రహ్మలోకే నివాససిద్ధ్యర్థం, యవైర్గ్రహ ండల పర్యంతం కృతరాశేర్వర్ష సహస్రావసానే ఏకైక యవాపకర్ష ణ సర్వ....ర్థం, మాషైర్ధ్రువ మండల .... ఏకైక మాషాపకర్ష . ర్థం పంచాశద్గవ్యూతిగణనాసమ్మిత దేశే వృషలోమభిర్నక్షత్రమం .... ఏకైక లోమాపకర్ష .... ర్థం త్రిగుణీకృతాగ్నిష్టోమాతిరాత్రాప్తో ర్యమ సాంతపన వాజపేయ పౌండరీ కాశ్వమేధాది శతక్రతు పుణ్య వా ప్త్యర్థం, మయా సహ దశ పూర్వేషాం దశాపరేషాం మధ్యం నాం పితౄణాం నరకాదుత్తీర్య శాశ్వత బ్రహ్మలోక నివాససి ర్థం. స్వగృహోక్తప్రకారేణ సాలంకృత సహిరణ్యోదక కన్యాప్ర న కరిష్యే॥

—: ఇతి మహాసంకల్పః :—

శ్లో॥ కన్యాం కనకసంపన్నాం కనకాభరణై ర్యుతామ్.
దాస్యామి విష్ణవే తుభ్యం బ్రహ్మలోకజిగీషయా,
కన్యే మ మాగ్రతో భూయాః కన్యే మే దేవి పార్శ్వయోః
కన్యే మే సర్వతో భూయా స్త్వద్దానా న్మోక్ష మాప్నుయాం.

రేణువులచేత సప్తర్షి మండలము వఱకు ప్రోగుపడిన రాశినుండి వేల కొలది సంవత్సరములు గడచిన పిదప నొక్కొక్క రేణువుచొప్పున తగ్గి పోగా సర్వమైన రాశి యయిపోవువఱకు బ్రహ్మలోకమందు నివాసము సిద్ధించుటకొఱకు, నువ్వులచే సూర్యమండలమువఱకు ప్రోగుపడిన రాశి నుండి వేలకొలది సంవత్సరములు గడచిన పిదప నొక్కొక్క నువ్వుగింజ చొప్పున తగ్గిపోఁగా సర్వమైన రాశి యయిపోవువరకు బ్రహ్మలోక మందు నివాసము సిద్ధించుటకొఱకు, యవ వడ్లగింజలచేత గ్రహ మండలము వఱకు ప్రోగుపడిన రాశినుండి వేలకొలది సంవత్సరములు గడచిన పిదప ఒక్కొక్క వరిగింజ చొప్పున తగ్గిపోఁగా సర్వరాశి యయి పోవువఱకు బ్రహ్మలోకమందు నివాసము సిద్ధించుట కొఱకు.... మినుముల చేత ధ్రువమండలము వఱకు .... ఒక్కొక్క మినుముగింజ .... సిద్ధించుట కొఱకు నూఱు క్రోశముల దూరదేశమందు ఎద్దు పెండ్రకలచేత నక్షత్ర మండలము వఱకు ఒక్కొక్క పెండ్రక చొప్పున .... సిద్ధించుట కొఱకు అగ్నిష్టోమము, అతిరాత్రము అప్తోర్యామము, సాంతపనము వాజ పేయము, పౌండరీకము, అశ్వమేధము మొదలగు నూఱుయజ్ఞముల పుణ్య ఫలముకంటె మూడురెట్లు ఫలము సిద్ధించుటకు నాతో కూడ పదితరముల వఱకు పూర్వులైనట్టి పదితరములు తరువాతి వారైనట్టియు నా వంశపు తల్లిదండ్రులకు నరకమునుండి తరింపజేసి శాశ్వతముగా బ్రహ్మలోక మందు నివాసము సిద్ధించుటకొఱకు స్వగృహమందు చెప్పబడిన రీతిగా అలంకారముతోడను బంగారముతోడను ఉదకముతోడను కన్యామహాదాన మును చేయుదును.

ఇది మహాసంకల్పము

అ॥ బంగారుకల కన్యను, భూషలుగల్గుదానిని
విష్ణువా నీకు నర్పింతు బ్రహ్మలోకము చేరఁగన్,
అ॥ నిల్పుమోకన్య నాముందు నిల్పు మోదేవి! యుండునాదరిన్
ఓ కన్యయెల్లెడనుండు, నిన్నిచ్చి మోక్షమొందెదన్.

విశ్వంభర స్సర్వభూతా స్సాక్షిణ్య స్సర్వదేవతాః,
ఇమాం కన్యాం ప్రదాస్యామి పితౄణాం తారణాయ వై.
కన్యాం సాలంకృతాం సాధ్వీం సుశీలాయ సుధీమతే.
ప్రయతోహం ప్రయచ్ఛామి ధర్మకామార్థసిద్ధయే.

పునః కన్యావర గోత్రనామన్యుక్త్వా, చతుస్సాగర పర్యంతం భవంతు న ప్త్రీం - పౌత్రీం - పుత్రీం - నామ్నీం కన్యాం. న పౌత్రాయ-పుత్రాయ-వరాయ. తుభ్యం ప్రజాసహత్వకర్మభ్యః ప్రపాదయామీతి సహిరణ్యం కన్యా హస్త ముదకపూర్వం వరప దద్యాత్.

సాలంకృత హిరణ్యోదక కన్యా మహాదానం తుభ్యమ సంప్రదదే నమమ. వరః దేవస్య త్వేతి కన్యాం ప్రతిగృహ్ణీయాత్.

దేవస్య త్వా సవితుః ప్రసవే, అశ్వినోర్బాహుభ్యాం. పూ హస్తాభ్యాం ప్రతిగృహ్ణామి.

రాజా త్వా వరుణో నయతు దేవి దక్షిణే ప్రజాపతయే కనా తేనామృతత్వ మశ్యాం వయో దాత్రే మయో మహ్య మస్తు ప్ర గహీత్రే.

బ్రహ్మ క ఇదం కస్మా అదాత్, కామః కామాయ, కా దాతా, కామః ప్రతిగ్రహీతా, కామగ్ంసముద్ర మావిశ, కామేన ప్రతిగృహ్ణామి.

విశ్వంభరుండు భూతంబుల్, దేవత లెల్లరు సాక్షిగా
కన్యాదానంబు చేయుదున్, పితరులు తరింపఁగా॥ 30

సాలంకృత కన్య సాధ్వి, సుశీలుఁడౌ సుబుద్ధికిన్
శ్రద్ధతో నేను నర్పింతు, ధర్మకామార్థ సిద్ధికై॥ 31

ప్రీతురాలిని.... పుత్రిని. . .పేరుగల. . .కన్యను ప్రపౌత్రునికొఱకు. . పౌత్రునికొఱకు. . . పుత్రునికొఱకు . . వరునికొఱకు. . . నీకొఱకు సంతాన ప్రాప్తిరూప కర్మలకొఱకు ఇచ్చెదను (అని బంగారముతోఁ గూడిన కన్యాహస్తమును వరునిచేతి కివ్వవలయును,) అలంకారములు బంగారము నిళ్ళ వానితోఁగూడిన కన్యామహాదానమును నీ కొఱకు నేను దానము చేయుదును. ఇంక ఇది నాది కాదు. (వరుఁడు దేవస్యత్వా అను మంత్రముచే కన్యను ప్రతిగ్రహింపవలయును.) 32, 33

మం॥ ఓ ద్రవ్యమా! ప్రేరకుఁడగు దేవునియొక్క ప్రేరణచే అశ్వినీ దేవతల బాహువులచేతను పూషన్ అను దేవతయొక్క హస్తముల చేతను నిన్ను గ్రహింతును. 34

మం॥ ఓ రక్షణదేవీ! రాజైన వరుణుఁడు కన్యయగు నిన్ను ప్రజాపతికొఱకు తీసికొనిపోవుఁగాక. (దేవతల కర్పించి గ్రహించుటకే) అందుచే నేను అమృతత్వమును పొందుదును. దానము చేయువాని కది పక్షిరూపముగా నుండుఁగాక. ప్రతిగ్రహీత యయిన నా కది సుఖమై యుండుగాక. 35

మం॥ బ్రహ్మ బ్రహ్మకొఱకు దానిని ఇచ్చెను. కామమె కామాభిలాషికిచ్చెను. కామమె దాత కామమె ప్రతిగ్రహీతయును ఓ ప్రజా

కామైతత్తే, ఏషా తే కామ దక్షిణా, ఉత్తాన స్త్వాంగీ
ప్రతిగృహ్ణాతు. ఇతి కన్యాం ప్రతిగృహ్ణీయాత్, తతఃకన్యాదాన స
ణార్థం వరదక్షిణాం – న మమ తతః. గోదాన భూదాన సాలగ్రా
దానాది షోడశ మహాదానాని కుర్యాత్, తతః లోకాచారక్రి
యథాశక్తిదానాని కుర్యాత్.

స్వస్తీతి ప్రతివచనం. ధర్మేచ-అర్థేచ – కామేచ – నాతిచ
ర్వేతి దాతావదేత్. నాతిచరితవ్యా–నాతిచరామితి వరః ప్రత్యు
నాతిచరామి.

తతో వివాహవేదికాయాం-ఏవం = ర్థం గృహ్యాగ్ని ప్రతిష్ఠాప
కరిష్యే. అనంతరం సుముహూర్తః। తతః లోకాచారక్రమేణ మ
ళాష్టకాని పఠిత్వా.

తదేవ లగ్నం సుదినం తదేవ తారాబలం చంద్రబలం తదేవ,
విద్యాబలం దైవబలం తదేవ లక్ష్మీపతే తేంఘ్రియుగం స్మరామి

శ్రీదేవీతనయో శివ స్సుఖకరో మిత్రః శశీ కంపనః.
సర్వేతే మునయోఽచలా దశదిశ స్సర్వా మృగేంద్రాః ఖగాః.
నద్యః పుణ్యసరోవరాణి దితిజా స్థిర్థాని కంజాసన
శ్చేంద్రోవహ్న్యమరానదాజలధయః కుర్వంతువాం మంగళమ్. 1

సావధానం సుముహూర్తే – దైవజ్ఞో ఘటికాయంత్రేణ ముహూ
సమ్యగవలోక్య–నక్షత్రమార్గ మవలోక్య.

పతీ! కామ సదృశమగు సముద్రమును ప్రవేశింపుము. ఓ ద్రవ్యమా! కోరికతో నిన్ను గ్రహించుచున్నాను.

మం॥ ఓ కోరికా! ఇది నీదే. ఓ కోరికా! ఈ దక్షిణ నీకే ఆంగిరసగోత్రుఁడగు ఉత్తాన ఋషి నిన్ను గ్రహించుఁగాక. (అని కన్యను ప్రతిగ్రహింపవలయును.)

కన్యాదాత :- కన్యాదానము ధర్మయుక్త మగుటకొఱకు దక్షిణ లిచ్చుచున్నాను. ఇంక ఇది నాకు కాదు.

(పిదప గోదానము భూదానము సాలగ్రామదానము మొదలగు షోడశ మహాదానములను చేయవలయును. పిదప లోకాచారమునను సరించి యథాశక్తిగా దానములు చేయవలయును. "స్వస్తి" అని ప్రతి వచనము.... 37

ధర్మమందు అర్ధమందు కామమందు ఈమె అతిక్రమింపఁబడరాదు (అని వరునిగూర్చి కన్యాదాత పలుకవలయును.)

కన్యాదాత :- ఈమె నీచే అతిక్రమింపఁబడరాదు.

వరుఁడు :- అతిక్రమింపను. 38

పిదప వివాహ వేదికయందు గృహాగ్ని ప్రతిష్ఠాపన చేయుదును.

వరుఁడు :- ప్రాణాయామము చేసి నేను జేసిన పాపముల క్షయము అనంతరము సుముహూర్తము పిదప లోకాచార క్రమముగా మంగళాష్టకములు చదివి 39

సుదినంబున లగ్నమదే, తారాచంద్రబలాలవే
విద్యాదైవ బలాలవే, విష్ణూ! నీ కాళ్ళు మ్రొక్కెదన్. 40

శ్రీదేవి కొడుకు సుఖకరుండైన శివుఁడు సూర్యుఁడు, చంద్రుఁడు, వాయువు మునులెల్లరు, భూమి దశదిశలు సర్పములు ఇంద్రుఁడు అగ్ని దేవతలు నదములు, సముద్రములు, మీకు మంగళము ఇచ్చుఁగాక. 41

సావధానమైన ముహూర్తమందు జ్యోతిష్కుడు గడియారమున ముహూర్తము సరిగా జూచి నక్షత్రమార్గమును జూచి. 42

అథ చూర్ణికా.

స్వస్త్యష్టాశీతిసహస్రాణాం, ద్విజగురు దైవత్యానాం, సమస్త జగదాధార మహామండూకకూర్మ యజ్ఞవరాహ శేషపృథివీనాం పురందర పావక యమ నిర్‌ృతి వరుణ వాయు కుబేర ఈశానా ద్యష్ట దిక్పాలకానాం, జలజభవ హరముఖ్య దేవగణానాం నారద విశ్వామిత్ర పరాశరాత్రి వాల్మీకి గౌతమ భృగు వ్యాసాది మహర్షీణాం, సీతారుంధత్యహల్యా ద్రౌపదీ తారా మండోదరీ పాంచాలీ దమయంత్యాది మహా పతివ్రతానాం, హరిశ్చంద్ర నల కార్తవీర్య విక్రమార్క భోజరాజాది పుణ్యపురుషాణాం, గంగా నర్మదా తుంగభద్రా మలాపహారిణీ శ్రీకృష్ణవేణీ గోదావరీ భీమరథ్యాది మహానదీనాం, జంబూ నింబ కదంబ చూత క్రముక నారికేళ ఖర్జూర ధాత్రీ దాడిమ్యాది ఫల వృక్షాణాం. పున్నాగ జాతీవకుళ కేతకీ చంపక మల్లికా మాధవీ మాలత్యాది వివిధ కుసుమానాం, కస్తూరీ కుంకుమాగరు గోరోచనాది సుగంధానాం, అపరిమిత కనక కలశ కన్యకా గృహమేధి కవీశ్వర వీణాదివాద్య మేఘధ్వనీనాం, అయోధ్యా కాశీ పురుషోత్తమ రామేశ్వరాది పుణ్యనగరీణాం, శ్రీశైల వింధ్య హిమాచల గోవర్ధన కైలాసాది మహాశైలానాం, తర్క మీమాంసా న్యాయ వైశేషిక భాట్ట

## చూర్ణిక

స్వస్తి శుభమగుంగాక, ఎనుబది యెనిమిదివేల ద్విజ గురుదేవత కును, సమస్త జగముల కాధారమైన మహామండూక కూర్మ యజ్ఞ రాహ శేష పృధివులకును, ఇంద్రుండు అగ్ని యముండు నిరృతి వరు ుండు వాయువు కుబేరుండు ఈశ్వరుండు అను అష్ట దిక్పాలురకును, బ్రహ్మ ష్ణు మహేశ్వరులు మొదలైన దేవగణములకును, నారదుండు విశ్వా త్రుండు పరాశరుండు అత్రి వాల్మీకి గౌతముండు భృగువు వ్యాసుండు ొదలైన మహర్షులకును, రాముండు శిబి రంతిదేవుండు పృథువు రుత్తు భగీరథుండు భరతుండు శశిబిందువు గజుండు అంబరీషుండు లీపుండు పరశురాముడు బలరాముండు మొదలైన షోడశ చక్రవర్తు కును, కార్తవీర్యార్జునుండు సగరుండు పురూరవుండు పురుకుత్సుండు లుండు హరిశ్చంద్రుండు అనుపేరుగలషట్చక్రవర్తులకును, సీత అరుంధతి హల్య ద్రౌపది తార మండోదరి పాంచాలి దమయంతి మొదలైన హా పతివ్రతలకును, విక్రమార్కుండు భోజుండు మొదలైన పుణ్య పురుషులకును, గంగ నర్మద తుంగభద్ర మలాపహారిణి శ్రీకృష్ణవేణి గోదావరి భీమరథి మొదలైన మహానదులకును నేరేడు నిమ్మ కడిమ మామిడి పోక కొబ్బరి ఖర్జూరము ధాత్రి దానిమ్మ మొదలగు ఫల వృక్షములకును, పున్నాగము జాజి పొగడ మొగలి సంపెంగ మల్లె మాధవి మాలతి మొదలగు పలురకములైన పువ్వులకును, కస్తూరి కుంకుమపువ్వు అగరువు గోరోచన మొదలగు సుగంధములకును, అపరిమిత కనక కలశములు గల కన్యకాగృహ మేధి కవీశ్వర వీణాది వాద్య మేఘధ్వనులకును, అయోధ్య కాశీ పురుషోత్తమము రామేశ్వరము మొదలగు పుణ్య పట్టణములకును, శ్రీశైలము వింధ్యము హిమాచలము గోవర్ధనము కైలాసము మొదలగు మహా పర్వతములకును, తర్కము మీమాంస న్యాయము వైశేషికము, భాట్ట ప్రాభాకరము

ప్రాతిఖాకర వ్యాకరణాది షట్ఛాస్త్రాణాం. ఋగ్యజుస్సామాథర్వణ వేదానాం, లగ్న హోరా ద్రేక్కాణ అవాంశ ద్వాదశాంశ త్రిం శాంశ త్రింశదశాంశకానాం. నిరంతర మనుకూలా శ్శోభనాః. అస్య.... ముహూర్తస్య తిథిం సువారం సునక్షత్రం సుయోగం సుకరణం సుచంద్రతారాబలం అనుకూలం శుభశోభనా స్సర్వేగ్రహా సునక్షత్రా శ్శుభై కాదశస్థాన ఫలదా స్సుప్రీతా స్సుముహూర్తా స్సుప్రసన్నా వరదా భవంతు॥ 43

చూర్ణికా సమాప్తా

ధ్రువంతే రాజా వరుణో ధ్రువం దేవో బృహస్పతిః ధ్రువం త ఇంద్ర శ్చాగ్నిశ్చ రాష్ట్రం ధారయతామ్ ధ్రువం ధ్రువేణ హవిషా తస్మై దేవా అధిబ్రవన్ అయంచ బ్రహ్మణస్పతిః॥

ధ్రువా ద్యౌర్ధ్రువా పృథివీ ధ్రువం విశ్వ మిదం జగత్ ధ్రువాః పర్వతా ఇమే ధ్రువో రాజా విశామయం ఇహైపైధి మావ్య థిష్ఠాః పర్వత ఇవవిచావలిః ఇంద్ర ఇవేహధ్రువస్తిష్ఠ ఇహరాష్ట్రం ధారయ అభితిష్ఠ పృతన్యతః అధరేసంతు శత్రవః ఇంద్ర ఇవ వృత్రహా తిష్ఠ అపః క్షేత్రాణి సంజయన్ ఇన్ద్ర ఏణమదీ ధరత్ ధ్రువం ధ్రువేణ హవిషా తస్మై దేవా అధిబ్రవన్ అయంచ బ్రహ్మణస్పతిః॥ 4

ా్యకరణము అను షట్ఛాస్త్రములకును, ఋగ్వేదము యజుర్వేదము సామవేదము అధర్వణవేదము అను వేదములకును, లగ్న హోర ద్రేక్కాణ నవాంశ ద్వాదశాంశ త్రింశాంశ త్రింశదశాంశ కములకును ిరంతరము అనుకూలములై శుభములై శోభనములై ఈ ముహూర్త ములకు మంచి తిథిని మంచివారమును మంచి నక్షత్రమును సుయోగమును సుకరణమును మంచి చంద్రతారాబలమును అనుకూల ముగా జేసి శుభములై శోభనములై మంచి నక్షత్రములతో గూడిన సర్వగ్రహములు శుభమైన యేకాదశ స్థాన ఫలము నిచ్చునవై వరము ిచ్చునవై ప్రీతిపొందినవై యగుఁగాక. సుముహూర్తములు సుప్రస న్నములై వరము నిచ్చుచున్నవై యగుఁగాక. 43

ఇది చూర్ణిక

(సుముహూర్తమందు వధూవరుల తలమీద జీలకఱ్ఱతోఁగూడిన బెల్లమును ఉంచవలయును)

రాజైన వరుణుఁడు నీకు ధ్రువపదము నిచ్చుఁగాక దేవుఁడైన బృహస్పతి నీకు ధ్రువపదమునిచ్చుఁగాక. నీ రాష్ట్రమును ఇంద్రాగ్నులు ధ్రువముగా ధరింతురుగాక ధ్రువమైన హవిస్సుచేత ధ్రువపద మగుఁగాక దేవతలు ఆపనికిట్లు అనిరి. ఇతఁడే బృహస్పతి ఆకాశము ధ్రువమైనది. భూమి ధ్రువమైనది ఈ సమస్త ప్రపంచము ధ్రువమైనది. ఈ పర్వత ములు ధ్రువమైనవి ఈ పక్షిరాజు ధ్రువమైనవాఁడు. ఇక్కడే వృద్ధి పొందుము. వ్యథ పొందకుము. పర్వతమువలె చలింపక యుండుము- ఇక్కడ రాష్ట్రమును ధరింపుము. నీవు ముఁదుగా నుండుము. నీ శత్రువులు క్రిందుగా నుందురుగాక. ఇంద్రునివలె శత్రుహంతవై యుండుము. వృత్రహంతయైన ఇంద్రునివలె నుండుము నీళ్ళను క్షేత్రములను వృద్ధిపొందింపఁజేయుచు ఇంద్రుఁడు దీనిని ధరించెను. ధ్రువమైన హవిస్సుచేత ధ్రువముగా నుండువుగాక. బ్రహ్మణస్పతి యితఁడే. 44

అయం ముహూర్త స్సుముహూర్తో౽స్తు
తతః సుముహూర్తే కన్యాం దృష్ట్వా॥ 45

చక్షుషీ ఉపసగ్౦హృత్య అభ్రాతృఘ్నీమితి జపిత్వా। అభ్రాతృఘ్నీం వరుణాపతిఘ్నీం బృహస్పతే ఇన్ద్రా పుత్రఘ్నీం లక్ష్మ్యంతా మస్యై సనిత స్సువ॥ 46

అఘోరచక్షు రితి సమంత్ర్యత।

అఘోరచక్షు రపతిఘ్న్యేధి శివాపతిభ్య స్సుమనా సువర్చా జీవసూ ర్దేవ కామా స్యోనా శంనోభవ ద్విపదే శం చతుష్పదే॥

(ఆవరణవస్త్రమపాస్య) అత్ర వరవధ్వా సంకల్పయుతః

పునః ప్రాణానాయమ్య॥ ఓమ్ భూః.... శుభతిథౌ ఆవయోర్ధర్మ పత్న్యోః ఆయుర్వర్చోయశోబలాభివృద్ధ్యర్థం ఆవాభ్యాం కర్మాణి కర్తవ్యాని ప్రజా శ్చోత్పాదయితవ్యాః॥ ఉత్పాదయావః॥ 47

అంగుష్ఠే నోపమధ్యమయా చాంగుళ్యా దర్భాగ్రంసంగృహ్యేద మహమితితస్యాభ్రువోరంతరం దర్భేణ సమ్మృజ్యప్రతీచీనం నిరస్యేత్— ఇదమహం యాత్వయి పతిఘ్న్యలక్ష్మీస్తాం నిర్దిశామి॥ 48

ఈ ముహూర్తము సుముహూర్త మగుఁగాక.

(పిదప సుముహూర్తమందు కన్యనుచి, కనులు మూసికొని తృష్ణీం అని జపింపవలయును.) 45

ఓం వరుణ! నీవు ఈమెకు సోదరులను జంపనట్టి లక్ష్మినిమ్ము, హస్పతీ! నీవు ఈమెకు భర్తనుజంపని లక్ష్మినిమ్ము, ఓ ఇంద్రుఁడా, ంకు పుత్రులను జంపని లక్ష్మిచిమ్ము. ఓ సవితా! నీవును ఈమెకు క్ష్మనిమ్ము. 46

(అఘోర చక్షుః అనుమంత్రముతో కన్యను చూడవలెను.)

ఓ వధువా! భయంకరమగు కన్నులు లేని దానవై భర్తను ం దానవై భర్తకు మఱదులకు శుభముకూర్చుము, ప్రసన్నమైన ్స గలదానవై సువర్చస్సు గల దానవగుము. జీవించిన సంతాన ం గనుచు దైవ పూజ చేయుచు ప్రశస్తురాలవై నా బంధువులకు శుసంపదకు సుఖము గూర్చుదానవై యుండుము. (అడ్డుగా న తెరను తీసివైచి) వధూవరులిట్లు సంకల్పింతురు. (త్రిరి: ప్రాణా ముచేసి) ఓం భూః....శుభతిథియందు దంపతులమైన మన యిద్దఱకు ంవు వర్చస్సు యశస్సు బలము అభివృద్ధి పొందుటకొఱకు మన రము కర్మలుచేయవలయును. సంతానము సుగూడ గనవలయును ానమును గనుదము (బొటనవ్రేలితో మధ్య వ్రేలికి ప్రక్కనుండు తోను ధర్భను పట్టుకొని "ఇదమహం" అను మంత్రముతో కనుబొమ్మలను మధ్యభాగమును ఆ ధర్భచే తుడిచి పడమరగా చేయ వలయును.) 47

ఇదిగో నేను నీయందున్న భర్తను జంపునట్టి అలక్ష్మిని ెట్టుచున్నాను. 48

అవ ఉపప్రుశ్య ॥ జీవాగ్ం రుదన్తీతి నిమిత్తే జపితాః॥

జీవాగ్ం రుదన్తి విమయన్తే అధ్వరే దీర్ఘామను ప్రసితం దీధియుర్నరః వామంపితృభ్యోయ ఇదగ్ం సమేరిరే మయః పతిభ్యో జనయః పరిష్వజే॥

యుగ్మాన్విప్రాన్ వృక్షతూక్ష్ర మితిస్నానీయార్ధ్యః పేష
యేత్॥ 49

వృక్షతూక్ష్ర ముదచన్త్వాపః ఆస్యై బ్రాహ్మణా స్నపనగ్ం హరన్తు అవీరఘ్ని రుదచన్త్వాపః॥

అర్యమ్ణ ఇతి యజుషా॥ అర్యమ్ణో అగ్నిం పరియన్తు క్షిప్రం
ప్రతీక్షన్తాగ్ంశ్వశ్రో దేవరాశ్చ॥ 50

ఖేఽనస ఇతి తస్మిన్దక్షిణ బహిర్యుగచ్ఛిదం ప్రతిష్ఠాప్య ఖేనః ఖేరథః ఖేయుగస్య

(నీరు స్పృశించి) "జీవాగ్ంరుదంతీ" అనుదానిని జపించి

జీవించిన యీ కన్యను గూర్చి కష్టములేని కాలమున (వియోగ కాలము వచ్చినదని) తల్లి దండ్రుల బంధువులు ఏడ్చుచున్నారు. హర్ష కాలములో ఏడ్చుట వ్యత్యాసముగా నున్నది. ఈ బంధుజనులు దీర్ఘ కాలము వరకు నుండు మా భావి సంబంధమును ధ్యానింతురుగాక. ఈ వివాహ కర్మను ప్రవర్తింపఁజేయు నీ తలిదండ్రులకు సంతాన వాంఛయును, కన్యయొక్క యాలింగన వలన సుఖమును అగుఁగాక.

(చేరిన విప్రులను "వ్యక్షతూక్రిరం" అను మంత్రముతో స్నాన జనమునకై పంపవలయును.) 49

నీటియందలి క్రూరత్వము పోవుఁగాక, నీరు పైకి వచ్చుఁగాక. బ్రాహ్మణులు స్నానార్థమై నీరు తెత్తురుగాక, నీరు వీరులైన పుత్రులను జంపక పోవుగాక.

(అర్యమ్ణ అను యజుస్సుచే కన్య తలమీఁద దర్భలతో జేసిన చుట్ట నుంచి)

సూర్యుని దయవలన శీఘ్రముగా మా యిరువురి యత్తలును మామలును సోదరులును ఈ వివాహాగ్ని చుట్టునుండి మమ్ము చూతురు, గాక. 50

(శీఅనస అను మంత్రము చదివి ఆ చుట్టయందు వెలుపలి కాడి యొక్క కుడి రంధ్రము నుంచి)

శచీపతే అపాలా మిన్ద్రత్రిః పూత్ర్వ్యీ కర తూ్సర్య వర్చసమ్

శం తే హిరణ్య మితి సువర్ణం చిద్ర్వేఽంతర్ధాయ॥

శంతే హిరణ్యగ్ంం శ ముసన్త్వాప శ్శంతే మేధీ భవతు శ
యుగస్య తృద్మ శంత ఆప శ్శతపవిత్రాభవ స్త్వథాపత్యా తన్వగ్
సగ్ంస్పృశస్వ॥

హిరణ్యవర్ణా ఇతి పంచభిస్సక్రృ త్ప్లావయిత్వా॥

హిరణ్యవర్ణా శ్శుచయః పావకాః ప్రచక్రముర్ హిత్వాఽవ
మాపః శతం పవిత్రా వితతా హ్యాసు తాభి ష్ట్వా దేవస్సవితా పునా

* ఓ శచీపతీ! యింద్రా! నీవు బండిరంధ్రము నందును రథముయొక్క రంధ్రమందును కాడి రంధ్రమందును మూడుసార్లు నీటిని పవిత్రము చేసి అపాల యను కన్యను సూర్యవర్చస్సు గల దానినిగాఁ జేసితివి. అట్లే ఈమెను గూడఁ జేయుము.

(శంతే సువర్ణం అను మంత్రముచే కాడిచిల్లులో బంగారమును గప్పి)

ఈ బంగారము నాకు సుఖకరమగుఁగాక. నీళ్ళు నాకు సుఖకరమగుఁగాక. కళ్ళయందలి పశువుల కట్టు కట్టు నీకు సుఖకరమగుఁగాక. కాడి రంధ్రము నాకు సుఖకరమగుఁగాక. పెనిమిటినైన నాకు సుఖము గలుగుఁగాక. వందలకొలఁది మందిని పవిత్రము చేయు నీళ్ళు నాకు సుఖకరమగుఁగాక. పతినైన నాతో నీ శరీరమును జేర్పుము. 52

(హిరణ్యవర్ణాః అను మంత్రము లైదింటిచే నొకసారి స్నానము (చేయించి)

బంగారు రంగు కలిగిన పరిశుద్ధములైన పవిత్రము చేయుచున్న నీళ్ళు ప్రవహించుచున్నవి. పాపమును పోఁగొట్టి పవిత్రములైన అనేక తీర్థములు ఈ నీటియందున్నవి. ఓ కన్యా! ప్రేరకుఁడైన దేవుఁడు వాటిచే నిన్ను పవిత్రురాలను జేయుఁగాక.

---

* కుష్ఠు రోగము గల అపాల అనునామె పెండ్లి కాక యింద్రుని పూజించెడిది. ఒకనాఁడు స్నానమునకు పోయి నదిలో కొట్టుకొనిపోయి అందులో కొట్టుకొనివచ్చు సోమలతను కొరికి ఆ రసమును యింద్రుని కర్పించెను. అది త్రాగి యింద్రుఁడు బండిరథము కాడి రంధ్రములందు నీటిని వెడలించి వాటితో మూఁడుసార్లు శుద్ధిచేసి సూర్యుని వర్చస్సు గల దానిగాఁ జేసెనని "కన్యనాయతి" అను వర్గములో బహ్వృచులు చెప్పుచున్నారు.

హిరణ్యవర్ణా శ్శుచయః పావకా యాసు జాతః కశ్యపోయాస్వ
యాఅగ్నిం గర్భం దధిరే సువర్ణా స్తా స్త అవ శ్శగ్గ్ స్యోనాభ
యాసాగ్ం రాజా వరుణో యాతి మధ్యే సత్యానృతే అవపశ్య
నామ్ యా అగ్నిం గర్భం దధిరే సువర్ణా స్తా స్త ఆపశ్శగ్గ్స్యోనా భ
యాసాం దేవా దివి కృణ్వన్తి భక్షం యా అన్తరిక్షే బహుధా నివి
యా అగ్నిం గర్భం దధిరే సువర్ణా స్తా స్త ఆపశ్శగ్గ్స్యోనా భ
శివేన త్వా చక్షుషా పశ్య న్త్వాప శ్శివయా తన్వోప స్పృశన్తు త్వచం
ఘృతశ్చుత శ్శుచయో యాః పావకా స్తా స్త అవ శ్శగ్గ్ సో
భవన్తు॥

పంచభి స్సక్తైస్స్నపయతి. పరి త్వేత్యహతవాసో
మాచ్ఛాద్య॥

పరి త్వా గిర్వణో గిర ఇమా భవన్తు విశ్వతః వృద్ధాయు మ
వృద్ధయో జుష్టా భవన్తు జుష్టయః॥

"మాంగల్యతంతు" నేతి మంగళసూత్రం కంఠే బధ్నీయాత్॥

ఆశాసా నే త్యాసీనాం యోక్త్రేణ సన్నహ్యతి :- ఆచమ్య
ఓమ్భూః శుభతిథౌ ఆవయోర్దంపత్యోః ఆయుర్వర్చో యశో బ
వృద్ధ్యర్థం సంపూర్ణ వర్ష శతపర్యంతం సుఖేన జీవనసిద్ధ్యర్థం యో
మాంగళ్యపూజాం కరిష్యే. అథ యోక్త్ర మాంగల్యపూజాంతు రా

ఆశాసానా సౌమనసం ప్రజాగ్ం సౌభాగ్యం తనూమ్ అ
రనువ్రతా భూత్వాసన్నహ్యే సుకృతాయకమ్॥

మం॥ బంగారు రంగు కలిగిన శుద్ధములైన పవిత్రముచేయు నీళ్ళు ప్రజాపతికిని ఇంద్రునికిని స్థానమైన నీళ్ళు గర్భమున అగ్నిని దాల్చిన నీళ్ళు నానారూపములైన ఆ నీళ్ళు మాకు కళ్యాణ కరములగు గాక.

మం॥ రాజగు వరుణుడు జనుల సత్యాసత్యముల వివేచన చేయుచు వేని మధ్య నుండెనో యట్టి నీళ్ళు మధువును గురిపించునవియును నిర్మలములును పవిత్రములును అగు నీళ్ళు మాకు కళ్యాణకరములగు గాక.

మం॥ వేనిని దేవతలు స్వర్గమందు భక్షింతురో ఏవి యాకాశమున వివిధముగా నున్నవో ఏవి నీటితో భూమిని దడపుచున్నవో అట్టి స్వచ్ఛమగు నీళ్ళు మాకు కళ్యాణ కరములగు గాక.

మం॥ ఓ జలములారా! శుభ దృష్టితో నన్ను జూడుడు శుభ శరీరముతో నా చర్మమును దాకుడు. నేతివంటి రసము స్రవించునట్టియు పరిశుద్ధములైనట్టియు పవిత్రములైన నీళ్ళు నాకు శుభకరములై సుఖకరములగు గాక. 53

పై యయిదింటి చేతను ఒకసారి స్నానము చేయించవలెను. ("పరిత్వా" అనుదానిచే నలగని అనగా క్రొత్తబట్ట కట్టించి)
మం॥ స్తుతింపఁదగిన యో యింద్రా! పెద్దల దగ్గరకు పోవు నిన్ని వాక్యములు అంతట పరిగ్రహించుఁ గాక, ఇవి ప్రవృద్ధములగు గాక. ఈ సేవలు ప్రియములగు గాక.

("మాంగల్య తంతునానేన" అను మంత్రముచే మంగళ సూత్రమును కంఠమందు కట్టవలయును. "ఆశాసానా" అను దానిచే కూర్చున్న యామెను దర్భలతో పేనఁబడిన త్రాటిని కట్టును) ఆచమనము చేసి, ఓం భూః, శుభతిథియందు దంపతులమైన మనకు ఆయువు వర్చస్సు యశస్సు బలము అభివృద్ధి పొందుటకు నూరేండ్ల వరకు పూర్తిగా సుఖముగా జీవనము సిద్ధించుటకు దర్భ త్రాటిని మాంగల్యమును పూజింతును

(దర్భత్రాటిని మాంగల్యమును పూజింపవలయును.)

ఉత్తరేణనాభిం నిష్టర్క్యం గ్రంథిం కృత్వా ప్రదక్షిణం పర్యూహ్య దక్షిణేన నాభిమవస్థాపయతి

మాంగల్యతంతు నానేన మమ జీవన హేతునా
కంఠే బధ్నామి సుభగే త్వం జీవ శరదాం శతమ్॥ 54

యోక్త్రి మాంగల్యధారణ ముహూర్తః.... అస్తు॥

తతః ఆర్ద్రాక్షతారోపణం కుర్యాత్॥

వధ్వాఽఽదౌ తతో వరేణ చ కార్యం కపిలావాచనాది మంగళాచారప్రాప్తం కుర్యాత్।

తస్యాయం ప్రయోగః-వరః పయసా వధ్వం జలా వుప స్తీర్య ద్వి స్తండులారోప్య ద్వి రభిఘారయతి (వరాంజలా వన్యః కుర్యా దేవం వధ్వంజలే రుపరిస్థాప్య) సోదకం కలశ మాదాయ బ్రాహ్మణై స్సహ కపిలాగ్ స్మారయంతు। దక్షిణాః పాంతు బహుదేయం చాస్తు పుణ్యం వర్ధతాగ్ం శాంతిరస్తు! పుష్టిరస్తు! తుష్టిరస్తు! వృద్ధిరస్తు! అవిఘ్నమస్తు! ఆయుష్యమస్తు! ఆరోగ్యమస్తు! స్వస్తి శివం కర్మాస్తు! కర్మసమృద్ధిరస్తు! దంపత్యోర్నామ జన్మ నక్షత్రే - సగ్రహే - దైవతే సహ సోమేన క్రియేతాగ్ం॥ 55, 56

నిర్మల మనస్సును, సంతానమును, సౌభాగ్యమగు శరీరమును గోరుచున్నదై యగ్నిని గూర్చి వ్రతమును పూని యీ వధువున్నది. కనుక ఆమె సుఖము కొఱకు కట్టుచున్నాను.

(పై మంత్రము పలికి నాభికి ఉత్తరముగా దర్భ త్రాటిని ఈడ్చి ముడివేసి ప్రదక్షిణముగా చుట్టి నాభికి దక్షిణముగా ఉంచవలయును)

ఓ వధువా! నా జీవనమునకు కారణమైన ఈ మంగళ సూత్రమును నీ మెడలోఁ గట్టుచున్నాను. ఓ సౌభాగ్యము గలదానా! నీవు నూఱేండ్లు జీవింపుము. 54

(దర్భ త్రాడు మంగళసూత్రము ధరించు ముహూర్తము సుముహూర్తమగుగాక. పిదప తడిసిన అక్షతలను తలయందు ఉంచవలయు. ముందు వధువు పిదప వరుఁడు ఈ పని చేయవలెను. వరుఁడు పాలతో వధువు దోసిలియందు తుడిచి రెండుసార్లు బియ్యముంచి రెండు సార్లు అభిఘారము చేయవలయును. ఈ ప్రకారమే ఇతరుఁడు వరుని దోసిలియందు చేయవలయును. ఆ వరుని దోసిలిని వధువు దోసిలిపైన నుంచి నీరు గల కలశము తీసికొని బ్రాహ్మణులతోఁ గూడ కపిల గోవును స్మరింపఁజేయవలయును.)

దక్షిణలు రక్షించుఁగాక. ఎక్కువ యివ్వదగినది అగుఁగాక. పుణ్యము వర్ధిల్లుఁగాక, శాంతి యగుఁగాక. పుష్టియగుఁగాక. తుష్టియగుఁగాక. వృద్ధియగుఁగాక, అవిఘ్నమగుఁగాక. ఆయుష్యమగుఁగాక. ఆరోగ్యమగుఁగాక. శుభకర్మ యగుఁగాక. కర్మ సమృద్ధి యగుఁగాక.

(దంపతులయొక్క సమాన గ్రహ నక్షత్రములందు నీరు స్పృశించి శుభమగుఁగాక. అని ముందు మంత్రములు పఠించవలయును.) 55, 56

శాంతిరస్తు! ప్రజాపతి స్త్రియాం యశః ముష్కయో రదధా త్సవం కామస్య తృప్తి మానందం తస్యాగ్నే భాజయేహ మా మోదః ప్రమోద ఆనందః ముష్కయో ర్నిహిత స్సనః సుప్తేన కామస్య తృప్యాణి దక్షిణానాం ప్రతిగ్రహే మనసశ్చిత్త మాకూతిం వాచ స్సత్యసుసీమహి. పశూనాగ్ం రూప మన్న స్య యశః శ్రీః శ్రయతాం మయి యథాఽహమస్యా అతృపగ్గ్ స్త్రియై పుమాన్ యథా స్త్రీ తృప్యతి పుగ్ంసి ప్రియేప్రియా ఏనం భగస్య తృప్యాణి యజ్ఞస్య కామ్యః ప్రియః దదా మీత్యగ్ని ర్వదతి తథేతి వాయు రాహతత్ హం తేతి సత్యం చంద్రమాః ఆదిత్య స్సత్య మో మితి ఆప స్తత్సత్యమాభరన్ యశో యజ్ఞస్య దక్షిణాం ప్రజా మే కామ స్సమృద్ధ్యతామ్॥

ఇతి వధూవరయో శ్శిరస్యక్షతారోపణం కృత్వా। 57

ఏవం సఘృతేన క్షీరేణ వధూవరయో రంజల్యో రుపస్తీ ర్యేత్యాది - పశవో మే కామ స్సమృద్ధ్యతామ్॥

యజ్ఞో మే కామ స్సమృద్ధ్యతామ్॥ తూష్ణీం చతుర్థ ర్యాయే శియో మే కామ సమృద్ధ్యతామ్॥ 58

పూర్వం వరో వధ్వా శ్శిరసి ప్రాపయేత్ ద్వితీయపర్యాయే వరస్య శిరసి పూర్వం ప్రాపయేత్ తృతీయపర్యాయే వధ్వా శ్శిరసి పూర్వం-చతుర్థపర్యాయే అన్యోన్యం యుగపత్। 59

* శాంతి యగుఁగాక ప్రజాపతి స్త్రీ యందలి కామ తృప్తికారణము ఆనంద కారణము యశః కారణము నగు వీర్యమును వృషణములకు సంబంధించిన దానిఁగాఁ జేసెను. ఓయగ్ని ఆవీర్యమునకు ఇక్కడ నన్ను అర్హుని జేయుము. మోదము (వచన సుఖము) ప్రమోదము (దర్శన సుఖము) ఆనందము (సంభోగ సుఖము) వీని కన్నిటికి కారణమగు వీర్యము వృషణములందుంచఁబడినది, దక్షిణలను మనస్సులను ప్రతిగ్రహించి కోరికలను పొంది తృప్తుఁడ నగుచున్నాను. అందలి జ్ఞానమును సంకల్పముగ వాక్పత్యమును పొందుచున్నాను. పశు సంపదను అన్నకీర్తిని పొందుచున్నాను సంపద ధన సమృద్ధి ఆశ్రయించుగాక.

పురుషుండనైన నేను స్త్రీ యందు తృప్తిపడినట్లు ఈస్త్రీ యిష్టుఁడగుపురుషునియందు తృప్తిపడినట్లు నేను యజ్ఞమును గోరునట్టియు యజ్ఞమునకు ప్రియుడనైన నేను సౌభాగ్యముచే తృప్తిపొందుచున్నాను, ఈ కన్యక నిచ్చుచున్నానని అగ్ని పలుకుచున్నాడు. అట్లేయగుఁగాకయని వాయు వనెను, సేబాసు సత్యముగా అట్లేయగుఁగాక అని చంద్రుఁడనెను. ఇది సత్యము అంగీకరించితిని అని ఆదిత్యుఁడనెను. యజ్ఞదక్షిణా రూపమును యశః కారణమునునగు ఆ కన్యను జలదేవత సత్యముగా పొందించుపజేయుఁగాక. పుత్రోత్పత్తి రూపమగు నాకోరిక పరిపూర్ణ మగుఁగాక ( వధూవరుల శిరస్సున అక్షతలు పోసి) 57 ఇట్లు నేయి కలిసినపాలతో వధూవరుల అంజలులందు ... యజ్ఞమునా కోరికను వృద్ధి పొందించుఁగాక.

(ఊరకుండక వరుఁడు వధువు శిరస్సున అక్షతలు పోయువలెను. రెండవసారి వరుని శిరస్సున ముందుగా పోయువలయును. మూడవసారి మొదట వధువు శిరస్సున పోయవలెను. నాలుగవసారి పరస్పరము ఒక్కసారిగా పోసికొన వలయును. ఇట్లు అక్షతలుపోసికొని) 58. 59

* యాగములందు ఋత్విక్కులకు కన్యాదానము చేయుటకలదు. అట్టి దక్షిణరూపమగు కన్యనుపొందిన ఋత్విక్కులకెట్టి సుఖము కలుగునో అట్టితృప్తి పొందుచున్నానని భావము,

ఏవమక్షతారోపణం కృత్వా॥
అగ్నే విశ్వేభిరితి బ్రహ్మగ్రంథిం కుర్యాత్॥

అగ్నే విశ్వేభి స్స్వనీకదేవై రూర్ణావంతం ప్రథమస్సీదయోనిమ్ కులాయినం ఘృతవంతగ్ం సవిత్రే యజ్ఞం నయ యజమానాయ సాధుః 61

గౌరాపై తాం బ్రహ్మణో వేద అమృతే నా వృతాం పురీష్ తస్మై బ్రహ్మచ బ్రహ్మాచ ఆయుః కీర్తిం ప్రజాం దదుః॥ అథఆశీర్వాదః॥ 62

ఇతి వివాహప్రయోగ స్సమాప్తః.

c — o

అథ ప్రధానహోమః

పూషా త్వేతో నయత్విత్యగ్ని మత్యానీయ వధూం దక్షిణ హస్తే గృహీత్వా॥

పూషా త్వేత నయతు హస్తగృహ్యాశ్వినా త్వాప్రవహతాగ్ం రథేన గృహా న్గచ్ఛ గృహపత్నీ యథాఽసోవ శి నీత్వం విదథ మావదాసి॥ 1

ఆచమ్య - ఓంభూః - ఏవంగుణ - శుభతిథౌ అనయా సవోఢయా వధ్వా సహ సుఖాయుష్యాభి వృద్ధ్యర్థం వివాహప్రధాన హోమం కరిష్యే॥

ఉత్తరో వరః॥ తదంగ మగ్ని ప్రతిష్ఠాపనం కరిష్యే॥

శ్వేతతండులచూర్ణే న ప్రాదేశ మాత్రం స్థండిలం చతురశ్ర మండలం కల్పయిత్వా॥ ద్వాభ్యాం దర్భాభ్యాముల్లిఖ్య॥ 3

"అగ్నే విశ్వేభిః" అను మంత్రముచే బ్రహ్మ గ్రంధిని వేయవల
ను. 60

ఓ యగ్నీ ! మొదటివాఁడవై సేనలుగల సమస్త దేవతలతోఁగూడ
జన్మమ రక్షింపుఁడు, గృహముగల నేయిగల సాధువైన యజ్ఞ
కు యజమానికై పొందుము. 61

అమృతముతోఁగూడిన యీ బ్రహ్మపురిని ఎవఁడు తెలిసికొనునో
నికి వేదమును బ్రహ్మమును ఆయుస్సును కీర్తిని సంతానమును
ను ఇంక ఆశీర్వాదము. 62

## ప్రధాన హోమము

- o — o -

("పూషాత్వేతో నయతు" అను మంత్రముచే అగ్నిని దగ్గరకు
సికొనివచ్చి వధువును కుడిచేతియందు పట్టుకొని)

ఓ వధూ! నిన్ను సూర్యుఁడు హస్తమున పట్టుకొని ఇక్కడ
ండి యగ్నిదగ్గఱకు తీసికొని పోవునుగాక. అశ్వినీ దేవతలు నిన్ను
ధముపై వెళ్లుటకు అనుమతింతురుగాక. గృహ యజమానురాల
గుటకు గృహమునకు నడువుము. గృహ యజమానురాలవై
జ్ఞమును గురించి చెప్పవలసిన దానిని జెప్పుము. 1

(ఆచమనముచేసి) వరుఁడు ఓంభూః ఇట్టి గుణములుగల శుభతిథి
ందలి ఇప్పుడే క్రొత్తగా పెండ్లియాడిన యీవధువుతోఁగూడ నాకు
యువు అభివృద్ధిపొందుటకు వివాహ ప్రదానహోమమును చేయు
ను. దానికి అంగమైన యగ్ని ప్రతిష్ఠాపనము చేయుదును, తెల్లని
బియ్యపుపిండితో లొడితెడు నాలుగుపలకలమండలము చేసి రెండు ధర్భ
తో గీసి, 2.3

అథ షట్పాత్ర ప్రయోగః

ప్రాణానాయమ్య॥ ఏవంగుణ విశేషణ... ప్రీత్యర్థం....ఆయు ష్యాభి వృద్ధ్యర్థం....అముకం కర్మ కరిష్యే॥ 4

యత్రాగ్ని స్స్థాప్యతే తత్ర శ్వేత తండుల చూర్ణేన ప్రాదేశ మాత్రం స్థండిలం చతురశ్ర మండలం కల్పయిత్వా ద్వాభ్యాం దర్భాభ్యా మల్లిఖ్య 5

ప్రాచీః పూర్వ ముదక్సంస్థం దక్షిణారంభ మాలిఖేత్ అథోదీచీః పుర స్సంస్థం పశ్చిమార్యథ మాలిఖేత్ 6

అవాక్కరోఽ భ్యుక్ష్య నిధాయ పహ్ని ము త్సృచ్యతే ప్రోక్షణ తోయ శేషమ్ ప్రాక్షోయ మన్యన్నిధ దాత్మ్యదగ్వా యథాబహిస్స్వ్యచ్ఛ పరిస్తరాణామ్॥

ఓ భూర్భువ స్సువరో మిత్యగ్నిం ప్రతిష్ఠాప్య! భూర్భువ స్సువరోం. 7

ఓం చత్వారి శృంగా త్రయో అస్యపాదాద్వే శీర్షే సప్త హస్తాసో అస్య త్రిధాబద్ధో వృషభో రోరవీతి మహోదేవో మర్త్యాగ్ం ఆవివేశ॥

అగ్ని మిద్ధ్వా॥

## షట్పాత్ర ప్రయోగము

(ప్రాణాయామము చేసి) ఇట్టి గుణములు గల.... ప్రీతికొఱకు.... ఆయుష్యాభివృద్ధి కొఱకు.... ఈ కర్మను చేయుదును. 4

తెల్లని బియ్యపు పిండితో లొడితెడు ప్రాదేశమాత్రము లోతుగ నాలుగు మూలలుగల అరుగును వేసి రెండు దర్భలచే గీసి 5

దక్షిణపు తట్టు ఆరంభించి ఉత్తరపు తట్టు ముగియునట్లు గీతలు ముందుగా తూర్పుతట్టు మొదలు పెట్టవలయును. పిమ్మట పడమట ఆరంభించి తూర్పుతట్టు ముగియునట్లు మూడుగీతలు ముందుగా ఉత్తరతట్టున మొదలు పెట్టవలయును. 6

అవాక్కరుఁడు అనఁగా చేతిలో నీటిని పోసికొని చేతిని బోరగిలగా జేసికొనినవాఁడై నీటిని ప్రోక్షించి అగ్నిని అరుగున ప్రతిష్ఠించి అవోక్షణము అనఁగా చేతిలో నీటిని పోసికొని చేతిని వెలికిలగా నుంచుకొని యెదురుగా ప్రోక్షించి మిగిలిన నీటిని వదలవలయును. ఆయుదకములు వేఱు ఉదకమును విడిచి యా యుదకమును పరిస్తరణమునకు వెలుపల ఉత్తరపు తట్టుగా నుంచవలయును.

పిమ్మట భూర్భువస్సువరోం అని 7

(అగ్నిని ప్రజ్వలింపజేసి)

ఈ యగ్నికి నాలుగు వేదములు కొమ్ములు, ప్రాతస్సవనము మధ్యాహ్న సవనము, సాయం సవనము అనునవి మూఁడు పాదములు. బ్రహ్మౌదనము ప్రవర్గ్యము అనునవి రెండు శిరస్సులు. ఛందస్సు లేడు చేతులు. మంత్ర, కల్ప, బ్రాహ్మణములను మూఁటిచే కట్టబడినదై కోరికలను వర్షించునదై యీ యగ్ని యెక్కువ ధ్వని చేయుచున్నది. మహాత్ముఁడగు దేవుఁడు అగ్ని మర్త్యులను ప్రవేశించుచున్నాఁడు. 8

సప్తహస్త శ్చతుశ్శృంగ స్సప్తజిహ్వో ద్విశీర్షకః
త్రిపా త్ప్రసన్న వదన స్సుఖాసీన శ్శుచిస్మితః॥
స్వాహాంతు దక్షిణే పార్శ్వే దేవీం వామే స్వధాం తథా।
విభ్రద్దక్షిణ హస్తైస్తు శక్తిమన్నం స్రుచం స్రువమ్।
తోమరం వ్యజనం వామై ర్ఘృత పాత్రంతు ధారయన్।
మేషారూఢం జటాబద్ధం గౌరవర్ణం మహౌజసమ్।
ధూమధ్వజం లోహితాక్షం సప్తార్చి స్సర్వ కామదమ్।
ఆత్మాభి ముఖమాసీన మేవం ధ్యాయే ద్ధుతాశనమ్। 9

ఏషహి దేవః ప్రదిశోను సర్వాః పూర్వోహి జాత
స్స ఉగర్భేఅంతః। స విజాయమాన స్సజనిష్యమాణః
ప్రత్యఙ్ముఖా స్తిష్ఠతివిశ్వతోముఖః॥ 10

ఇతి ప్రాచ్యాం సాక్షతోదకం నినీయ।
ప్రాఙ్ముఖాగ్నే మమాభిముఖో సుఖోభవ భవసుముఖో॥
సుప్రసన్నో భవ। వరదోభవ। యథో క్తజిహ్వయాహవిర్గృహాణ॥ 11

ఓం భూర్భువ స్సువః। ఓం తత్సవితు ర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి। ధియో యోనః ప్రచోదయాత్॥

సోదకేన పాణినా ప్రదక్షిణ మగ్నిం పరిసమూహ్య। అగ్ని మలంకృత్య॥

అగ్నయే నమః — హుతవహాయ నమః। హుతాశినే నమః। కృష్ణవర్త్మనే నమః। దేవముఖాయ నమః। సప్తజిహ్వాయ నమః। వైశ్వానరాయ నమః। జాతవేదసే నమః। 12

(తూర్పుగా మొదలు గల దర్భలతో అగ్నిని గప్పుచున్నాఁడు)
అగ్ని ఏడు చేతులు, నాలుగు కొమ్ములు, ఏడు నాలుకలు మూడు నిర్మలమైన ముఖము గలవాఁడై శుచిస్మితుఁడై దక్షిణ పార్శ్వమున దేవిని. వామ భాగమున స్వధాదేవిని ధరించి నాలుగు దక్షిణ ములచే శక్తి, అన్నము, స్రుక్కు స్రువము అను హోమ పాత్రలను హస్తములు మూడింటిచేత తోమరము విసనకఱ్ఱను నేతి పాత్రను నవాడై మేకనెక్కి జడలు కట్టుకొని పచ్చని కాంతి, అధికమైతేజస్సు, రుగు పతాకము, ఎఱ్ఱని కన్నులు, ఏడు జ్వాలలు కలిగి అన్ని లు నిచ్చువాఁడయి తన కభిముఖముగా నున్న యగ్నిని ఇట్టి రూపము రానినిగా ధ్యానింపవలయును. 9

దేవుఁడైన (ప్రకాశించు) యీ యగ్ని సమస్త దిక్కులందు ి చి ముందుగా పుట్టియున్నాఁడు గదా. ఆ యగ్నియే బ్రహ్మాండ మధ్యమందున్నాడు. అతఁడే పుట్టువాఁడు పుట్టబోవువాఁడును. ఆ గ్నియే అభిముఖుఁడై విశ్వతోముఖుఁడై యున్నాఁడు. 10

(అని తూర్పు దిక్కున సాక్షతోదకమును తీసికొని)

తూర్పు ముఖముగల యగ్నీ! నాకు అభిముఖుఁడవగుము. సుము కవగుము. సుప్రసన్నుఁడవగుము. వరప్రదుఁడవగుము. ఇదివరకు ఁబడిన జ్వాల నాలుకతో హవిస్సును గ్రహింపుము 11

ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి రాయోనః ప్రచోదయాత్.

(నీళ్ళ చేతితో అగ్నికి ప్రదక్షిణముగా నీళ్ళు చల్లి యలంకరించి)
భూర్భువస్సువర్లోకములు ఓంకార రూపములు మాకు బుద్ధులను ంచేసిన సూర్యభగవానుని యుత్తమ తేజస్సును ధ్యానించుచున్నాము.
అగ్నికి నమస్కారము: హుతవహునకు నమస్కారము, హుతాశను నమస్కారము, కృష్ణవర్త్మకు నమస్కారము, దేవముఖునకు నమ స్కారము, సప్తజిహ్వునకు నమస్కారము, వైశ్వానరునకు నమస్కారము, కవేదునకు నమస్కారము. 12

ప్రాగాదిదర్భై రగ్నిం పరిస్తృణాతి॥

దక్షిణో_త్తరై రు_త్తరాధరైః। ప్రాగుదగగ్రైర్వా।

ఉ_త్తరేణాగ్నిం ప్రాగగ్రాన్దర్భాన్ త్సగ్ స్తీర్య॥

ద్వంద్వం న్యంచి పాత్రాణి ప్రయునక్తి। దర్వ్యాజ్యస్థాలో
ప్రోక్షణ పూర్ణ పాత్రే। ఇధ్మస్రువా వితి॥

సమౌ సాగ్రౌ ద్వౌదర్భౌ ప్రాదేశ మాత్రౌ పవిత్రే కృత్వా
తృణం కాష్ఠం వాంతర్ధాయ ఛిన_త్తి। న నఖేన। అన ఉపస్పృశ్య అద్భి
రనుమృజ్య। ప్రోక్షణపాత్రే ప్రోక్ష్య। తస్యా మప ఆనీయ। స్తయో
రంగుష్ఠోప కనిష్ఠికాభ్యా ముత్తానాభ్యా ముదగగ్రే గృహీత్వా। చీ స్త్రి
రుత్పూయాభి మంత్ర్య॥ 13

సపవిత్రేః పాణినా పాత్రాణి సంస్పృశ్య॥

పాత్రాణ్యుత్తానాని కృత్వా॥

ఇధ్మంచ విస్రస్య। త్రిః ప్రోక్ష్య। ప్రోక్షణశేషం దక్షిణతః ధాయ।
పూర్ణపాత్ర మాదాయ। అపరే ణాగ్నిం పవిత్రాంతర్హితే పా అప
ఆనీయ। ఉదగగ్రాభ్యాం పవిత్రాభ్యాం ప్రాచీ స్త్రిరుత్పూయ సమం
ప్రాణైర్హృత్వా। ఉ_త్తరేణాగ్నిం దర్భేషు సాదయిత్వా। దర్భైః
ప్రచ్ఛాద్య। బ్రాహ్మణం దక్షిణతో దర్భేషు నిషాద్య। 14

అగ్నికి నాలుగు ప్రక్కల తూర్పుగాఁ గొనలు గలుగునట్లు దర్భలు పరచవలయును లేక అగ్నికి దక్షిణపు తట్టునందును, ఉత్తరపు తట్టునందును. తూర్పుకొనలు గలుగునట్లుగాను అగ్నికి తూర్పుతట్టు నందును పడమటి తట్టునందును ఉత్తరపు గొనలు గలుగునట్లుగాను దర్భలను పఱచవలయును దక్షిణ పరిస్తరణమును తూర్పు పడమరల యందు వేసిన పరిస్తరణ మూలముల మీదుగాను వేయవలెయును. ఉత్తరముగా వేయు పరిస్తరణము తూర్పు పడమరలయందు వేసినపరిస్తరణముల క్రిందుగాను వేయవలయును, అగ్నికి ఉత్తరముగా దూరముగా దూర్పుకొనలు గలుగునట్లు దర్భలను పఱచి వాటిమీద పాత్రలను జంటగా బోరగిలి యుండునట్లు ఉంచవలయును ఆ పాత్రలివి దర్వి, అజ్యపాత్రము, ప్రోక్షణీ పాత్రము, ప్రణీత పాత్రము సమిత్తు, ఇతరదర్వి, చక్కఁగా అగుపడుచున్న కొనలుగల లోపల గర్భములేని రెండు దర్భలను లొడితెడు కొలఁతగల రెండు పవిత్రములను చేయువలెను. అవి చేయునపుడు తృణము గాని కట్టె గాని అడ్డుగా నుంచుకొని ఛేదింపవలయును. గోటితో ఛేదింపరాదు. చేతితో నీటిసీ తాకి ఆ పవిత్రములను నీటితోఁదుడిచి ప్రోక్షిణీపాత్ర యందుఁచి నీటివి ప్రోక్షించి ఆ పాత్రయందు నీరుపోసి చేతులందలి బొటన వ్రేలితోను చిటికెన వ్రేలికి ప్రక్కనుండు వ్రేలితోను ఉత్తరపు గొనలుగల పవిత్రములను చేతికి తీసికొని తూర్పుగా మూఁడుసార్లు ముందుకు త్రోసి అభిమంత్రించి పాత్రములను ఎత్తి వెలికిలగా త్రిప్పిపెట్టి ఇధ్మమును (కట్టిన త్రాటిని) వదల్చి మూఁడుసార్లు నీరు ప్రోక్షింపవలెను, మిగిలిన నీటిని వదలి పూర్ణ పాత్రను తీసికొని అగ్నికి పడమరగానున్న పవిత్రముల చేత గప్పబడిన పాత్రమునందు ఉదకము పోసి ఉత్తరపు కొనలుగల రెండు పవిత్రములచేత మూడుసార్లు ముందుగాత్రోసి ప్రాణస్థానములగు ముఖనాసికములకు సమముగా ఆ పాత్రను పైకి ఎత్తి అగ్నికి ఉత్తరముగా ఆ పాత్రను దర్భలందుంచి దానిమీఁద దర్భలచేఁ గప్పి
అగ్నికి దక్షిణముగా దర్భలపైని ఒక బ్రాహ్మణుని గూర్చుండబెట్టి. 14

అస్మిన్ .... అముక హోమకర్మణి త్వం బ్రహ్మా భవ। బ్రహ్మణ
ఇద మాసనం సుఖాసనమ్॥

ఆజ్యస్థాలీ మాదాయ। ఆజ్యం విలాప్య॥ అపరేణాగ్నిం పవిత్రాం తర్హితాయా మాజ్యస్థాల్యా మాజ్యం నిరుప్య॥ ఉదీచో అంగారాన్ని రూహ్య॥ తేష్వధి శిత్య। జ్వలతా తృణేనాధోగామిన్యా దీప్తా ఆజ్యం ప్రతి ఫలీకృత్య। ద్వే దర్భాగ్రే ప్రచ్ఛిద్య॥ ప్రక్షాళ్య। అప ఉ ప్రృశ్య। ఆజ్యే ప్రత్యస్య। తిః పర్యగ్ని కృత్వా। ఉద గుద్వాస్య। అంగారా న్ప్రత్యూహ్య। ఉదదగ్రాభ్యాం పవిత్రాభ్యాం పునరాహార వ జ్యం త్రి రుత్పూర్య। పవిత్రగ్రంథిం విస్రస్య। ప్రక్షాళ్య। ప్రాగగ్రే మగ్నౌ పవిత్రే అనుప్రహరతి। స్రుక్స్రువా పగ్నౌ ప్రతితప్య దర్భైః స్రు మృజ్య। పునః ప్రతితప్య ప్రోక్ష్య నిధాయ దర్భా నద్భిః సంస్పృశ్యాగ్నౌ ప్రహరతి। ఇధ్మ మాదాయ। పరిధీ న్పరిదధాతి। ప్రవిష్టం సిశ్చాత్। దక్షిణతో అణీయాగ్ంసం హ్రస్వ ముత్తరతః ఉ గ్రగం మధ్యమమ్। ప్రాగగ్రావితరౌ। మధ్యమ పరిధి ముపస్పృశ్య। పురస్తా దూర్ధ్వే అఘారసమిధా నాదధాతి। అగ్నిం పరిషించతి—

ఈ హోమకర్మ యందు నీవు బ్రహ్మ వగుము బ్రహ్మకిది. ఇది ఆసనము సుఖాసనము అని నేతిపాత్రి తీసికొని నేయిరాచి కాచి మురికి తీసివేసి అగ్నికి పడమరగా పవిత్రము చేత గప్పఁబడిన నేతిపాత్రయందు నేతినిపోసి అగ్నికి ఉత్తరముగానున్న అగ్నివలన కొంచెము అగ్నిని బయటికితీసి ఆ నిప్పులందు ఆజ్యపాత్రి పెట్టి మండుచున్న తృణముతీసి క్రిందుగా ప్రసరించిన కాంతిచేత నేతి యందు ప్రతిబింబము కలుగునట్లుచేసి రెండు దర్భ కొనలను త్రుంచి నీటిలో కడిగి తాను నీటిని తాకి అజ్యమువంఁదు ఆ రెండు దర్భ తునకలను దర్భవెలిగించి ఆపాత్రికు మూడుసార్లు చుట్టి అజ్య పాత్రము ఉత్తరపుతట్టుగా పెట్టి నిప్పులను నిప్పులోపోసి ఉత్తరపు కొనలు గల రెండు పవిత్రములచేత మాటి మాటికి పైకెత్తి మూడుసార్లు తనకు ముందుగా ఆరంభించి ఎదురుగా తీసుకొనిపోయి తిరిగి ముందుగా తీసి కొనివచ్చి పవిత్రములయొక్క ముడివిప్పి ఆ పవిత్ర దర్భలను కడిగి ఆ పవిత్ర దర్భలను అగ్నిలో తూర్పు కొనలు గలుగునట్లు హోమము చేయువలయును. హోమముచేయు పాత్రాదికమును అగ్నిలో కాచి దర్భలచేత దుడిచి మరల ఆదర్వి మొదలగువానిని కాచి ప్రోక్షించి తనకు ఎదురుగా పరచిన దర్భలమీద ఉంచి దర్భలను నీటిచే తాకించి అగ్నిలో హోమము చేయువలయును. సమిధను తీసికొని అందులో పొడుగైన సమిధలను అనఁగా పరిధులను నడుమనుండు పరిధి లావుగాను దక్షిణముగానుండు పరిధి సన్నగాను ధృఢముగాను ఉత్తరముగా నుండు పరిధి మిక్కిలి సన్నముగాను పొట్టిగాను మధ్య పరిధి ఉత్తరపు కొనగాను తక్కిన పైన జెప్పిన రెండు పరిధులు తూర్పుకొనలు గలిగినవిగాను ఉంచవంయును రెండు అఘార సమిధలను (హోమము చేయు సమిధలను) దీసికొని నడిమి పరిధిని తాకించి అగ్నియందుంచ వలయును.

ఆదితే అను మన్యస్వ (ఇతి దక్షిణతః ప్రాచీనమ్)
అనుమతే అను మన్యస్వ (ఇతి పశ్చాదుదీచీనమ్)
సరస్వతే అను మన్యస్వ. (ఇత్యుత్తరతః ప్రాచీనమ్)
దేవసవితః ప్రసువ (ఇతిసమంతం పరిషిచ్య) 16

ఇధ్మ మలంకృత్య। స్వయమలంకృత్య। బ్రహ్మాణ మలం ృత్య
ఇధ్మ మభిఘార్య। ఓ చత్వారిశృంగా........ఆవివేశ॥

అస్మిన్ .... .... హోమే ఇధ్మ మాధాస్యే (ఇతీధ్మ మం
కుర్యాత్.) అధితిష్ఠ॥

(ఇతి బ్రహ్మవదేత్) ఇధ్మ ప్రక్షేపణముహూర్త ః ము
హూర్తోఅస్తు ॥

అ ఘారావాఘారయతి దర్శపూర్ణమాసవత్తూష్ణీమ్॥

ఇతర దర్వీ మాదాయ। ఉత్తర పరిధిసంధి మన్వవహృత్య ప్ర తిం
మనసా ధ్యాయన్ దక్షిణతః ప్రాంచ మృజుగ్ం సంతత మా ార
యతి। వాయవ్యా దాగ్నేయాంతమ్॥ (జుహుయాత్) ప్రజా యు
ఇదం న మమ॥

ఇత్యుక్త్వా

ప్రధాన దర్వీ మాదాయ ద్వితీయమైంద్ర మితర పరి ధి
మన్వవహృత్య ప్రాగుదంచం పూర్వవ దాఘారయతి ైర్ ాై
దీశానామిదమ్ః (జుహుయాత్) ఇంద్రా యేదం న మమ॥

ఆజ్యహోమః॥

మం॥ దేవతలకు తల్లియగు నోయదితీ! నన్ననుమతింపుము. (ఇట్లు చెప్పుచు దక్షిణమున నుండి తూర్పుగా పరిషేచనము చేయవలయును.) చతుర్దశీయుక్త పూర్ణిమ నాంటి యొక కళ తక్కువయైన పూర్ణిమాభిమానిని యగు ఓ దేవతా! అనుమతించుము, (అని పడమర నుండి యుత్తరముదాఁక) ఓ సరస్వతీ! (ఉత్తరమునుండి తూర్పుదాఁక) ఓ సూర్యభగవానుఁడా! మమ్ము పరిగ్రహింపుము. (అని అగ్నిచుట్టు పరిషేచనము చేయివలయును.)

సమిధను అలంకరించి, తాను అలంకరించుకొని, బ్రహ్మను అలంకరించి సమిధను అభిఘారించి 16

మం॥ ఈ యగ్నికి నాలుగు వేదములు కొమ్ములు. ప్రాతస్సవనము మధ్యాహ్న సవనము సాయం సవనము అనునవి మూఁడును పాదములు. బ్రహ్మోదనము, ప్రవమము అనునవి శిరస్సులు, ఛందస్సులేడును చేతులు. మంత్ర కల్ప బ్రాహ్మణములను మూఁటిచే కట్టఁబడినదై కోరికల వర్షించునదై యీ యగ్ని యెక్కువ ధ్వని చేయుచున్నది. మహాత్ముఁడగు దేవుఁడు అగ్ని మర్త్యులను ప్రవేశించుచున్నాఁడు.

తిథియందు హోమమందు సమిధా దానము చేయుదును. (అని సమిధలను హోమము చేయవలయును)

బ్రహ్మ :- ఆధానము చేయుము.

సమిధలను జిమ్ము ముహూర్తము సుముహూర్తమగుఁగాక (ఆఘార అను హోమమును పొడవైన ధారచే హోమము చేయవలయును)

(ఆఘారమనగా వాయువ్యమూల మొదలుకొని ఆగ్నేయమూల వఱకు నిర్‌ఋతి మూల మొదలుకొని ఈశాన్యమూల వఱకు నేతిని ధారగా పోయుట)

దర్శపూర్ణ మాసమువలె మంత్రము లేకయే చేయవలయును. ఇతర దర్విని తీసికొని ఉత్తరముగా నున్న పరిధి మూలసంధి మొదలుకొని దక్షిణపు పరిధిసంధి వఱకు ప్రజాపతిని మనస్సులో ధ్యానించుచు

ఏకమ్। ద్వే। త్రీణి। చత్వారి। (ఇత్యాజ్యం గృహీత్వా) అగ్నయే స్వాహా॥

ఉత్తరార్ధ పూర్వార్ధే॥
అగ్నయ ఇదం న మమ॥
ఏకం। ద్వే। త్రీణి। చత్వారి॥
సోమాయ స్వాహా॥
దక్షిణార్ధపూర్వార్ధే। సోమాయేదం న మమ॥
సమం పూర్వేణ॥

యథోపదేశం ప్రధానాహుతీర్హుత్వా। జయాభ్యాతానా రాష్ట్రభృతః। ప్రాజాపత్యం వ్యాహృతీ ర్విహృతా స్విష్టకృత మిత్యేకః జుహోతి। ఇధ్మసన్నహనాన్యద్భి స్స్రగ్స్పృశాగ్నౌ ప్రహరతి। రుద్రాయ తంతిచరాయేదం। న మమ॥

అప ఉపస్పృశ్య। అస్య కర్మణః హోమ ప్రతిష్ఠాసిద్ధ్యర్థం వృద్ధి కామః జయాదిహోమం కరిష్యే॥

స్రువేణాజ్య మాదాయ॥
అథ జయాదిహోమం కుర్యాత్॥ 18

శ్లో॥ ప్రథమాఘారహోమశ్చ ప్రధానాహుత్యనంతరమ్। యద్ద్రోతవ్యం తు తత్సర్వం స్రువేణోక్తం కపర్దినా॥ 19

ఇతి షట్పాత్ర ప్రయోగః సమాప్తః॥

నేతితో హోమము చేయవలయును. ఈ హోమము ప్రజాపతి కొఱకని చెప్పవలయును. ప్రధాన దర్విని చేతబట్టుకొని రెండవది యగు ఇంద్ర దేవతాకమగు మంత్రమును జెప్పి యితర పరిధి (అనగా నిర్ ఋతి దిక్కున నుండు పరిధులయొక్క మూలసంధి) మొదలు ఈశాన్య దిక్కు వరకు నేతితో హోమము చేయవలయును. ఈ హోమము ఇంద్రుని కొఱకు అని చెప్పవలయును. దర్విలోనికి నేతిని ఒకటి రెండు మూడు నాలుగు మార్లు తీసికొని ఆజ్య భాగములను హోమము చేయవలయును. 16

అగ్ని కర్పితమగుఁగాక అని యగ్నియొక్క ఈశాన్య భాగమందు హోమము చేయవలయును. అగ్ని కిది సోమున కర్పితమగుఁగాక అని అగ్ని మూలయందు హోమము చేయవలయును. సోమునకిది, ఇదివఱకు వలెనే హోమము చేయవలయును. 17

ఉపదేశించిన రీతిగా ప్రధానాహుతులను హోమముచేసి క్రింద చెప్పఁబోవు విధముగా ఆఖ్యాతానములను రాష్ట్రభృత్తులను, ప్రాజాపత్యమును, వ్యాహృతులను స్విష్టకృతులను హోమము చేయవలెను. చెప్పఁబోవు రీతిగా జయ అను మంత్రములను ఆఖ్యాతాన రాష్ట్రభృత్తులను మంత్రములను ప్రాజాపత్య అను మంత్రములను వ్యాహృతి అను నీటిలో తడిపి మంత్రములను హోమము చేయవలెను. సమిధలు కట్టిన దర్భల తాఁటిని అగ్నియందు హోమము చేయవలెను. ఈ హోమము తంతీచర రుద్రుని కొఱకు అని చెప్పవలయును. చేతితో నీటిని తాకి ఈ కర్మ హోమ ప్రతిష్ఠ సంపూర్ణమగుటకు వృద్ధినిగోరు జయాది హోమమును చేయవలయును. 18

మొదటి ఆఘార హోమమును ప్రధాన ఆహుతులును పిమ్మట హోమము చేయదగిన హోమములన్నియు స్రువముచేత చేయవలయునని కపర్ది ఋషి చెప్పెను. 19

ఇది షట్పాత్ర ప్రయోగము.

అగ్నేరుపసమాధానాది ప్రాతఃప్రయోగకాలే॥

శ్లో॥ వధ్వంజలిం హోమవిధానదర్వీం
ద్వితీయదర్వీం సహచాజ్య ధాన్యాం।
ప్రోక్షార్థపాత్రేణ సహప్రణీతా
మిధ్మం చశమ్యా స్సహలాజ మశ్మా॥ 20

పవిత్ర కరణా ద్యాజ్యభాగాంతే॥ వధూహస్తయో స్స్నాన
ప్రోక్షణ తపనసమ్మార్జనాని కరోతి–సోమః ప్రథమ ఇతి ద్వాభ్యాం
వధూ మభిమంత్ర్య॥

సోమః ప్రథమో వివిదే గన్ధర్వో వివిద ఉత్తరతః
తృతీయో అగ్నిష్టే పతి స్తురీయస్తే మనుష్యజాః॥

సోమోఽదదద్గన్ధర్వాయ గన్ధర్వోఽదద దగ్నయే రయిం
పుత్రాగ్ శ్చాదాదగ్ని ర్మహ మథో ఇమామ్॥

అథాస్యైదక్షిణేన నీచా హస్తేన దక్షిణ ముత్తానగ్ం హ

గృహ్ణీయాద్య దికామయేతస్త్రియ మేవ జనయేయమిత్యంగుళీ
గృహ్ణీయా ద్యది కామ యేత స్త్రియమేవ జనయే యమిత్యంగు
మేవనోఽభీవాంగుష్ఠమభీవ లోమానిగృహ్ణాతి గృహ్ణామిత ఇతి చతస్
ర్దక్షిణేన వామపాణిం గృహీత్వా గృహ్ణామితే :- సుప్రజా స్త్వాం
హస్త మయా పత్యాజరదష్టి ర్యథాఽసః భగో అర్యమాసవితా పురం
ర్మత్యాంత్వాఽదుర్గార్హపత్యాయ దేవాః॥

తేహ పూర్వే జనాసో యత్ర పూర్వవహో హి
మూర్ధన్వాన్ యత్ర సౌభ్రవః పూర్వో దేవేభ్య ఆతపత్

(అగ్నికి ఉపసమాధానాది కాలమందు వధువుయొక్క దోసిలియు, హోమము చేయుదర్వి, రెండవదర్వి, ఆజ్య పాత్రమును, ప్రోక్షణీపాత్రమును, ప్రణీత పాత్రమును శమీసమిత్తును పేలాలును, రాయియు సిద్ధముగా నుంచుకొనవలయును) 20

పైని చెప్పిన రీతిగా పవిత్రకరణము మొదలు ఆజ్యభాగమువరకు చేసిన పిమ్మట వధువు హస్తములందు ప్రోక్షించుట, కాచుట, నేతిని పట్టించుట పైని చెప్పిన రీతిగా చేయవలయును.

సోమః ప్రథమః అను రెండిటిచే వధువును అభిమంత్రించి,

సోముఁడు నిన్ను మొదట పొందెను. విశ్వావసువను గంధర్వుఁడు పిదప నిన్ను పొందెను అగ్ని నిన్ను మూడవవాఁడై పొందెను. ఇంక నాల్గవభర్త నీకు మనుష్యుఁడనైన నేను అగుచున్నాను.

సోముఁడు గంధర్వునకిచ్చెను. అగ్ని నాకు ధనమును పుత్రులను ఈ కన్యను ఇచ్చెను. 21

(పిదప వెల్లకిలగా నుండు వధువు కుడిచేతిని వరుఁడు క్రిందివైపు అడ్డము చేసికొని తన కుడిచేతితో పై వ్రేళ్ళను మాత్రము గ్రహింపవలయును. స్త్రీ సంతానమును గోరినచో బొటనవ్రేలినిగాక మిగతా వ్రేళ్ళను పట్టుకొనవలయును. పురుష సంతానమును గోరినచో బొటన వ్రేలియందలి రోమములు పైకి ఉండునట్లు వధువు చేతిని పట్టుకొనవలెను. గృహ్ణామితే అను నాలుగు బుక్కులతో కుడిచేతితో ఎడమ చేతిని పట్టుకొని)

ఓ కన్యా, భర్తనైన నాతోపాటు ముసలితనము పొందువఱకు సత్సంతానము కొఱకు నిన్ను గ్రహించుచున్నాను. ఎక్కువ ప్రజ్ఞ గల భగ దేవత, అర్యముఁడు, సవిత అను దేవులు గృహస్థాశ్రమము పొందుట కొఱకు నిన్ను నా కొసఁగిరి. 22

ఆ దేవతలు ప్రాచీనులైన జనులు గృహస్థాశ్రమమందుండి వారు పూర్వము వివాహము చేయించువారు. దేవతలలో మొదటివాడగు సూర్యుఁడు (అగ్ని అని గాని చెప్పవచ్చును.) ముఖ్యుఁడై గృహస్థాశ్రమమందు అంతట ఉండి తపించెను. 23

సరస్వతి ప్రేద మవ సుభగే వాజినీవతి తాం త్వా విశ్వస్య
భూతస్య ప్రగాయామస్యగ్రతః యఏతి ప్రదిశ స్సర్వా దిశోను పవ
మానః హిరణ్యహస్త ఐరం మస్సత్వా మన్వనసం కృణోతు॥ 24

అథ ఉత్తరేణాగ్నిం దక్షిణేన పదా ప్రాచీ ముదీచీం వా దిశ
మభిప్రక్రమయత్యేకమిష ఇతి ప్రతిమంత్రగ్ం సప్తపదానిగత్వా-ఏక
మిషే విష్ణు స్త్వాఽన్వేతు ద్వే ఊర్జేవిష్ణుస్త్వాఽన్వేతు త్రీణి వ్రతాయ
విష్ణుస్త్వాఽనేతు షడృతుభ్యో విష్ణుస్త్వానేతుః 25

చత్వారి మాయోభవ వాయవిష్ణుస్త్వాఽన్వేతు పంచ పశుభ్యో
విష్ణుస్త్వాఽన్వేతు షడృతుభ్యో విష్ణుస్త్వాన్వేతుః 25

సప్త సప్తభ్యో హోత్రాభ్యో విష్ణుస్త్వాన్వేతు సఖే త్వా ది
సూనృత ఇత్యంతగ్ం సప్తమే పదే జపతి 26

సఖాసప్తపదా భవ సఖాయౌ సప్తపదా బభూవ సఖ్యంతే
గమేయగ్ం సఖ్యాత్తే మాయోషగ్ం సఖ్యాన్మే మాయోష్ఠా స్సమ
యావ సంకల్పహై సంప్రియా రోచిష్ణూ సుమనస్యమానా ఇష మూర్జ
మభిసంవసానా సం నౌమనాగ్ంసి సం వ్రతా సముచిత్తా నా, కరమ్

సా త్వమ స్యమూహ మస్మి సాత్వం ద్యౌరహం పృథివీత్వగ్ం
రేతోఽహం రేతో భృత్త్వం మనోఽహ మస్మి వాక్త్వగ్ం సామాహ
మస్మ్యృక్త్వగ్ం సామా మనువ్రతా భవ పుగ్ంసే పుత్త్రాయ వేత్త
వై శ్రియై ఏహి సూనృతే॥
27

ఓ సరస్వతీ! ఈ పాణిగ్రహణ కర్మమును చక్కఁగా రక్షింపుము. అన్నము గల లేక స్తోత్రార్హురాలవగు నో సౌభాగ్యవంతురాలా! సమస్త ప్రాణులముందు నిన్ను స్తుతింతును.

మం॥ వాయువు దిక్కులకు ఉపదిక్కులకు పోవుచున్నవాఁడై హిరణ్య హస్తుఁడవు అగ్ని సఖుఁడవునగు నిన్ను వాయందు ప్రసన్నమైన మనస్సు గలవానినిగాఁ జేయునుగాక. 24

(పిదప అగ్నికుత్తరముగా కుడివేలు ఉంచుచు తూర్పుగాఁ గాని, ఉత్తరముగాఁ గాని "ఏకమిషే" అను క్రింది ప్రతి మంత్రముతోను ఏడు అడుగులు వైచి)

మం॥ అన్నముకొఱకు విష్ణువు నిన్నొక యడుగు అనుసరించుఁగాక! బలముకొఱకు విష్ణువు నిన్ను రెండవ యడుగు అనుసరించుఁగాక! కర్మసిద్ధికొఱకు విష్ణువు నిన్ను మూడవ యడుగు అనుసరించుఁగాక! సౌఖ్యము కొఱకు విష్ణువు నిన్ను నాల్గవయడుగు అనుసరించుఁగాక! పశు సంపద కొఱకు విష్ణువు నిన్ను అయిదవయడుగు అనుసరించుఁగాక! ఋతువుల అనుకూల్యము కొఱకు విష్ణువు నిన్ను ఆఱవయడుగు అనుసరించుఁగాక! హోత, ప్రశాస్త, బ్రాహ్మణాచ్ఛంసి, పోత, నేష్ట, అచ్ఛావాక అగ్నీధ్రుఁడు అను ఏడుగురు హోతలు నీకు సాయముచేయుట కొఱకు విష్ణువు నిన్ను ఏడవయడుగు అనుసరించుఁగాక! 25

(సఖా సప్తపదా అనునది మొదలుకొని సూనృత అనుదాని వరకు ఏడవ అడుగునందు జపించును.) 26

మం॥ నాతో నేడడుగులు నడిచిన నీవు సఖురాలవగుము. కలిసి యేడడుగులు నడిచిన మనమిద్దఱము సఖులమయ్యెదము గాక. నీ స్నేహమును పొందెదను, నీ స్నేహము నుండి విడివడకుండ నుందునుఁ గాక! నా స్నేహము నుండి విడివడకుండ నుందువు గాక! కలిసియుందుము గాక! చేయదగినదానిని సంకల్పించుకొందుము గాక! అన్యోన్యము ప్రీతి గలవారమై పరస్పరము ప్రసన్న మనస్కులమై ప్రకాశించువారమై, అన్నమును అనుభవించువారమై మన మనస్సులను ఏకము చేయుదము. క్రియలు కలిసి చేయుదము బాహ్యేంద్రియములను సంగతముగా చేయుదము. 27

సబ్రిహ్మణం ప్రదక్షిణమగ్నిం కృత్వా యథాస్థాన ముపవిశ్య సోమాయ జనివిదే స్వాహే త్వేతైః ప్రతిమంత్రగ్ం షోడశాజ్యాహు తీర్హుత్వా॥ 28

ఏకం-ద్వే-త్రీణి-చత్వారి సోమాయ జనివిదే స్వాహా॥

సోమాయ జనివిద ఇదం గన్ధర్వాయ జనివిదేస్వాహా॥ గన్ధర్వాయ జనివిద ఇదం॥ అగ్నయే జనివిదే స్వాహా॥ అగ్నయే జనివిద ఇదం। కన్యకా పితృభ్యో యతీ పతిలోక మన దీక్షామదాస్థ స్వాహా। నద్వైప్య సూర్యాయా ఇదమ్। 29

ప్రేతో ముఞ్చాతి నాముత స్సుబద్ధా మముత స్కరత్ య థేయ మిన్ద్రి మీఢ్వ స్సుపుత్రా సుభగా సతి స్వాహా॥ ఇంద్రాయ మీడుష ఇదం॥ 30

ఇమాం త్వ మిన్ద్ర మీఢ్వ స్సుపుత్రాగ్ం సుభగాం కృణు దశాఽస్యాం పుత్రా నాధేహి పతి మేకాదశం కృధిస్వాహా॥ ఇంద్రాయ మీఢుష ఇదం॥ 31

మం॥ నీవు ఋక్కవు నేను సామము; నేను సామను, నీవు ఋక్కవు; నేను ఆకాశమును. నీవు పృథివివి; నేను రేతస్సును నీవు రేతస్సును ధరించుదానవు. నేను మనస్సును, నీవు వాక్కవు; నేను సామమును, నీవు ఋక్కవు; అట్టి నీవు నన్ను అనుకూలముగా పురుష సంతానమును పొందుటకు సంపదను పుత్రుని పొందుటకు, నన్ను అనుసరించుదానవగుము. ప్రియభాషిణివగు వధువా! యిటు రమ్ము. 27

(బ్రహ్మతోఁ గూడిన యగ్నికి ప్రదక్షిణము చేసి తగినచోట కూర్చుండి "సోమాయ జనివిదే స్వాహా" అనువాకిచే ప్రతి మంత్రమున పదునాలు ఆజ్యాహుతులను హోమము చేసి) 28

ఒకటి రెండు మూఁడు.... వధువును పొందిన సోమునకు హుతమగుఁగాక. వధువును పొందిన సోమునకిది వధువును పొందిన గంధర్వునకు హుతమగుఁగాక వధువును పొందిన గంధర్వులకిది. వధువును పొందిన యగ్నికి హుతమగుఁగాక. వధువును పొందిన యగ్నికిది. కన్యక తన తండ్రి యింటినుండి పెనిమిటి ఇంటికి వెళ్ళుచున్నదై కన్యకావ్రతమును విసర్జించినది చక్కఁగా హుతమగుఁగాక. వధుపైన సూర్యునకిది. 29

మం॥ ఓ యింద్రుఁడా! వర్షమునిచ్చే తడుపు నీవు ఈ కన్యను తన తండ్రి యింటినుండి విడువుము (అనగా పంపుము) పెనిమిటి యింటి నుండి విడువకుము (అనగా పంపకుము) ఈమె సుపుత్రవంతురాలై సౌభాగ్యవంతురాలై యుండునట్లు ఈమెను పెనిమిటి యింటియందు బద్ధానురాగయగునట్లు చేయుము. చక్కఁగా హుతమగుఁగాక. 30

వర్షించు నిందునికిది

మం॥ ఓ యిందుఁడా! వర్షమునిచ్చు నీవు ఈమెను సుపుత్రవంతురాలనుగాను సౌభాగ్యవంతురాలనుగాను జేయుము. ఈమెయందు పదిమంది పుత్రులను ఇమ్ము. పెనిమిటినగు నన్ను పదునొకండవ వానినిగాఁ జేయుము. చక్కఁగా హుతమగుఁగాక. వర్షించు నిందునికిది 31

అగ్ని రైతు ప్రథమో దేవతానాగ్ం సోఽస్యై ప్రజాం ముఞ్చతు మృత్యుపాశాత్ తదయగ్ం రాజా వరుణోఽనుమన్యతాం యథేయగ్గ్ స్త్రీ పౌత్రమఘం నరోదా త్స్వాహా। అగ్నీవరుణాభ్యా మిదమ్॥ 32

ఇమామగ్ని స్త్రాయతాం గార్హపత్యః ప్రజా మస్యైనయతు దీర్ఘమాయుః। అశూన్యోపస్థా జీవతామస్తుమాతా, పౌత్ర మానన్ద మభి ప్రబుద్ధ్యతామియగ్ స్వాహా। అగ్నయే గార్హపత్యా యేదమ్॥ 33

మాతే గృహేనిశి ఘోషఉత్థా దన్యత్ర త్వ ద్రుదత్య స్సంవిశన్తు మాత్వం వికేశ్యుర అవధిష్ఠా జీవపత్నీ పతిలోకే విరాజ పశ్యన్తీ ప్రజాగ్ం సుమనస్యమానాగ్ స్వాహా అగ్నయే గృహపతయ ఇదమ్॥ కేషాంచిత్స్వరః॥

వధ్వై సూర్యాయా ఇదమ్। 34

ద్యౌస్తే పృష్ఠగ్ం రక్షతు వాయురూరూ అశ్వినౌ చ స్తనం ధయ న్తగ్ం సవితాఽభిరక్షతు। ఆవాససః పరిధానా ద్బృహస్పతిర్విశ్వే దేవా అభిరక్షన్తు పశ్చాత్స్వాహా।

ద్యువాయ్వశ్వసవితృ బృహస్పతి విశ్వేభ్యో దేవేభ్య ఇదమ్॥ 35

అప్రజస్తాం పౌత్రమృత్యుం పాప్మాన ముతవాఽఘం॥ శీర్ష్ణ స్స్రజ మి వోన్ముచ్య ద్విషద్భ్యః ప్రతిముఞ్చామి పాశగ్గ్ స్వాహా॥
వధ్వై సూర్యాయా ఇదమ్। 36

మం॥ దేవతలలో మొదటివాఁడగు వహ్ని వచ్చుఁగాక, వచ్చి యీమె సంతానమును మృత్యుపాశముల నుండి విడిపించును గాక. రాజైన యీ వరుణుఁడు అగ్నిచే చేయబఁడినదానిని అంగీకరించును గాక. ఈ స్త్రీ పుత్ర నిమిత్తమైన వ్యసనములఁగూర్చి యేడ్వకుండును గాక. చక్కఁగా హుతమగుఁగాక. అగ్నివరుణుల కిది. 32

మం॥ గార్హపత్యాగ్ని యీమెను రక్షించును గాక. ఈమె సంతానమునకు దీర్ఘాయువు నిచ్చునుగాక. శూన్యముగాని గర్భముగలదై పుత్రవంతురాలై జీవత్పుత్రుల తల్లియై యుండునుగాక. ఈమె పుత్ర సంబంధమైన యానందముతో నిద్రనుండి మేల్కొనుఁగాక. చక్కఁగా హుతమగుఁగాక. గార్హపత్యాగ్ని కిది. 33

మం॥ ఓ కన్యా! నీ యింటియందు రాత్రియందు ఆర్తాలాపము బయలు దేరకపోవుఁగాక. ఏడ్చునట్టి స్త్రీలు నీ యింటినిగాక నీ శత్రు గృహమును పొందుదురు గాక. నీవు జుట్టు విరఁబోసికొని రొమ్ము బాదుకొనకుందువు గాక. (అట్టి కారణములు నీకు లేకుండును గాక అని భావము) జీవద్భర్తృకవై మంచి మనస్సుతో కలకలలాడు సంతానమును జూచుచు పతి గృహమందు ప్రకాశింపుము. చక్కఁగా హుతమగుఁగాక. గృహపతి యగు వహ్ని కిది. (కొందఱి పాఠములో వధువైన సూర్యకిది అని) 34

మం॥ అంతరిక్షము నీ పృష్ఠమును వాయువు నీ తొడలను అశ్వినీ దేవతలు నీ స్తనమును సూర్యుఁడు నీ పుత్రుని రక్షింతురు గాక. వస్త్రముచే నావరింపబఁడిన ప్రదేశమును బృహస్పతియు విశ్వేదేవతలు రక్షింతురు గాక. చక్కఁగా హుతమగుఁగాక. అంతరిక్షము వాయువు అశ్వినీ దేవతలు సూర్యుఁడను వారికిది. 35

మం॥ తలనుండి వాడిన మాలికను వలె గొడ్రాలితనమును, పుత్ర మరణమును, పాప నిమిత్తమైన వ్యసనమును విడిచి శత్రువుల కొఱకు ఆ పాశమును ఇచ్చెదను. స్వాహా, వధువైన సూర్యకిది. 36

ఇమం మే వరుణ.... కే స్వాహా॥ వరుణాయేదమ్॥

తత్త్వా యామి.... మోషీ స్వాహా॥ వరుణాయేధమ్॥

త్వం నో అగ్నే....ఏధి స్వాహా॥ అగ్ని వరుణాభ్యామిధమ్॥ 37

సత్వంనో అగ్నే.... ఏధిస్వాహా.... అగ్ని వరుణాభ్యామిదం

త్వ మగ్నే అయా స్యయాస న్మనసాహితః అయా సఽన్ హవ్య
మూహిషేఽయానో దేహి భేషజగ్గ్ స్వాహా॥ అయసేఽగ్నయ ఇదమ్॥ 38

అథ ఉత్తరేణాగ్నిం దక్షిణేన వాఽఽతిష్ఠేత్యశ్మానమాస్థాప్య॥

అతిష్ఠేమ మశ్మాన మశ్మేవ త్వగ్గ్‌స్థిరాభవ అభితిష్ఠ పృతన్యత
స్సహస్వ పృతనాయతః॥ 39

మం॥ వరుణుఁడా! నా యీ యాహ్వానమును వినుము. విని యిప్పుడే సుఖింపుము. రక్షణకై నిన్ను స్తుతించుచున్నాను చక్కఁగా హుతమగుఁ గాక. వరుణుని కిది.

మం॥ ఓ వరుణా! అనేకులచే స్తుతింపఁబడినవాఁడా! మా ఆయువును తగ్గింపకుము. కోపగింపనివాఁడవై ఈ కర్మయందు నాచే చెప్పఁబడు దానిని తెలిసికొనుము. ఇది నేను యాచించుచున్నాను. వేదముచే స్తుతించుచున్న యజమానుఁడు హవిస్సులచే నిన్ను ఇదే కోరుచున్నాఁడు. చక్కఁగా హుతమగుఁగాక. వరుణునికిది.

మం॥ అగ్ని! విద్వాంసుఁడవగు నీవు దేవుఁడగు వరుణునికి మాయందుఁ గల కోపమును బోఁగొట్టుము. ఎక్కువగా యజించువాఁడవును, ఎక్కువగా హవిస్సులను వహించువాఁడవును ప్రకాశించువాఁడవును అగు నీవు శత్రువులకు సంబంధించిన మా సమస్త ద్వేషములను మమ్ము నుండి విడిపింపుము. అగ్ని వరుణుల కిది.

ఓ యగ్ని! దేవతలకు మూలమవగు నీవు మమ్ము కాపాడుట చేత సమీపస్థుఁడవు కమ్ము. ఈ ప్రాతఃకాలముయొక్క ఉదయమందు అనఁగా ఎల్లప్పుడును, మాకు కోరికలిచ్చుచు వరుణుని కోపము తగ్గునట్లు అతని పూజింపుము. పురోడాశాదికము భుజింపుము. సుఖవాహనుఁడవై మమ్ము వృద్ధి పొందింపుము. చక్కఁగా హుతమగుఁగాక. అగ్ని వరుణులకిది. 37

ఓ యగ్ని! నీవు భక్తిచే పొందఁదగినవాఁడవు. భక్తులచే పొందఁదగినవాఁడవై మా మనస్సుచే ప్రణిహితుఁడవై తివి. నీవు భక్తులచే పొందఁదగినవాఁడవై హవ్యమును వహించుచున్నావు. నీవు భక్తులచే పొందదఁగినవాఁడవై మాకు ఆశ్రయమునిమ్ము. చక్కఁగా హుతమగు గాక, భక్తులకు పొందఁదగిన యగ్నికిది. 38

(పిదప అగ్నికుత్తరముగా కుడికాలితో "అతిష్ఠిమ" అను మంత్రముచే రాతిని ఎక్కి)

మం॥ ఓ వధువా! ఈ రాతినెక్కుము. రాయివలె స్థిరురాలవై యుండుము. నిన్నెదుర్కొను వారిని పరుగెత్తింపుము. నిన్నెదుర్కొనువారిని ఎదుర్కొనుము. 39